ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(నాల్గవ సమావేశము: ఏడవ రోజు)

గురువారము, 21 మార్చి, 1991

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు వాటిపై సమాధానములు

Mr. Deputy Speaker:- The First Question is postponed at the request of the Member.

Sri Nallapareddi Srinivasul Reddy(Kovur):- Is it postponed at the request of Sri Ashok Gajapathi Raju?

Mr. Deputy Speaker:- Yes.

Sri P. Ashok Gajapathi Raju(Vizianagaram):- I requested the Speaker and at the request of the Minister, the Speaker has postponed the Question.

Q.No. * 3015 (51) Postponed.

*An asterisk before the name indicates confirmation by the Member.

దొంగసారా రవాణా

52–

*3175–(పి)–సర్వశ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల), వి. రాం భూపాల్ చౌదరి (కర్నూలు), కె. ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ), పి. రాజం (నేరెళ్ల), టి. పురుషోత్తమరావు (వరంగల్లు) :– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1990, అక్టోబరు నెలలో దొంగసారాను రవాణా చేస్తుండగా ఒక లారీని జగిత్యాల సి.టి.ఓ. పట్టుకొని, వదలి పెట్టిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ విషయాన్ని ఆబార్కీ అధికారులకు నివేదించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుపై తీసికొన్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరపున, భారీ పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి):–

(అ) వే బిల్లులు లేకుండా స్టారాయి పాకెట్లను తీసుకు వెళుతున్న లారీని, జగిత్యాల డెప్యూటీ వాణిజ్య పన్నుల అధికారి 13–9–90న స్వాధీనం చేసుకొని, పన్ను, రాజీ రుసుముక్రింద 14 వేల 8 వందల రూపాయల మొత్తాన్ని వసూలు చేసిన తర్వాత లారీని విడుదల చేశారు.

(ఆ) 18–8–90న ఈ సమాచారం ఆబార్కీ అధికారులకు అందింది.

(ఇ) ఈ విషయం గురించి విచారించడానికిగాను జంట నగరాలలోని ఆబ్కారీ అసిస్టెంటు కమీషనరు, అతని బృందం వెంటనే జగిత్యాలకు తరలివెళ్లి ఒక నివేదికను పంపారు. జగిత్యాల డెప్యూటీ వాణిజ్యపన్నుల అధికారి నియమానుసారంగా వ్యవహరించ లేదని ఆ నివేదిక వెల్లడించింది. డెప్యూటీ వాణిజ్యపన్నుల అధికారిపై చర్యతీసుకోవలసిందిగా వాణిజ్యపన్నుల కమీషనరును కోరడ మయింది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:–అధ్యక్షా, వే రశీదు లేకుండా సారాయి పాకెట్లను ట్రాన్స్‌పోర్టు చేసిన కేసు విషయంలో

మంత్రిగారు సమాధానం యిచ్చారు. ఈ కేసులో ఎవరెవరు ఇన్వాల్వ్ అయినారు? ఆ వ్యక్తుల పేర్లు ఏమిటి? అదే విధంగా జిల్లాలలో ముఖ్యంగా చిత్తూరుజిల్లాలో కూడా యిటువంటి స్మగ్లింగ్ భారీ ఎత్తున జరిగినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? దానిమీద ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అక్టోబరు, నవంబరు నెలలో జగిత్యాలకు సంబంధించిన ఒక వ్యక్తి వద్దనుంచి డబ్బు తీసుకొని వదలిన కేసు ఒకటి రికార్డు అయ్యింది. కమర్షియల్ టాక్సు ఆఫీసరు 14,800 రూపాయలను లారీని పట్టుకొని రసీదు వ్రాసి టాక్సుకు సంబంధించిన రసీదు యిచ్చి ఆ లారీని వదలివేసినాడు. కాని యీ కేసును ఆయన ఎక్సయిజ్ డిపార్టుమెంటువారికి రిపోర్టు చేయవలసి ఉన్నది. అట్లాగు చేయకుండా యీ విధంగా కమర్షియల్ టాక్సుమాత్రమే వసూలుచేసి లారీని సీజ్ చేయకుండా వదలిన మూలంగా ఎక్సయిజ్‌వారు అయితే ఒక లక్షరూపాయలు జరిమానా పడేది. అట్లాగకాకుండా కేవలం 14,800 రూపాయలతోనే ఆయన తప్పించుకున్నాడు. అసలు కమ్మర్షియల్ టాక్సు డిపార్టుమెంటుకు సంబంధించిన ప్రర్వవ్యూలోనిదికాదు యీ కేసు. ఆయన జురిస్‌డిక్షను కాదు. ఆ ఆఫీసరు ఎక్సయిజ్ డిపార్టుమెంటువారికి రిపోర్టుచేసి ఉండవలసినది. తరువాత రాజ్‌గౌడ్ అనే ఆయనపేర రసీదు వ్రాసినపుడు ఆ రాజగౌడ్ అనేఆయన ఎవరో జగిత్యాలలో వెతికితే ఆ పేర్లుగలవాడే లేరని తేలింది. సింహాడే అనే అతను యీ పని చేసినవాడు. ఆ లారీ డ్రాయివర్లు ఎక్కడిక్కి పోయాడో తెలియదు. అతను పరారీలో ఉన్నాడు. దీనిపైన లారీ నెంబరు ఉంది. దీని రికార్డులు ఉన్నాయి. దీనిపైన ఏమీ చర్య తీసుకుంటున్నారంటే యిది పెండింగులో ఉంది. కమీషనర్ ఎక్సయిజ్ కమీషనర్ కమర్షియల్ టాక్సుకు దీనివిషయంలో వివరాల కోసం వ్రాసాడు. ఇది పెండింగులో ఉంది.

ఇక సభ్యులు రాంభూపాల్ చౌదరిగారు చిత్తూరుజిల్లాకు సంబంధించిన కేసుల విషయంలో చెప్పారు. ఇపుడు స్మగ్లింగ్ చేసే వారిని పెనాలిటీ వేసి వదలడానికి లేదు. దీనిమీద సెపరేట్ స్కీమ్ ఉంది. వారు చూసుకొంటారు. నిజంగా యిదే లారీని ఎక్సయిజ్ డిపార్టుమెంటువారు పట్టుకొని ఉంటే ఒక లక్షరూపాయల జరిమానా లారీ ఓనరుకు పడేది. ఇపుడు అతను కేవలం 14,800 రూపాయలు కట్టి వదలించుకున్నాడు. ఇటువంటి కేసుల విషయంలో సత్వరమే చర్యలు తీసుకోవడం జరుగుతోంది. దోషుల్నెన వారిమీద కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):– అధ్యక్షా, మంత్రిగారు యిక్కడ కేసులో రాంగ్ జరిగినట్లు ఒప్పుకున్నారు. అధికారం లేకుండా టాక్సు మాత్రమే వసూలుచేసి వదలిపెట్టిన కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంటు అధికారిమీద యీ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది? తరువాత యీ కేసు జరిగింది. అక్టోబరు 1990, మనం యిపుడు మార్చినెలలో ఉన్నాము. అంటే దాదాపు యీ కేసు జరిగి 5 మాసాలు అయింది. ఇప్పటి దాకా లారీఓనరుమీద ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు? తరువాత యిటువంటి ఇల్లిసిట్ లిక్కరీ తయారుచేసి ట్రాన్స్‌పోర్ట్ చేస్తే లారీలు ఎన్నింటిని ప్రభుత్వం సీజ్ చేసినది? ఎవరినీ శిక్షించింది అనే ఇన్‌ఫర్మేషన్ మంత్రిగారు టేబుల్‌పై పెడతారా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఈ విధంగా యిల్లిసిట్ లిక్కర్ ట్రాన్సుపోర్టు చేసేవారు లారీ ప్లేటులు ఛేంజ్ చేసుకుంటూ ట్రాన్స్‌పోర్టు చేస్తారు. అపుడు యీ విధంగా స్మగ్లింగ్ చేసినపుడు లారీ నెంబరు ఉన్నది. ఏ.పి.10 31741. కాంట్రాక్టరు ఇ.సింహాడే. తరువాత లక్ష్మనారాయణ గౌడ్ అనే ఆయన పేరు వ్రాసి రసీదు తీసుకున్నారు. అటువంటి పేరుగల కాంట్రాక్టరు ఎవరూ కూడా జగిత్యాలలో లేరు. ఈ విధంగా దొంగతనంగా లిక్కర్‌ను ట్రాన్స్‌పోర్టు చేసేవారు ఎపుడూకూడా ఒకటి రెండు లారీ ప్లేటులు తమ దగ్గర పెట్టుకుంటారు. ఇపుడు యీ కేసుకు సంబంధించి శిక్షించినవారు కమర్షియల్ టాక్సు డిపార్ట్‌మెంటువారు కాదు. ఇది ఎక్సయిజ్ డిపార్ట్‌మెంటువారు కేసు నమోదు చేసుకోవాలి. ఎక్సయిజ్ వారికి కమర్షియల్ టాక్సు ఆఫీసరు తెలుపవలసి ఉన్నది. అట్లాగ చెయకుండా కమర్షియల్ టాక్సు ఆఫీసరు కేవలం 14,800 రూపాయలు తమ డిపార్ట్‌మెంటుకు రావలసిన డబ్బు తీసుకొని రసీదు యిచ్చి రికార్డులోకి వెళ్లినాడు కాని ఇది తప్పు చేసాడు. అతను ఎక్సయిజ్ డిపార్ట్‌మెంటువారికి తెలుపవలసి ఉండేది. ఇపుడు ఎక్సయిజ్ డిపార్ట్‌మెంటువారు నోటీసు యిచ్చారు.

శ్రీ కె. విద్యాధరరావు:– తొందరగా ఎంక్వయిరీచేసి యాక్షన్ తీసుకుంటారా?

శ్రీ ఎన్. టి. రామారావు (హిందూపూర్):– అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం హయాములో ఇండివిడ్యువల్ అక్షన్స్‌కు సారాయిని అమ్మితే ఎక్కువ డబ్బు ప్రభుత్వానికి వస్తుందని చెప్పి ఆ విధంగా చేయడం జరిగింది.

(ఇంటరప్షన్)

కాని యిందులో గౌరవనీయులైన కొందరు శాసన సభ్యులు ప్రమేయం యీ ఆక్షన్‌లో ఉందని వారు సిండకేట్‌గా ఏర్పడి ఒకే మండలం అంతా కలిసి ఒకే గ్రూప్‌గా ఏర్పడి ఆక్షన్ చేస్తున్నారనే వాదన ఉంది. నాకు యిపుడు యీ డిపార్ట్‌మెంటుకు మంత్రిగా ఉన్న రామచండ్రారెడ్డి గారి మీద, శేలం మీద నమ్మకం ఉంది. వారు రాష్ట్ర గౌరవాన్ని దృష్టిలో ఉంచుకొని దీనిమీద విచారణ జరిపించి యిందులో శాసన సభ్యుల ప్రమేయం కనుక ఉంటే వెంటనే వారిమీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే యిపుడే గౌరవనీయులైన సభ్యులు శ్రీ రామ్‌భుపాల్ చౌదరిగారు చిత్తూరు జిల్లాలో జరుగుతున్న విషయాలమీద చెప్పారు.

(ఇంటరప్షన్)

I am sorry for the behaviour of the Members.

(INTERRUPTIONS)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఇపుడు గౌరవనీయులైన ప్రతి పక్షనాయకులు అడిగిన విధంగా ఇలిసిట్ లిక్కర్ ఆక్షన్‌లో ఏ శాసన సభ్యుడు అయినా పాల్గొని ఉంటే వారిమీద విచారణ జరిపించి డిసిప్లిను రాజకీయరంగంలో ఏర్పరుస్తాను. ఎక్కడెక్కడ యిటువంటివి జరుగుతున్నాయో ఎంక్వయిరీ చేయించి పిజీలేన్స్ పెట్టి, డిపార్ట్‌మెంట్‌ను స్ట్రెంగ్థెన్ చేసి ఏదైనా మాల్‌ప్రాక్టీస్ అయిందని తెలిస్తే వారిమీద యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. ఇపుడు యీ ఇలిసిట్ లిక్కర్ అక్రమ రవాణా కాకుండా కూడా చూస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు:– నేను అడిగినది ఏమిటంటే ఇటువంటి లారీలు ఎన్ని పట్టుబడ్డాయి? మీ దగ్గర సమాచారం లేకపోతే రేపు టేబుల్ మీద పెట్టండి చేస్తారా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఇది విచారణ కాగానే, రిపోర్టు రాగానే ఇస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు:– వెస్ట్ గోదావరిలో కూడా ఒక లారీ పట్టుకున్నారు .....

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఎప్పుడయితే అడిగిన క్వశ్చన్‌లో రాంగ్ డేట్ అయినా ఇన్ఫర్మేషన్ కరక్ట్‌డేట్‌తో చెప్పాను. నేను తప్పించుకోవాలనుకుంటే ఆ డేట్ రాంగ్ అని చెప్పి క్రాస్ చెక్ చేసి. క్వశ్చన్‌లో అక్టోబరు నెల అని ఉన్నది. నేను దానిని టైప్ సెట్ చేసి సెప్టెంబర్ 13, 1990 అని చెప్పాను.

శ్రీ కె. విద్యాధరరావు:– నేను దానిని కాదనడం లేదు. అందుకే రేపు టేబుల్ మీద పెడతారా అని అడిగాను. ఈవేళే చెప్పమని డిమాండ్ చేయడం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఇట్టువంటివి – ఇల్లిగ్గిసిట్‌వి ఎన్ని జరిగాయో మీ దగ్గర ఇన్ఫర్‌మేషన్ ఉందా, లేకపోతే తరువాత అయినా, ఫర్నిష్ చేస్తారా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– నేను ఈ సబ్జక్టులో చాలా ఇన్‌ఫ్లిక్సిపీరియన్స్‌డ్ మనిషిని. ఇది ముఖ్యమంత్రిగారు ఎలాట్ చేశారు. సమాధానం చెపుతున్నాను. తక్కిన సబ్జక్టులో తెలిసినంత తెలియదు. డిపార్ట్‌మెంట్‌లో మాత్రం వెల్ అర్గనైజ్డ్ విజిలెన్స్ ఇంప్రూవ్ చేశారని డిపార్ట్‌మెంట్ వారు చెప్పారు.

శ్రీ కె. విద్యాధరరావు:– నాకు సమాధానంరాలేదు. లాస్ట్ ఇయర్ 1989–90 ఇల్లీగ్గిసిట్ లిక్కర్ క్వేరి చేస్తున్న లారీలను ప్రభుత్వం వారు పట్టుకున్నారు. అవి ఎన్ని పుట్టకున్నారు? అవి ఎవరివి? ఆ డిటెయిల్స్ రేపు టేబుల్ మీద వెడతారా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఇప్పుడు ఇన్ఫర్‌మేషన్ నా దగ్గర లేదు. వారు సెపరేట్ క్వశ్చన్ వేస్తే పెడతాను.

శ్రీ కె. విద్యాధరరావు:– రేపు కాదు ఎల్లుండి – లేకపోతే సోమవారం పెడతారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వేరే ప్రశ్న వేయండి.

శ్రీ కె. విద్యాధరరావు:– ఎక్కడి న్యాయం, ప్రిసిడెంట్ లేదా నిన్న మీరు పంచాయితీ రాజ్ ది తెప్పించారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– విద్యాధరరావు గారు గమనించాలి. మన సెక్రటేరియట్ కాని, కమిషనరేట్ కాని కంప్యూటరైజ్ చేయలేదు, మీరు అనగానే బటన్ నొక్కితే ఇన్ఫర్‌మేషన్ రాదు, ఇంకా మేన్యుయల్ సిస్టమే, అసెంబ్లీ నుంచి లెటర్ పోయేదానికి మూడు రోజులు పడుతుంది. దానికి దాపరికం ఏమి ఉండి. తప్పకుండా ఇన్ఫర్‌మేషన్ అప్రోప్రియేట్ టైములో ఇస్తాము. లేక నోటీసు ఇవ్వండి, చెపుతాము.

శ్రీ కె. విద్యాధరరావు:– మేము పేర్లు ఇస్తే తమరు ఎలిగేషన్ అంటారు. ప్రభుత్వాన్ని ఇమ్మనండి.

Sri P. Ramachandra Reddy:- At present, I am not having the information. If a separate question is put, I will furnish the information.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి):- కరీంనగర్ జిల్లాలో ఈ ఇల్లిసిట్ లీక్కర్ తయారు చేయడం, వే బిల్లులు సృష్టించడం వల్ల ప్రభుత్వ సారాయి అమ్మకాన్ని దెబ్బతీసి ఖజానాకు దెబ్బ కొట్టడం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? లారీ విషయం చెప్పారు. 5 మాసాలు అయినా కూడా ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోలేదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ఈ ఇన్సిడెంట్‌లో ఒక డిపార్ట్‌మెంట్ ఇంకొక డిపార్ట్‌మెంట్‌ల్ అఫీసర్‌కి -కాంపిటెంట్ అఫీసర్‌కు వ్రాశారు. ఆయనకు నోటీసు ఇవ్వడం, ఎక్స్‌ప్లనేషన్ తీసుకోవడం ఇవన్నీ చాలా ఉన్నాయి. లేకపోతే సర్వీసెస్ టెర్మినల్‌కి ఫోతే నేచురల్ జస్టిస్ అని కొట్టేస్తారు. దానిలో కన్ఫికరము ఏమీలేదు. కాని ఒక్కటి మాత్రం గౌరవ సభ్యులు గమనించాలి. ఈ ఎంప్లాయి లంచము తీసుకొని దానిని లెట్ ఆఫ్ చేయగలుగుతుండె. రికార్డ్ మీదకు లేకుండా కనుక ఒక స్కోపు కనపడుతున్నది. ఏమిటంటే తెలియక కమర్షియల్ టాక్స్ వసూలు చేసి వదిలేసారు. ఆ పని ఆయన చేయకుంటే రికార్డు మీద ఆయన దొరికేవాడు కాదు. ఆ ఎస్పెక్ట్ ఇన్ఫర్‌మేషన్ కన్‌ఫ్యూజన్‌కి రావడం లేదు. సబంధిత విచారణ ఆఫసరు అవన్ని చూస్తారు. షీల్డ్ చేసే సమచారం లేదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (పీలేరు):- ఇంతకు పూర్వం చెత్తారు జిల్లాలోని పల్లెలలో పేకెట్స్ పెట్టుకొని పెద్ద ఎత్తున తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు పంపిస్తున్నారు. ఇప్పుడు ఒక కొత్త పద్ధతి పెట్టారు. లారీలకు ఈ సాచెట్స్ ఫిక్స్ చేసి పోలీసులకు తెలియకుండా పక్క రాష్ట్రాలకు పంపిస్తున్నారు. దీనిని అరికట్టడానికి ఏమైన ప్రయత్నం చేస్తున్నారా? అలాంటివి 15, 20 లారీలు ఉన్నాయని ప్రతిఒక్కరికి తెలుసు. రాజకీయాలకు ముడిపెట్టడం లేదు. తెలుగు దేశం వారు ఉన్నారు. కాంగ్రెస్ వారు ఉన్నారు, అందరూ ఉన్నారు. దీనిలో ఇన్‌వాల్వ్ అయిన వారిని పట్టుకొనే దానికి ఏమైనా ఇబ్బంది ఉందా? దీనికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ. పి. రామచంద్రారెడ్డి:- అది సెపరేట్ ఇష్యూ. ఇది స్పెసిఫిక్. జనరల్‌గా మాట్లాడి ఎవరి [illegible] ఏ రాజకీయవాది

లేడన్ని మాత్రం నా ప్రిజమ్‌ప్షన్. ఉంటే తప్పు వానిలో పబ్లిక్ లీడర్స్ ఎప్పుడు వద్దనే మా బాధ్యత. మా సిద్ధాంతము. ఏమీ ఇబ్బంది లేదు పట్టుకోవడములో, పట్టుబడ్డాడు అంటే లారీ పోతుంది. సారా పోతుంది, చాలా పెద్ద ఎమౌంట్ పే చేయవలసి వస్తుంది. అన్ని రోజులూ అక్రమాంగా సంపాదించినది పోతుంది. దొరికేవరకే ఇబ్బంది. దొరికాక ఏమీ లేనియన్స్ లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- నేను ముఖ్యమంత్రిగారికి ఇన్ఫర్మేషన్ యిస్తున్నాను. చిత్తూరు జిల్లాలో సీక్రెట్ మెషీన్స్ ఓపెన్‌గా పెట్టి తమిళనాడుకి స్మగ్లింగ్ చేస్తున్నారు. దీని వల్ల కొన్ని కోట్ల రూపాయల ఆదాయం పోతోంది. దీని పైన ఎన్ని సార్లో చెప్పాము. మేము చిత్తూరు ప్లానింగ్ బోర్డులో ఈ ఇష్యూ రెయిజ్ చేస్తే ప్లానింగ్ బోర్డుకి అధికారం లేదనే రూలింగ్ యిచ్చారు. ఇది చాలా విచారకం. కనీసం ప్లానింగ్ బోర్డుకు అధికారాలు ఇవ్వండి రెవ్యూ చేయమనండి. రాష్ట్రం మొత్తం మీద ఇల్లిసిట్ సారా, మెషీన్స్ ఎలా కంటోలు చేస్తారు – ఉద్ధరించండి. స్మగ్లింగ్ జరిగి పోతోందని తెలియజేస్తున్నాను.

శ్రీ వి. రామచంద్రారెడ్డి – చంద్రబాబునాయుడు గారు అడిగింది స్టేట్ పోలసీ ఉన్నది. గతములోను, ఇప్పుడు కూడా చాలా సిగ్నిఫికెంట్ లాస్ ఉన్నాయి. బట్ హ్యూమన్ బీయింగ్ ఈజ్ ఇంపార్టెంట్. ఈ లా అవసరం, వాడుకుంటే చాలా స్ట్రిక్ట్‌గా ఉంది. అవసరం పడకుంటే పెడదారిన పడ్డట్లయితే దానిని ఏమీ చేయగలము. అయినా కానీ పైకరీ పైన ఒకరు ఉన్నారు. రెండు [illegible], మూడంతస్తుల అర్గనైజేషన్ ఉంది, నేను [illegible], దీని వల్ల ఒకరికి కాకున్నా ఒకరికి దొరికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గతముకంటె కొంచెము తగ్గిందని మా డిపార్ట్‌మెంట్ వారే చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ప్లానింగ్ బోర్డుకి అధికారాలు ఇవ్వండి, చిత్తూరు జిల్లా ప్లానింగ్ బోర్డు వారు అధికారం లేదని క్లియర్‌గా రూలింగ్ ఇచ్చారు.

శ్రీ వి. రామచంద్రారెడ్డి:- డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డు ఈ విషయం చర్చించే జూరిస్‌డిక్షన్ [illegible] అడిగి ఏమి లాభం ఉందో చెప్పండి.

శ్రీ ఎన్. చంద్ర[illegible] [illegible]ము పడిపోతోంది కాబట్టి రెవ్యూ చేయమ[illegible]

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- చిత్తూరు జిల్లాలో 6 ఇల్లీగల్ మెషీన్స్ సీజ్ చేయబడ్డాయి. తరువాత వారిని అరెస్ట్ చేయడం జరిగింది కేసులు కూడా పెట్టారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు 6 పట్టుకున్నారు - 50 ఉన్నాయి. మీ డిపార్ట్‌మెంట్ వారిని నా దగ్గరకు పంపిస్తే నేను పెరసనల్‌గా మొత్తం పట్టిస్తాను.

Sri P. Ramachandra Reddy:- Thank you very much, we will certainly take action....

(INTERRUPTIONS)

శ్రీ ఎన్.టి. రామారావు:- వారు అంత నిర్దుష్టముగా చెపుతున్నారు. ఆయన చెప్పిన దానిలో తప్పేమి ఉందని అడుగుతున్నాను. When there are 50 .illegal sachet machines as informed by the Member, why do not you support him and take action against those persons who are dealing with illegal activities.

Sri P. Ramachandra Reddy:- We will definitely take assistance from the members. We will also instruct the Department to take stringent action in such cases.

(INTERRUPTIONS)

శ్రీ ఎన్.టి. రామారావు:- శాసనసభ్యుడు కూడా పౌండ్ ఉంది. దయచేసి ఎంక్వయిరీ చేయిస్తారా? రాష్ట్రాన్ని దెబ్బ కొడుతున్నారు. ఆదాయాన్ని కించపరుస్తున్నారు. రాష్ట్ర అభ్యుదయాన్ని పాడుచేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు. Let him interfere and let him give satisfactory answer for the sake of the people of the State and for the development of the State but not for the interests of the political parties.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ఎవర్నైనా చర్య తప్పకుండా తీసుకుంటాము. జనరల్‌గా ప్రీజమ్‌ప్షన్ ఏమిటంటే రికార్డు

ఏదైనా ప్రియమాఫేసి కేసు ఉండేవరకు అట్లా చేయరు. పబ్లిక్ లీడర్స్ ఉండరని ప్రిజమ్షన్. ఉన్నట్లయితే మాత్రం వారిని స్పేర్ చేయము. వారి పైన కఠినమైన శిక్షణ తీసుకొని గవర్నమెంటు ఆదాయం పెంచడానికి ప్రయత్నం చేస్తాము.

మూసీ ప్రాజెక్టు క్రెస్ట్ గేట్లు నీటిలో కొట్టుకొని పోవుట

53-.

*3170-(టి)- సర్వశ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం), మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్), కె. బిక్షం (బూర్గంపహాడ్), సి.హెచ్. వీరారెడ్డి,, (నర్సాపూర్), జి. యాదగిరి రెడ్డి (రామన్నపేట), వి. నారయణ రావు, (మునుగోడు), ఎం.బి. చౌహాన్, (దేవరకొండ), ఎన్. రాఘవరెడ్డి, (నక్రేకల్), బి. వెంకటేశ్వరరావు, (మధిర), డి. రాజగోపాల్, (ఆచంట), కె. రాములు, (ఇబ్రహింపట్నం):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1990, ఆగస్టులో మూసీ ప్రాజెక్టు క్రెస్ట్ గేట్లు కొట్టుకొనిపోయి, నీరు బయటికి పోయిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఎవరైనా చనిపోయినారా;

(ఇ) పంటలకు నీటి పారుదల కల్పించంటానికై చేసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏవి?

చిన్న తరహా నీటిపారుదల మరియు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (డాక్టర్ డి.ఎల్. రవీంద్రా రెడ్డి):-

(అ) 12 క్రెస్ట్‌గేట్లు అన్నియధాతధంగా వున్నాయి. అయితే 8 రెగ్యులేటరు గేట్లలో ఒకటి మాత్రం 30-8-90 తేదీన మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో వెంట్ నుండి విడిపోయింది. అందువల్ల ఆ వెంట్ నుండి నీరు ఒక్క సారిగా బయటకు వచ్చింది.

(ఆ) ఈ దుర్ఘటన మూలంగా, ఒక పురుషుడు, ఒక స్త్రీ, ఒక బాలిక మరణించారు.

(ఇ) ఈ దుర్ఘటన జరిగిన వెంటనే అత్యవసర స్లూయిస్ గేటును రూపొందించి, తయారు చేసి 4-9-90 తేదీ తెల్లవారు జామున నెలకొల్పడం జరిగింది. నీరు ఇంకా నష్టం కాకుండా ఆపడం జరిగింది. ఆరగాణి ప్రాజెక్టు క్రింద ఖరీఫ్‌లో ఏ పంటను స్థిరీకరించలేదు. ఆరగాణి ప్రాంతం నుండి అందిన జలాలను సిల్వ చేయడమయింది. నల్గొండ జిల్లా సాగునీటి అభివృద్ధి మండలి 14-10-90న జరిగిన ప్రత్యేక సమావేశంలో రబీలో ఆరుతడి మెట్ట పంటలకు 28 వేల ఎకరాల భూమిని స్థిరీకరించాలని నిర్ణయించింది. ఆ ప్రకారం 4-12-90 తేదీన నీటిని విడుదల చేయడమయింది. 1990-91 రబీ కాలంలో ఆరుతడి పంటల క్రింద 26 వేల 313 ఎకరాల, మాగాణి, క్రింద 1687 ఎకరాల భూమిని సాగుచేయడమయింది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి:- అధ్యక్షా, మూసి ప్రాజెక్టుకు నీరు వచ్చేది ఎప్పుడో అమావాస్యకు, పౌర్ణమికి. ఇలా ఎప్పుడో ఒకసారి నిండుతుంది. అలాంటప్పుడు వచ్చిన నీటిని జాగ్రత్త పరచడంలో అలక్ష్యం వహించిన అధికారిపై ఏమి చర్య తీసుకొన్నారు. నీరు ఉందన్న ఆశతో రైతులు వేసిన పంటలన్నీ పోయి అపారమైన నష్టం జరిగింది. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం చేసిన సహాయం ఏమిటి? రెండవది ఈ ప్రవాహంవల్ల కొంత మందికి ప్రాణనష్టం కూడా జరిగిందన్నది జగద్విదితం. వారికి ఏమైనా ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారా, ఏవిధమైన సహాయ చర్యలు చేస్తున్నారో చెప్పాలని కోరుతున్నాను.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- పంట నష్టం జరగలేదు. దీనిక్రింద ఒరిజినల్‌గా 28 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించి వుంటే మరో 300 ఎకరాలకు అదనంగా ఇచ్చాం. ఇక నష్టపోయిన రైతులకు 5 వేల రూ.ల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాం.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- పంటనష్టం జరగలేదని చెప్పారు, ఆయకట్టు స్థిరీకరణ విషయం కూడా చెప్పారు. కాని పంట నష్టం అనేది క్రెస్ట్‌గేట్స్ కొట్టుకుపోవడంవల్ల దాని క్రింద వున్న పొలాలలో నీరు నిలువడంవల్ల నష్టం జరిగిన మాట వాస్తవం కాదా? ఇక క్రెస్ట్‌గేట్లను తిరిగి ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు. వీటిని వెంటనే రెసోర్చ్‌చేసి రానున్న కాలంలో పంటలకు సక్రమంగా నీరు అందించేందుకు చర్యలు తీసుకొంటారా?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- రెగ్యులేటర్ ఒకటి కొట్టుకుపోవడం జరిగింది. అది వెంట్‌నుంచి పిడిపోవడం జరిగింది. దానివల్ల పంట నష్టం జరగలేదు. వచ్చే మాన్‌సూన్‌లోగా తప్పక దీనిని రీప్లేస్ చేస్తాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, నిర్లక్ష్యంవల్ల అకస్మాత్తుగా రెగ్యులేటర్ కొట్టుకు పోయింది. రెగ్యులేటర్ కొట్టుకుపోకముందు ఆ ప్రాజెక్టులో ఎంత నీరు ఉండింది, రెగ్యులేటర్ కొట్టుకుపోయాక నీటి లెవల్ ఎంతకు పడిపోయింది? అదేవిధంగా ఈ సంఘటన వల్ల ఒక స్త్రీ, ఒక పురుషుడు మరణించినట్టు మీ సమాధానంలో ఉంది. వారి కుటుంబాలకు ఏమి సహాయం చేశారు. నిర్లక్ష్యం చేసిన అధికారులపై ఏమి చర్య తీసుకొన్నారు.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఆ ప్రాజెక్టులో 8 రెగ్యులేటర్ గేట్స్ ఉంటే అందులో ఒకటి మాత్రం వెంట్‌నుంచి విడిపోయింది. ఇక అక్కడ 5 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇచ్చాం. ప్రాజెక్ట్ ఎఫ్.ఆర్.ఎల్. 645 వుంటే నీరు 638 లెవల్లో వుండగా ఈ రెగ్యులేటర్ వెంట్‌నుంచి విడిపోవడం జరిగింది. ఇందులో ఎవరి అలసత్వం లేదు.

శ్రీ యం. రఘుమారెడ్డి (నల్గొండ):– సూర్యాపేట ప్రాంతంలో ఇది ముఖ్యమైన ప్రాజెక్టు. ఇదివరకు పెద్దలు చెప్పినట్టు ఇది మూడు, నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిండుతుంది. ఎప్పుడో ఒకసారి నిండినప్పుడు పంటలు పండుతాయి. అలాంటప్పుడు క్రెస్ట్‌గేట్స్ పోతున్నాయని తెలిసినా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పట్టించుకోలేదు. ఈ విషయం గురించి వర్షాలు వస్తున్న 15 రోజులనుంచి ఆ ప్రాంతం రైతులు ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తేవడం జరిగింది. జిల్లా అభివృద్ధి బోర్డ్ మీటింగ్‌లో కూడా ఈ సమస్య రావడం జరిగింది. అక్కడ వర్షాలు ఎక్కువ వస్తున్నాయని కాదు, కేవలం అధికారుల నిర్లక్ష్యంవల్లే ఇది జరిగింది. ఇదివరకు దీనిని రిపేర్ చేయడానికి ఎంత ఎస్టిమేట్ అయింది, ఎంత ఎమౌంట్ రిలీజ్ అయింది, ఎప్పటిలోగా దీనిని పూర్తిచేస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను. అందుకు కారకులైన అధికారులపై ఏమి చర్య తీసుకోబోతున్నారు? ఇదిఒక్కటే కాదు. మంత్రిగారి దృష్టికి వచ్చింది, నల్గొండ జిల్లాలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు బోగస్ ఎస్టిమేట్స్ తయారుచేసి డబ్బులు కాజేస్తున్నారని వారి పార్టీవారే వారి దృష్టికి తెచ్చారు. ఇది పత్రికలలో కూడా వచ్చింది. గండ్లు పడిన చాలా చెరువుల గండ్లు పూడ్చకుండా రిపేర్స్ పేరుతో లక్షలాది రూపాయల కుంభకోణం జరుగుతోంది. ఈ విషయమ్మై మంత్రిగారు ఎంక్వయిరీ చేయిస్తారా? ఒక అధికారి అక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్ అయి వెళ్ళిపోయేముందు దాదాపు 40 లక్షల రూపాయలమేరకు ఎస్టిమేట్స్ వేశారని వినికిడి. అవసరమైన చోట్ల రిపేర్స్ చేయడంలేదని మా ఆవేదన. ఇక అక్కడ రైతులకు చాలా నష్టం జరిగింది. నష్టం జరగలేదని మంత్రిగారు అంటున్నారు. రబీకి మాత్రమే లోకలైజేషన్ ఇచ్చాం, కాని ఖరీఫ్ పంట దీని వల్ల దెబ్బతిన్నదని మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఈ ప్రాజెక్టులో ఖరీఫ్ క్రింద లోకలైజేషన్ లేదు. కేవలం రబీలోనే ఉంది. 30-8-90న రెగ్యులేటర్ ఒకటి వెంట్‌నుంచి విడిపోయింది. తరువాత నాలుగు రోజుల్లోనే దానిని తిరిగి పెట్టడం జరిగింది. పంట నష్టం ఏమీ జరగలేదు. గౌరవ సభ్యులు చెప్పినట్టు నల్లగొండ జిల్లాలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌పై కొన్ని ఆరోపణలు వచ్చాయి. దానిపై ఎంక్వయిరీకి ఆర్డర్ చేశాము.

శ్రీ యం. రఘుమారెడ్డి:– ఎంత ఖర్చు అవుతుంది? ఎప్పటిలోగా పూర్తిచేస్తారు?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఆ వివరాలు నా దగ్గర లేవు, రేపు చెపుతాను. జూన్ 91 నాటికల్లా రిప్లేస్ చేస్తాము.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):– అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్టు నాలుగు రోజులలో మరమ్మత్తు పూర్తి చేయడం జరిగింది. నాలుగు రోజులపాటు అధికారులు 24 గంటల పాటు పనిచేశారు. ఈ సందర్భంగా అధికారులను అభినందించాలి. అభినందించేదిపోయి వారు పని చేయలేదని చెప్పడం మంచిది కాదు. అసలు దానికి మూల కారణం...

(అంతరాయము)

Sri P. Nageswara Rao:- Is it a question? What is our question? He is not liable to answer to our question.

(INTERRUPTIONS)

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:– మేము స్వయంగా అధికారులతో పాటు నాలుగు రోజులు వుండి పని చేయించాము. ఆ రోజున వీరు ఎక్కడికి పోయారో మాకు తెలియదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ (శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డిని ఉద్దేశించి):– తీసుకొన్న చర్య గురించి మంత్రిగారు వివరించారు.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:– మెయింటెనెన్స్ సరిగాలేక గేట్స్ కొట్టుకుపోతున్నాయి. అందువల్ల మెయింటెనెన్స్‌కు ప్రతీ సంవత్సరం ఏమేరకు నిధులు కేటాయిస్తున్నారో చెప్పాలి. అదే విధంగా దీనికి వరల్డ్ బ్యాంక్ నిధులు ఏమైనా వచ్చాయా? వస్తే ఎంత మొత్తం వచ్చాయి? గేట్స్ రిప్లేస్‌మెంట్ చేయవలసిన అవసరం ఉంది, ఎప్పటిలోగా ఈ పనిచేస్తారు?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– జూన్ 91 లోగా రిపేర్స్ చేస్తామని ఇందాకే మనవిచేస్తాను. ఇక మెయింటెనెన్స్‌కు సంవత్సరంవారీగా ఎంత డబ్బు కేటాయిస్తున్నారో ప్రస్తుతం నా దగ్గర సమాచారం లేదు, తరువాత అందజేస్తాను.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:– ప్రాజెక్టునుంచి నీరు వెళ్లిపోలేదని చెపుతున్నారు. వర్షాకాలంలో మాత్రమే ఈ ప్రాజెక్టుకు నీటి ఆధారం ఉంటుంది. 24 గంటలపాటు ఈ ప్రాజెక్టు నుంచి పూర్తిగా నీరు వెళ్లిపోయాకే రెండవ రోజు ఇసుకబస్తాలతో ఆపడం జరిగింది. దీనివల్ల ఎంత నీరు వెళ్లిపోయిందో ఆలోచించాలని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఇక పంట నష్టం జరగలేదని మంత్రిగారు అంటున్నారు. అలాంటప్పుడు అక్కడి వరి పైర్లు వేసేది పోయి ఆరుతడి పంటలు ఎందుకు వేయవలసి వచ్చింది? పంటలకు చాలామటుకు నష్టం జరిగింది. ఇక 5 వేల రూపాయల చొప్పున మాత్రమే ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. 20 వేల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆనాడే మేము డిమాండ్ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు దామోదర్‌రెడ్డి గారికి తెలుసు, వారి వెంటే రైతులంతా వచ్చారు. జిల్లా ప్లానింగ్ బోర్డ్ మీటింగ్ జరుగుతోంటే రైతులంతా వచ్చారు. రైతులను కూర్చోపెట్టి కలెక్టరు ముందు సమావేశము చేయడం జరిగింది. నీరు అంతా వెళ్లిపోవడం జరిగింది అని మేము చర్చ చేశాము. యీ విషయం ప్రభుత్వ దృష్టికి రాలేదు. వస్తే అధికారులపై ఏమి చర్య తీసుకున్నారు? తీసుకోకుంటే ఇప్పుడు అయినా తీసుకుంటారా? ప్రాజెక్టు ఎప్పటివరకు పూర్తి చేస్తారు? నల్లగొండ జిల్లా సూర్యాపేట తాలూకాలో ఉన్న ఒకేఒక ప్రాజెక్టు. ఆ రైతులకు నీటి వసతి కలిగింది. దాని గురించి ఎప్పుడు చర్య తీసుకుంటారు అని మీద్వారా అడుగుతున్నాను.

9:00

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అది వాస్తవం – యీ వాటర్ అంతా నల్లగొండ జిల్లాకు పోతుంది. వారు చెప్పినట్లు ఇది లోకల్‌నెడ్ మాగాణి కిందకాలేదు. తెగిపోయిన తరువాత ఇసుక బస్తాలు వేసి ఆపడం జరిగింది. పంట నష్టం ఏమీ జరగలేదు అధ్యక్షా...

శ్రీ జి. యాదగిరిరెడ్డి:– నీరు పోయిన తరువాత పంట నష్టం జరుగలేదా అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎక్స్‌గ్రేషియా ఏమైనా ఇస్తారా..

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఇచ్చారు అధ్యక్షా.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 10 మందికి అవకాశం ఇవ్వాలంటే ఎట్లా? ...

శ్రీ పి.నాగేశ్వరరావు:– మేము యీ విషయంలో కోఆపరేట్ చేస్తాము. సాధారణంగా ముందు ప్రాజెక్టు నిండడమే అసాధారణమైన విషయం. అది కూడా 30 వేల ఎకరాలలో పంట పండుతుంది. 30వ తారీఖున గండి పడిందని, గేటు కొట్టుకుపోయిందని, ఆ గేట్ల ద్వారా 5 రోజులుగా వాటర్ పోయింది అని 4వ తారీఖున ఆపు చేశారు. సెప్టెంబరు తరువాత వర్షాలు ఎక్కడ పడ్డాయి అండి? ప్రాజెక్టు ఎక్కడ నిండింది? ఏ లెవెల్‌లో వాటర్ పడిపోయిందో చెప్పాలి. మీరు కొత్త గేట్ల ఆల్టర్‌నేటివ్ ఎరేంజ్‌మెంట్ల చేశారు కదా అప్పుడు ఏ లెవెల్‌వరకు పడిపోయిందో మీరు చెప్పండి అర్థం అవుతుంది. మళ్ళీ ఎప్పుడు నిండింది? ఎంతవరకు నిండిందో చెప్పండి?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, గేటు కొట్టుకు పోయినప్పుడు 638.45లో ఉండింది. తరువాత ఏమి అయిందో సమాచారం లేదు అధ్యక్షా...

శ్రీ పి.నాగేశ్వర రావు:– అయితే పోస్ట్‌పోన్ చేయండి?.. మేజర్ ఇన్‌ఫర్‌మేషన్ That is the major information, otherwise how can they prove action. Water is being given.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– 615లో ఉండింది. నీరు పోయిన తరువాత ఆయకట్టు ఎక్కడా దెబ్బ తినలేదు. ...

శ్రీ పి.నాగేశ్వరరావు:– సబ్జక్టు టు కరెక్షన్ మంత్రిగారు చెప్పుతున్నారు. వర్షాలు వచ్చాయి అంటున్నారు; ఏ లెవెల్‌కు పెరిగాయో చెప్పమనండి అధ్యక్షా. You are saying that you have supplied water for I.D. crop. Whether it is correct or not.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– 640 వరకు ఉన్నది

శ్రీ ఎ. సుదర్శన్ (సూర్యాపేట):– మంత్రిగారు వారి సమాధానంలో పంటలకు ఎలాంటి నష్టం జరగలేదని చెప్పారు. మొత్తం

ఆ ప్రాజెక్టు క్రింద ఉన్న ఆయకట్టుకు సంబంధించి వారి దగ్గర సమాచారం లేనట్లుగా అనిపిస్తున్నది. మొత్తం ఆయకట్టు 33 వేల ఎకరాలు. అయితే, యీ గేట్లు తెగిపోవడం జరిగింది. ఇంత కాలంగా దాదాపు సూర్యాపేట ప్రాంతంలో ఉంది దానికి రెండు కాలువలు ఉన్నాయి. ఎడమ కాలువ సూర్యాపేటకు, కుడికాలువ నక్కోకల్‌కు పారుతున్నది. దాదాపు 38 సంవత్సరాల క్రితం ఆ ప్రాజెక్టును నిర్మించడం జరిగింది. మొత్తం కలిసి 38 ఎకరాలు ఆయకట్టు ఆ ప్రాజెక్టు క్రింద ఉన్నది. అది ఎన్నో ఏళ్లుగా నిండలేదు. మొత్తం క్రెస్టు గేట్లు తెగిపోయాయి. శిధిలావస్థలో గేట్లు ఉన్నవి. అధికారులు పూర్తి-నీటి మట్టాన్ని ఉంచినట్లయితే కొట్టుకు పోదు. ఎప్పుడు కూడా పూర్తి మట్టం లేదు. అధ్యక్షా, మొన్న అధికారులు 35 ఫీట్లు ఉంచారు. దానివల్ల 33 ఎకరాలు సేద్యం కావడానికి బదులుగా 28 వేల ఎకరాలు అయింది. మొత్తం యీ ప్రాజెక్టు క్రెస్టు గేట్లు శిధిలావస్థ పరిస్థితిలో దీనికి కారకులైన అధికారులపై ఏమి చర్య తీసుకున్నారు? తిరిగి, ప్రమాదానికి గురి కాకుండా ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? గౌరవ నీయులైన మంత్రిగారు 28 వేల ఎకరాలలో పంటలకు నష్టం కాలేదు అంటున్నారు. సమాచారం లేకుండా మంత్రిగారు చెప్పడం భావ్యం కాదు. మొత్తం గేట్లు ఎప్పటివరకు పూర్తిచేస్తారు? సంబంధిత ఉద్యోగులపై ఏమి చర్య తీసుకున్నారు?. రెండింటికి సమాధానం చెప్పాలి.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– మొత్తంమీద రెండు సంవత్సరాలు మాత్రం 30 వేల ఎకరాలకు సప్లయి చేయడం జరిగింది. ఈ సంవత్సరం మాత్రం తెగిపోయిన తరువాత 28 వేల ఎకరాలకు ఐడి క్యాప్సకు ఇచ్చారు. ఇది జూన్‌లో పూర్తిచేస్తాము అధ్యక్షా.

శ్రీ ఎం.బి. చౌహాన్:– గౌరవసభ్యులు అరడజను మంది అడిగినా కూడా గౌరవ మంత్రివర్యులకు దయ పుట్టడం లేదు. ఈ క్రెస్టు గేట్లు పోవడం వల్ల నష్టపరిహారం అనే మాటను అందరు గౌరవసభ్యులు అడిగారు. దానికి జవాబు చెప్పలేదు. నష్టపరిహారం రూ. 20 వేలు ఇవ్వాలని ముందు మాట్లాడిన సభ్యులు అడిగారు. రూ. 20 వేలు ఇవ్వాలని డిమాండు చేస్తున్నాను. ఇంకొకటి – క్రెస్టు గేట్లు, ఏ గేట్లు తెగలేదు అంటున్నారు. రెగ్యులర్‌గా వరి పంట బ్రహ్మాండంగా ఈ ప్రాజెక్టు క్రింద పండుతుంది. మేము యీ విషయం ఆ బోర్డు మీటింగులో చర్చించాము. జూన్ ఆఖరుకు చేస్తామంటున్నారు – సంతోషం. కానీ, యీ రకంగా అసెంబ్లీకి ఫాల్సు ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చి పక్కదారి పట్టించకుండా ఉండాలి. వరి పంటకు ఇవ్వకుండా మిగతా పంటలకు ఇచ్చారు.

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– రికార్డులో అయితే మాత్రం ఐడి క్యాప్సకు లోకల్నెడ్ అయింది అధ్యక్షా... జూన్ లోపల ఆ

గేట్లను రీప్లేస్ చేయడం జరుగుతుంది. ఎక్స్‌గ్రేషియా విషయంలో రూ. 5 వేలు రెవిన్యూ డిపార్ట్‌మెంటు నుంచి అధికారులు ఇచ్చారు ముందే. ఇంకా ఏదైనా ఉంటే, పరిశీలిస్తాము.

రాయవరంలో ప్రభుత్వ బంజరు భూమిలో థియేటరు నిర్మాణం

54–

*2057– సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి, బి. వెంకటేశ్వరరావు, ఎస్. సత్యనారాయణరావు (అవనిగడ్డ), శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కృష్ణాజిల్లా, గూడూరు మండలం, రాయవరం గ్రామంలో 'స్మశాన వాటిక'కు మరియు పశువులు మేయుటకై ఉద్దేశింపబడిన సర్వే నంబరు 256 (ప్రభుత్వ బంజరు భూమి)లో నాగమల్లేశ్వరీ థియేటర్ నిర్మించిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ థియేటరు శాశ్వతమైన థియేటర్ అయినప్పటికీ టూరింగ్ టాకీస్‌కు వర్తించునట్టి పన్నును చెల్లించుచున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అట్టి పూర్తి ఉల్లంఘనకు బాధ్యులైన వ్యక్తులపై తీసికొన్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరఫున రోడ్లు మరియు భవనముల శాఖ మంత్రి (శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి):–

(అ) రెవెన్యూ రికార్డుల ప్రకారం కృష్ణా జిల్లా గూడూరు మండలం రాయవరం గ్రామంలో 10 ఎకరాల 16 సెంట్ల భూమి గల సర్వే నెం. 256ను గ్రామ స్థలంగా వర్గీకరించడమయింది. దానిలో ఒక ఎకరం అయిదు సెంట్ల భూమిని స్మశాన వాటికగా ఉపయోగించడం జరుగుతున్నది. స్మశానవాటిక భూమిలో నాగమల్లేశ్వరి థియేటరును నిర్మించలేదు. ఈ భూమిని పశువులను మేపుకొనటానికి కూడ ఉద్దేశించలేదు.

(ఆ) (ఇ) టెంపరరీ థియేటరు కొరకు లైసెన్సు మంజూరు చేయడమయింది. టెంపరరీ థియేటరుకు వర్తించే పన్నులను మేనేజిమెంటు చెల్లిస్తున్నది. మేనేజిమెంటు టెంపరరీ థియేటరు బదులు పర్మినెంటు థియేటరును నిర్మించినట్లు దృష్టికి వచ్చిందని కృష్ణా

కలెక్టరు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ సినిమాల (క్రమబద్ధీకరణ) నియమావళిని పూర్తిగా ఉల్లంఘించినందుకు లైసెన్సు రద్దును ప్రతిపాదిస్తూ మేనేజ్‌మెంటుకు షోకాజు నోటీసులు జారీ చేయడం జరిగింది.

9.10 ఉ. శ్రీ జి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలోనే 10 ఎకరాల 16 సెంట్ల భూమి 256 సర్వే నెంబర్లో ఉందని, అందులో ఒక ఎకరం అయిదు సెంట్ల భూమిని స్మశాన వాటికగా ఉపయోగించడం జరుగుతోందని చెప్పారు. కృష్ణా జిల్లాలో ల్యాండ్ చాలా వాల్యూయబుల్ ల్యాండ్. అసలు తాత్కాలిక థియేటర్‌కోసం పర్మిషన్ తీసుకొని పర్మినెంట్ థియేటర్ కట్టేదాకా అధికారులు ఏంచేస్తున్నారు? నిద్రపోతున్నారా? ఇంత బాధ్యతారహితమా? లేక మేనేజ్‌మెంట్‌తో లాలూచీపడ్డారా? అది అనుమానాలకు దారితీస్తుంది. స్మశాన వాటికకు విలువలేదనడం సరైంది కాదు. మంత్రిగారికి సరైన సమాచారాన్ని అందించడంలో కూడా అధికారులు వక్రబుద్ధిని ప్రదర్శించారనే నేను అనుకొంటున్నాను. స్మశాన స్థలంలో కట్టారని చాలా స్పెసిఫిక్‌గా చెప్పారు. ఇది చాలా విలువైన భూమి. పర్మినెంట్ థియేటర్ నిర్మించిన విషయం కలెక్టరు దృష్టికి ఎప్పుడు వచ్చింది? ఎందుకంటే పర్మినెంట్ థియేటర్ ఒక్క రాత్రిలో నిర్మింపబడేది కాదు. అందువల్ల ఏరకమైన చర్య తీసుకోబోతున్నారు? చాలా తాపీగా సమాధానమిచ్చారు. అది పబ్లిక్ ప్రాపర్టీ. కృష్ణా జిల్లాలో గ్రామాల్లో కూడా భూమి దొరకడం కష్టం. అక్కడ 10 ఎకరాల్లో ఒక ఎకరమే కాదు, ఇంకా ఎంత భూమి ఆక్రమించుకొన్నారన్నది సమస్య. తాత్కాలిక థియేటర్ నిర్మించి నామినల్ టాక్స్ కడుతున్నారన్నది సరైంది కాదు. అది స్మశాన స్థలం అవునా కాదా అన్నది తేల్చాలి. దానిపై గట్టిగా ఏం చర్య తీసుకొంటారో చెప్పాలని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, ఇంకా జాప్యం జరగకూడదు, దీనిపై ఖచ్చితమైన చర్య తీసుకోవాలన్న ఉద్దేశంతో రేపు 25వ తేదీన పర్సనల్ హియరింగ్‌కు ఏర్పాటు చేయడం జరిగింది. తప్పనిసరిగా దీనికి బాధ్యులైన వారిపై కఠినమైన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– పర్సనల్ హియరింగ్ అంటే కోర్టు పద్ధతిలో జరుగుతుందా? అందులో ప్రతిపక్షాలకు అవకాశం ఇస్తారా?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– జాయింట్ కలక్టర్ దగ్గర జరుగుతుంది.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:– అధ్యక్షా, ప్రశ్న అడగబోయే ముందు ఒక విషయం మనవిచేస్తున్నాను. ప్రతిపక్షంలో వున్న మాకు మైక్ ఇవ్వడంలేదు, కాబట్టి అధ్యక్షులవారికి చిన్న మనవి. ప్రతిపక్షంలో వున్న మహిళా సభ్యురాండ్రకు మైక్ అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దీనికి సందర్భం కాదు, మీరు చెప్పేది వాస్తవం కాదు. అది వదలివేసి మాట్లాడండి.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:– మాకు మైక్ ఇవ్వరు కదా అధ్యక్షా, మైక్ ఇచ్చారు కాబట్టి అడుగుతున్నాను. ఇక రెండవది ఈ సభలో ప్రశ్నవేసినప్పుడు దానికి అనుబంధ ప్రశ్నలువేసే హక్కు ప్రతి మెంబర్‌కు ఉందని మీరు చెప్పారు. కాని ప్రతిపక్షంలో ఉన్న మహిళా సభ్యురాండ్రకు మీరు అవకాశం ఇవ్వడంలేదు. నేను మనవిచేసేది సహజంగా ప్రాంతీయ భాషాభిమానంగాని, ప్రాంతీయ అభిమానంగాని వుంటుందని మనం అనుకొంటుంటాం. కాని మీరు మీ జిల్లాలో వున్న సభ్యులకుగాని, సభ్యురాండ్రకుగాని అవకాశం ఇవ్వడంలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సీతారామమ్మగారూ, మీకు వున్న గివెన్సేసే సభలో వున్న సభ్యులందరికీ ఉన్నాయి. కాని సమయం చాలా పరిమితం. 24 గంటలను 28 గంటలు చేసే శక్తి నాకు లేదమ్మా. అసలు విషయానికి రండి.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:– ఇక మూడవ విషయం ఏమిటంటే మొన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు మొగణ్ణి కొట్టి మొగసాలికి ఎక్కింది అన్న విషయం మీద....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇదేమిటి? నేను అంగీకరించను. మైకు ఇస్తే ఏది పడితే అది మాట్లాడితే అసలు మైక్ ఇవ్వరు. ఈ ప్రశ్నకు సంబంధించిన విషయం అడగదలచుకొంటే అడగండి.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:– సంబంధంలేని మాట అడుగుతున్నానని ముందుగానే మీతో మనవిచేశాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సీతారామమ్మగారు చెప్పేది రికార్డ్‌లోకిపోదు, సీతారామమ్మగారికి మైక్‌ను ఉపసంహరిస్తున్నాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:– నేను మాట్లాడేది రికార్డ్‌లోకి పోదు అనడం భావ్యంకాదు. నాకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ ప్రశ్నకు సంబంధించి ఏమ్మెనా అడగాలనుకొంటే అడగండి. అంతేకానీ ఈరకంగా క్వశ్చన్ అవర్‌ను వేస్ట్ చేయకండి.

శ్రీమతి ఇ. సీతారామ్మమ్మ:– రాయవరంలో 10 ఎకరాల 16 సెంట్ల భూమి 256 సర్వే నెంబర్‌లో ఉంది. అక్కడ టూరింగ్ హాల్ కట్టించామని చెప్పి ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు కూడా చెల్లించడంలేదు. అక్కడ కట్టింది పర్మినెంట్ హాల్. అందు వల్ల దీనిపై విచారణకు హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– దీనికి హౌస్ కమిటీ ఏమిటి అధ్యక్షా, చర్య తీసుకొంటున్నామని నేను ఇందాకే చెప్పాను.

శ్రీ సింహాద్రి సత్యనారాయణ:– ఈ దురాక్రమణ విషయం ప్రభుత్వ దృష్టికి ఎంతకాలం క్రితం వచ్చింది? అప్పటినుంచి ఇప్పటివరకు చర్య తీసుకోకపోవడానికి కారణం ఏమిటి?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– ఆ స్థలంలో నాగమల్లేశ్వరి థియేటర్ ఓనర్‌గారు 483.82 మీటర్ల స్థలాన్ని కూడా ఎంక్రోచ్ చేసిన మాట వాస్తవమే. అది ప్రభుత్వ దృష్టికి వచ్చింది, ఎంక్వయిరీ జరిపిస్తున్నాం.

శ్రీ పి. కృష్ణమూర్తి (బందరు):– లైసెన్సింగ్ అథారిటీ ఎవరు? థియేటర్‌కు లైసెన్స్ ఇచ్చేముందు ఇన్‌స్పెక్ట్ చేశారా లేదా? గత ప్రభుత్వంలో ఏమి చర్య తీసుకొన్నారు. అప్పటి ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోలేదో కూడా మంత్రిగారు చెప్పాలి. ఈ సర్వే నెంబర్ భూమిలో భూమి ఆక్రమణ జరిగిందని తెలియదా? తెలిస్తే ఎలా థియేటర్ నిర్మాణానికి లైసెన్స్ ఇచ్చారు? ఆనాటి ప్రభుత్వం దీనిపై ఏమి చర్య తీసుకొంది?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– లైసెన్సింగ్ అథారిటీ జాయింట్ కలక్టర్. నేను అన్ని విషయాల్లోకి పోకుండా ఇప్పుడు మా ప్రభుత్వ దృష్టికి వచ్చింది కాబట్టి ఎంక్వయిరీ జరిపిస్తున్నాం. దీనికి బాధ్యులైన అధికారులు ఎవరైనా వారిపై కఠినమైన చర్య తీసుకోవడం జరుగుతుంది.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):– భూ ఆక్రమణ ఎప్పుడు జరిగింది, లైసెన్స్ ఏ తేదీనాడు ఇచ్చారో తెలియజేస్తారా?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– అప్లికేషన్ పెట్టింది 5–2–1986 నాడు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇప్పుడు ఏమి చర్య తీసుకొంటున్నారో కూడా చెప్పండి.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– ఇప్పుడే చెప్పాను కదా.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):– ల్యాసెన్సులు ఎప్పుడు ఇచ్చారో చెప్పండి. 9.20 ఉ.

Sri S. Santosh Reddy:- According to the Joint Collector, orders were issued vide Pro. Rc.No. T/2042/M/88. Dt. 17-12-1988.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇల్లీగల్ కనుక ఇప్పుడు క్యాన్సిల్ చేస్తారా?

(అధికారపక్షం నుండి షేం, షేం అని కేకలు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– యాక్షన్ జరుగుతున్నట్లు చెప్పారు కదా?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– తప్పులు వారు చేశారు. సరిదిద్దే బాధ్యత...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– సరిచేయండి. క్యాన్సిల్ చేయండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్గిరి):– అవినీతి కుంభకోణాలు ఎవరు చేస్తున్నారు అన్నది ప్రజలకు తెలుసు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ రెస్యూం యువర్ సీట్.

రెండవ స్థాయి ఆస్పత్రులను అభివృద్ధి చేయుట

55–

*3790– శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విదేశాలనుండి, ఏజన్సీల నుండి, స్వచ్ఛంద సంస్థలు మున్నగువాటి నుండి విదేశీ సహాయం, సాధన సామాగ్రి మొదలైన

బహుకరణలు పొందుటకై రెండోస్థాయి ఆస్పత్రులు మున్నగు వాటిని అభివృద్ధి చేయడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రాజెక్టు రిపోర్టును భారత ప్రభుత్వం సాంకేతికంగా అనుమతించిందా;

(ఆ) సదరు ప్రాజెక్టు అమలును ఐదు సంవత్సరాలకంటే ఎక్కువ కాలానికి దశలువారీగా రూపొందించి పది తుషాను ఆధారిత ఆస్పత్రులు, విపత్తు నిభాయింపు శిక్షణా పాఠశాల మున్నగు వాటిని చేర్చి ప్రతిపాదనలను పంపవలసిందిగా భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిందా;

(ఇ) తదనుసారంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను పంపిందా;

(ఈ) లేనిచో, జాప్యానికి కారణాలేమిటి; భారత ప్రభుత్వానికి సదరు ప్రతిపాదనలను ఎప్పుడు పంపి విదేశీ సహాయం, బహుకరణలు మొదలైన వాటిని పొందుతారు?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా. జి. కుతూహలమ్మ):-

(అ) రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రాజెక్టు నివేదిక కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉంది.

(ఆ) అవునండీ.

(ఇ) అవునండీ.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రపంచ చరిత్రలోనే ఇంతమంచి ప్రాజెక్ట్ రిపోర్టు ఇంతవరకూ ఎవరూ తయారు చేయలేదు. భారతదేశంలో మొదటి రాష్ట్రం మనమే పంపాము. నేను మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్‌గా ఢిల్లీకి వెళ్ళాను. టెక్నికల్ క్లియరెన్స్ ఇచ్చామని అప్పుడు గల సెక్రెటరీ, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్‌ఫేర్ శ్రీనివాసన్‌గారు చెప్పారు. ఆయనతో డిస్కస్ చేశాను. ఆయన చుట్టూ నాలుగుసార్లు తిరిగాను. చేశానన్నారు. ఇప్పుడు ఎక్స్‌టర్నల్ అసిస్టెన్స్‌కోసం ఎకడమిక్ ఎక్స్‌చేంజ్ మినిస్ట్రీ, ఫైనాన్స్ మినిస్ట్రీ ద్వారా ప్రయత్నం చేసి మనం తెచ్చుకోవాలి. ప్రాజెక్ట్ ఇనిషియేట్ చేసింది డా. వి. వెంకటేశ్వరరావుగారు. ఈ ప్రాజెక్ట్ రిపోర్టు పూర్తి చేయించింది నేను. రాత్రింబగళ్ళు ఆ మహాపాత్రను నేను తీసుకుని కష్టపడి చేశాను. ఆ గౌరవం వెంకటేశ్వరరావు గారికి వస్తుందని నేను అనుకోలేదు. నాకు గౌరవం వస్తుందని కుతూహలమ్మగారు

అనుకుంటే, వారే చేసినట్టు చెబుతాను. ఎందుకు ఫాలో అప్ చేయకుండా నిలిపి వేశారు? ఫేజ్ అవుట్ చేసి ప్రపోజల్స్ పంపమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అడిగితే కొన్ని నెలలు తొక్కిక్కి పెడతారా? ఇది న్యాయమా? 2000 ఎ.డి.కి అందరికీ ఆరోగ్యం అనే స్లోగన్ ఇచ్చి ఇప్పుడు తొక్కిక్కి పెట్టడం న్యాయమా? 294 మంది శాసన సభ్యుల నియోజకవర్గాలను ఇది కవర్ చేస్తుంది. సెకెండరీ గ్రేడ్ హాస్పటల్స్, డిస్ట్రిక్ట్ హాస్పటల్స్, 250 ప్లస్ మెటర్నిటీ హాస్పటల్స్, డివిజన్ పేడ్ క్వార్టర్స్‌లో 100 బెడ్స్ ప్లస్ మెటర్నిటీ హాస్పటల్స్, ఎరెస్టబ్లిష్ తాలూకాలలో 30 బెడ్స్ హాస్పటల్. 50 వేలకు మించి జనాభా ఉంటే 100 బెడ్స్ హాస్పటల్ ఈ విధంగా స్కెమ్ కోసం ఏరియాలకు హాస్పటల్స్ సంబంధించిన ప్రాజెక్టులు తయారు కావాలి. భారతదేశంలోనే ప్రథమంగా మన రాష్ట్రంనుంచి పంపాము. అప్పుడు ఆర్థికమంత్రి మధుదండావతే గారికి రిప్రజెంట్ చేస్తే, ఫారిన్ అంబాసిడర్స్‌కు అందరికీ వారు పంపారు. ఫ్రీగా ఎక్విప్‌మెంట్ ఇవ్వమని పంపారు. అటువంటిది ఇప్పటికి కూడా కదలకుండా ఊరుకుంటే న్యాయమా? ఏం చేశారు? అడిగిన వాటిలో ఏ ఒక్క దానికయినా సంజాయిషీ పంపారా? ఎప్పటికి సాధిస్తారు? ఒక్క డి.వో. లెటర్ అయినా వ్రాసారా?

శ్రీ నిహెచ్. విఠల్‌రెడ్డి:– నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ పేరు లేదు. అయినా చూద్దాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను కూడా ఇచ్చాను. లేదు. సెక్రటేరియట్ సరిగ్గా లేదు. దయచేసి రెక్టిఫై చేయాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏదయినా ఉంటే తెలుసుకుని కరెక్ట్ చేస్తాను.

Chief Minister (Sri N. Janardhanareddy):– A message has been received on 24th January, 1991 and a reply was sent on the First February, 1991. I do not think that there is any delay. We are pursuing it.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– జనవరిలో టెలెక్స్ మెసేజ్ కావచ్చు. అంతకుముందు ఆరు నెలల క్రితం కాగితం

రూపంలో వచ్చింది. హెల్త్ మినిస్టర్‌గా పోర్ట్‌ఫోలియో తీసేయక ముందు వచ్చింది. అప్పుడు గల హెల్త్ సెక్రెటరీ గారి వద్ద పడిసారు వెళ్ళి కూర్చున్నది ఇష్యూ చేస్తే, నా పోర్ట్‌ఫోలియో పోయి నేను తరువాత ఏమీ చెయ్యలేకపోయాను. వారు టెలెక్స్ మెసేజ్ అంటున్నారు. ముందు కాగితం రూపంగా వచ్చింది. మరొక విషయం చెబుతున్నాను. నేను పెట్టిన ప్రతిపాదనలు అన్నీ త్రొక్కిపెడుతున్నారు. ఈ రాష్ట్రంలో 157 ప్రైమరీ హెల్త్ సెంటర్స్ క్రావాలంటే, 157 పి.హెచ్.సి.లనూ ప్లాన్ ఫ్రొవిజన్‌లో పెట్టాలి. నేను హెల్త్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు 60 హెల్త్ సెంటర్స్‌కు బడ్జెట్ ఫ్రొవిజన్ కల్పిస్తూ, మిగిలినవి కూడా అదే మెడికల్ డిపార్ట్‌మెంట్ హెడ్‌లోని ఇతర హెడ్స్ క్రింద ఉన్నవి డైవర్ట్ చేసి మొత్తం 157 సెంటర్స్‌నూ ఈ సంవత్సరమే కట్టిస్తామని పంపితే, ఆనాడు వారు 60 పెట్టుకోండి, ఏప్రెల్ 1వ తేదీ తరువాత మిగతావి పెట్టుకోండి అన్నారు. ఈనాడు ఈ ముఖ్యమంత్రిగారు ఆ అరవై కూడా డైవర్ట్ చేస్తే ఎట్లా? ఇది శ్రీనివాసులు రెడ్డి ప్రతిపాదన అనే కదా అట్లా డైవర్ట్ చెయ్యడం? మరొక విషయం. నేను 2,200 ష్యామిలీ వెల్‌ఫేర్ సబ్ సెంటర్స్‌కు ప్రపోజల్ పెట్టి నోట్ తయారుచేస్తే 8, 9 నెలల నుంచి త్రొక్కి పెడుతున్నారంటే ఏమనుకోవాలి? దీనికి పూర్తిగా నూరు శాతం ఖర్చు కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వానికి పెట్టనక్కర లేదు. కనుక ఆ 2,200 సబ్ సెంటర్స్ పెట్టి తీరాలి. కులీకుతుబ్‌షా డయాగ్నసిస్ సెంటర్ రూ. 2 కోట్ల పథకం. ఫీల్డ్‌వర్క్ చేయించి, జపాన్ ఎయిడ్ ఇస్తామంటే, మధుదండావతేగారికి వ్రాస్తే, వారు దాని మీద యాక్షన్ తీసుకుంటే, ఇప్పటికే దాని సంగతి అనుకున్న వారు లేరు. బిల్డింగ్ కట్టి ఉన్నారు. ఎక్విప్‌మెంట్ తేలేదు. ఏమిటీ అన్యాయం? ఏమయినా మాట్లాడితే శ్రీనివాసులు రెడ్డికి నోటీసులు అంటారు. అన్యాయం జరిగితే నేను సహించను. నేను ఎప్పుడూ పబ్లిక్ ఇంటెరెస్ట్‌తో మాట్లాడతాను. అన్యాయం జరిగితే సహించను ఎవరయినా సరే.

డా. జి. కుతూహలమ్మ:– అధ్యక్షా, గౌరవ సభ్యులు క్షమించాలి. త్రొక్కిపెట్టారనే మాట వారనడం వాస్తవం కాదు. ప్రతి క్షణం పర్సూ్యు చేస్తున్నాము. 7–4–90న ఫస్ట్ ప్రపోజల్ వచ్చింది. అప్పటి నుంచీ కేంద్ర ప్రభుత్వం నుంచి లెటర్స్ వచ్చాయి. మెడికల్ సెంటర్స్ ఇన్‌కార్పొరేట్ చేసి పంపాలని, రెండు ప్లాన్స్‌కి సంబంధించి అంటే 8వ, 9వ పంచవర్ష ప్రణాళికలకు సంబంధించి అన్ని వివరాలు పంపాలని – ఈ రకంగా వచ్చాయి. 24–1–91 టెలెక్స్ మెసేజ్ వచ్చింది. ముందు లెటర్స్ రూపంగా ఉంది. వెంటవెంటనే అవసరమయిన నివేదికలు పంపాము. ఎప్పుడూ కూడా ప్రభుత్వం కానీ, డిపార్ట్‌మెంట్ కానీ త్రొక్కిపెట్టే సమస్య లేదు. వారు ఆ అభిప్రాయంతో ఉండడం మంచిది

కాదు. 4-3-91లో కూడా రిమైండర్ పంపాము. మళ్ళీ కూడా మంత్రిగారికి రిమైండర్స్ పంపుతూ ఉన్నాము. ఇది కన్సిడరేషన్‌లో ఉంది.

Sri N. Srinivasul Reddy:- Sir, the Hon'ble Minister has admitted that the Government has received some letters prior to the telex message. He has misled the House అనే పదం వాడలేదు.

డా. డి. వెంకటేశ్వరరావు (పరుచూరు):- గౌరవ సభ్యులు శ్రీనివాసులురెడ్డిగారికి ధన్యవాదాలు. మొన్నటి వరకూ ఉన్న ప్రభుత్వమే ప్రతిపాదనలు చేసిందని వారు ఇచ్చిన ప్రకటనను పత్రికలలో చూశాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:- నేను అనలేదు. నేను పంపాను అని చెబుతున్నాను.

డా. డి. వెంకటేశ్వరరావు:- వారికి ధన్యవాదాలు చెబుతున్నాను. ఇది వైద్య విధాన పరిషత్ రూపొందించిన పథకం. మహాపాత్ర అనే కమీషనర్‌గా గల వ్యక్తి రూపొందించిన తరువాత అక్కడ సెంట్రల్ సెక్రెటేరియట్‌లో వైద్య సెక్రెటరీగా ఉన్న శ్రీనివాసన్‌గారు దీనిని అభినందించి, ప్రారంభించడం జరిగింది. ఇప్పటి వరకూ కార్యరూపం దాల్చలేదు.

అయితే ఇదే సందర్భంలో వారిని కోరేది దీనికి సత్వరమే 9.30
కార్యరూపం సాధించే విధంగా తీసుకు రావాలి. రెండవది. ఉ.
ఏదయితే ఈ వైద్య విధాన పరిషత్తు అందరి మన్ననలనూ పొందిందో, ఈ పద్ధతే కాకుండా ఇతర రంగాలలో కూడా జిల్లా ఆసుపత్రి స్థాయి మెరుగుపరచడానికి అదే విధంగా ప్రభుత్వ విధానంలో మార్పులే కాక, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్‌లో తీసుకు వచ్చే మార్పులవల్ల కూడా అందరికి ఉపయోగకరంగా ఉన్న వైద్య విధాన పరిషత్తును రద్దు చేస్తామని గత ప్రభుత్వం చెప్పింది కాబట్టి రద్దు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ప్రకటనలు గుప్పించడం జరిగింది. దానిలో వాస్తవాలు ఏమిటి అన్నది మెరుగులు ఏమిటి అన్నది గమనించి గౌరవనీయ మంత్రి గారు దానికి సంబంధించిన సమాచారం తెప్పించుకుని, రద్దు పరుస్తున్నారా, ఉంచుతున్నారా అన్నది తెలియపరచాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ ప్రాజెక్టు క్విక్‌గా పర్‌స్యూ చేస్తారా? అదేవిధంగా పరిషత్తు ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నారా అంటున్నారు.

డా. జి. కుత్తూహలమ్మ:– వైద్య విధాన పరిషత్తు అన్నది సపరేట్ క్వశ్చన్. సపరేట్‌గా వస్తే తప్పకుండా సభ్యులకు సమాచారం అందజేస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వంపై మాజీ ఆరోగ్యశాఖ మంత్రిగారు తీవ్రమయిన ఆరోపణ చేసారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:– నేను ఆరోపణలు చేస్తుంటే మీరు సంతోషపడేది ఏమిటి? అంటే మేము ధ్వంచుతుంటే మీరు భుజాలు ఎగరేస్తారా?

(సభలో నవ్వులు)

శ్రీ కె. విద్యాధరరావు:– మంచిని సమర్థిస్తాము. మంచిని సమర్థిస్తాం. అధ్యక్షా, గత సంవత్సరం ప్లాన్‌లో 60 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరు అయితే వాటిని ఎక్జిక్యూట్ చేయ లేదని ఒక ఆరోపణ చేసారు. 157 మండలాలో అంటే ఇంకా 97 ఆసుపత్రులు 1990–91 లో పెట్టాలి. మంత్రి గారు జవాబు చెబుతూ 8వ పంచవర్ష ప్రణాళిక, 9వ పంచవర్ష ప్రణాళిక అన్నారు. అంటే ఇంకా 10 సంవత్సరాల తరువాత పెట్టే దానికి ఇవ్వాళ ప్రతిపాదనలు ఏమిటి? వారు స్పష్టంగా చెప్పారు. గతంలో 157 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పూర్తి చేయాలను కుంటే మార్చి నెలాఖరుకు 60 ఆరోగ్య కేంద్రాలు పూర్తి చేస్తాము మిగితా 90 ఆరోగ్య కేంద్రాలు 1990–91 లో పూర్తి చేస్తామన్నారు. వాటి గురించి సమాధానం చెప్పమంటున్నాము. రు. 1700 కోట్లు అంటే చివరకు అమలు పరచే సరికి మొత్తం డ్రైవర్ట్ చేశారు. అరచేతిలో వైకుంఠం చూపించి వారినే, ప్రాణాళిక మొత్తం డ్రైవర్టు చేసారనే గతంలో ఆ ప్రభుత్వం మీద ఆరోపణ చేసారు. దానిని ఆధారంగా చేసుకుని మేము ఈ ప్రభుత్వాన్నే డిమాండ్ చేస్తున్నాము. గత సంవత్సరం మీ ప్లాన్ ప్రకారం, పథకం ప్రకారం మీరు చేసిన కార్యక్రమాలను, లక్ష్యాలను ఒక శ్వేత పత్రం ఈ సభలో ప్రకటించాలని నేను డిమాండు చేస్తున్నాను. డ్రైవర్టు చేసిన వాటిలో స్పెసిఫిక్‌గా ఆన్సర్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. జి. కుత్తూహలమ్మ:– ఇది అసలు ఈ ప్రశ్నకు సంబంధించిన సప్లిమెంటరీగా నాకు అనిపించడం లేదు. సపరేట్‌గా క్వశ్చన్ చేస్తే పూర్తి వివరాలతో జవాబు చెబుతానని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Sri K. Vidyadhara Rao:- Sir, they have not established those centres and...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- శ్రీనివాసులురెడ్డి గారు అడిగిన దానిలో ఫర్దర్‌గా ఇది కూడా అడిగారు. అసలు ఈ ప్రశ్న సెకండరీ లెవల్ హాస్పిటల్స్ విషయానికి సంబంధించి. మీరు కూడా పర్‌స్యూ చేసారు. మీరు ఇంకేదయినా అదనంగా అడిగితే - ఏదయినా సమాచారం ఉంటే వారు చెబితే నాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ సభలో శ్వేత పత్రం ప్రకటిస్తారా? వారిని చెప్పమనండి. ప్లానును ప్రకారంగా ఆర్థికంగా 1989-90-91 మీద ఏదయితే కార్యక్రమాలు రూపొందించారో, ఏమి సాధించారో, మీ లక్ష్యాల గురించి శ్వేత పత్రం ఈ సభలో ప్రకటిస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ ప్రశ్నకూ, శ్వేత పత్రానికీ సంబంధం ఏమిటి?

శ్రీ కె. విద్యాధరరావు:- తీవ్రమయిన ఆరోపణ సర్. 60 ఆరోగ్య కేంద్రాలు మంజూరయితే చేపట్టలేదు. They have not established 60 Primary Health Centres...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బడ్జెటు అప్పుడు డిమాండ్ చేయవచ్చు. This is confined only to 37 hospitals foreign aid i.e., the second grade hospitals and the foreign aid.

Sri K. Vidyadhara Rao:- Sir, I do concede. It has gone a little out of the scope of the question but in the larger interest of the State and in the public interest, as the Hon'ble Speaker, you have got to take care of the interest of the State.

Sri Nallapareddy Srinivasul Reddy:- The allocation for 60 primary health centres have been diverted.

Sri K. Vidyadhara Rao:- That is what we wanted to know.

Mr. Deputy Speaker:- That is a different issue.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– విద్యాధరరావు గారికి తెలియ దని కాదు. ఈ క్వశ్చన్‌పై ఎట్టువంటి డ్రైవర్సిఫికేషన్ అయింద్రో అందరూ చూస్తున్నారు. దయచేసి కమ్ బ్యాక్ టు ది క్వశ్చన్. శ్రీనివాసులురెడ్డిగారు అడిగిన ఫస్ట్ పార్ట్‌కు వారు సమాధానం చెప్పారు. ఇప్పుడు విద్యాధరరావుగారు అడిగే ప్రశ్నకు ఇన్‌ఫర్మేషన్ ఉండదు కనుక దయచేసి క్వొం సేవ్ చేయండి. ఇట్లా ఆర్గ్యుమెంట్ చేయడం వల్ల లాభం లేదు. క్వశ్చనవర్ కాదండి. ఈ క్వశ్చన్‌కు సంబంధించి అడగండి.

శ్రీ కె. విద్యాధరరావు:– శ్వేత పత్రం సభలో పెడతారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– విద్యాధరరావుగారూ సంబంధం లేని విషయాలు ఎలా చెబుతారు. రేపు పెడతారా, ఎప్పుడు పెడ తారు అంటే ఎలా? ఎక్స్‌ట్రార్డినరీగా ఏదో ఒక్కటి చేసాము. పంచాయతీరాజ్ విషయంలో. మీరు వేరే ప్రశ్నలు వేయండి.

శ్రీ కె. విద్యాధరరావు:– వెల్‌ఫేర్ ఆఫ్ ది స్టేట్ సర్...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రతీదీ వెల్‌ఫేర్ ఆఫ్‌ది స్టేటే. మిగతా అజెండాలోని విషయాలు కూడా వెల్‌ఫేర్ ఆఫ్ ది స్టేట్.

శ్రీ కె. విద్యాధరరావు:– సమయం చెప్పలేకపోతే ప్రజలు ఉన్నారు. గమనిస్తారు. There has been a very strong allegation by the Ex-Minister and their own Member.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– క్వశ్చన్‌కు కన్‌ఫైన్ కండి. ఏదయినా చెబుతారు కానీ... come back to the Question. It is not a good trend. I earnestly appeal to Sri K. Vidyadhara Rao, through you Sir, relevant supplementaries you can ask. Sufficiently more than usual supplementaries were put. Let us save time. Daily we are spending more time on Question Hour. Let us do other business. Three days' accumulated business is posted for to-day.

శ్రీ కె. విద్యాధరరావు:– అయ్యా- మీరు సప్లమెంటరీకి అవకాశం ఇవ్వారు. అది కూడా–వేస్టు. అంటే ఎట్లా? ముందు అడిగినప్పుడు సమాధానం ఇచ్చి ఉంటే it would have been better....You have not corrected your own

Member; when you have given an opportunity to your own Member.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సభ్యులు ఆ క్వశ్చన్ అడిగినా కూడా మంత్రిగారు రిప్లయి చెప్పలేదు. దానిని మీరు పర్స్యూ చేసారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఫండ్స్ డైవర్ట్ చేసారు. 8వ, 9వ పంచవర్ష ప్రణాళిక అంటున్నారు.

శ్రీ ఏ. మాధవరెడ్డి:– 60 పబ్లిక్ హెల్త్ సెంటర్స్ ఎందుకు కాన్సిల్ చేస్తారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇది ఇర్రెలవెంట్. శ్రీనివాస్లు రెడ్డిగారు మీకంటే సమర్థవంతంగా ఆయన డిఫెండు చేసుకున్నారు. అక్కడికి వదిలేయండి. దయచేసి కూర్చోండి.

అంశకాలిక అధ్యాపకులను లేనం చేయుట

56–

*3953– సర్వశ్రీ సివాచ్. విద్యాసాగరరావు (మెట్పల్లి), సి.నర్సిరెడ్డి (మక్తల్), యస్.చంద్రబాబునాయుడు (కుప్పం), పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల), డి. వీరభద్రరావు (అనకాపల్లి), జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం), జి. నాగిరెడ్డి (ధర్మవరం), పి. నాగేశ్వరరావు, సివాచ్. విఠల్రెడ్డి, మహమ్మద్ రజబలి, డి. చిన్నమల్లయ్య, కె. బిక్షం, జి. యాదగిరిరెడ్డి, పి. నారాయణరావు, యం.బి. చౌహాన్:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1990, ఆంధ్రప్రదేశ్ కళాశాల సర్వీస్ కమీషన్ చట్టాన్ని సవరించిన తర్వాత ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలలో అంశకాలిక ప్రాతిపదికపై పనిచేస్తున్న అధ్యాపకులను లేనం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదా;

(ఆ) అయినచో, అందుకుగల కారణాలెవ్వి?

ముఖ్యమంత్రి తరఫున, పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ పి. వెంకట్రావు):–

(అ) (ఆ) 1990లో 25వ చట్టంద్వారా సవరించిన ఆంధ్ర ప్రదేశ్ కళాశాల సర్వీసు కమీషన్ చట్టపు నిబంధనలు దానిక్రింద

జారీచేసిన నియమావళి ప్రకారం పార్టిసిపేషన్ లెక్చరర్లు నేరుగా విలీనం చేయడానికి అర్హులు కారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా· ముఖ్యమంత్రిగారు ఇచ్చిన జవాబు ఈ జవాబు ఏవిధంగా ఉందంటే కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడి పోయినట్లుగా ఉంది· ఈ ప్రశ్నకు సప్లిమెంటరీ వేసే ముందు మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి ఒక మనవి చేయదలచుకున్నాను· ఈ పార్టిసిపేషన్ లెక్చరర్లు గతంలో···

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా,···

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గంట దాటిపోయాము· మళ్లీ డిస్కషన్‌లా అవుతుంది·

Sri P. Nageswara Rao:– Sir, they have promised already. it is a pertinent question and important question which they have to answer. Each Party must be given time for this. లేకపోతే అరగంట చర్చకు అవకాశం ఇవ్వండి· We don't leave it.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నాగేశ్వరరావుగారూ షార్ట్ డిస్కషన్‌లో పెట్టుకున్నాము· ఇది ఉంది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఇది చాలా ముఖ్యమయిన విషయం· అవకాశం ఇవ్వండి· వాళ్లు నిరాహార దీక్ష చేస్తే వాళ్లలో రేపెవరయినా చచ్చిపోతే ముఖ్యమంత్రిగారు ఏమీ చేస్తారు? వన్ ఈచ్ ఇవ్వాలి·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అందరూ ఒకేసారి మాట్లాడితే ఎలా?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ఈలోపల అయిపోయేది సమస్య· ముఖ్యమంత్రిగారు జవాబు చెబితే·

శ్రీ డి· శివరామరాజు (అత్తిలి):– మామీ ఇచ్చారు· ఇక్కడయినా న్యాయం చేయకపోతే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– శివరామరాజుగారూ కొన్ని ఐటెమ్స్ మీద రెండు గంటల డిస్కషన్‌కు సెలక్ట్ చేయడం జరిగింది· దానిలో ఇది కూడా ఉంది·

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– నాకు అవకాశం ఇచ్చారు. నన్ను చెప్పనివ్వకుండా మీరు అందరితో మాట్లాడించారు. నన్ను చెప్పనివ్వండి. అధ్యక్షా, పార్ట్ టైమ్ లెక్చరర్స్ సమస్య శాసన సభలో నాగేశ్వరరావుగారు, నర్సిరెడ్డిగారు చాలా సందర్భాలలో ప్రస్తావించారు. కానీ సరైన సమాధానం రావడం లేదు. ఈ పార్ట్ టైమ్ లెక్చరర్స్ ఒకసారి ముఖ్యమంత్రిగారి ఇంటి ముందు ధర్నా చేశారు. లాఠీ ఛార్జి కూడా చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు దయచేసి ఆ విషయాన్ని మనసులో నుండి తీసివేయాలి. ఒకవేళ మనసులో పెట్టుకుంటే వారు ఇచ్చే జవాబు కూడా సక్రమంగా ఉండకపోవచ్చు. ఆ లెక్చరర్స్ 7 రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. ఎవరు ఆమరణ నిరాహార దీక్ష చేసినా పొట్టి శ్రీరాములు తరువాత ఎవరు మరణించలేదని నిన్న ఉప సభాపతిగారు చెప్పడం జరిగింది. అధ్యక్షా, నేను ఎందుకు చెబుతున్నానంటే సచివాలయం వద్ద టెంట్ వేసుకుని ఆమరణ నిరాహార దీక్షలో వున్న వారితో బాటు చాలా మంది వున్నారు. ఆ సమస్యలన్నీ జీరో అవర్‌లో లేవనెత్తుతున్నాము. వాస్తవానికి బుద్ధ విగ్రహం పడి ఏ విధంగా తలలేదో అదేవిధంగా ఈ సమస్యలు తేలడంలేదు. దయచేసి ముఖ్యమంత్రిగారు ఈ పోర్ట్‌ఫోలియో మంత్రిని రోజుకు ఒకసారి అక్కడకు వెళ్లి చూచిరమ్మంటే మంచిది. ఈ శాసన సభలో సమయం వేస్ట్ కాదు. కాలేజ్ సర్వీస్ కమీషన్ అమెండ్‌మెంట్ ఆఫ్ 90 వచ్చిన తరువాత గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలలో, జూనియర్ కాలేజీలలో పనిచేస్తున్న ఈ పార్ట్ టైమ్ లెక్చరర్స్‌ను అబ్జర్వ్ చేసుకోవడానికి గతంలో జి.ఓ.ఎం.ఎస్. నెం. 122, తేదీ 5-3-1982, మరియు జి.ఓ.ఎంఎస్.నెం. 13, జి.ఎ.డి. తేదీ 29-8-83 యిచ్చి ఈ మాదిరిగా గతంలో ఇలాంటి పార్ట్ టైమ్ లెక్చరర్స్‌ను పర్మనెంట్ చేశారు. గవర్నమెంట్ కాలేజీల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ లెక్చరర్స్ ఈవిధంగా ప్రభుత్వ ఉత్తర్వులు తేసి పర్మనెంట్ చేయబోతున్నారా? రెండవది ప్రయివేట్ కాలేజీలో వున్న ఈ కాలేజ్ సర్వీస్ కమీషన్ అమెండ్‌మెంట్ పాస్ అయిన తరువాత ప్రయివేట్ మేనేజ్‌మెంట్‌కు ఇచ్చినారు. అక్కడ కూడా పార్ట్‌టైమ్ లెక్చరర్స్ పని చేస్తున్నారు. సెవెన్ మెంబర్స్ రిక్రూట్‌మెంట్ కమిటీని వేసినారు. ఆ సెవెన్ మెంబర్స్ కమిటీ ఇంతవరకు ఏమీ చేయలేదు. కాబట్టి ప్రయివేట్ మేనేజిమెంట్ వారు అడ్వర్‌టైజ్ చేసి అబ్జర్వ్ చేసుకోడానికి వెంటనే చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– ఈ సబ్జెక్టును నేను డీల్ చేసి నాను కాబట్టి విద్యాసాగరరావుగారితో దీనిని అమెండ్ చేసినప్పుడు కూడా చర్చించాము. సభ్యులందరితో దీని విషయం చర్చించాము. నా ఇంటి దగ్గర ధర్నా చేసినందువల్ల కోపం అనేది యదార్థం

కాదు. ఆ తరువాత కూడా అనేక దఫాలుగా వారితో సమావేశం జరపడం జరిగింది. అబ్జర్వ్ అనే పదానికి దీనిలో స్కోప్ లేదనేది ఆ రోజు డిస్కషన్‌లోనే నేను చెప్పడం జరిగింది. అబ్జర్వ్ కాదు. వాళ్ల ఎక్స్‌పీరియన్స్‌కు వెయిటేజ్ ఇచ్చి ప్రిఫరెన్స్ ఇవ్వడం జరుగుతుంది. 400 మంది జూనియర్ లెక్చరర్స్‌ను రిక్రూట్ చేస్తే వాళ్లలో 73 శాతం ఉద్యోగాలు వచ్చినాయి. తిరిగి మరల మేము పి.హెచ్.డి. చదివామని, ఎం.ఫిల్., చదివామని మా మెరిట్ మాట ఏమిటి అన్న వాళ్లకు కూడా సంతృప్తికరంగా ఒక పద్ధతి ప్రకారంగా పోవడం అనేది దీనివల్ల ఏదన్నా ఇబ్బంది వస్తే కోర్టుకు పోవడం, కాలేజీలు ఇబ్బంది పడకుండా వుండాలనేది ప్రభుత్వ ధ్యేయం కాబట్టి రెండింటినీ ఆలోచన చేయడం జరిగింది. ప్రయివేట్ మేనేజ్‌మెంట్ వారు కూడా ఈ రూల్స్‌ను సరిగ్గా అబ్జర్వ్ చేయడానికి వాళ్ల సెవెన్ మెంబర్స్ కమిటీలో సర్వీస్ కమీషన్ వాళ్ల మెంబర్‌ను కూడా వేయడం జరుగుతుంది. అందువలన సర్వీస్ కమీషన్ ఎప్పుడు చేస్తే అప్పుడే ప్రయివేట్ కాలేజీలలో రిక్రూట్‌మెంట్ – వాళ్లకు ప్రియారిటీ ఇచ్చి చేయడం జరుగుతుంది. సాధ్యమయినంత వరకు ప్రయివేట్ కాలేజీలలో వుండే వారికి మేనేజ్‌మెంట్ అనుమతి వున్నది కాబట్టి వీరిని అబ్జర్వ్ చేయడంలో ఇబ్బంది వుండదని నా అభిప్రాయం. పోతే ఇలాంటి అడ్డంకులు వున్నట్లయితే ప్రభుత్వం యూనివర్శిటీ సభ్యులు వున్నారు. ప్రభుత్వ నామినీ లేక ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ వాళ్ల నామినీగా వున్నారు. వీటన్నిటిలో సర్వీస్ కమీషన్ మెంబర్స్ వున్నారు కాబట్టి మేనేజ్‌మెంట్ తప్పు చేయకుండా వారికి ప్రియారిటీ ఇచ్చేటట్లు చేస్తామని చెప్పడం జరిగింది. తిరిగి వారు ఒక్కటే అడుగుతున్నారు. ఒక వారం రోజుల ముందర కూడా నా దగ్గరకు వచ్చి అడిగారు. మేము 7 సంవత్సరాలు, 5 సంవత్సరాల నుంచి ఉద్యోగాలు చేస్తున్నామ్ము. మాకు ఇప్పుడు ఎం.ఎ., ఎం.ఎస్సీ., ఆ సబ్జెక్ట్‌ను మీద టెస్ట్ పెడితే కష్టంగా వుంటుందని, మా టీచింగ్‌లో టెస్ట్ పెట్టండి, సబ్జెక్ట్ కంటే టీచింగ్‌లో మమ్ములను పరీక్షించండి అన్నారు. అందుకు కూడా సర్వీస్ కమీషన్ వాళ్లు ఒప్పుకున్నారు. అయితే కనీసం రెండున్నర సంవత్సరాలు సర్వీసు అయినా వుండాలి. మినిమమ్ అనే ధోరణిలోకూడా చూస్తున్నాము. ఈ సమస్యను పరిష్కారం చేస్తాము. అక్కడ సత్యాగ్రహానికి కూర్చున్న సంగతి నాకు తెలుసు. వారు నన్ను కలుసుకుంటున్నారు. వారికి నేను చెబుతున్నాను. మీమీ ఇస్తున్నాను. అందరికీ సహాయం చేయడంలో ప్రభుత్వం ప్రియారిటీ ఇస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– గతంలో స్టేడ్‌చేసినాను. ఆ జి.ఓ.లో మూడు సంవత్సరాలు తీసి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జవాబు సబ్‌స్టాన్షియల్‌గా వచ్చింది. ముఖ్యమంత్రిగారు జవాబు ఇస్తూ ఆటోమాటిక్‌గా అబ్జర్వ్ చేసుకుంటారన్నారు.

(అంతరాయం)

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఈ రెండు జీ.ఓ.లు 79 మరియు 1982 మధ్యన ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బి.ఎ.సి.లో మనమే గదా నిర్ణయం చేసినది. ఒకే సప్లిమెంటరీతో....

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– జవాబు రాలేదు. ఈ మూడు సంవత్సరాలలో ఈ జీ.ఓ.ల ద్వారా ఏ కండిషన్ లేకుండా వీరికి కూడా ఎందుకు వర్తింప చేయరు?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– గం. 9–30 తరువాత ఒక సప్లిమెంటరీ అనే సాంప్రదాయాన్ని పాటించుకుంటూ వచ్చినాము. ఇప్పుడు ఈ విధంగానే సప్లిమెంటరీలు అడుగుతూ పోతే ....

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– గౌరవనీయ రామచంద్రారెడ్డిగారు ఈ విధంగా మధ్యలో కల్పించుకోవడం మంచిది కాదు. ఇది అన్యాయం చేయడం అవుతుంది. నేను స్పెషియల్‌గా క్వచ్చన్ వేసినాను. దానికి జవాబు రాలేదు. తమరు రికార్డ్ తీసి చూడండి. జవాబు వచ్చిందేమో. 1979–82 ఈ మూడు సంవత్సరాలలో...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అప్పుడు చేసి వుండవచ్చు. ఇప్పుడు చేయడం లేదని అంటే...

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– కారణం అడుగుతున్నాను. వారు టైస్ట్ అంటున్నారు. స్క్రీన్ చేయడానికి అలా అంటున్నారు. వారి జీవితాలలో మళ్ళీ వేరే ఉద్యోగం చేస్తామనేది లేదు. పర్మనెంట్‌గా సెటిల్ అయిపోయినారు. కొన్ని వేల కుటుంబాల సమస్య ఇది. ఈ లైన్‌లోనే చేయడానికి వారికి ఇబ్బంది ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇది రెండు గంటల డిస్కషన్‌లోనే వస్తున్నది.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– వారి ఇబ్బంది ఏమిటో అర్థం గావడం లేదు.

శ్రీ ఎన్.టి. రామారావు:– ఇప్పుడు గౌరవనీయ ముఖ్య మంత్రిగారు, సభా నాయకుడు స్టేట్‌మెంట్ ఇచ్చారు. కానీ దీని వలన సమ్మె విరమిస్తుందా అని వారిని అడుగుతున్నాను. కాబట్టి ఇది చాలా ముఖ్యమైన సమస్య. ఏడుగురు సమ్మె చేస్తున్నారు. ఇద్దరు ప్రాణాపాయ స్థితిలో వున్నారు. అసలు వుద్దేశ్యం తెలుసుకోకుండా ఊరికనే కేవలం ఈ హౌజ్‌లో స్టేట్‌మెంట్ ఇస్తున్నామ్ము. దీని వలన సమస్య సమసిపోతుంది అంటే మాత్రం నాకు ఏమీ అంగీకారం కాదని సవినయంగా మనవిచేస్తున్నాను. అసలు వారిని ఎందుకు అప్పాయింట్ చేశారు? లెక్చరర్స్‌గా వారు పని చేస్తున్నారు. కాలేజ్ సర్వీస్ కమీషన్ వున్నది.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ...

మిషన్ డెప్యూటీ స్పీకర్:– మధ్యలో ఇంటర్‌ఫియర్ కావద్దు చంద్రబాబునాయుడుగారు మీరు లేస్తే వారు (అధికారపార్టీకి చెందినవారు) లేచిపోతారు. దయచేసి అందరూ కూర్చోవాలి. అపోజిషన్ లీడర్ మాట్లాడేటప్పుడు అబ్జెక్ట్ చేయకూడదు.

(అంతరాయం)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు కానీ, ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేటప్పుడు కానీ ఎవరు మాట్లాడకూడదు, ఇలా చేయకూడదని అనుకున్నాము. అది గౌరవించాలి. ఈ రకమైన ఇంటరప్షన్ మంచిది కాదు.

Sri P. Ramachandra Reddy:– Sir, we entirely agree with elderly Members of the House and to what Sri B. Venkateswara Rao has said. ఈ రోజు ఎన్.టి.రామారావుగారువున్నారు గనుక వారి ముందు నేను చెప్పదలచుకున్నాను. వారు శక్తిమంతులు, వారికి భాషవున్నది గనుక చెప్పగలుగుతారు. వారి వెనుక ముగ్గురి సహాయం అవసరం లేదు. అలాగే విద్యాధరరావుగారు కంఠం ఎత్తి చెప్పగలుగుతారు. ఆయన మాట్లాడేటప్పుడు ఇంకా సలుగురు చేతే మేము వినే పరిస్థితితో లేము. కాబట్టి ప్రతిపక్ష నాయకుడు మా సహాయానికి రావాలి. వారు నిలబడ్డప్పుడు కానీ, మేము నిలబడ్డప్పుడు కానీ ఎవరుకూడా ఇంటరప్ట్ కావద్దు. దయచేసి వారు లేచినప్పుడు 5, 6 మంది లేచే పద్ధతి అక్కడ వున్నది కాబట్టి దానిని ఆపే ప్రయత్నం చేయాలి.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, గౌరవనీయ రామచంద్రారెడ్డిగారు చెప్పారు. సంతోషం. ధన్యవాదాలు. కానీ వారి పార్టీ మనుషులు ఎంత మంది లేచారో అర్థం చేసుకోవాలి. దానికి కారణం ఏమిటో చెప్పాలి. కేవలం ఒక విషయానికి, ఒక నియమానికి బద్ధులై వుంటే మంచిది. మీ పార్టీని కూర్చోబెట్టండి. మా పార్టీ వారిని లేపుతామంటే మాత్రం బాగుండదు. అధ్యక్షా, కాలేజ్ సర్వీస్ కమీషన్ ఉన్నది. ఎవరిని ఈ విధంగా నిర్ణయించారో అర్హత ప్రకారం అన్నీ పూర్తిగా అప్పగించి 9.50 ఉ. నిర్ణయించడం జరిగింది. కాబట్టి యిటువంటి సందర్భంలో పార్టీ టెమ్ లెక్చరర్స్‌గా అన్ని అర్హతలు ఉన్నవారే అని సాగనిచ్చినప్పుడు, అటువంటి వారిని అవసరం అయితే టెస్ట్‌పెట్టాలని, వెంటనే రెగ్యులరైజ్ చేస్తే బాగుంటుంది. మీగోడు వినిపించుకోము మీ ఆచూకీ పట్టించుకోము అంటే సమంజసం కాదని మనవి చేస్తున్నాను. కాబట్టి గౌరవ సభానాయకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. ఈనాడు యిది అతి ముఖ్యమైన సమస్య. ఏమీ నిర్లక్ష్యం చేయవద్దు. గతంలో మీరు విద్యాశాఖ మంత్రి, దాని విషయంలో శ్రద్ధ తీసుకొని అర్హత గుర్తించి వారి జీవనానికి హామీయిచ్చి, వారిని ఈ మరణావస్థ నుంచి తప్పించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వర రావు:– మా విజ్ఞప్తి ఏమిటంటే, వారు చాలా దీనావస్థలో వున్నారు. గతంలో వారు చెప్పారు. దానికి కట్టుబడి వుండాలని చెబుతున్నాను. అనాడు వారు ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా వున్నారు. నేడు చీఫ్‌మినిస్టర్‌గా వున్నారు. ఎక్కువ అధికారాలు వున్నాయి. ఫ్లోర్ ఎస్యూరెన్స్ దిస్ అసెంబ్లీ. కాలేజ్ సర్వీస్ కమీషన్ చట్టం తీసుకువచ్చి మీరు సింపతిటిక్‌గా ఆలోచించాలి. వెయిటేజ్ యిస్తామని ప్రామిస్ చేశారు. ఐ థాంక్యూ ఫర్ దట్ రిమెంబరెన్స్ రామారావుగారు అన్నట్లు వారు అమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. Let us be sympathetic towards them. 7 రోజుల నుండి వారికి కొంత డిటీరియరేషన్ కూడా అయింది. సహృదయంతో సమస్య పరిష్కారంచేసి మీరు వెయిటేజ్ అన్న దానిని క్లారిఫై చేస్తే బాగుంటుంది అని అడుగుతున్నాను. మౌఖిక పరీక్ష కాకుండా టెస్ట్ ఇన్‌టీచింగ్ పెట్టడానికి ఆలోచన చేస్తామని సర్వీస్ కమీషన్‌కు అప్పగించింది. దానికి మీరు కమిట్ అవ్వండి. వాళ్ళు లేవడానికి విజ్ఞప్తి చేద్దాము. నా కోరిక ఏమిటంటే ప్రెషర్స్‌తో పాటు రిటెన్‌టెస్ట్ పెట్టకుండా వేరే టెస్ట్ పెట్టండి. 7, 8 సంవత్సరాలుగా సంసార జీవితంలో వుండి వారు చాలా యిబ్బందులతో మెంటల్‌గా, బయోలాజికల్‌గా వాళ్ళు అలసిపోయి వుంటారు. అందుకని ప్రెషర్స్‌తోపాటు టెస్ట్‌పెట్టి పరిస్థితి కాకుండా సెపరేట్‌గా టెస్ట్ పెట్టడానికి అంగీకరించమని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారికి పార్ట్‌టైమ్ లెక్చరర్ల బాధలు

తెలుసు. దయచేసి కన్సిడరేషన్ యివ్వమని కోరుతున్నాను. Let us all come to the conclusion and appeal to them to withdraw their hunger strike. వెయిటేజ్ యిస్తామని ప్రామిస్ చేస్తే కన్‌క్లూజన్‌కు వచ్చి వారు విత్‌డ్రా చేసుకుంటారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రామారావుగారు చెప్పారు. నాగేశ్వరరావుగారు చెప్పారు. చాలు.

బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నేను యిప్పుడు వారి క్యాంపు నుండే వస్తున్నాను. నాగేశ్వరరావుగారు చెప్పినదానిని నేను బలపరుస్తున్నాను. 7, 8 సంవత్సరాలనుండి చేస్తున్న వాళ్లు వున్నారు. వయోపరిమితి దాటింది. వారికి వేరే అవకాశం ఉండదు. దయచేసి మనం వారికి పరీక్ష కాకుండా ఓరల్ టెస్ట్ పెట్టి అబ్‌జార్బ్ చేయడానికి హామీ యివ్వాలని కోరుతున్నాను. మీరిచ్చిన వాగ్దానం నిలబెట్టుకున్నట్లు అవుతుందని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు అంగీకరించాలని వారికి విజ్ఞప్తి చేస్తూ, వారిచ్చిన హామీని నిలబెట్టుకోమని, వారిని సమాధానం చెప్పమని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, వారం రోజుల నుండి నిరాహార దీక్ష జరుపుతున్నారు. ఆమరణ నిరాహార దీక్ష, వారు చెప్పే మాటలను బట్టి చూస్తే పరిస్థితి చాలా చెడిపోయిందని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈ సమస్య పరిష్కారం చేస్తామనే భావన వారికి కావాలి. యిప్పుడు పరిష్కరించుకోవడంలో యిబ్బంది లేదు. గతంలో 1979 నుండి 82 వరకు ఈరకమ్మైన ఉద్యోగులను అబ్‌జార్బ్ చేసినారు. ఇప్పుడు అదేవిధంగా చేయడం మంచిది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– విద్యాసాగరరావుగారు కూడా యిదే సజెస్ట్ చేశారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– వారు చాలా బాధ పడుతున్నారు. అడవాళ్లు కూడా వాళ్లలో ఉన్నారు. వాళ్లను సింపతిటిక్‌గా చూడండి. మీ యింటిముందర ధర్నా చేశారు. పోలీసులు లాఠీ దెబ్బలు కొట్టారు. మీరు వెళుతుంటే మీ మోటారుకు అడ్డం వచ్చి నినాదాలు చేసిన విషయం కూడా నేను ఎరుగుదును. పోలీసులు కొట్టడం మీద వారు చాలా యాజిటేట్ అవుతున్నారు. ప్రభుత్వం వారికి సౌకర్యం కల్పించడానికి ముందుకు వస్తే బాగుంటుంది.

నేను మూటిగా అడుగుతున్నాను. 1979 – 82లో జి.వో. ప్రకారం అబ్‌జార్బ్ చేసుకున్న విధంగా యిప్పుడు అబ్‌జార్బ్ చేయడానికి వీలవుతుందా లేదా అనే మాట చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అందరికీ ఒకేసారి చెబుతారు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– అధ్యక్షా, కాలేజీ సర్వీస్ కమీషన్ ఎమెండ్‌మెంట్ సందర్భంగా, విద్యాశాఖ మంత్రిగా ఈ శాసనసభలో మాట్లాడుతూ, వారికి సర్వీస రూల్స్ చేకూరుస్తానని హామీ యిచ్చినారు. విద్యాధరరావుగారు వేసిన ప్రశ్నకు ముఖ్యమంత్రిగారు స్పందించి ఎస్యూరెన్స్ యిచ్చారు కానీ, ముఖ్యమంత్రిగారిని ఈ పార్ట్‌టైమ్ లెక్చరర్ల గురించి సింపతిటిక్‌గా ఆలోచించమని కోరుతున్నాను. గత 7, 8 సంవత్సరాలనుండి వేరియస్ కాటగరీస్‌లో ఉన్నారు. ఆ విధ్యోగుల అభిప్రాయం ఆమోదించి ముఖ్యమంత్రిగారు ఈ శాసనసభలో హామీ యిచ్చారు. మా ఉద్యోగుల సమస్య పరిష్కారం కాకుండానే నోటిఫికేషన్ యిచ్చి రిక్రూట్‌మెంట్ చేయబోతున్నారు అనే అభిప్రాయంతో వారు ఉన్నారు. మాకు ప్రభుత్వం సహాయం చేయాలంటే, రేపు రిక్రూట్‌మెంట్ జరిగిపోతే మాకు ఎక్కడ ఎకామడేట్ చేస్తారు అని వారు అడుగుతున్నారు కాబట్టి, కాలేజీలల్లో రిక్రూట్‌మెంట్‌కు యిచ్చిన నోటిఫికేషన్ విత్‌డ్రా చేసి, తాము హామీ యిచ్చిన ప్రకారం ప్రతిపక్ష నాయకులతో కానీ, లేక ఒక మంత్రి గారితో కానీ డెలిగేట్ కమిటీని వేసినట్లయితే ఈ యిస్యూకు సర్వీస రూల్స్ పరిష్కారం చేయడానికి మనకు వీలవుతుంది. వాళ్లు కోర్టుకు వెళ్లినా ఇంప్లీక్షేషన్ లేకుండా సహాయం చేయండని కోరుతున్నాను. 7 రోజుల నుండి నిరాహార దీక్ష చేస్తున్నారు కాబట్టి ముఖ్యమంత్రిగారు జాప్యం చేయకుండా వెంటనే ఒక సమావేశం ఏర్పాటుచేసి అసెంబ్లీలో ప్రకటన చేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. ముఖ్యమంత్రిగారు సుముఖంగా వున్నారు. వారికి మంచిచేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ యం. ఓంకార్ (నరసంపేట):– అధ్యక్షా, మిత్రులు గౌరవనీయులైన ఎర్రన్నాయుడు గారు చెప్పినట్లుగా, వారు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవడానికి కారణం ఏమంటే, కాలేజీ సర్వీసు కమీషను రిక్రూట్‌మెంటు కొరకు నోటిఫికేషను యిచ్చింది, రిక్రూట్‌మెంట్ అన్నది సాంక్షన్ పోస్టులకు జరుగుతుంది, సాంక్షను పోస్టు భర్తీ చేసిన తరువాత పార్ట్ టైము లెక్చరర్సును అబ్జార్బ్ చేసుకోడానికి లేకపోతే రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం లేకుండా పోతుంది అని ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా రెండు విషయాలు చెబుతున్నాను. మొదటిది, మీరు, వీరి సమస్య తేలే వరకు రిక్రూట్‌మెంటు ఆపి వేయండి. రెండవది,

వీరిని రెగ్యులరైజ్ చేయడానికి – యిదివరకు మనము అనుసరించిన పద్ధతి వుంది. కొన్ని డిపార్టుమెంట్ టెస్టులను పెట్టి – స్పెషల్ క్వాలిఫైయింగ్ టెస్ట్ అని పెడుతూ వచ్చాము – వారి కొరకు కూడ – వేరే స్పెషల్ క్వాలిఫైయింగ్ టెస్టు పెట్టండి. ఫ్రెష్‌గా రిక్రూట్ అయ్యే వారితోపాటు కూర్చోమనడం మంచిది కాదు. ఈ రెండు అంగీకరిస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా,.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏమండి. అచ్చంగా మీకేనా? మీ లీడరు మాట్లాడారు, అన్ని పార్టీలకు అవకాశం యివ్వాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను క్వశ్చన్ వేశాను, అంత డిస్క్రిమినేషన్ ఎందుకు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– తక్కిన వారికి ఎందుకు యిచ్చాము, మీ లీడరు మాట్లాడారు. కొన్ని క్లస్టిడరేషన్సు వుంటాయి. అపోజిషను లీడరు గారు ప్రశ్న వేయలేదు. అయినప్పటికి వారికి యివ్వాలి, యిచ్చాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అది కాదు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏమిటీ చంద్రబాబునాయుడు గారు దబాయిస్తున్నారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మేము రిక్వెస్ట్ చేస్తున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దబాయించడం మాత్రము తగ్గించండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మేము ఏమీ దబాయించడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రతి విషయములో లేవడం, దబాయించడం మీకు అలవాటు అయిపోయింది. You cannot cow down the Chair like that.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, పార్టీ బ్లైండ్ లెక్చరర్ల సమస్య గత 7, 8 సంవత్సరాల నుండి నలుగుతున్నది. ఎక్కడా చరిత్రలో లేని విధంగా ఏడు సంవత్సరాలు ఆ ప్రభుత్వములో ఎక్కడైనా ఖాళీ వున్నా భర్తీ చేయకుండా,

ఎన్.యం.ఆర్. అంటూ పార్ట్‌టైమ్ అంటూ రకరకాల పేర్లతో నిరుద్యోగుల్నైన యువకులను తక్కువ రేటుతో తీసుకొని బాండెడ్ లేబరుగా ట్రీట్ చేస్తూ పెట్టారు. ఈ పార్ట్‌టైమ్ లెక్చరర్స్ కూడ పాపం ఏడు సంవత్సరాలు తక్కువ వేతనముతో బాండెడ్ లేబరు మాదిరి ప్రభుత్వానికి పనిచేస్తూ వచ్చారు – ఇతర లెక్చరర్స్ మాదిరిగానే వీరు పనిచేశారు – కాబట్టి కాలేజి సర్వీస్సు కమీషను పెట్టే ముందు, వీరి సమస్యను పరిష్కారం చేసి, కాలేజి సర్వీసు కమీషను పెట్టి వుంటే బాగుండేది గతములో – అట్లా పెట్టకపోవడం వల్ల యీ సమస్య యిట్లా నలుగుతూ వస్తున్నది. ఏమంటే, కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుంది. ఈదినం వారు అడుగుతున్నారు, తేల్చండి అని వత్తిడి చేసి అడుగుతున్నారు, బలవంతం చేస్తున్నారు. కాని నెత్తిమీద రుద్దారు సమస్యలు అన్నింటిని – నేను ముఖ్యమంత్రిగారిని కోరేది – వారికి విద్యా సంస్థలతో సంబంధం వుంది, లెక్చరర్స్ అంటే వారికి సానుభూతి వుంది, వారికి వారితో అవినాభావ సంబంధం వుంది. ఈనాడు వారు నిరాహార దీక్ష చేస్తున్నారు. గతములో ఆ పార్టీ వారు అధికారములో వున్నప్పుడు, ఎన్నోసార్లు పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌ను రెగ్యులర్నైజ్ చేయండి అని మేము వత్తిడి చేస్తే భేషిమ్చుకొని కూర్చున్నారు. అప్పుడు తమరు కూడ అడిగారు అధ్యక్షా. కాని వారు చేయలేదు. చేయకపోయినా ఫర్వాలేదు. ఇప్పటికైనా దయతో వారి సమస్యలను సానుభూతితో పరిష్కరించి వారికి జీవనం కల్పించే విధంగా వారిని అబ్జర్వ్ చేసి, రెగ్యులర్నైజ్ చేయ వలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, చాలా ముఖ్యమైనటువంటి సమస్య అందరు చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఒక విషయం ఒప్పుకోవడం జరిగింది. వీరందరికి సెపరేట్‌గా రిటన్ ఎగ్జామినేషను పెట్టి అవసరమైతే, రిక్రూట్ చేసుకుంటామని–అయితే ముఖ్యమైనటువంటి సమస్య ఏమంటే 31–3–91కి వారి సర్వీసెస్ అన్ని టర్మినేట్ అవుతున్నాయి. ఆవిధంగా టర్మినేట్ గాకుండా మీ యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. అది యివ్వాలని కోరుతున్నాను. రెండవది, ప్రైవేటు కాలేజీలలో వున్న లెక్చరర్స్‌ను ఆ కమిటీ ఏదో రెగ్యులర్నైజ్ చేస్తూం దంటున్నారు. దానివల్ల అవినీతి పెరిగే అవకాశం వుంది. ఎవరు 50 వేలు, లక్ష, యిస్తే వారికి వుద్యోగాలు యిస్తారు. మిగిలిన వారికి యివ్వకుండా పోయే ప్రమాదం వుంది. అందుకని మీ ద్వారా కోరేది – ఎవరైతే పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌గా ప్రైవేటు కాలేజీలలో వున్నారో, వారిని కూడ యీ కాలేజీ సర్వీసు కమీషనుక్రింద తెచ్చి చేయడమో లేకపోతే మొత్తం రెగ్యులర్నైజ్ చేయడానికో చర్య తీసుకోవాలని కోరుతున్నాను – ఇప్పటికే సర్వీస్సు కమీషనుకు నోటిఫై చేశారు. ఆ పోస్టులు ఫిలప్ చేస్తే రాబోయే

రోజుల్లోపలికి తిరిగి వుద్యోగాలు వచ్చే అవకాశం లేదు. ముందే అది స్టాప్ చేసి, వీరందరిని రెగ్యులరైజ్ చేసి – ఎంతవరకు అబ్జార్బ్ చేసుకోవాలో చేసుకొని, తరువాత ఏడ్నెనా వెకన్సీ వుంటే వేరే వారిని తీసుకోవాలని డిమాండు చేస్తున్నాను. ఇంతకు ముందే చెప్పడం జరిగింది. 35 సంవత్సరాల సమస్యలు మాకు యిస్తే అవి అన్నీ మేము పరిష్కారం చేశాము. ఇది పెద్ద సమస్య కాదు. మేమందరం అడుగుతున్నాము, మీరు అడుగుతున్నారని వారు చెప్పారు. వారు అడిగినా యివప్పటికే సాంక్షను చేయలేదు. కాబట్టి చేయాలని అడుగుతున్నాను. ప్రైవేటు కాలేజీల గురించి ముఖ్యమంత్రి గారికి బాగా తెలుసు, ఆయనకు కూడ కాలేజీలు వున్నవి. ఏవిధంగా అవినీతి జరుగుతుందో వారికి అన్ని తెలుసు కాబట్టి వారికి న్యాయం జరిగే విధంగా చర్య తీసుకోవాలి అని కోరుతున్నారు. ఇంకొక చిన్న విషయం. వారందరు ముఖ్యమంత్రిగారి యింటికి వెళ్ళి ధర్నా చేసినప్పుడు అక్కడ లాఠీ చార్జీ చేశారు. అందరికి ఒక ఆలోచన వుంది – ముఖ్యమంత్రిగారి యింటి దగ్గర లాఠీ చార్జీ చేశారు కాబట్టి ఆయన పట్టింపులకు పోతున్నారు అనే అపవాదు, అనుమానం వుంది. దయచేసి, ఆ అనుమానం తీసివేయాలంటే వెంటనే ముఖ్యమంత్రిగారు డిసిషను తీసుకొని యిక్కడనే ఎనౌన్స్ చేస్తే బాగుంటుంది. ఇప్పటికి 7 రోజులు అయింది, ఒకరిద్దరి కండీషను చాలా సీరియస్‌గా వుంది. ఏడ్నెనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే చాలా ప్రమాదం. కాబట్టి మనందరి బాధ్యత కూడ వారిని లేపవలసిన అవసరం వుంది. ఇప్పుడే ఏడ్నెనా ఒక డిసిషను తీసుకొని వారిని లేపితే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను, ఆవిధంగా చేయాలని కోరుతున్నాను.

شری سید سجاد :- پارٹ ٹائم لکچرس جو ٹینک بنڈ پر بھوک ہڑتال کر رہے ہیں انسانیت کے ناطے ان لوگوں کو گورنمنٹ کالجیس میں مستقل طور پر تقرر کرنا چاہئے ۔ وہ لوگ 7 سال اور 10 سال سے پارٹ ٹائم کی حیثیت سے کام کر رہے ہیں ۔ وقتاً فوقتاً اگر انھیں نکال دیتے تو ان لوگوں کی زندگیوں پر برا اثر پڑیگا ۔ میں ہماری جماعت کی جانب سے گورنمنٹ سے اپیل کرتا ہوں کہ ان لوگوں کو مستقل طور پر تقرر کرنا چاہئے ۔

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్ష, అటువైపు సభ్యులైతే నేమి, యిటువైపు సభ్యులైతేనేమి ఉపాధ్యాయులపట్ల చూపినటువంటి దయకు, అభిమానానికి ఒక ఉపాధ్యాయుడిగా మీకందరకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నేను ముఖ్యమంత్రి కాగానే నా ఎడ్యుకేషను డిపార్టుమెంటు వారందరికి ఒకటి మనవి చేశాను. Being a teacher, I don't want this Government to exploit the teachers. ఇదివరకు 400 రూపాయలు యిచ్చి ఉద్యోగాలు చేయించుకున్నారు. గౌరవసభ్యులు మాధవరెడ్డి గారు, సంవత్సరం నుండి ఏమి చేస్తున్నారన్నారు. మొత్తం ఏడు

సంవత్సరాల సమస్య మాధవరెడ్డిగారు అది. అందుకని ఒక్క రోజులో పరిష్కారం అయ్యేది కాదు. నేను ఏనాడు యీ సమస్యను పరిష్కారం చేయడానికి పూనుకున్నానో ఆరోజు విద్యా సాగరరావుగారు అన్నారు యీ జి.వో.ల విషయం ఏమిటి అని. 1985 సర్వీసు కమీషను యాక్టుతో యీ జి.వోలు ఆటోమేటిక్‌గా నల్లిన్‌ఫై అయిపోతున్నాయని ఆరోజే చెప్పాను. ఇప్పటికే రికార్డులో వుంది. తిరిగి వారు అదే అడుగుతున్నారు. పోతే సర్వీసు కమీషను పరిధిలోనే వీరికి మాగ్జిమం సహాయం చేసే దానికి ప్రయత్నము చేసిన దానిలో 73 పర్సంటు వచ్చింది. మరొక ప్రక్క సమస్య వుంది. ఎట్లా, గ్రేడులెన్సు ఏమిటి అని నాగేశ్వర రావుగారు అడిగారు. ప్రతి ఒక సంవత్సరం సర్వీసుకు 2 1/2 10. మార్కులు చొప్పున మాగ్జిమం 5 మార్కులు ఇచ్చి చేయాలని ఉ. అనుకున్నాము. మీరు ఎగ్జామినేషను గురించి అడిగారు. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు, మనం తూర్పునే ఉదయించా లని అనే పని లేదు. నేను ఆ పని చేస్తున్నాను. సర్వీసు కమీషను ఛైర్మన్‌గారిని పిలిచి వారికి ఏవిధంగా ఎగ్జామినేషనులో న్యాయం కలుగజేయగలమని అడిగాను. It is left open వారు రిటన్ ఎగ్జామినేషను తీసుకుంటారా లేకపోతే టేపింగ్ చేస్తారా అనే ఆప్షను ఆ క్యాండిడేట్సుకు ఇవ్వడం జరిగింది. సభ్యులు ఒక విషయం పొరపాటుగా అర్థం చేసుకొంటున్నారు. నోటిఫై చేసిన వారికి ఇప్పుడు రిక్రూట్‌మెంటు అయిపోతుందని. నోటిఫై చేసిన వారికి ఈ పద్ధతిలో రిక్రూట్‌మెంటు జరగబోతున్నది. అందువల్ల ఆ భయం అక్కరలేదు. ఈ విషయాల్నన్నీ Time and again repeatedly I told them. వారికి చెప్పాను. నేను ముఖ్య మంత్రి అయిన తరువాత మూడు దఫాలుగా టైము లేకుండా వచ్చినా నేను ఇంటర్వ్యూ ఇవ్వడం జరిగింది. ఈ పార్టు టైం లెక్చరర్సును లేడీ చేసేవారు మహిళలు. మహిళలు కనుక ప్రత్యే కంగా వారికి టైము ఇచ్చి వారికి చెప్పడం జరిగింది, వారు సాటిస్‌ఫై అయ్యారు. ఇప్పుడు వారు ఎందుకు సత్యాగ్రహానికి కూర్చున్నారో నాకు తెలియదు. వారికి న్యాయం జరుగుతుందని ఈ సభలో హామీ ఇస్తున్నాను. నేను ఆ పని చేస్తాను అని మీకందరికీ మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్సు)

శ్రీ వి. ఇంద్రారెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు తప్పుడు సమాచారం అందజేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో ఇంటరప్షన్. మీరు కూడా నేర్చుకున్నారేమిటి?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– దయచేసి నన్ను మాట్లాడనీయండి. ప్రతిపక్ష నాయకులు శ్రీ రామారావుగారు ఒక మాట అన్నారు. ఇక్కడ హామీ ఇస్తే అది సమస్యగా మిగిలి పోకుండా చేయాలని అన్నారు. ఇంతవరకు నేను ఏ హామీ ఇచ్చినా అది సమస్యగా మిగిలిపోకుండా హామీ మేరకు నిర్వర్తించుకొంటు న్నాను. గతంలో వారు కూడా ఇక్కడ హామీలు ఇచ్చి ఉంటారు, అవి కూడా జరిగి ఉంటాయని నేను అనుకొంటున్నాను. సభలో హామీ ఇచ్చిన తరువాత దానికి న్యాయం చేకూర్చడానికి వెంటనే ప్రయత్నాలు జరుగుతాయని నేను మనవిచేస్తున్నాను. సత్యా గ్రహానికి కూర్చున్న వారి సమస్యలను గురించి ప్రతిపక్ష నాయకులందరూ సభ దృష్టికి తీసుకొని వచ్చారు. మీరు వారితో చెప్పండి. ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. సత్యాగ్రహం అక్కరలేదు, సమస్య పరిష్కారం చేయబడుతుందని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:– ఈ నెలాఖరు వరకు ఆ టెస్టు పెట్టి ఉత్తీర్ణులైన వారిని సెలక్టు చేసేవరకు వారిని కంటిన్యూ చేస్తారా?

Sri Ch. Vidyasagara Rao:– What is the security?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు బాగా అనుభవం ఉన్నవారు. పార్టుటైంకు Where is the question of termination? That, itself, is a part-time. శ్రీ నాగేశ్వరరావు గారికి తెలుసు ఆ పార్టు టైం టెర్మినాలజీ. టెర్మినేట్ అనేది లేనే లేదు. Every day they are terminated.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఐ ఎగ్రీ. పరిష్కార మార్గం విజ్ఞప్తి చేస్తున్నారు. వారికి వెయిటేజ్ ఇస్తామని అన్నారు. సెపరేట్ రిటన్ ఎగ్జామినేషను కాని ఓరల్ టెస్టు అని కాని చెప్పారు. నేను కూడా వెళతాను వారి సత్యాగ్రహ శిబిరం దగ్గరకు. ఈ హౌసు అయిన తరువాత మంత్రిగారు ఆ శిబిరం దగ్గరకు వెళ్ళి ఈ ప్రామిస్‌చేసి అందరి తరఫున వారిని రిక్వెస్టు చేద్దాము. ఆవిధంగా వారిని లేపడానికి పర్మిషను ఇవ్వవలసిందిగా, మంత్రిగారికి డైరక్షను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. So that it can be solved.

Sri N. Janardhan Reddy:- As a Chief Minister when I personally told them that I will be doing the same thing. మళ్ళీ మనమందర్ం పోదామ్ంటే అక్కరలేదు. వారు నా దగ్గరకు వస్తున్నారు, నేనే ఆ హామీ ఇస్తాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీ ఇష్టం.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- మీరు కూడా రండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేమ్ము అవసరం లేదు. మీరు మెసేజి ఇచ్చి పిలిపించి మాట్లాడండి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- Already report is there. They are coming. ఇంటర్వ్యూ ఇమ్మని నేను చెప్పాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మాకు అభ్యంతరం లేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మీరు పిలిచి విత్డ్రా చేసుకునే పద్ధతి చేయండి. మాకు ఆ హామీ ఇవ్వండి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ఆ సహాయం మీరు కూడా చేయండని మనివిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మేము తప్పకుండా చేస్తాము. మీ ప్రక్కనుంచి ఆ చొరవ ఉంటే మేము తప్పకుండా చేస్తాము. మీరు చెప్పినట్లుగా మావైపునుంచి మేము చేస్తాము కాని అటు మీ చొరవ ఉండాలి. ఆ సమస్యకు పరిష్కారం చేస్తామని అంటున్నారా, చేయము అని అంటున్నారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- చేస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- సంతోషం.

శ్రీ కె. రోశయ్య (చీరాల):- అధ్యక్షా, ఇది ఒక డెలికేట్ ఇస్యూ. ముఖ్యమంత్రిగారి వైపునుంచి స్పష్టమైన హామీ రావడం జరిగింది, సంతోషం. అయితే ఇటువంటి హామీలు ఇచ్చి వరలో చాలాసార్లు వచ్చాయి. వెంటనే పరిష్కారం కుదర లేదనే మాట అంటే అనవచ్చు. ఏదైనా సమస్య పరిష్కారం చేసేప్పుడు 23 యాంగిల్స్లో ఉన్నాయి. ఇంకొక వైపున లేగాలిటీ చూడవలసిన అవసరం ఉంది. వీరిపట్ల పక్షపాతానికి ఎప్పుడూ నిర్మకక్ష భావన లేదనే మాట గతంలో చెప్పాము. ఇప్పుడు ప్రత్యేకంగా ముఖ్య మంత్రిగారు చెప్పారు. నేను మీద్వారా గౌరవనీయులైన ప్రతిపక్ష

సభ్యులకు, ప్రభుత్వపక్ష సభ్యులకు ఒక విషయం మనవి చేస్తున్నాను. అక్కడ ఒక నిరాహార దీక్ష శిబిరం పెట్టి కూర్చొని ఇప్పటికిప్పుడే ఈ సమస్య పరిష్కారం కావాలనేటటువంటి ఒత్తిడి వస్తే పరిష్కారం చేయడం చాలా కష్టం అవుతుంది. నేను ఈవేళ ఉదయం వస్తూ చూసాను. రోజూ అటే వస్తూ ఉంటాను. ఆ టెంట్ల సంబరు పెరుగుతున్నది. కారణం ఏమిటంటే – మనం అక్కడ ఒక టెంటు వేసి కూర్చున్న తరువాత ఆ సమస్యను ఇక్కడ లేవనెత్తుతాము. ఆ సమస్యకు ప్రభుత్వం ఏదో ఒక హామీ ఇస్తుందని, అక్కడికక్కడ పరిష్కారం అవుతుందనే వాతావరణం ఏర్పడితే రోజురోజుకు పెరుగుతున్నదో అది మంచిది కాదు.

(ఇంటరప్షన్స్)

Sri P. Nageswara Rao:- Let us not irritate the things.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇది నాకు అర్థం కావడం లేదు. మీరు మాట్లాడినంత సేపు విన్నాము, మీ అందరి ఉపన్యాసాలు విన్నాం. ఈ వాతావరణం ఏమిటో నాకు అర్థం కావడం లేదు.

Sri P. Nageswara Rao:- The same thing will be done by us when we are in your position. We are also part and parcel of it. When you were in Opposition you did the same thing. It is a democratic right.

శ్రీ కె. రోశయ్య:- ఐ యామ్ సారీ. వారు మాట్లాడినంత సేపు పోరపాటున కాని గ్రహపాటున కాని నేను అడ్డం రాలేదు. నేను మాట్లాడిన తరువాత మీరు టైము తీసుకొని చెప్పండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- టెంట్లు పెరుగుతున్నాయని మీరు అనకూడదు, ఇరిటేషను రాకుండా చెప్పాలి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారు అక్కడ కూర్చొని ఒక మంత్రి, ముఖ్యమంత్రి వెళ్లి వారితో మాట్లాడాలి అనే మాట సబబైన మాట కాదని నా భావన. వారు విరమించుకొని ముఖ్యమంత్రిగారితో మాట్లాడితే ప్రభుత్వం తప్పకుండా సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తుంది. ఈ సమస్య పరిష్కారం కోసం గతంలో వారు ఏమి చేసారో నాకు తెలియదు కాని గత సంవత్సరం కాలంగా రాష్ట్ర ప్రభుత్వం చాలా శ్రద్ధగా దానికి ఒక

క్యాబినెట్ సబ్‌కమిటీ వేసి అధికారులతో మాట్లాడి, లా డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి చేయడం జరిగింది. ఈవేళ ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ జనార్ధనరెడ్డిగారు ఆరోజున ఆ సబ్‌కమిటీలో మెంబరుగా ఉన్నారు. వారు కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నారు. ఈ ప్రభుత్వానికి ఆశక్తి ఉంది. కనుక ఒక మంచి వాతావరణం కలిగించడానికి విరమించుకొనడం మంచిది. విరమించుకుంటే సమస్య పరిష్కారం సులభతరం అవుతుందని నా విజ్ఞాపన.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా హామీ ఇచ్చారు. పెద్దలు శ్రీ రోశయ్యగారి మీద నేను ఆరోపణ చేయబోవడంలేదు కాని టెంట్లు మేము వేయించడం లేదు. జనం అనుకొంటున్నారు - మీలో ఉన్న అసంతృప్తి వాదులు వేయిస్తున్నారు అని. మేము ఆ మాట అంటే మీరు భరిస్తారా? అందుచేత అటువంటి ఆరోపణలు వద్దు. ముఖ్యమంత్రిగారు ఒక హామీ ఇచ్చారు. దానిని అంతటితో పోనివ్వండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, గౌరవనీయులైన పెద్దలు శ్రీ వెంకటేశ్వరరావుగారు ఒక మాట అన్నారు. అసంతృప్తితోనో, తృప్తితోనో అని అన్నారు. ఎవరు చేయిస్తున్నారు అనేటటువంటిది దాచిపెట్టినా దాగే సత్యం కాదు. ఎవరు ఎన్ని మాట్లాడుతున్నారు, ఎవరు ఎన్ని సలహాలు చెబుతున్నారు, కూర్చోండని ఎవరు చెబుతున్నారు, లెగండయ్యా, మంచిది కాదు అని ఎవరు చెబుతున్నారో ఆంధ్ర దేశానికంతటికీ తెలుసు. అసంతృప్తి చేస్తున్నదో, తృప్తి చేస్తున్నదో, ఏ రంగు జండా చేస్తున్నదో తెలుసండీ.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- టెంటులో ఎవరు కూర్చో బెడుతున్నారో... 10.2(

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది క్లోజ్ చేసేశాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నేను ఏ పాపము చేశాను... మాట్లాడనివ్వడం లేదు.

Sri P.Ramachandra Reddy:- Sir, please go to the next question.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మైక్ యివ్వవద్దు అని వారు అంటే మీరు యివ్వకుండా మానివేయడమేనా?

Sri P. Ramachandra Reddy:- The Hon'ble Chief Minister has already clarified. You go to the next question. In the BAC meeting...

10.20 ఉ. Sri Ch. Vidyasagara Rao:- When I am asking why should I be disturbed?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మొదట్లో అడిగారు. ముఖ్య మంత్రిగారు ....

Sri P. Ramachandra Reddy:- I appeal to the Hon'ble Floor Leader to stick on to the decision taken in the BAC meeting. After 9.30 only one supplementary can be raised on the question, after giving the statement. Sir, you stick on to the decision, Postpone the business and go on to the next question according to the decision of BAC.మూడుసార్లు ఈ సబ్జక్టు మీద మీరు మాట్లాడినారు.

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:- సరియైన జవాబు యివ్వ లేదు. బెంటులో కూర్చున్న వారికి మా పార్టీకి సంబంధం లేదు. ఎవరు ఎక్కడ కూర్చోబెడుతున్నారో, సమరసింహారెడ్డిగారిని సిన్న మీ ముందు ఎవరు కూర్చోబెట్టారో వారికే తెలుసు. ముఖ్యమంత్రి గారు చాలా చక్కగా వారికి సమాధానం చెప్పారు. నిరాహార దీక్ష చేస్తున్న వారిని మీ ముందుకు పిలిపించుకుని నిమ్మకాయ రసము అందించమని అని అనడం లేదు. వారిని తీసివేయకుండా పదవిలో కొనసాగిస్తామని సెక్యూరిటీ యివ్వండి. ఆ ఒక్క మాట చెప్పండి. సింగిల్ సెంటెన్స్ చెప్పారు. వారు పదవిలో కొనసాగుతారని ఒక మాట చెప్పండి. మీరు ఏమి ఎస్యూరెన్స్ యిచ్చారు వారి సెక్యూరిటీ గురించి. 7 మెంబర్స్ కమిటీని వేస్తే – దాని మీద ప్రభుత్వము యిచ్చిన డైరక్షన్ ఏమిటి? వారికి సెక్యూరిటీ యిస్తున్నామని వారిని ఉద్యోగాలలో కంటిన్యూ చేసే విధంగా చూస్తామని చెప్పండి. సెక్యూరిటీ కావాలి వారికి...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్లస్టర్స్ మినిష్టరుగారు కాని, ముఖ్యమంత్రిగారు కాని ఏమ్మైనా చేయవచ్చును కదా.

Sri N. Janardhan Reddy:- I have clarified to the satisfaction of all the people. It is nothing but something which he wants to raise. I have assured that I will make the maximum efforts. మాగ్జిమమ్ చెప్పాను. అందరూ తృప్తి పడ్డారు. వీరిని అబ్జార్బ్ చేస్తున్నట్లుగా సర్వీసు కమీషను ఆర్డరు యివ్వమనా ఎస్యూరెన్సు యివ్వమని అంటే.... Why the College Service Commission is there?

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:- వారి న్యాయమైన హక్కులు గురించి పార్టీ టైము లెక్చరర్లు పోరాడుతున్నారు....

Sri N. Janardhan Reddy:- I do not want any word to go into that. I have satisfied all.

శ్రీ మహ్మద్ రజబ్ అలీ:- వారు సానుభూతితో పరిష్కార మార్గం చెప్పారు. దాని మీద ఎట్టువంటి అభ్యంతరం లేదు. నిరాహార దీక్ష చేస్తున్న వారిని కనీసము లేవనెత్తడానికి మనం పోవాలి అక్కడకు. సత్యాగ్రహము అంటే - లాటీల దెబ్బలకు గురి అయి, జైళ్లకు పోయిన వారికి తెలుస్తుంది అందులో ఉన్నటు వంటి బాధలు ఏమిటో - సత్యాగ్రహము అంటే తెలియని వారు దీని గురించి ఏవేవో చెబుతున్నారు. సత్యాగ్రహము ప్రజాస్వామ్యంలో ప్రధానమైన విషయం. వర్గ సమస్యలను పరిష్కారము చేసుకోవడానికి వాటిని మెరుగుపరచడానికి మార్గాన్ని అన్వేషించుకుంటూ పోవడం న్యాయము.

భూగర్భ జలమట్టము తగ్గిపోవుట

57-

*1817- సర్వశ్రీ సి. ముత్యంరెడ్డి (దొమ్మాట్), ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి), కె. రమాకాంత్ (బోధన్), కె. గంగాధర్ (బాన్సువాడ):- చిన్నతరహా సాగునీరు, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో భూగర్భ జల మట్టము తగ్గిపోవుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) నీటి మట్టమును కాపాడుటకై అట్టి ప్రాంతములలో ప్రభుత్వం ఏవేని ఊట చెరువులను నిర్మించుచున్నదా?

ముఖ్యమంత్రిగారి తరఫున విద్యుచ్ఛక్తి, చిన్న తరహా నీటి పారుదల శాఖామాత్యులు (డాక్టర్ డి.యల్. రవీంద్రారెడ్డి):-

(అ) అవునండీ. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల్లోని కొన్ని జిల్లాలలో స్థిరీకరించిన చిన్న ప్రదేశాల్లో భూగర్భ జలాల మట్టాలు తగ్గుతున్నట్లు గమనించడం జరిగింది.

(ఆ) అవునండీ. భూగర్భ జలాలను రీఛార్జింగ్ చేయడం కోసం భూగర్భ జలశాఖతో సంప్రదించి అనావృష్టి పీడిత ప్రాంతాల్లో ఊట చెరువులను నిర్మించడం జరుగుతున్నది.

శ్రీ సి. ముత్యంరెడ్డి:– మంత్రిగారు సరియైన సమాధానం యివ్వలేదు అని మీ ద్వారా తెలియచేస్తున్నాను. వారికి గ్రౌండు వాటరు డిపార్టుమెంటు సరియైన సమాధానం అందచేయలేదు. మెదక్ జిల్లాలో అనావృష్టి ప్రాంతాలలో ఊట చెరువుల నిర్మాణము జరిగింది. మెదక్ జిల్లాలో కొండపాక, నంగనూరు మండలాలు డ్రాట్ ఏరియాగా ప్రకటించారు. సర్కులేషను టాంక్సు యివ్వడం లేదు. సన్నకారు, చిన్నకారు రైతులకు రుణాలు యివ్వడం లేదు. పోతే భూస్వాములు త్రివ్వుకోగలుగుతున్నారు. రెండు మండలాలు డ్రాట్ ఏరియాలుగా డిక్లేరు చేసిన మాట వాస్తవమేనా? నాబార్డు చిన్నకారు, సన్నకారు రైతులకు రుణాలు అందించకపోవడం వలన వారు వలస పోతున్నారు. వారు వలస పోకుండా ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటున్నది.

డా. డి.యల్. రవీంద్రారెడ్డి:– ఈ రెండు ఏరియాలు డ్రాట్ ఏరియాలుగా డిక్లేరు చేసిన మాట వాస్తవమే. సర్వే చేయించి పరిశీలిస్తాను.

శ్రీ సి. ముత్యంరెడ్డి:– నాకు పూర్తి సమాధానం రాలేదు. యివి ప్రజాసమస్యలండి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అన్నీ ప్రజా సమస్యలేనండి. నెక్స్టు క్వశ్చను 2367

(శ్రీ సి. ముత్యంరెడ్డి అవకాశము యివ్వనందుకు నిరసనగా కాగితాలు చింపి విసిరి వేశారు)

I have to take action against you. Mr. Vidyadhara Rao, ask him to behave properly. Tell him the rule position. రూల్సు ప్రకారం యివ్వడానికి లేదు.

వేపుల్స్ వార్ గ్రూపుచే నేరవిచారణ

58–

*2367–సర్వశ్రీ యం. ఓంకార్, పి. అశోకగజపతి రాజు:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వేపుల్స్ వార్ గ్రూప్ వారు రాష్ట్రములోని వివిధ ప్రాంతములలో నేర విచారణలు జరిపి అక్కడి కక్కడే న్యాయ నిర్ణయం చేస్తున్న విషయము వాస్తవమేనా;

(ఆ) అయినచో, అట్టి తీర్పులు ప్రజల దృష్టిలో అత్యంత ఆమోదకరములైనందున వాటిని న్యాయబద్ధం చేయుటకు ఏదైన ప్రతిపాదన కలదా?

ముఖ్యమంత్రిగారి తరఫున రోడ్లు, భవనాల శాఖామాత్యులు (శ్రీ యన్. సంతోష్‌రెడ్డి):–

(అ) రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో అటువంటి విచారణలు జరుగుతున్నట్లు నివేదికలు అందాయి.

(ఆ) లేదండి.

శ్రీ యం. ఓంకార్:– ప్రజా కోర్టుల పేరుతో పీపుల్ వార్ గ్రూప్‌కు చెందిన వారు చేస్తున్న కార్యక్రమాల వలన సత్వర న్యాయ పరిష్కారం కాదు. వారు ప్రజలను చిత్ర హింసలను పెడుతూ, కక్ష సాధింపు చర్యలు గైకొంటూ వారిని అవమాన పరుస్తూ, నిర్బంధంగా వసూలు చేయడము మొదలైన అక్రమాలు గురించి ప్రభుత్వము వారు ఈ సమాధానం యిచ్చినప్పుడు కొంతైనా ఇంగిత జ్ఞానాన్ని, వైఖరిని ప్రదర్శించవలసి ఉండే ప్రజా కోర్టుల పేరుతో వారు సత్వర న్యాయం గురించి అని చెప్పి చిత్రహింసలు పెడుతూ అవమాన పరుస్తూ, నిర్బంధముగా వసూలు చేసే విధానము మొదలైన కార్యక్రమాలు చేపడుతున్నారు. అటువంటి కార్యక్రమాలు బట్టబయలు చేయడానికి ప్రభుత్వము వారు ఏమి చర్యలు తీసుకుంటారో యిప్పుడైనా చెబుతారా?

శ్రీ యన్. సంతోష్‌రెడ్డి:– ఈ ప్రజా కోర్టులను చట్ట 10·30 బద్ధంగా చేసే ప్రశ్న ఉత్పన్నము కాదు. అయితే ప్రజల యొక్క సాంఘిక న్యాయం ఏదయితే వుందో దాన్ని అందించడానికి మారు మూల ప్రాంతాలలో 9 మొబయిల్ కోర్టులను...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):– అధ్యక్షా, తెలంగాణా చాలా ప్రాంతాలలో వాటర్ టేబుల్ చాలా తగ్గిపోయింది. సరియైన సమాధానము లేదు. ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయించండి. రేపటికి మామాట వినకపోతే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో, నో, ఆ ప్రశ్న అయిపోయింది. మీరు కూర్చోండి. లేకపోతే మీరు ఏమీ చెప్పినా రికార్డులోనికి వెళ్లదు.

శ్రీ ఎం. ఓంకార్:– నేను అడిగిన దానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు? వారు చేసే చర్యలు దుర్మార్గపు చర్యలు. అవి బట్టబయలు అవడానికి మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– ఎవరయినాగాని చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడితే, వారు ఎవరయినాగాని వారిమీద కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అటువంటి వారిని వదలేది లేదు.

ఆదిలాబాద్ జిల్లాలో పక్కా ఇండ్ల నిర్మాణం

59–

*1709(పి)– సర్వశ్రీ డి. నరసయ్య (ఆసిఫాబాద్), సి. రామచంద్రారెడ్డి (ఆదిలాబాద్), వి. పురుషోత్తమరావు (సిర్పూర్), టి. జీవన్‌రెడ్డి, ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్):– కార్మిక, గృహనిర్మాణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆదిలాబాద్ జిల్లా అధికారులు 1989–90 సంవత్సర కాలంలో 20,000 పక్కా ఇండ్లు నిర్మించటం జరుగుతుందని ప్రకటించి ఆ మేరకు గుర్తులను (మార్కెట్లను) కూడా వేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఇప్పటి వరకు 7,400 యిండ్లకు మాత్రమే సొమ్ము విడుదల చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, మిగిలిన ఇండ్లను కూడా నిర్మించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

కార్మిక, ఉపాధి కల్పన శాఖా మంత్రి (శ్రీ వి. జనార్ధన్ రెడ్డి):–

(అ) ఆదిలాబాదు జిల్లాలో 1987–88లో 2,400 పాక్షిక – శాశ్వత గ్రామీణ ఇండ్లను, 1988–89లో 7140 ఇండ్లను 1989–90లో 1100 ఇండ్లను, 1990–91లో 10,491 ఇండ్లను – మొత్తం 21,131 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది.

(ఆ) ఆదిలాబాదు జిల్లాలో 21,131 ఇండ్లకుగాను సబ్సిడీ క్రింద రూ. 8.241 కోట్ల మొత్తం వ్యయాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది.

(ఇ) 21,131 ఇండ్లకుగాను ఇంతవరకు 19,190 ఇండ్లను పూర్తిచేయడం జరిగింది. మిగిలిన 1941 ఇండ్ల నిర్మాణం వివిధ దశలలో కొనసాగుతున్నది.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– మేము వేసిన ప్రశ్న శాశ్వత గృహ నిర్మాణం కోసము, కానీ జవాబు వచ్చింది తాత్కాలిక హౌసింగ్ గురించి. సెమీ హౌసెస్ గురించి మంత్రి గారికి ఎవరయితే జిల్లా యంత్రాంగం జవాబు వ్రాసి ఇచ్చారో అది ఎంత నిర్లక్ష్యంగా వ్రాసి ఇచ్చారో కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నది. పక్కా గృహ నిర్మాణం 1989–90లో శాసనసభకు ఎన్నికలు జరుగుచున్న సందర్భంలో అక్కడున్న జిల్లా యంత్రాంగము తెలుగుదేశం నాయకుడు యొక్క ప్రోత్సాహముతోటి ఆనాడు ఎన్నెన్ని గృహాలకు మార్కవుట్ ఇచ్చారని అడిగాము. దానికి జవాబు చెప్పాలి. రెండవది ప్రభుత్వము నిర్దేశించిన మార్గదర్శక సూత్రాలు అంటే ఎస్.సి.లకు ఇంత, ఎస్.టి.లకు ఇంత, బి.సి.లకు ఇంత, ఇతరులకు ఇంతయని ఏవయితే నిర్దేశక సూత్రాలు వున్నాయో వాటిని ప్రభుత్వము జిల్లా యంత్రాంగానికి ఇచ్చారు. వాటిని అవలంబించారా, లేదా. మార్కవుట్ లే ఔట్ ఇవ్వడంలో కటవుట్ బేక్ నిర్ణయించడం జరిగింది; ఆదిలాబాదు జిల్లాలో. ఫలానీ తేది వరకు మీరు మార్కవుట్ ఇస్తే, మీకు శాశ్వత గృహ నిర్మాణం జరుగుతుందని ఆ విధంగా కటవుట్ డేట్ జిల్లా యంత్రాంగము పెట్టింది. ఆ విధంగా పెట్టడానికి కారణం ఏమి? జె.ఆర్.వై.ఐ.ఆర్.డి.పి. 7 కార్పొరేషన్ల డబ్బును ఈ పక్కా గృహ నిర్మాణం కోసము డైవర్ట్ చేసిన మాట నిజమేనా? ఆదిలాబాదు లెక్చరర్ల యొక్క 600–700 లెక్చరర్ల జీవితాల గురించి సమస్య వుంటే మనము ఎలా చేశాము. ఇక్కడ లక్ష జనము 20 వేల గృహ నిర్మాణం కొరకు ఫౌండేషన్ వేయడం జరిగింది. ఇప్పుడు 6,200 రూపాయలు ఈ గృహము యొక్క కాస్ట్. ఈ రేటు ఆదిలాబాదులో నిర్ణయించడం జరిగింది. వేరే జిల్లాలో గాని, ప్రభుత్వము ఆదేశానుసారం 8 వేల రూపాయలు ఇంటి కాస్ట్ మొత్తం రాష్ట్రములో వుంటే, ఆదిలాబాదు జిల్లాలో రూ. 6,200లు మాత్రమే ఒక ఇంటి కాస్ట్ నిర్ణయించడం జరిగింది. ఇప్పుడయినా గాని, ప్రభుత్వము 8 వేల రూపాయలు ఇవ్వడానికి ఈ శాసనసభ ముగిసేలోగా ప్రభుత్వము హామీ ఇస్తుందా? ఈ గృహాలు మిగతా గృహాలు కంప్లీట్ చేయడానికి ఎటువంటి ఆదేశాలిస్తారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:–1989–90లో ప్రభుత్వము తరఫున 3259 ఇండ్ల శాంక్షన్ అయ్యాయి. అప్పుడున్న కలెక్టర్ల

ప్రభుత్వము అనుమతి లేకుండా 11,715 మొత్తం ఇండ్లు, తరువాత మరల 7 వేల ఇండ్లు..

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– 20 వేల ఇండ్లు – వారు మిస్ లీడ్ చేస్తున్నారు హౌస్‌ను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– వారు 20 వేలని చెబుతున్నారు. అది కాదు. 18715 – వారు కొద్దిగా – రామచంద్రారెడ్డిగారూ, ముందు నేను చెప్పేది వినండి. తరువాత పక్కా హౌస్‌ల గురించి చెబుతాను. ఇపుడు సెమీ హౌస్‌ల గురించి చెబుతాను. 18715 ఇండ్లకుగాను అందులో ప్రభుత్వము ద్వారా 3259 ఇండ్లు, జిల్లాప్లానింగ్ శాంక్షన్ చేశాము. అయితే కలెక్టర్లు మీటింగ్‌లో డెసిషన్ తీసుకొని ఆ ఇండ్ల కార్యక్రమాన్ని తీసుకొన్నారు. ఎందుకు అంటే అది వెనుకబడిన ఏరియా అని చేశారు. దాని మీద ప్రభుత్వ పర్మిషన్ లేకుండా ఎట్లా చేశారని అడిగాము. వారిని కావలసిన ఎక్స్‌ప్లనేషన్ అడగడం జరుగుతుంది. అది వెనుకబడిన ఏరియా కాబట్టి, ఇండ్ల నిర్మాణం వారుచెప్పినట్లుగా తీసుకోవడం జరుగుతుంది. ఇంటికి 8 వేల్లు పెట్టి తీసుకోవలెనని అంటున్నారు. పరిశీలన చేసి తగు చర్యలు తీసుకొంటాము.

ఎ.పి.ఐ.ఐ.డి.సి. నిధులను బ్యాంకులో డిపాజిటు చేయుట

60–

*4076– సర్వశ్రీ కె. రామిరెడ్డి (పరిగి), సి. నర్సిరెడ్డి:– భారీ పరిశ్రమల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుండి వసూళ్ల ద్వారా సేకరించిన దానియొక్క నిధులను, వాటి విస్తరణకై గుర్తించిన పథకాలు లేని కారణంగా, డిపాజిటు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు నిధులను ఎంత కాలంగా నిరుపయోగంగా ఉంచుతున్నారు;

(ఇ) సదరు నిధులను వెనక్కి తీసుకుని వాటిని మామూలు మౌళిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలలో పెట్టుబడి పెట్టడానికి తీసుకొనదలచిన చర్యలేవి?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– (అ) అవునండీ.

(ఆ) నిధులను వాణిజ్య బ్యాంకులు మొదలగు వాటిలో 1989, ఏప్రిలు నుండి డిపాజిటు చేయడం జరుగుతున్నది.

(ఇ) స్టాప్‌గ్యాప్ పెట్టుబడి డిపాజిట్ స్కీం సర్టిఫికేటు క్రింద కాల్‌మనీగా ప్రభుత్వ కంపెనీలలోను స్వల్పకాల డిపాజిట్లుగా వాణిజ్య బ్యాంకులోను సంస్థ నిధులను ఉంచుతున్నది. భూసేకరణ, అభివృద్ధి కార్యక్రమాలలో పెట్టుబడికోసం నిధులను బ్యాంకులు, ప్రభుత్వ కంపెనీల నుండి క్రమంగా వెనుకకు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, అది ఎంటర్‌ప్రెన్యూర్స్ 10
దగ్గర కలెక్టు చేసిన డబ్బు. దానిని బ్యాంకులలో పెట్టడం ఉ.
జరుగుతున్నది. విస్తరణ కోసం ఎక్కడా ఉపయోగించడం లేదు అని చెప్పడం జరిగింది. విస్తరణ కోసం ఉపయోగించవలసిన డబ్బు బ్యాంకులలో డిపాజిట్‌పెడితే పరిశ్రమలు ఏవిధంగా అభివృద్ధి చెందుతాయి? ఈ డబ్బు సక్రమంగా వాడడం లేదు అని ఒప్పుకుంటారా? లేకపోతే ఇప్పటికైనా గాని ఇకముందు ఈ డబ్బును ఏ విధంగా ఈ పరిశ్రమల కొరకు ఉపయోగిస్తారు? భూమి సేకరణ అవసరమైనప్పటికి బ్యాంకులలో నుంచి డ్రా చేస్తామని చెప్పినారు. ఇప్పుడు ఏమైనా ఐడెంటిఫై చేశారా? ఫలానా చోట ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ద్వారా ఈ ఇండస్ట్రీస్ నిర్మాణం చేస్తాము అని గాని ప్రభుత్వం దగ్గర ఏదైనా స్కీము ఉందా? లేకపోతే ఇదే విధంగా ఈ డబ్బు బ్యాంకులలో మూలుగుతూ ఉంటుందా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ఎక్కువగా పెద్దు ఎలాట్‌మెంటు ఉన్నవారికో ప్లాట్లు ఎలాట్‌మెంటు ఉన్నవారికో ఈ డబ్బు వస్తుంది. చాల పెద్ద ఎత్తున పలు స్థలాలలో భూసేకరణ జరుపుతున్నారు. భూసేకరణ జరిగిన తరువాత కోర్టు ఎవారు అయ్యే వరకు డబ్బు రెడీగా ఉండవలసి వస్తుంది. ఆ ఫెసిలిటీ ఉంచుకుని ఈ సంస్థలలో ఈ డబ్బు పెట్టబడ్డది. ఫిక్సెడ్ డిపాజిట్ Rs. 57 lakhs at the rate of interest of 10% p.a.; fixed Deposits in Commercial Banks -- Rs. 135 lakhs at the rate of interest from 12% to 13.5%; C.D. in Commercial Banks-- Rs. 1402 lakhs at the rate of 12% to 13% interest; Canfin Banks -- Rs. 475 lakhs at the rate of interest of 12% to 14% - Deposits in Government Organizations like Allwyns;

Electricity Board, Singareni Colleries, Nizam Sugar Factory, etc. 590 lakhs at 14% interest p.a. Like this, there are total deposits to the tune of Rs. 2113 lakhs. ఈ విధంగా 2113 లక్షల రూపాయలు ఈ ఇంటరెస్ట్ ఫెచింగు దాంట్లో పెట్టినారు· ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడు తీసుకునే ఫెసిలిటీ దీంట్లో ఉన్నది· లాండు ఎక్విజిషన్ కొరకు సడెన్‌గా కోర్టులలో ఎన్‌హాన్స్ అయినప్పుడు డబ్బు అవసరం ఉంటుంది కనుక ఈ డబ్బును ఆ విధంగా భాయంగా పెట్టాలి· ఉదాహరణకి 1991-92లో 15 క్రోట్ల రూపాయలు లాండు ఎక్విజిషన్ కాంపెన్‌సేషన్ ఎవార్డు బేసిస్ ప్లాననే ఇవ్వవలసి ఉన్నది, ఇక ఎన్‌హాన్స్ ఎవార్డు, కోర్టులకు పోవడానికి· ఈ డబ్బు ఐడిల్‌గా ఉంచుటకు బదులు ఈ ఇన్‌వెస్ట్‌మెంటు చేయడంలో ఇంటరెస్ట్ వస్తున్నది· This money is not meant for the industry -- development of roads and sheds. దానిక్కొరకు డబ్బు వేరే ఉన్నది· అది చేస్తూ ఉన్నారు· ఇక ఇబ్బంది మీరు దృష్టిక్కి ఏదైతే తేదలచుకున్నారో అది ఏమిటి కనబడుతుంది అంటే ఇండస్ట్రియల్ ఎస్టేట్లను చేసినప్పుడు రోడ్డులు వేస్తున్నారు పబ్లిక్ ఫెసిలిటీస్ అన్ని చేస్తున్నారు· ప్రాపర్టీ టాక్సు గ్రామ పంచాయతీ వారు కలెక్ట్ చేస్తున్నారు· ఆ రోడ్డులు మెంటెయిన్ చేయడంలేదు· మళ్ళీ ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కార్పొరేషన్ వారేమో ఆస్తి పన్ను వారు వేస్తున్నారు కనుక గ్రామ పంచాయతీ చేయాలని వారు చేయడం లేదని వారు అంటున్నారు· దాని విషయంలో చర్చించినాము· దానిని రిజల్యూషన్ తీస్తాము· ఆస్తి పన్ను ఎవరు తీసుకుంటారో ఆ రోడ్డు మెంటెనెన్సు వారే చేయాలి లేక ఆస్తి పన్నును నోటిఫైడు ఇండస్ట్రియల్ ఏరియా చేసి వాళ్లకు ఇవ్వాలని యోచనలో ఉంది· బహుశ: దానిని దృష్టిలో పెట్టుకునే తాము సర్వే చేసి ఉంటారు· ఈ ఇన్‌వెస్ట్‌మెంటు ప్రోపర్‌గానే కనబడుతున్నది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రశ్నలు - సమాధానములు ముగిసినవి·

ప్రకటనలు

1· కట్ మోషన్స్ నివేదించుటకు సమయము గురించి:

Mr. Deputy Speaker:- I am to announce that cut motions to the Budget (Vote on Account) for the year 1990-91 will be received upto 1.30 p.m. on 22nd March, 1991.

2. సాయంత్రం సమావేశం సమయం గురించి:

Mr. Deputy Speaker:- The Members are informed that the House would take up the Government Bills in the evening today at 4.00 p.m.

విశేషాధికారముల సమస్య
భారత ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యను గురించి

Mr. Deputy Speaker:- Now, about the privilege Motion given notice of by Sri Sreenivasulu Reddy, I will read the notice..

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- పాయింట్ ఆఫ్ ఆర్డర్. నిన్న చంద్రబాబునాయుడు పత్రికలో వచ్చిన వార్త చదివితే పనికిరాదు అన్నారు.— రంగనాథ మిశ్రాగారి విషయం కూడ పత్రికలలో.....

Mr. Deputy Speaker:- There is no connection in this context....

(INTERRUPTIONS)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:-. రూలులో క్లియర్‌గా ఉంది. పేపరులో వచ్చిన దానిని కట్‌చేసి పంపించాలని ఉంది. ప్రివిలేజి మోషన్ రూలు చూడండి. మీరు రూలు 281 కోట్ చేస్తున్నారు.Please read my Privilege Motion Notice, Sir, ...

(INTERRUPTIONS)

Mr. Deputy Speaker:- There is no point of order. Now, I will read the Notice of Privilege Motion given by Sri N.Sreenivasulu Reddy.

"Sir,

This may kindly be admitted as a privilege motion (Rules 148 to 154).

భారత ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యను గురించి.

"Judiciary is the only wing of democracy that is functioning" Chief Justice of India, Sri Ranganath Misra asserted at Hyderabad on Tuesday (26.2.91). I am herewith enclosing the newspaper cutting of Indian Express dated: 27.2.91. The Hon'ble Chief Justice of India meant to say that the legislatures and executives are not functioning in our country. The comment of the Chief Justice is an aspersion, rebuke, assault, etc., on Parliament and all Legislatures in the country including the Andhra Pradesh Legislative Assembly. Andhra Pradesh Assembly is not a non-functioning body. The remark of the Chief Justice has created breach of privilege of this Assembly and a contempt of the House."

This is the notice given by Sri N.Sreenivasulu Reddy. He has enclosed a Paper cutting also to this Notice and the relevant portion of the paper cutting is as follows:

"Hyderabad, Feb. 26-- Judiciary is the only wing of democracy that is functioning, Chief Justice of India Ranganath Misra asserted, here on Tuesday.

"When I told this to the Prime Minister recently, he was not prepared to accept it," and the Lok Sabha Speaker thought "I was rebuking the Parliament", the Chief Justice told the Andhra Pradesh unit members of the All India Judges Association at a meeting."

This matter is before us. On this, my decision is that prima facie, the matter constituted a privilege. But, it relates to a highest dignitary of the State. First of all, to know the authenticity of the contents of the Press Report and also to know his

comments, I want to address the Hon'ble Chief Justice and after hearing him about the authenticity of the Press Report and after hearing his comment, we can think of further action.

Now, I appeal to all the Members, if you all can agree, we can defer the Zero Hour today.

(INTERRUPTIONS)

సభాకార్యక్రమము

ఎం. పెదరత్తయ్య (ప్రత్తిపాడు):- అధ్యక్షా, రైతుల రుణాల మాఫీవిషయంలో గుంటూరు జిల్లాలో జిల్లా యంత్రాంగం రికమెండు చేసిన విధంగా 44 మండలాలకు జాతీయ బ్యాంకులు అమలు పరచడం జరిగింది. కాని, దురదృష్టవశాత్తు మన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కోపరేటివ్ లోన్ల విషయంలో ఏడు మండలాలకు వాటిని కుదించడం జరిగింది. దీని మీద రివీటెడ్‌గా మేము రిమైండు చేయడం అక్కడ జిల్లా పరిషత్తులోను తరువాత ఈ మధ్య ముఖ్యమంత్రిగారి సెక్రటరీ మోహన్ కందా గారి మీటింగులో యనానిమస్‌గా జాతీయ బ్యాంకులు అమలు పరచిన విధంగా 44 మండలాలకు అమలు పరచమని కూడ అడగడం జరిగింది. కాని ఏవిధమైన హామీ ప్రభుత్వం నుంచి రాలేదు. రైతులు తీవ్ర ఆందోళనతో ఈవేళ జిల్లా మొత్తం రాస్తా రోకో జరుగుతోంది. అదే విధంగా ఏడు మండలాలకే వర్తింప చేయడం, ఆ ఆలోచనతో కనుక ఉంటే ప్రభుత్వం, ఆ ఆందోళనని ఇంకా ఉద్రిక్తత చేయాలనే ఉద్దేశంతోనే జిల్లాలో రైతాంగం ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారు మీరు ఎటెన్‌టివ్‌గా ఉండి వినాలి. శివరామకృష్ణయ్యగారు మీ ప్రక్కన కూర్చుని చెవి కొరుకుతున్నాడు.

శ్రీ ఎం. పెదరత్తయ్య:- అదేవిధంగా ఇప్పుడు ఒక రైతుకి సంబంధించిన బాకీలు రెండు మూడు బ్యాంకులలో కనుక ఉంటే ఆ పది వేలని రెండు మూడు బ్యాంకులు ఈక్వల్‌గా డిస్ట్రిబ్యూట్ చేసి వాటిని మాఫీ చేయమని చెప్పి అవి చాల బ్యాంకులు అమలు పరుస్తున్నాయి. కాని కొన్ని బ్యాంకులు వారికి సంబంధించిన ఎమవుంటు వారికి మాఫీ చేయడానికి రిఫ్యూజు చేస్తున్నాయి. మరి ఇది ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి దానికి వారు తగిన చర్య తీసుకోవాలని ఈ రెండిటికి మంత్రిగారు ఆన్సరు ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిష్టరుగారు మీ దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంటే చెప్పండి. లేకపోతే నోట్‌చేసుకుని అవసరమైనది చేయండి.

శ్రీ ఎం. పెదరత్తయ్య:– ఇప్పుడు రాస్తా రోకో జరుగుతోంది. దీనిపైన త్వరగా చర్య తీసుకోవాలి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– దీనిపైన ఒక స్టేటుమెంటు ఇవ్వాలని కూడ గవర్నమెంటు అనుకున్నది. ఈవేళ ఈవినింగు స్టేటుమెంటు చేస్తాను.

10.50 ఉ. శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, నేను చెప్పే విషయం హోమ్ డిపార్టుమెంటుకు సంబంధించినది. దీనికి సంబంధించిన మంత్రులు యిక్కడ ఎవరో, ఎవరు నోట్ చేసుకుంటారో తెలియదు, కాని నాకు వెంటనే దీనికి సమాధానం యిప్పించి తగు చర్యలు కూడా తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. కృష్ణా జిల్లా యీడుపుగల్లులో ఒక హరిజన హాస్టలు ఉన్నది. దానిని సరిగా నడపడంలేదు. ఆ విషయమ్మీ ముగ్గురు విద్యార్థులు అధికారులకు కంప్లెయింటు యిచ్చారు. ఆ కక్షతో పి. శ్రీనివాస్ అనే స్టూడెంటును పోలీసులు చితకబాదారు. స్టేషనుకు తీసుకువచ్చి చిత్రహింసలు పెట్టారు. ఇంత ఘోరం జరిగినా అక్కడ ఎస్.ఐ. మీద యాక్షన్ తీసుకోలేదు. కాబట్టి దీనికి సంబంధించిన సమాచారం ప్రభుత్వం వెంటనే మాకు తెలుపుతూ సబ్ ఇన్‌స్పెక్టరు మీద వెంటనే యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి.నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఏ.పి.ఎస్. విద్యుచ్ఛక్తి బోర్డులో ఉన్నటువంటి డిప్లమా ఇంజనీర్స్ యీరోజు ప్రదర్శన చేస్తున్నారు. వారు స్ట్రయిక్‌కు వెళ్లవలసిన పరిస్థితులు కూడా ఉన్నాయి. వారి జీతభత్యాలకు సంబంధించి ఎనామలీస్ ఉన్నాయని అంటున్నారు. ఈ విద్యుచ్ఛక్తి బోర్డు ఎంప్లాయీస్ కనుక స్ట్రయిక్‌కు వెడితే యిదివరకే పవర్ కట్‌తో బాధపడుతున్న యీ రాష్ట్రము యింకా యిబ్బంది పడవలసి వస్తుంది కాబట్టి వెంటనే వీరి గ్రీవెన్సీస్ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సిన్ననే ముఖ్యమంత్రిగారు 15 వేల కొత్త కనెక్షన్స్ యిస్తామని అన్నారు. టి.ఎల్. శంకర్‌గారు యీ బోర్డుకు ఛైర్మన్‌గా ఉన్నపుడు యూనియన్‌వారికి బోర్డుకు ఒక ఎగ్రిమెంటు చేసుకున్నారు. ఇపుడు ఆ ఎగ్రిమెంటు ప్రకారం యీ స్ట్రయిక్‌ను నివారించవచ్చును. కాబట్టి ప్రభుత్వం యీ స్ట్రయిక్‌ను నిరోధించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఆర్ అండ్ బి డిపార్టుమెంటులో జూనియర్ ఇంజనీర్సుకు ప్రభుత్వం 434వ

జీ.ఓ. ప్రకారంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ను పోస్టును ప్రమోట్ చేసారు. అయినా యింకా దానిమీద ఆర్డర్ను యివ్వలేదు. గౌరవ నీయుల్నెన మినిష్టర్లు దివాకరరెడ్డిగారు యీ సమస్యపై పరిష్కారమార్గంగా జీ.ఓ. యిష్యూ చేస్తే అధికారులు ఆ పోస్టింగ్ను యివ్వడంలేదు. ఇపుడు ఎస్.ఐ. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీనిమీద సుప్రీమ్ కోర్టువారి డెసిషన్స్ కూడా ఉన్నాయి కాబట్టి మంత్రి దివాకరరెడ్డిగారు ప్రత్యేక శ్రద్ధ వహించి యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- నేను సభ్యులు చెప్పిన ఇన్ఫర్మేషన్ను ఆర్ అండ్ బి మంత్రిగారికి కన్వే చేస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, మేము చెప్పిన విషయాలు యిక్కడ బాధ్యతగల మంత్రులు ఉండి నోట్ చేసుకొని ఏక్షన్ల్ టెక్ము, డబ్బు యీ శాసనసభలో వృధా అవుతుంది. మన లెజిస్లేటర్స్కు, స్టాఫ్కు గతములో జూబ్లీ హిల్స్లో భూమిని కేటాయించడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ భూమిని యితరులకు అమ్మడం జరుగుతున్నది కాబట్టి అట్లాగ కాకుండా లెజిస్లేటర్స్కు గాని లేక అసెంబ్లీ స్టాఫ్కు గాని డక్కెట్లు చూస్తారా? ఇపుడు కేటాయించిన బూములు కూడా ఇతరులకు అమ్ముకుంటున్నారు. అట్లాగ కాకుండా ఇళ్లు కట్టుకునేవారు. 25,000 పూర్తిగా కట్టినవారికి యిళ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని కోరుతున్నాను. ఇపుడు ఉన్న శ్రీ వెంకటేశ్వరా కోఆపరేటివ్ సొసైటీలో లెజిస్లేటర్స్ భూములను ఇతరులు కొనుక్కొని ఇళ్లు కట్టుకొంటున్నారు. అటువంటివి జరగకుండా రెగ్యులరైజ్ చేయాలని, ఎసంబ్లీ స్టాఫ్కు, విధాన సభ్యులకు తప్ప ఇతరులకు ఆ భూమిని అమ్మకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

Sri Mohd. Virasath Rasool Khan (Charminar):- Mr. Deputy Speaker Sir, I would like to bring to your notice that the People dealing in drugs have come from Delhi, Haryana and Madras. They are staying in the twin cities. They are distributing cocaine, hashish and L.S.D. tablets to the public. First they give these tablets, drugs to the people free of cost. Once the people become drug addicts they would start charging. Drugs are available in the schools, colleges and even in students hostels. I request you to direct the Government to form anti-drug

squads and see that all the drug smugglers are arrested and punished. This is very important matter. I request you to give direction to the Government and I hope the Minister is taking note of it.

11.00 ఉ. శ్రీ ఎమ్. ఓంకార్:- ఈ ప్రశ్న విద్యుచ్ఛక్తి శాఖామాత్యులకు సంబంధించినది. దయచేసి మంత్రివర్యులు నోట్ చేసుకొని చెప్పాలి. మన రాష్ట్రములో సుమారుగా 20 వేలకు పైగా నాన్ బ్రేడింగ్ రైస్ మిల్స్ ఉన్నాయి. ఈ రైస్ మిల్స్‌కి ఎలక్ట్రిసిటీ బోర్డు వారు ఏమి చేశారంటే 1990 నుండి ఇదివరకు యూనిట్‌కు 90 పైసలు ఉంటే రూ. 1-10 చేశారు. అంటే 20 పైసల చొప్పున పెంచారు. పోనీ కొంతవరకు అనుకుంటే ఫిక్స్‌డ్ ఛార్జీలని నడిచినా నడవకపోయినా ప్రతి హెచ్.పీ.కి రూ. 10 చొప్పున పెంచారు. ఇది వారికి మోయరాని భారంగా ఉంది. ఇది ఎంత వరకు పోయింది అంటే ఆ మిల్లులు మూతపడే కొడికి వచ్చింది. వారు చాలా బాధ పడుతున్నారు. వారు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. 90 పైసలు ఉంటే దానిని రూ. 1-10కి పెంచారు. దాని గురించి ఏమీ అనడం లేదు. 20 పైసలు మేము భరించుకుంటాము కాని ఈ ఫిక్స్‌డ్ ఛార్జీస్ హెచ్.పీ.కి రూ. 10 భారంగా ఉంది అంటున్నారు కాబట్టి సానుభూతితో పరిశీలించాలని కోరుతున్నాను. తప్పకుండా దీనిని తీసివేయాలని వారు ముఖ్య మంత్రిగారికి సమర్పించిన రిప్రజెంటేషన్ జీరాక్స్ కాపీని మీకు పంపుతున్నాను. అది సంబంధిత మంత్రిగారికి పంపించి వారు కోరినది అమలు జరిగేలా చూడాలని కోరుతున్నాను.

(రిప్రజెంటేషన్ కాపీని ఉప సభాపతికి పంపించారు)

శ్రీ ఎమ్. నరసింహులు (ఆలేరు):- అధ్యక్షా...

శ్రీ ఎమ్. రత్నబోస్ (గన్నవరం):- అధ్యక్షా...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పార్టీకి ఒక్కరికేనండి.

(ఇంటరప్షన్స్)

పార్టీ మీటింగులో తేల్చుకోండి అది న్యాయమో, అన్యాయమో. బీ.ఎ.సి. డెసిషన్ ప్రకారం పార్టీకి ఒక్కరికే.

శ్రీ ఎమ్. రత్నబోస్:- ముఖ్యమైన సమస్య గురించి...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సమస్య అయితే నోటీసు ఇవ్వరాదా?

శ్రీ ఎమ్. నరసింహులు:- ఈ చిల్లకల్లు ఎస్.ఐ. ఆత్మ హత్య గురించి మీ దృష్టికి తెచ్చాను, నోటీసు ఇచ్చాను. టైమ్ ఎప్పుడు ఫిక్స్ చేస్తారో చెప్పండి లేకపోతే జుడీషియల్ ఎంక్వయిరీకి అనుమతించండి. సి.ఐ.ని అరెస్ట్ చేసి ప్రజల ఆందోళనను పరిష్కారం చేయవలసిన అవసరం ఉంది. సభ నాలుగైదు రోజులలో పూర్తి కానున్నది. ఈ రాష్ట్రములోని హరిజనులు అంతా ఎదురు చూస్తున్నారు ఈ సభలో ఏమి జరుగుతుందోనని, ఎప్పుడు పోస్ట్ చేస్తున్నారో చెప్పండి. జుడీషియల్ ఎంక్వయిరీకి ఆర్డర్ ఇవ్వవలసిందిగా ఈ సందర్భముగా గవర్నమెంటును కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జుడీషియల్ ఎంక్వయిరీ అయితే ప్రభుత్వం ఆలోచిస్తారు. మీ నోటీసు అడ్మిట్ చేస్తాను కాని పోస్టింగ్ ఫలానా తేదీ అని ఇప్పుడు నేను చెప్పలేను.

శ్రీ ఎమ్. నరసింహులు:- ఈ సభ ముగిసేలోగా పోస్ట్ చేస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పోస్టింగ్ ఎప్పుడు వస్తుందో, పోస్టింగ్ రాకపోతే ఆన్సర్ అయినా వస్తుంది.

శ్రీ ఎమ్. నరసింహులు:- ఈ సభలో చర్చకు రాకుండా ఆన్సర్ ఇచ్చేది నాకు అవసరం లేదు. మీరు దయచేసి ఈ సభ ముగిసేలోగా పోస్టింగ్ ఇవ్వాలి లేకపోతే జుడీషియల్ ఎంక్వయిరీకి ఆర్డర్ అయినా ఇవ్వాలి. లేకపోతే ఈ సమస్య పరిష్కారం ఎట్లా అవుతుంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను వీళ్లెనంతవరకు పోస్టింగ్‌కి ప్రయత్నం చేస్తాను కాని ఎస్యూరెన్స్ ఇవ్వలేను బిజినెస్ మూడకుండా.

శ్రీ ఎమ్. నరసింహులు:- 10 వేల మంది మీద కాల్పులు జరిగితే చివరకు ఆడవారు స్మృతం - గర్భిణీ స్త్రీలు పోయి చేలల్లో ప్రసవించిన సందర్భం. దీని విషయములో ఎప్పుడు పోస్ట్ చేస్తారో చెప్పకపోతే ఎట్లాగ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకు రెండు సార్లు మెన్షన్ చేయడానికి అవకాశం ఇచ్చాను.

శ్రీ ఎమ్. నరసింహులు:- దయచేసి నన్ను అర్థం చేసుకోండి.

Mr. Deputy Speaker:- Please come to my chambers.

శ్రీ ఎమ్. నరసింహులు:- సభ ముగిసేలోగా అని మీరు చెప్పవచ్చు కదా!

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బిజినెస్ చూసుకోకుండా ఎట్లా చెపుతాము? వాగ్దానాలు చేస్తా ఎట్లాగ?

శ్రీ ఎమ్. నరసింహులు:- ఎన్నో క్వశ్చన్స్ వేశాను హరిజనుల మీద ఈ సభలో చర్చించడానికి. ఇది అన్యాయం...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఛాంబర్స్‌లో కలుసుకోండి. ఏ రోజు వీలైతే, ఏ రోజు ఖాళీ దొరికితే ఆ రోజు తప్పకుండా వేస్తాను. మీరు ఛాంబర్స్‌లోకి వచ్చి తెలుసుకోండి.

(ఇంటరప్షన్స్)

సభ్యులు 180 మంది ఉన్నారు. సమస్యలు ఉన్న మాట నిజమే. కాని డెసిషన్ పార్టీకి ఒక్కరికే అని. ఒక సందర్భములో ఒక పార్టీకి ఎక్కువ మందికి ఇస్తా తక్కిన పార్టీల వారు దాని మీద ఎందుకు ఇవ్వరిని అడుగుతారు పంతముగా. రామచంద్రా రెడ్డిగారూ! ఆ ఇబ్బంది ఉంది నాకు.

Sri D. Sripada Rao (Manthani):- Please advise them to choose one of them. నాలుగు రోజుల నుంచి రేపు, రేపు అంటున్నారు. నాలుగు రోజుల క్రితానిది నాకు ఇవ్వండి. ఈవేళ్టిది నాకు ఇచ్చేది వారికి ఇవ్వండి. అధ్యక్ష, సింహాచలం దేవాలయం, విశాఖపట్నం జిల్లాలో ఉన్న దానికి పెద్దలు పి.వి.జి. రాజుగారు ఛైర్మన్‌గా ఉన్నారు. అక్కడ పచ్చలపతకం ఎప్పుడయితే దొంగతనం జరిగిందో, 1978-79లో దొంగతనం జరిగిన తరువాత వారు అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారికి, ఆ తరువాత ఇప్పటికి 10 సార్లు ఉత్తరాలు వ్రాసినా ఆ దొంగలను పట్టుకోవడం జరగలేదు. అప్పుడు అక్కడ ఉన్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈ దొంగతనం ఎట్లా జరిగిందో పెద్ద మనుషులు చెప్పినా, ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేయకుండా ఆయనకు జాయింట్ కమీషనర్‌గా ప్రమోషన్ ఇచ్చారు. ఈ పచ్చలపతకం కృష్ణదేవరాయుని కాలములోది, కోట్ల విలువైనది - విలువ కట్టలేనిది. ఇంత పెద్ద దొంగతనం జరిగితే పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొందరి దొంగల పేర్లు చెబితే ఈ దొంగతనం విషయం పట్టించుకోకుండా, పెద్దలు రాజుగారు, పెర్మనెంట్ ఛైర్మన్‌గారు వ్రాస్తే దాని మీద ఏక్షన్ తీసుకోకుండా అప్పటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కి ప్రమోషన్ ఇచ్చారు. అప్పటి

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎవరైతే ఉన్నారో ఆయన, ఈ దొంగతనం జరగడానికి 15 రోజుల ముందు సెక్యూరిటీ ఉన్న దానిని కూడా తొలగించారు. ఈ సెక్యూరిటీ తీసివేసిన దానిమీద అందోళన, అభ్యంతరం తెలిపారు. నేను హోమ్ మినిష్టర్ గారిని అడుగుతున్నాను. ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ని సస్పెండ్ చేయకుండా ఈవేళ ఆయనకు జాయింట్ కమీషనర్‌గా ఎందుకు ప్రమోషన్ ఇచ్చారో అన్నది సభకు మళ్లా తెలపాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నా దుంప తెంచారు. ఇది క్వశ్చన్‌గా వేయవలసింది, అర్జంట్ ఏమీ కాదు. It is not my decision. The matter is postponed in B.A.C. I have to follow that.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జె.కె. రెడ్డిగారు పిటిషన్‌ను పంపిస్తారా, పంపించండి.

శ్రీ జె.కె. రెడ్డి:- అధ్యక్షా, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌వారు జోన్ 1, 2 మరియు 3 లలో స్కెల్టన్ రీకన్‌స్ట్రక్షన్ కార్యక్రమాలు చేపట్టారు. అయితే ప్రభుత్వం 24.1.91న మెమో నెం. 58ని జారీచేయడంవల్ల అక్కడ ఉన్న ఉద్యోగులకు అన్యాయం జరుగుతోంది. అందువల్ల జోన్ 1, 2 మరియు 3లలో వున్న శాసనసభ్యులమంతా సంతకంచేసి ఈ పిటిషన్‌ను తమకు ఇస్తున్నాం. ముఖ్యమంత్రిగారికి చెప్పి ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని కోరుతున్నాం.

(పిటిషన్‌ను అందజేయడం జరిగింది)

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, ఇది సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించింది. ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి. ఎడ్వకేట్లకు స్టయిఫండ్ చెల్లించడం జరుగుతోంది. కాని ప్రతి సంవత్సరం కేవలం 30 మంది ఎడ్వొకేట్లకు మాత్రమే స్టయిఫండ్ చెల్లిస్తున్నారు. అందుకు నిరసనగా గతనెల 27వ తారీఖున జరిగిన ఇంటర్వ్యూలను ఎస్.సి., ఎస్.టి. ఎడ్వొకేట్లు బాయ్‌కాట్ చేశారు. ఎస్.సి., ఎస్.టి. ఎడ్వొకేట్ల సంఖ్య మొత్తం 100కు మించి వుండరు కాబట్టి అందరికీ స్టయిఫండ్ చెల్లించాలని వారు కోరుతున్నారు. వారి కోరికను అంగీకరించాలని నేను కోరుతూ వారు ఇచ్చిన పిటిషన్‌ను మీకు అందజేస్తున్నాను.

(పిటిషన్‌ను అందజేయడం జరిగింది)

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం):- అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరంలో ఒక డివిజన్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కమల రాములమ్మ అనే మహిళనుంచి 3 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగింది. కాని ఇప్పటివరకూ ఆమెకు నష్టపరిహారాన్ని చెల్లించలేదు. వెంటనే ఆవిడకు డబ్బు చెల్లించాలని మీద్వారా రెవెన్యూ మంత్రిగారిని కోరుతున్నాను.

(పిటిషన్‌ను అందజేయడం జరిగింది)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సభ్యులకు నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే ప్రభుత్వానికి. పంపించవలసిన పిటిషన్లు మాద్వారా పంపనవసరంలేదు. కేవలం పిటిషన్ కమిటీకి ఇవ్వవలసిన పిటిషన్లు మాత్రమే మా ద్వారా పంపించాలి. అయినప్పటికీ మీరు ప్రభుత్వానికి ఇవ్వవలసిన పిటిషన్లు మా ద్వారా ఇస్తున్నారు కాబట్టి ప్రభుత్వానికి పంపించడానికి మాకు అభ్యంతరంలేదు.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:- మీద్వారా పంపితే న్యాయం జరుగుతుందని పంపుతున్నాను. కలెక్టరుకు వ్రాసినా ఇంత వరకు డబ్బు చెల్లించలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మామూలుగా పిటిషన్ కమిటీకి ఇచ్చే పిటిషన్లు సబ్జక్ట్ మెన్షన్‌చేసి మాకు ఇవ్వాలి. కాని మీరు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన పిటిషన్లు నాకు ఇస్తున్నారు. అయినా ప్రభుత్వానికి పంపుతాను, నాకు అభ్యంతరం లేదు.

పిటిషన్ల సమర్పణ:

శ్రీ డి. వీరభద్రరావు:- అధ్యక్షా, నేను ఇచ్చే పిటిషన్లు పిటిషన్ కమిటీకి రెఫర్ చేయాలని కోరుతున్నాను. సంవత్సరం నుంచి అనేక పిటిషన్లు మేముగాని, ఇతర గౌరవ సభ్యులు గాని ఇవ్వడం జరుగుతోంది. కాని వాటిపై పిటిషన్ల కమిటీ ఏమి చర్య తీసుకొంటోందో తెలియని పరిస్థితిలో సభ్యులం ఉన్నాం. అసలు వాటిగురించి పిటిషన్ కమిటీ పరిశీలిస్తున్నదో లేదో తెలియని స్థితిలో ఉన్నాం. అలాగే మంత్రులు శాసనసభలో అనేక హామీలు ఇవ్వడం జరుగుతోంది. అస్యూరెన్సెస్ కమిటీ గత 5 సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలను పరిశీలించడం జరుగుతోంది. అలా కాకుండా లేటెస్ట్ ఎస్యూరెన్సులను కూడా త్వరత్వరగా పరిశీలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పిటిషన్లను ఇస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పిటిషన్‌ను ఎవరు ఇస్తున్నారు? మీరే ఇస్తున్నారా?

శ్రీ డి. వీరభద్రరావు:- నేనే ఇస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఇలా ఇవ్వనచ్చా?

శ్రీ డి. వీరభద్రరావు:- సభ్యులుగా మా తాలూకు గ్రోవె న్సెస్‌ను తెలియపరుస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పిటిషన్ సమర్పించబడింది. అసలు కమిటీలు వాటి వీలునుబట్టి పనిచేస్తుంటాయి, వాళ్ళకు పిటిషన్ ఇవ్వడం ఏమిటి?

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి:- అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలో పనిచేస్తున్న దాదాపు వెయ్యి మంది గిరిజన ఉపాధ్యాయులకు కొన్ని సంవత్సరాలుగా గ్యారంట్-ఇన్-ఎయిడ్ ఇస్తున్నారు. తమకు నేరుగా ట్రెజరీద్వారా వేతనాలు చెల్లించాలని ఏ.పీ.టీ.ఎఫ్. అధ్వర్యంలో ఒక్కడి ఐ.టి.డి.ఏ. ఆఫీసుముందు వారు ధర్నా కార్యక్రమం మొదలు పెట్టారు. ఇది దాదాపు వెయ్యి మంది గిరిజనులకు సంబంధించిన సమస్య. ఆ శాఖా మంత్రి గారు ఇప్పుడు సభలో లేకపోవడం శోచనీయం. తమకు ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని వారు ఇచ్చిన పిటిషన్‌ను మీకు అందజేస్తున్నాను. దీన్ని పిటిషన్ కమిటీకి అయినా ఇవ్వాలి లేక ప్రభుత్వమైనా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము:

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువకు మరమ్మత్తులను గూర్చి

శ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు 2) - అధ్యక్షా, తమరు కూడా గుంటూరు జిల్లాకు చెందినవారు, రైతు సమస్యల గురించి తెలిసినవారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ప్రాశస్త్యం తమకు తెలియనిది కాదు. దాదాపు 18 లక్షల ఎకరాలు దీని క్రింద సాగు అవుతూ వేలాది కుటుంబాలకు ఉపయోగపడే బహుళార్థసాధక ప్రాజెక్టు ఇది. ఈ ప్రాజెక్టు ద్వారా విద్యుత్తును కూడా ఉత్పత్తి చేస్తున్నాం. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ప్రాజెక్టు రిపేర్స్‌కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టిన సంఘటనలు లేవు. రైతు సంక్షేమ రాజ్యం అని చెప్పి తెలుగుదేశం ప్రభుత్వం రైతాంగంకోసం, ముఖ్యంగా

రూలు-307 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువకు మరమ్మత్తులను గూర్చి.

సాగర్ ఆయకట్టుదారులకు ఏమీ చేయలేదు. ప్రభుత్వం ఈరోజు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వగలుగుతోంది అంటే సాగర్ ప్రాజెక్టు క్రింద గ్రోమోర్ అని చెప్పి పంట దిగుబడి పెరగడంవల్లే ఈరోజు చౌకగా బియ్యం ఇవ్వగలుగుతోంది. ఇప్పుడు అక్కడి మెయిన్ కెనాల్‌కుగాని, బ్రాంచ్ కెనాల్స్‌కు గాని, ఫీల్డ్ ఛానల్స్‌కుగాని రిపేర్స్ లేకపోవడం మూలంగా వాటి బండ్స్ పగిలిపోయి రైతాంగానికి చాలా నష్టం జరుగుతోంది. ఈ పరిస్థితులలో ప్రభుత్వం ఎన్.ఎస్.పి. ప్రాజెక్టుకోసం ఎంత ఖర్చు పెడుతుంది? తద్వారా రైతాంగానికి ఏరకమైన సేవ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది? అట్లాగే సాగర్ ప్రాజెక్ట్‌పైనుంచి ట్రాన్స్‌పోర్ట్ లారీలుగాని, బస్సులుగాని పోతున్నాయి. గతంలో వచ్చిన వర్షాలవల్ల రవాణాకోసం ఏర్పాటుచేసిన బ్రిడ్జ్ కొట్టుకు పోవడం జరిగింది. కనుక ఆ ప్రాజెక్టుకు ఎలాంటి దెబ్బ తగలకుండా ఉండాలంటే అక్కడ బ్రిడ్జ్ అవసరం ఉంది. సాగర్ ప్రాజెక్టు ప్రక్కనే ఇదవరకు పడిపోయిన బ్రిడ్జ్ ప్రాంతంలో మరొక బ్రిడ్జ్‌ను నిర్మించవలసిన ఆవశ్యకత ఉంది. అది కూడా దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం హామీ ఇవ్వాలని కోరుతున్నాను. ఇక టెల్‌ఎండ్ ప్రాంతాలు వున్నాయి. అవి సాగర్ ప్రాజెక్టు క్రింద లోకలైజేషన్ అయినప్పటికీ నీరు అందక రైతాంగం ఇబ్బంది పడుతున్నారు. వారు వాటర్ సెస్ కూడా కడుతున్నారు. సాగర్ ప్రాజెక్టు క్రింద రీలోకలైజేషన్ కోసం ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకొంటుందేమో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. లక్ష్మినారాయణ (పెదకూరపాడు):- అధ్యక్షా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించి ఎన్నో సంవత్సరాలైంది. ఏడ్నైనా ఒక ప్రాజెక్టు దేశాభివృద్ధికోసం మనం కట్టుకొంటే దానిని అభివృద్ధిపరచే ప్రయత్నంచేస్తామే కాని తెలుగుదేశం ప్రభుత్వం రైతన్నే ప్రభుత్వానికి వెన్నెముక అని చెప్పి, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అంత దూరం ఎందుకు?

శ్రీ కె. లక్ష్మినారాయణ:- అధ్యక్షా, సిన్న అన్ ఇంపార్టెంట్ సబ్జెక్ట్‌కు రెండు గంటలు ఇచ్చారు. రైతన్నే దేశానికి వెన్నెముక అని చెప్పి వెన్నెముకను విరిచేవిధంగా గత 8 సంవత్సరాలుగా నాగార్జునసాగర్ కెనాల్స్‌కు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకపోగా రెండు కోట్ల రూపాయల అప్పు మిగిల్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 1 కోటి 80 లక్షల రూపాయల అప్పు తీర్చారని తెలిసింది. కాని నా నియోజకవర్గంలో అమరావతి మేజర్,

రాజుపాలెం మేజర్, బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్, ఆకురాతిపల్లి మేజర్, చింతపల్లి మేజర్ – ఇన్ని మేజర్స్ నా నియోజకవర్గంలో కవర్ అవుతాయి. కాని ఈ కెనాల్స్ అన్నీ పూడిపోవడం జరిగింది. నా నియోజకవర్గంలో ఈ కెనాల్స్‌క్రింద దాదాపు లక్ష ఎకరాల ఆయకట్టు ఉంది. నా నియోజకవర్గమ్మెన పెదకూరపాడులో దాదాపు లక్ష ఎకరాల ఆయకట్టు ఉంటే దాదాపు 10, 15 వేల ఎకరాలు సాగుకావడమే కష్టంగా ఉంది. అందువల్ల ఈ కెనాల్స్ రిపేర్ ఈ సంవత్సరం టేకప్ చేయకపోతే మనం రూ. 1.90 పైసలకు కిలో బియ్యం పథకాన్ని అమలు చేయలేము. అంతకు ముందు రెండు రూపాయలు ఉంటే మనం రూ. 1.90 పైసలే చేశాం. కెనాల్స్ రిపేర్ చేయకపోతే ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకాన్ని వచ్చే సంవత్సరం అమలుచేయలేమని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం కాలువల మరమ్మత్తులకు ఫండ్స్ గనక ఇస్తే అవి అప్పుల క్రిందే పోతాయి. ఈ అప్పులు పోకుండా ఈ సంవత్సరం వచ్చేటటువంటి 11.2 ఫండ్స్‌ను పూర్తిగా కెనాల్స్ రిపెయిర్స్ కోసం ఖర్చు చేయవల ఉం. సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అప్పుల కోసం కావాలంటే, ఎంత అప్పు వుందో తెలుసుకొని సపరేట్‌గా బడ్జెట్ ఎలాట్ చేయాలి. రిపెయిర్ ఫండ్స్‌ను ప్లాన్ ఫండ్స్‌గా యివ్వాలి. నాన్ ప్లాన్ ఫండ్స్‌గా యిస్తే ఖర్చు కావడం లేదు. ప్లాన్ ఫండ్స్‌గా యిన్‌క్లూడ్ చేయవలసిందిగా మరొకసారి కోరుతున్నాను. దీన్ని సీరియస్ యిష్యూగా తీసుకొని మంత్రిగారు సమాధానం చెబుతారని ఆశిస్తున్నాను.

ముఖ్యమంత్రి తరఫున, చిన్ననీటి పారుదల మరియు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి):– అధ్యక్షా, నాగార్జునసాగరు కుడికాలువ గుంటూరు, ప్రకాశం జిల్లాలలో 203 కిలోమీటర్ల పొడువున వెళ్లుతుంది. ఈ కాలువ తొమ్మిది బ్రాంచి కాలువలను, 47 మేజర్లను కల్గిగి వుంది. ఈ కాలువ వ్యవస్థ మొత్తం పొడువు 18,700 కిలోమీటర్లు. అంటే ఫీల్డ్ ఛానల్స్ అంతా కలిపి ఈ కాలువ క్రింద మొత్తం స్థిరీకరించిన ఆయకట్టు 11.20 లక్షల ఎకరాలు. కాలువను సాధారణంగా జూన్/జూల్లై మాసాలలో తెరచి ఏప్రిల్ మాసంలో మూసివేస్తారు. ప్రధాన కాలువలో నీరు ఇంకిపోతూ భారీ నష్టాలు సంభవిస్తున్నందున 1985-86 నుండి ప్రధాన కాలువనుండి వచ్చే బ్రాంచి కాలువలో 20 శాతం మేజర్లలో 25 శాతం కోత విధించబడింది. అప్పర్ రిచ్‌లలో ఆరుతడిని భారీ ఎత్తున మాగాణిగా మార్చినందున హెడ్‌రిచ్‌లలో రైతులు కాలువలకు అడ్డుకట్టలు వేయుట, గట్లకు గండ్లు కొట్టడం, తూములను బద్దలు కొట్టడం, చివరి భూముల వారు డ్రాపులకు నష్టాన్ని కల్గుగ జేస్తున్నందున, మేజర్లు, మైనర్లు, సబ్-మైనర్లమైన అనేక

కట్టడాలు ప్రతి సంవత్సరం పాడవుతున్నాయి. దీనికితోడు, భారీ వర్షాల మూలంగా కిలక్షమైన రీచ్‌లలో గట్లు ప్రతి సంవత్సరం కోసుకుపోతున్నాయి. వీటిని పునరుద్ధరించవలసివుంది.

2· ప్రతి సంవత్సరం ఎకరా ఒక్కింటికి రూ· 20ల చొప్పున 1989-90 వరకు నిర్వహణ గ్రాంటుగా మంజూరు చేయడ మయింది· ఇందులో సుమారు రూ·17లను సిబ్బంది వేతనాలకు, రూ· 3ల స్వల్ప మొత్తాన్ని కాలువ వ్యవస్థ మరమ్మత్తులకు ప్రతి సంవత్సరం మంజూరు చేయడం జరిగింది· గ్రాంటును గత సంవత్సరం రూ· 20ల నుండి రూ· 30లకు పెంచడమయింది· సిబ్బంది వేతనాలను పెంచిన కారణంగా సిబ్బంది ఖర్చు కూడ ప్రతి ఏడాదికి రూ· 17ల నుండి రూ· 24లకు పెరిగింది· కాగా మరమ్మత్తులు చేపట్టడానికి ఎకరాకు రూ· 6ల చొప్పున మిగిలింది·

అధ్యక్షా, మీకూ తెలుసు, ఎకరానికి ప్రభుత్వం రూ· 30 యిస్తుంది· ఇందులో చాలావరకు సిబ్బంది జీతభత్యాలకు పోతుంది· కాబట్టి ఈ కుడి కాల్వ వ్యవస్థలను పునరుద్ధరించ డానికి అధికారులు రూ· 1380 లక్షలు యిస్తే, పూర్తిగా రిపెయిర్స్ జరుగుతాయి· అంతే కాకుండా రైతులు కూడా సహక రించాలి· ఎందుకంటే ఫిబ్రవరిలో కాల్వను క్లోజ్ చేసి జూన్ వరకు రిపెయిర్స్ తీసుకుంటే బాగుంటుంది· అందుకని రూ·1380 లక్షలలో ప్రతి సంవత్సరం రూ· 460 లక్షలు కేటాయిస్తే, మూడు సంవత్సరాలలో మొత్తం మరమ్మత్తులు చేస్తే బాగుం టుందని వారి సూచన· అందువల్ల గౌరవ ముఖ్యమంత్రిగారు 1991-92 సంవత్సరంలో రూ· 4 కోట్లు యిస్తున్నారు· ఈ మొత్తం గౌరవసభ్యులు లక్ష్మీనారాయణగారు చెప్పినట్లు ప్లానులోనే పాత బకాయిలకు యివ్వకుండా రిపెయిర్స్ చేపట్టడం జరుగుతుంది అధ్యక్షా· అందుకుగాను 1991 ఏప్రిల్ నెలలో రిపెయిర్స్ మొదలు పెడతారు· 1992 జూలై వరకు రిపెయిర్స్ పూర్తి చేసి సక్రమంగా నీరు పారే విధంగా ప్రభుత్వం అవకాశం కలుగజేసింది అధ్యక్షా·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లక్ష్మీనారాయణగారూ, మీకు ఆన్సర్ వచ్చింది· ఫండ్స్‌ను పాత బకాయిలకు కాకుండా రిపెయిర్స్‌కి వాడతారు· ఈ సంవత్సరం రూ· 4 కోట్లు-కేటా యించినట్లుగా కూడా చెబుతున్నారు·

శ్రీ సివెచ్· జయరాంబాబు:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు రూ· 4 కోట్లు కేటాయించడం హర్షణీయం· డబ్బు ఖర్చు

చేసేటప్పుడు మెయిన్ వర్క్స్ మాత్రమే కాకుండా ఫీల్డ్ ఛానల్స్‌కు కూడా ఖర్చు చేయవలసిందిగా కోరుతున్నాను. కొన్ని మండలాల లోనే, కొన్ని మెయిన్ వర్క్స్, మాత్రమే చేపట్టడంవల్ల దిగువ ప్రాంతాల వారు నష్టపోతున్నారు. రూ. 4 కోట్లు సమానంగా పంచి మొత్తం, కెనాల్ అవసరాలనుబట్టి రిపెయిర్స్‌కు ఖర్చు చేయవలసిందిగా అధికారులను ఆదేశించవలసిందిగా కోరుతున్నాను. డబ్బును ఖర్చు చేసే సందర్భంలో స్థానిక ఎం.ఎల్.ఏ.లతో సంప్రదించవలసిందిగా ఆదేశాలు యివ్వవలసిందిగా కోరుతన్నాను.

డాక్టర్ డి.యల్. రవీంద్రారెడ్డి:- తప్పకుండా అధ్యక్ష. వారి సూచనలను పాటిస్తాను.

శ్రీ కె. సుబ్బారాయుడు (నరసాపూర్):- అధ్యక్ష, నాకు మాట్లాడడానికి అవకాశం కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నోటీసులో మీ పేరు లేదు. నోటీసులో పేరు లేని వారు మాట్లాడడానికి లేదు.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు కెనాల్స్ రిపెయిర్స్ కొరకు రూ. 4 క్రోట్లు కేటాయించినందుకు రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్లాన్ ఫండ్స్ ద్వారా ఎలాట్ చేసి పాత బకాయిలకు కాకుండా కాల్వల రిపెయిర్స్‌కే కేటాయిస్తామన్నందుకు నేను కృతజ్ఞతలు తెలుపు తున్నాను. అధ్యక్ష, ఇంకొక మేజర్ ప్రాబ్లం వుంది. లస్కర్స్‌కి ట్రాన్స్‌ఫర్స్ వుండవు. కెనాల్స్ రిపెయిర్స్ కాకపోవడానికి, పాడు కావడానికి కారణం లస్కర్స్. చెట్లు గట్లు వెంట నాటు మొలిచి నప్పుడు తీసివేయవలసింది లస్కర్స్. వారు అక్కడ పాతుకుపోయి లోకల్ రాజకీయాల్లో యిన్‌వాల్వ్ అవుతూ పని చేయకుండా, ట్రాన్స్‌ఫర్ లేదు కాబట్టి యిష్టం వచ్చినట్లు చేస్తున్నారు అధ్యక్ష. కెనాల్స్ పాడుకావడానికి యిది ఒక కారణం. రూ. 4 కోట్లు ఉపయోగపడాలి కదా అధ్యక్ష. లస్కర్స్‌కు ట్రాన్స్‌ఫర్స్ సిస్టం పెడితే కెనాల్స్ బాగుపడడానికి అవకాశం వుంటుంది. దాన్ని కూడా దయతో అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ డి.యల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్ష, అది తప్ప కుండా పరిశీలిస్తాము.

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల విషయము:

అకుపచ్చ రేషన్ కార్డులు జారీచేయుటను గూర్చి·

Minister for Civil Supplies (Sri P. Venkata Rao):- Government has instructed the District Collectors to issue green cards to all the eligible families based on the applications received. This issue has been discussed in detail with the District Collectors on various occasions including Regional Meetings. The Collectors are on the job of issuing cards to the eligible families and exercise of issue of cards including replacement of green cards by white cards is likely to be over by 31st March, 1991. The fresh green cards being issued are expected to be around 11 lakhs. In some districts, already white cards are being issued to the eligible families.

డాక్టర్ డి· వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, అకుపచ్చ కార్డుల విషయంలో మంత్రిగారు దాదాపు 11 లక్షల అప్లికేషన్స్ వున్నట్లుగా చెప్పారు· తరువాత, 8 లక్షల చిల్లర పసుపుపచ్చ కార్డులుగా మార్చిన వాటిని మరలా అకుపచ్చ కార్డులుగా కన్వర్ట్ చేయడానికి సహాయత్నం చేస్తున్నట్లుగా కూడా చెప్పారు· గ్రామసభలను ఏర్పాటు చేసిన తరువాత అనేకమంది అభ్యర్థనల మేరకు అక్కడి అధికారులు సరి అయిన విధానంతో, గ్రీన్ కార్డులను యిచ్చే విధానం అవలంబించారు· రాష్ట్రంలో దాదాపు 30 లక్షల వైచిలుకు అప్లికేషన్స్ వున్నాయనేది వాస్తవ విషయం· ఈ విషయం మంత్రిగారికి తెలుసా అని ప్రశ్నిస్తున్నాను· అదే విధంగా ఆదాయం పెంచడం విషయం బడ్జెట్ స్పీచ్‌లో చెప్పడం జరిగింది·

11·30 ప·మ· ఇక అదేవిధంగా ఆదాయ పరిమితిని పెంచడం విషయమ్మో మొన్న బడ్జెట్ స్పీచ్‌లో చెప్పడం జరిగింది· ఇంతవరకు వున్న 6 వేల రూపాయల ఆదాయపరిమితిని ఏమేరకు పెంచబోతున్నారో వివరించవలసిన అవసరం ఉంది· ఒకవేళ పెంచినట్లయితే ఎప్పటి నుంచి అమలు చేయబోతున్నారు, ఎప్పటిలోగా గ్రీన్‌కార్డ్స్

ఇవ్వబోతున్నారో తెలియజేయాలి. గ్రీన్‌కార్డ్స్ ఇచ్చేవిధానం ప్రతి మండలంలోనూ, ప్రతిచోటా పక్షపాత వైఖరితో జరుగుతున్నది. 100, 200 రూపాయలు తీసుకొని ఇచ్చే విధానం ఒకటి, రెండవది అక్కడ ఒకే ఒక పార్టీకి చెందినవారు చెప్పినవారికి ఇస్తున్నారనే అపవాదు ఉంది. అవి మంత్రిగారి దృష్టికి వచ్చాయి, రెక్టిఫై చేస్తారా? ఇక గ్రామాలలో అన్ని పార్టీలవారితో కమిటీలను ఏర్పాటుచేసి ఈ కార్యక్రమం చేస్తామని చెప్పింది వట్టి బూటకం అయిపోయింది. అలా ఎక్కడా జరగడంలేదు. గ్రీన్‌కార్డ్స్ ఇస్తున్నారుసరే, కాని సబ్సిడీ బియ్యం ఇవ్వడంలేదన్న విషయం ప్రస్తావించవలసిన అవసరం ఉంది. ఒకవిధంగా చూస్తే దాదాపు 200 కోట్ల రూపాయలు ఈరోజు దుర్వినియోగం అయ్యే పరిస్థితి ఉంది. ప్రకాశం జిల్లాలో 9 వేల టన్నులు నెలకు ఇచ్చేటటువంటి పరిస్థితి ఉంటే అందులో మూడు వేల టన్నులు స్టాక్ పాయింట్స్ నుంచే తరలించే పద్ధతి కొనసాగుతోంది. ఇలా రాష్ట్ర వ్యాపితంగా నెలకు దాదాపు 40 వేల టన్నులు ఈవిధంగా బయటకు వెడుతున్నది. దాని ఖరీదు దాదాపు 150 కోట్ల రూపాయలు అవుతున్నది. డి.ఎస్.ఓ., ఎం.ఆర్.ఓ., తదితర అధికారులు, అదేవిధంగా స్థానిక నాయకులు కూడా ఇందులో ఇన్‌వాల్వ్ అవుతున్నారన్న విషయం గమనించబడిందా? అదేవిధంగా గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌కు ఇవ్వవలసిన పామోలిన్ ఆయిల్, కిరోసిన్‌ను టాంకర్లు, టాంకర్లు తరలించుకుపోతున్నారు. అధికారులు తగిన చర్య తీసుకోవడంలేదు. విజిలెన్స్‌వారు కూడా ఎలాంటి చర్య తీసుకోవడంలేదన్నది వాస్తవం. ఈమధ్య గుంటూరు జిల్లాలో 5 వేల లీటర్ల ఆయిల్ క్రుంభకోణంలో పట్టుపడిన పెద్దవారిని వదలివేసి చిన్నచిన్న డీలర్లమీదే చర్య తీసుకోవడంవల్ల ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడుతున్నదని చెప్పవచ్చు. ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్‌షిప్స్ ఇచ్చే విషయంలో కూడా గ్రామ స్థాయిలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. ఇందులో వాస్తవాలు గమనించి తగిన చర్య తీసుకోవాలి. ముఖ్యంగా బియ్యం పంపిణీకి మీరు 400 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. వాస్తవంగా అందులో 200 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరుగుతోంది. బియ్యం సరఫరా విధానాన్ని కట్టుదిట్టం చేయకపోతే రాష్ట్ర ఆదాయం ఈవిధంగానే దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఈ మంత్రిగారు సివిల్ సప్లయ్ మినిస్టర్‌గా అయిన తరువాత అనేక ప్రకటనలు చేశారు. కొన్ని చోట్ల పట్టుకొన్నారని చెప్పారు. బాగానే ఉంది. కాని ఇప్పుడు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ సరిగా లేదని చెప్పక తప్పదు.

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల విషయము: అకుపచ్చ రేషన్ కార్డులు జారీచేయుటను గూర్చి.

ఈ గ్రీన్‌కార్డ్స్ విషయంలో బోగస్ కార్డ్స్ ఉన్నాయన్నది ఒక భాగం అయితే అర్హులైనవారికి కార్డ్స్ ఇవ్వడంలేదన్నది రెండవది. వీటన్నింటినీ క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకొంటుందని చెప్పి గత ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు ఒక మీటింగ్ ఏర్పాటుచేసిన తరువాత గ్రామస్థాయిలో అన్ని పార్టీలవారితో కూడిన కమిటీవారు వెరిఫికేషన్ చేయడం జరిగింది. అక్టోబర్ లోగా చేయాలని అంటే ఒక నెల రోజులలో చేయాలని దీనికి ఒక బ్లాంబౌండ్ పోగ్రాం పెట్టి అన్ని గ్రామాలలో వెరిఫికేషన్ చేయడం జరిగింది. అప్పుడు అర్హులైనవారు ఎవరు, అనర్హులైన వారు ఎవరో వర్కవుట్‌చేసి లిస్ట్ తయారుచేయడం జరిగింది. వాటిని జిల్లా అడ్వయిజరీ కమిటీలో పరిశీలించి ఫైనలైజ్‌చేసి కార్డ్స్‌లేని అర్హులైనవారు అప్లికేషన్స్ పెట్టుకోవచ్చునని చెప్పడం జరిగింది. అసలు అంతకుముందే ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగా పేదవారి నుంచి కార్డ్స్ లాగివేసింది. ఈమాట అంటే ప్రభుత్వానికి కష్టం కలిగినా నేను చేయగలిగింది ఏమీలేదు. దుర్బుద్ధితో ఆ రకంగా చేశారు, ఈ పథకాన్ని నీరుకార్చాలనే ఉద్దేశంతో ఈ రకంగా చేశారు, కార్డ్స్ వున్నవారినుంచి కార్డ్స్ లాగివేశారు. పేదవాడు అంటే సంవత్సరాదాయం 6 వేల రూపాయల లోపు ఉండాలని పెట్టారనుకోండి, వాడి ఇంట్లో ఒక బర్రె వున్నా అతను ఉన్నవాడి క్రిందే లెక్క, బర్రె పాలు ఇస్తుందా లేదా అన్న ప్రశ్న లేదు. సర్కారు వారు ఒక పేదవాడికి కూరగాయల వ్యాపారం చేసుకొనేందుకు స్కూటర్‌కు అప్పు ఇస్తే, అతనికి ఒక స్కూటర్ ఉంటే అతను కూడా ఉన్నవాడి క్రిందే లెక్క. వాడి ఇంటిలో గట్టి గోడలు ఉంటే ఉన్నవాడి క్రిందే లెక్క. ఈ రకంగా వారినుంచి కార్డ్స్ లాక్కు పోయిన పరిస్థితి ఉంది. అదే పరిస్థితి ఇప్పటికీ కొనసాగుతున్నది. అర్హులైనవారికి కార్డ్స్ ఇవ్వలేదు. మీరు కూడా గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చినవారే కాబట్టి మీకు కూడా ఈ బాధలన్నీ ఉంటాయని మనవిచేస్తున్నాను. అందువల్ల అర్హులైనవారికి కార్డ్స్ ఎప్పుడు ఇస్తారో స్పష్టంగా చెప్పాలి. మా నియోజక వర్గంలో పరిశీలించండి, 4, 5 నెలలు అయింది, అర్హులైన వారికి కార్డ్స్ లేవు. గ్రామాలలో ఉన్న పేదవారినుంచి ఈవిధంగా కార్డ్స్ లాక్కోవడం ఈ పథకాన్ని నీరుకార్చడానికి తప్ప మరొకటి కాదు. మీ ఉద్దేశం అది కాదనుకొంటే వెంటనే కార్డ్స్ పంపిణీ చేయండి. గత ప్రభుత్వం రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తే మీరు రూ. 1.90 పైసలకే ఇచ్చే పథకం చేపట్టామన్నారు. కానీ ఉపయోగం ఏమిటి? కేవలం మాటలలో మాత్రం చెప్పారు. అందువల్ల వారికి కార్డ్స్ ఇచ్చే ఏర్పాటుచేయాలని మనవి చేస్తున్నాను. ఇక స్టాటిస్టిక్స్ గురించి మంత్రిగారికి రెండు, మూడు కరెక్షన్స్ కూడా చేస్తాను. వేర్‌హౌజింగ్ కార్పొరేషన్‌వారు డీలర్స్‌కు బియ్యం ఇస్తున్నారు. అయితే వారు

ట్నెంలో ఇవ్వరు, తూకంవేసి ఇవ్వరు. ఖమ్మంలో వేర్‌హౌజింగ్ కార్పొరేషన్‌లో ఉండవలసిన స్టాక్‌కంటే 150 బస్తాలు ఎక్కువగా ఉంటే ఈమధ్యన పట్టుకొన్నారు. కాలిన బియ్యం అక్కడ నిలువ ఉంటాయి, వాటిని బ్లాక్ మార్కెట్లో అమ్ముకొంటారు. తూకం వేసి ఇవ్వకపోవడం ఒకటి, ఇక బియ్యాన్ని స్టాక్ పాయింట్ల నుంచి డీలర్ ఇంటికి చేర్చడానికి తగిన వాహనాలు లేవు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ సబ్జెక్ట్ కార్డ్‌ను ఇష్యూకు సంబంధించింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– నేను కాదనడంలేదు. మంత్రి గారు చొరవ తీసుకొని వీటిని అరికట్టకపోతే మేము ఇక్కడ వారి దృష్టికి తేవలసివుంటుంది. అన్యాయం జరుగుతోంది. స్టాక్ పాయింట్స్ నుంచి డీలర్స్ షాప్స్‌కు సరకు చేరవేసేందుకు వాహనాలు లేవు, రావలసిన ట్నెంలో సరకు రాదు. ప్రతి నెలా 25వ తారీఖున స్టాక్ ఇస్తారు, 1, 2వ తారీఖుకల్లా పంచిపెట్టి మంటారు. అంటే ఈ వారం రోజుల్లో పంపకం అయ్యేది ఎంతో బ్లాక్‌మార్కెట్‌కు చేరేది ఎంతో ఆలోచించండి. అందువల్ల స్టాక్ పాయింట్లో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలి. అదేవిధంగా మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో జరగవలసిన సమావేశాలు జరగడంలేదు. అందుకు కారణం ఏమిటో మాకు తెలియదు. పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. కాబట్టి మంత్రిగారు యుద్ధ ప్రాతిపదికమీద కార్డ్స్ పంచే ఏర్పాటు చేయాలి. స్టాక్ పాయింట్స్ నుంచి డీలర్స్‌కు నేరుగా బియ్యం అందేవిధంగా చూడాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, గ్రీన్ కార్డులను వైట్ కార్డులుగా మారుస్తున్నారు. అవి ప్రింటింగ్ దశలోనే ఉన్నాయి. ఇక ఎప్పుడు పంపిణీ చేస్తారు? ఎప్పటికి గ్రామీణ పేదలకు అర్హులైన వారికి కార్డులను పంపిణీ చేస్తారు? రాష్ట్రవ్యాపితంగా ఎట్లా పంపిణీ చేస్తారని చెప్పవలసిన బాధ్యత మంత్రిగారికి ఉంది. వెరిఫికేషన్ సమస్య వచ్చినప్పుడు చాలా తెల్లమైన అవకతవకలు జరుగుతున్నాయి. అవినీతి పద్ధతులు జరుగుతున్నాయనేది గమనించాలి. వెరిఫికేషన్ చేసేటప్పుడు గ్రామ అసిస్టెంట్, రెవెన్యూ అధికారి – గ్రామ సేవకులుగా పరిగణించబడుతున్నారు. వారు చాలా గ్రామాలలో గ్రీన్ కార్డులను తీసుకుని, మాయం చేశారు. ఉదాహరణకు చింతచెరువు వంటి గ్రామాలలో నా నియోజకవర్గంలో మొత్తం 20 గ్రామాలలో అవినీతి పద్ధతులను అవలంభించారు. డబ్బులు ఇచ్చిన వారికి, అనర్హులైనా కాని, అర్హులుగా సృష్టించి రికమెండ్ చేశారు. వెరిఫికేషన్ సమయంలో కొందరు 11.4 ఉ.

 ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల విషయము: ఆకుపచ్చ రేషన్ కార్డులు జారీచేయుటను గూర్చి.

వ్యవసాయ కార్మికులు, పేద హరిజనులు, బలహీన వర్గాల వారూ, గిరిజనులూ పోట్టకూటికోసం వలస పోయారు. మళ్ళీ వచ్చిన తరువాత వారి పేర్లు లేవు. కార్డులు లేవు. తిరిగి వెరిఫికేషన్ చేయాలంటే టైము అయిపోయింది, సమయం లేదని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. పునరాలోచించి వారికి కార్డులు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలి. అట్లాగే కోటాను కూడా తగ్గించారు. వైట్ కార్డులు ఇంకా ఇవ్వలేదు కనుక గతంలో మాదిరిగానే గ్రీన్ కార్డుల మీద వచ్చే కోటాను ఇవ్వాలి. కానీ గ్రీన్ కార్డుల మీద కూడా కోటాను తగ్గించారు. గతంలో మాదిరిగా యథావిధిగా ఇవ్వడం లేదు. చాలా కంప్లయింట్స్ వస్తున్నాయి. పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. ఇక స్టాక్ పాయింట్‌కి సంబంధించి కూడా చాలా అవకతవకలు జరుగుతున్నాయి. మంత్రిగారు గమనించాలి. బియ్యం సంచిలో నాలుగయిదు కిలోలు, చక్కెర సంచిలో రెండు, మూడు కిలోలు తీసివేస్తారు. స్టాక్ పాయింట్ వద్ద డెప్యూటీ తహసిల్దారు, ఇతరే అధికారులూ ఉంటారు. వారు అవకతవకలు చేస్తున్నారు. డీలర్లకు జోకి ఇవ్వమంటే నిరాకరిస్తున్నారు. తీవ్రమైన అవకతవకలు జరుగుతున్నాయి. అరికట్టవలసిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాలలో కూడా పక్షపాతంగా సప్లయి జరుగుతోంది. ఒక గ్రామంలో ఒక రూట్ పెన సప్లయి చేస్తారు. మరొక రూట్‌పెన చెయ్యరు. డబ్బు ఇచ్చిన డీలర్లకు ముందు కోటా ఇస్తారు. ఇవ్వని వారికి తరువాత ఇస్తారు. దీనిని అరికట్టవలసిన బాధ్యత ఉంది. గ్రామీణ ప్రాంతాలలో బ్లాక్‌మార్కెటింగ్ జరుగుతోంది. ఎట్లా అరికడతారు? మండల స్థాయిల్లో రాజకీయ పార్టీలతో కమిటీలు వేశారు. జిల్లా స్థాయిలో రాజకీయపార్టీలకు ప్రాముఖ్యత ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా రాజకీయ పార్టీలతో కూడిన కమిటీ వేయాలి. పటిష్టమైన కమిటీలు వేయాలి. అప్పుడే బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టగలుగుతాము. ఈ విషయంలో ప్రభుత్వం సంపూర్ణంగా విఫలం అవుతోంది. గ్రామీణ ప్రాంతాలలో కమిటీలు లేవు. చైర్మన్ ఉండరు. సర్పంచ్ ఉంటారు. వివిధ రాజకీయ పార్టీల సభ్యులతో కమిటీ వేస్తే, కార్డులు ఇచ్చిన వారికి తమ సమక్షంలో ఇప్పించుకోగలుగుతారు. దీనిపై మంత్రిగారు కమిటీలు వేస్తే తగాదాలకు దారి తీస్తుందన్నారు. గ్రూపులు వస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో బ్లాక్‌మార్కెటింగ్ జరిగినా సరే కానీ కమిటీలు వేస్తే గ్రూపులు ఏర్పడతాయి కనుక వెయ్యమ్ము అనే విధంగా ఉంటే సరైనది కాదు. చిత్తశుద్ధితో కూడిన కమిటీలు వేసి చర్య తీసుకోవాలి. అట్లాగే మండల, జిల్లా స్థాయిలలో ఉన్న కమిటీలు సక్రమంగా సమావేశాలు జరపడం లేదు. సమావేశాలు సక్రమంగా జరిగేటట్లు చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద

ఉండి. సక్రమంగా ఈ విషయంలో ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. గ్రీన్ కార్డులు మార్చి వైట్ చేస్తున్నారు. ఆ కార్డులు ఎప్పుడిస్తారు? యుద్ధ ప్రాతిపదికమీద ఇస్తారా లేదా? స్పష్టం చేయాలి.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, మూడు విషయాల మీద ప్రస్తావిస్తాను. ఒకటి, ఇదివరకు గల గ్రీన్ కార్డులను తీసివేసి, ఆ స్థానంలో అర్హులైన వారికి ఇప్పుడు పంపకాలు చేస్తామన్నారు. కార్డులు తీసేసి సంవత్సరంనర అయినా ఉన్న కార్డులు తీసేశారు కానీ ఈ రోజు వరకూ అర్హులైన వారికి ఇవ్వలేదు. 31, మార్చి, 1991కి జరగాలని అంటున్నారు. పేదలకు నిత్యావసర వస్తువులు అందడం లేదు. కార్డులు ఇవ్వనందున వారికి వస్తువులు రావు. కోటా మాత్రం డీలర్స్ తీసుకుంటున్నారు. బ్లాక్ మార్కెటింగ్ - జరుగుతోంది. రెండవది. అసలు గ్రీన్ కార్డులు మార్చి వైట్ కార్డులు చేయవలసిన అవసరం ఏమిటి? ఏదో ఒక వ్యక్తికి అంకితం అయిందని తప్ప, ఎందుకు డబ్బు ఖర్చు చేయాలి? ఎంత ధనం ఖర్చవుతుంది? "పనిలేని మంగలి పిల్ల తల గొరిగి" నట్లుగా ఉంది. ముఖ్య మంత్రిగారు ఒక వాగ్దానం చేశారు. ఆదాయపరిమితి పెంచి కార్డులను ఎక్కువగా ఇస్తామన్నారు. ఆదాయ పరిమితి ఎంతకు పెంచుతారు? ఎవరెవరికి ఇస్తారు? పరిమితి పెంచడంతో పాటు కార్డులను గ్రామసభల ద్వారా పంచుతాము అన్నారు. కానీ సరిగ్గా అమలుచెయ్యడం లేదు. కొన్ని గ్రామాలలో జరుగుతోంది. కొన్ని గ్రామాలలో జరగడం లేదు. విశాలమైన ప్రాంతాలలో జరగడం లేదు. ఏ విధంగా చేస్తారు? మూడవది. అడ్వయిజరీ కమిటీలు అన్ని పార్టీలతో గతంలో ఉండేవి. ఇప్పుడు లేవు. వాటిని పునరుద్ధరిస్తారా?

శ్రీ పి. వెంకట్రావు:- అధ్యక్షా, ఈ గ్రీన్ కార్డు 11-5
విషయంలో ముఖ్యంగా మన మిత్రులకు మనవి చేసేది నిన్న ఉ.
బడ్జెటు స్పీచ్ తర్వాత మొత్తం దాని పరిస్థితి మారిపోయిందన్నే మాత్రం మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు గతంలో ఏవయితే వీడింగవుట్ అని మన పెద్దలు చెప్పిన దానిలో 8,61,070 వీడింగవుట్ అయ్యాయి. ఎల్లో కార్డుల క్రింద కన్వర్టయ్యాయి. ఆ కార్డులన్నీ తిరిగి మళ్లీ గ్రీన్ కార్డులుగా కన్వర్టు చేస్తామని మొన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు. దానిని నేను ఇచ్చిన నోటు ప్రకారం ఏప్రిల్ 5వ తేదీ లోపల పూర్తి చేస్తాము. వాటిని అన్నిటినీ మళ్లీ అయా డివిజన్లలో ఎం.ఆర్.వోస్, షాప్స్ వారి సహకారం తీసుకుని అన్ని షాపులలో ఏప్రిల్ నెలలో బియ్యం కోటా ఇవ్వడానికి నూటికి నూరు పాళ్లు ప్రయత్నం చేస్తాము. ఇది

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల విషయము: ఆకుపచ్చ రేషన్ కార్డులు జారీచేయుటను గూర్చి.

కాకుండా అంతకు ముందు జరుగుతున్నది కాకుండా తిరిగి మళ్ళీ 11.50 లక్షల మళ్ళీ న్యూ గ్రీన్ కార్డ్స్ అవి వైట్ కార్డ్స్‌లో ఇవ్వడం జరుగుతుంది క్వాన్టిటీ మొత్తం 11 లక్షలు గ్రామ సభ్యుల ద్వారా లేకపోతే అప్లికేషన్లు పెట్టుకుంటే వెరిఫై చేసి క్వాన్టిటీ అంతకు ముందు సంబంధం లేని ఫ్రెష్ కార్డ్స్ – అంటే ఇప్పుడు సుమారు దగ్గర దగ్గర 20 లక్షల కార్డులు మళ్ళీ క్రొత్తగా ఎక్స్‌పాన్స్ చేసి ఇస్తున్నాము. దాని వల్ల మొత్తం స్టేట్‌లో లాస్టియర్ దాని కన్నా 5 లక్షల టన్నులు మళ్ళీ మనం ఎక్స్‌ట్రా ఇవ్వవలసిన అవసరం వచ్చింది. ఈ 5 లక్షల టన్నులూ మళ్ళీ లాస్టియర్ కన్నా ఎక్కువ. ఇంతకు ముందు ఎప్పుడూ కూడా 25 కేజీల బియ్యం ఎవ్రీ ఇయర్ సెంట్ పర్సెంట్ ఇచ్చిన రోజులు లేవు. ఇప్పుడు ఎవరో పెద్దలు చెప్పారు. మొత్తం సరిగా లిఫ్ట్ చేయడం లేదని. బియ్యం లేక లిఫ్ట్ చేయని పరిస్థితి కాదనీ ట్రాన్స్‌పోర్ట్ తగాదా వల్ల లిఫ్ట్ చేయకపోవడం మాత్రమే కానీ ఇక్కడ నుంచి మనం ఇచ్చే డ్రాలో 75 శాతం మాత్రం స్టాక్స్ ఉంటే 100కి 100 పాళ్ళూ 20వ తేదీ లోపు వారికి అందించి తీరాలి. మీటింగ్‌లు ఎవరయితే అనుమానాలు వ్యక్తం చేసారో – ఈ 36 వేల షాపులకు పూచీ మనం పెట్టుకున్నాము కాబట్టి వాళ్ళ దగ్గరకు చెక్ పూచీ కూడా మనదే. దీనిలో ఎక్కడయినా కొంచెం లేటు అయితే దాని వల్ల మిస్‌లీడ్ జరుగుతున్న మాట నిజం. మొత్తం జరుగుతున్నదా, పర్సెంటేజ్ జరుగుతున్నదా అంటే జరుగుతున్న వాటిని వచ్చిన రిపోర్టులను బట్టి యాక్షన్ తీసుకుంటున్నాము. కొన్ని షాప్స్ అప్పటికప్పుడు విడింగవుట్ చేసి మళ్ళీ కొత్త షాప్స్ వాళ్ళ ప్లేసులో వస్తున్నాయి. సభ్యుల దృష్టిలో కూడా అలాంటి షాప్స్ ఉంటే, మాకు తెలియజేయండి తప్పకుండా యాక్షన్ తీసుకోవడానికి ఎవరికీ అభ్యంతరం ఉండవలసిన సమస్య లేదు. ఫెయిర్ ప్రైస్ షాప్ డీలరే బాధ్యుడు, ఎం.ఆర్.ఓ. బాధ్యుడు అనే మాట నేను చెప్పడం లేదు. నా దగ్గర కూడా బాధ్యత ఉంది. నేను కూడా బాధ్యత వహిస్తానని నేను ఆనాడు చెప్పడం జరిగింది. ఇప్పుడు కూడా నేను హౌసులో మనవి చేసేది ఈ సివిల్ సప్లయిస్ డిస్ట్రిబ్యూషన్‌కు ఐ హోల్డ్ రెస్పాన్సిబిలిటీ. ఎక్కడ తప్పు జరిగినా నేను ఓన్ చేస్తాను. అందుకొరకు దానికి అందరూ తోడ్పడవలసిన అవసరం ఉంది. ఇది పొలిటికల్ ఇష్యూ కాదు. నేను పెద్దలకు మనవి చేసేది ఇది ఎవరికీ దానం ఇచ్చేది కాదనీ, భిక్షం ఇచ్చేది కాదనీ, వాళ్ళకు రైట్ ఉందనే ఉద్దేశ్యంతో ఈ రాష్ట్రంలో 30 లక్షల టన్నులు లెవీ ఇస్తే మనం 20 లక్షల టన్నులకు తీసుకున్నాము. దీనిలో మనం మళ్ళీ ఇంకా 5 లక్షల టన్స్ ఏ రకంగా అయినా మనం మళ్ళీ పెట్టుకోవలసిన అవసరం ఉంది. అంటే 27 లక్షల టన్స్ మనం ఇవ్వాళ ఈ పి.డి.ఎస్. సిస్టంలో రాష్ట్రంలో నిన్న బడ్జెట్ తరువాత అన్‌రబుల్ అయ్యాం. తమకు

మనవి చేసేది పెద్దలు చెప్పినటువంటి విషయాలలో గ్రీన్ కార్డ్స్ చాలా పెద్ద ఎత్తున పెరిగింది. అంతకు ముందు ఉన్నటువంటి 63 శాతం గ్రీన్ కార్డ్సయితే ఈ సెట్‌లో ఇవ్వాళ 73 పర్సెంట్ పెరిగిన పరిస్థితి ఉంది. దీనిని బట్టి ఎంతవరకూ మనం ముందుకు వెళుతున్నామో అర్థమవుతుంది. ఇందాక పెద్దలు ఎవరికీ ఇవ్వడంలేదన్నారు. ఇంతకు ముందు కొన్ని గ్రేడ్ లెన్స్‌ను చెప్పారు. రూ. 6 వేలు అన్నాము. ఎవరయితే తమ శ్రమ శక్తిని ధార్పోస్తారో కార్పెంటర్ కానీ, బ్లాక్‌స్మిత్ కానీ రిక్షా పుల్లర్ కానీ ఈ రాష్ట్రంలో ఎవరయితే ఫిజికల్ లేబర్ ప్రతి రోజూ తన రోజూ కూలీ మీద, తన చేతి మీద వాళ్లందరికీ బ్రతుకు నిస్తుంటే వాళ్లందరికీ కూడా అందజేయాలని చెప్పి ఇప్పుడు కూడా ఆ డైరెక్షన్స్ ఉన్నాయి. 74 శాతం కన్నా కూడా ఈ సెట్‌లో ఎక్కువ ఇద్దామన్నా అపోజిషన్ పార్టీ వారు కానీ, మిత్రులు కానీ ఎవరయినా వచ్చినట్లయితే దీనిలో మళ్లీ మనం కూర్చుని మాట్లాడుకోవడానికి నాకు అభ్యంతరం లేదు. ఇటీజ్ కంటి న్యుయస్ ప్రాసెస్. లాస్టియర్ కన్నా ఈ సంవత్సరం 5 లక్షల టన్నులు కొత్తగా ఇవ్వడానికి మనం ప్రిపేరయ్యాం. దానిని మీరు అప్రిషియేట్ చేయవలసిన అవసరం ఉంది. 36 వేల ఫెయిర్‌ప్రైస్ షాప్‌తో అయ్యే పని కాదు. తిరిగి మళ్లీ నాలుగు వేల ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెంచుకుని మళ్లీ వాటినన్నిటినీ కూడా గ్రామాలలో ఇచ్చి చేయవలసిన అవసరం ఉంది. ఈ 4 వేల షాపులూ తెల్లవారే సరికి ఇవ్వడం సాధ్యం కాదు. ఎందుకంటే వాళ్లందరూ ఎలక్షన్స్ ప్రాసెస్‌లో ఉన్నారు. జూన్ చివరినాటికో, లేక ఆగస్టులోనో ఇవ్వాలనే పరిస్థితి ఉంది. ఈ ప్రాసెస్ ఏదయితే ఉన్నదో క్వార్టర్స్ పంపించవలసిన పరిస్థితి నూటికి నూరు పాళ్లూ 5, 6 తేదీలలోనే ఇవ్వడం జరుగుతుంది. ఇంతకు మునుపు వీరల్‌రెడ్డిగారు చెప్పారు. ఈ వెట్ కార్డ్స్ ఇవ్వడానికి డివిజన్లకు చేరాయి. ఒక పట్టణంలో ఇచ్చి, మరో పట్టణంలో ఇవ్వకపోవడం, ఒక జిల్లాలో ఇచ్చి మరొక జిల్లాలో ఇవ్వకపోవడం ఇట్లా గల్లంతు అవుతోందన్నారు. కావాలంటే ఇంకా ఎక్స్‌ట్రా ఎన్.ఎం.ఆర్స్‌ను పెట్టి రాయించేట్లుగా 3, 4 రోజులలో వీక్ ఆల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వాళ్లు ఇంటికి వెళ్లి ఈ కార్డులు ఇచ్చే పరిస్థితి ఉంటే మనం ఖచ్చితంగా వాళ్లకు హ్యాండోవర్ చేసేవాళ్లం అవుతాము. చౌక దుకాణాలకు ఇస్తే కట్టె కట్టె వాళ్ల దగ్గర పెట్టుకోవడం ఆ గ్రామాలలో ఎవరయినా పెద్ద ఉంటే – అలాంటి కేసులు కూడా వచ్చాయి – ఆ పెద్ద ఇంటిలో పెట్టుకోవడం లాటివి లేకుండా We should hand over the cards through the officers to the consumers. అన్నమాట చెప్పడం జరిగింది. ఆ రకంగా 11 లక్షల కార్డులు ఫ్రెష్ కార్డ్స్ ఇస్తున్నాము. వీడవుట్ అయ్యి తిరిగి కన్వర్ట్ చేసినవి 8,61,000 కార్డులు ఏవయితే ఉన్నాయో వాటిని కూడా చేయడానికి సిద్ధంగా

ఉన్నాము. ఒట్టి కార్డులు ఇవ్వడం కాదు వాటితోబాటు మళ్ళీ పి.డి.ఎస్. సిస్టం డిస్ట్రిబ్యూషన్ సిస్టం కూడా ఫాలో చేయడం కోసం 120 వెహికల్స్ కొత్తగా ఉంటే తప్ప అందించడానికి వీలు లేని పరిస్థితి ఉంది. దానికి కూడా మేము అఫిషియల్స్‌తో మాట్లాడాము. ఆ వెహికల్స్ కూడా మళ్ళీ అనెంపాయ్డ్ కుర్రాళ్ళకు ఇవ్వవలసిన అవసరం ఉంది. అది కూడా వెంటనే పరిష్కారం చేయడానికి బ్యాంక్ లోన్ను తీసుకోవడానికి వారికి సహాయం చేయడానికి చూస్తున్నాము. ఎక్కడా కూడా ఒక కే.జీ. బియ్యం కూడా తప్పు జరగకుండా కన్స్యూమర్‌కు అందించడానికి అహర్నిశలూ ప్రయత్నం చేస్తామనీ, దీనిలో ఒక స్మెంటిఫిక్ పద్ధతి మీద ఈ రాష్ట్రంలో ఎవరు ఉన్నా నడిచి పోవాలి అన్న దానికి ప్రయత్నం చేస్తామని సభ్యులకు మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker:- The House is adjourned for 15 minutes for tea break.

(The House then adjourned at 11.56 a.m.)

సభ తిరిగి మధ్యాహ్నము 12-23 గం.లకు సమావేశమైనది.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా సమక్షములో వుంచిన పత్రములు

1. **Report of the Commission of Inquiry to enquire into certain alleged irregularities/improprieties committed in the grant of exemptions from building regulations:**

"A copy of the Report of the Commission of Inquiry to enquire into certain alleged irregularities/improprieties committed in the grant of exemptions from buildings regulations etc., given at various levels in HMA & UD (Now M.A. & U.D.) Dept., together with memorandum of action taken on the Report of the Commission of Inquiry, in accordance with sub-section (4) of Section 3 of the Commission of Inquiry Act, 1952."

2. 47th Annual Report of M/s. Hyderabad Allwyn Ltd., for 89-90:

"A copy of the 47th Annual Report of M/s. Hyderabad Allwyn Limited for the year 1989-90 together with the Audit Report and comments of the Comptroller and Auditor General of India thereon in compliance with Section 619 (A) (3) of the Companies Act, 1956.

3. 16th Annual Report of A.P. Scooters Ltd., for the year ended 31-3-1990:

"A copy of the 16th Annual Report of A.P. Scooters Limited for the year ended 31-3-1990 together with the Audit Report and comments of the Comptroller & Auditor General of India thereon in compliance with Section 619 (A) (3) of the Companies Act, 1956.

4. Annual Accounts of A.P. State Electricity Board for 89-90:

"A copy of Annual Accounts of Andhra Pradesh State Electricity Board together with the Audit Certificate thereon for the year 1989-90, as required under sub-section 5 (a) of Section 69 of Electricity (Supply) Act, 1948.

ప్రభుత్వ బిల్లు

1991, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు

On Behalf of the Chief Minister (Sri P. Venkata Rao):-

Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1991."

Mr. Dy. Speaker:- Motion moved;
Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1991."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

2 20 1991-92 సంవత్సరానికి బడ్జెట్ (ఓట్ ఆన్ ఎకౌంట్)పై చర్చ

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్ష, 18-3-1991 నాటి నోటీసులో తెల్పిన డిమాండుల ప్రకారం 1991-92 ఆర్థిక సంవత్సరంలో కొంత భాగానికి అత్యవసర పద్దు నిమిత్తం ముందుగా 3 వేల 458 కోట్ల 59 లక్షల 57 రూపాయలకు మించని మొత్తాన్ని ప్రభుత్వానికి మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

Notice: 18th March, 1991.

DEMANDS FOR ADVANCE GRANTS FOR THE YEAR 1991-92

On the recommendation of the Governor, the Chief Minister will move that a sum not exceeding 3458,59,57,000 rupees be granted in advance in respect of the essential expenditure for a part of the Financial Year 1991-92 as per the Heads of Demands shown in the Annexure.

ANNEXURE

Demand Number	Service and Purpose	Sums not exceeding
(1)	(2)	(3)
		Rs.
I.	State Legislature	2.41,19,000
II.	Governor and Council of Ministers	84,12,000
III.	Administration of Justice	17,75,02,000
IV.	Elections	20,61,82,000
V.	Revenue and District Administration	58,14,90,000
VI.	Stamps and Registration	5,99,63,000
VII.	Excise Administration	42,69,65,000
VIII.	Commercial Taxes Administration	35,26,08,000
IX.	Transport Department	3,85,33,000
X.	Treasury, Accounts and Other Fiscal Services	16,36,79,000
XI.	Secretariat and Other Miscellaneous Administrative Services	19,00,70,000

(1)	(2)	(3)
		Rs.
XII.	Police Administration	134,30,25,000
XIII.	Jails Administration	7,12,71,000
XIV.	Stationery and Printing Department	12,33,28,000
XV.	Public Works	30,06,80,000
XVI.	Fire Services	5,35,63,000
XVII.	Pensions	208,28,38,000
XVIII.	General Education, Sports, Art and Culture	615,70,05,000
XIX.	Technical Education	27,80,96,000
XX.	Medical and Health Services	199,51,28,000
XXI.	Urban Development	63,15,21,000
XXII.	Information and Publicity	6,46,87,000
XXIII.	Labour and Employment	6,56,86,000
XXIV.	Social Welfare	204,01,14,000
XXV.	Tribal Welfare	52,66,34,000
XXVI.	Tribal Sub-Plan	15,22,81,000
XXVII.	Women and Child Welfare	34,93,63,000
XXVIII.	Relief and Rehabilitation	2,36,78,000
XXIX.	Relief on account of Natural Calamities	35,98,67,000
XXX.	Administration of Religious Endowments	51,51,000
XXXI.	Agriculture	77,76,60,000

(1)	(2)	(3)
XXXII.	Animal Husbandry and Dairy Development	25,27,65,000
XXXIII.	Fisheries	7,64,39,000
XXXIV.	Forests	31,66,59,000
XXXV.	Co-operation	33,19,82,000
XXXVI.	Rural Development	353,19,55,000
XXXVII.	Irrigation	421,93,78,000
XXXVIII.	Minor Irrigation	43,18,60,000
XXXIX.	Power Development	459.22,16,000
XL.	Village and Small Industries	32,76,05,000
XLI.	Industries	27,06,28,000
XLII.	Mines and Minerals	5,73,58,000
XLIII.	MInor Port Development	6,40,20,000
XLIV.	Roads and Bridges	106,88,71,000
XLV.	Science, Technology and Environment	1,17,34,000
XLVI.	Survey and Statistics	3,64,45,000
XLVII.	Tourism	48,86,000
XLVIII.	Civil Supplies Administration	207,51,34,000
XLIX.	Compensation and Assignments to Local Bodies and Panchayati Raj Institutions Loans to Government Servants and othes.	8,15,26,000
L.	Miscellaneous Loans	19,03,83,000
	Total:	3458,59,57,000

Mr. Dy. Speaker:- Motion moved. Now discussion on the Motion. Mr. Muddukrishnama Naidu will speak?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చి రెండవ పర్యాయము అసెంబ్లీకి బడ్జెట్ ప్రెజెంట్ చేస్తూ కూడా ఫుల్ బడ్జెట్ పెట్టుకోలేని స్థితిలో ఈ ప్రభుత్వం పని చేస్తున్నదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఫుల్ బడ్జెట్ పెడతారని, ఓట్ ఆన్ అకౌంట్‌కు అవకాశం వుండదని అందరు అనుకున్నారు. ఆశించారు. ఈ సంవత్సరం కూడా ఓట్ ఆన్ అకౌంట్ పెట్టడం జరిగింది. సరే. ఇక్కడ ప్లాన్ విషయానికి వస్తే వారందరికి తెలుసు. 6వ పంచవర్ష ప్రణాళికలో ఖర్చు పెట్టినది రూ.3 వేల 237 కోట్లు. అదే 7వ ప్రణాళికకు వస్తే ప్లానింగ్ కమీషన్ వాళ్లు అప్రూవ్ చేసినది రూ. 5 వేల 200 కోట్లు అయితే తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు పెట్టినది రూ. 6 వేల 43 కోట్లు. అంటే 6వ ప్రణాళికకు 7వ ప్రణాళికకు ప్లాన్ ఎలకేషన్‌లో 88 శాతం రెయిజ్ చేయడం జరిగింది. కానీ 8వ ప్రణాళిక విషయంలో వారందరికి తెలుసు. ఈ ప్రభుత్వం దాదాపు పెద్ద యాంబిషస్ ప్లాన్ ఒకటి తయారు చేస్తున్నది. వాళ్లు రూ. 12 వేల 678 కోట్లతో ఒక ప్లాన్‌ను తయారు చేసుకొని ప్లానింగ్ కమీషన్‌కు ఇస్తే ప్లానింగ్ కమీషన్ వర్కింగ్ గ్రూప్ వాళ్లు 27-10-1990న అఫీషియల్స్‌తో మీట్ అయి దానిని రూ. 11 వేల 157 కోట్లకు తగ్గించారు. ముఖ్యమంత్రిగారు ప్లానింగ్ కమీషన్ డెప్యూటీ ఛైర్మన్ మోహన్ ధారియాతో 15-1-1991న కలిసినప్పుడు దీనిని రూ. 9 వేల 750 కోట్లకు తగ్గించారు. కానీ ఇప్పటికి 2వ ప్లాన్ కూడా ఈ రోజు బడ్జెట్‌లో ప్రవేశ పెట్టారు. ఫస్ట్ ప్లాన్ 1990-91లో ప్లానింగ్ కమీషన్ అప్రూవ్ చేసినది రూ. 13 వందల 23 కోట్లు అయితే రూ. 14 వందల 50 కోట్లు ఖర్చు పెడతామన్నారు. యాక్చువల్‌గా ఖర్చు పెట్టబోయేది ఇందులో అప్పుడే 15 శాతం కోత విధించారు. యాక్చువల్‌గా రూ. 12 వందల కోట్లు కూడా ఖర్చు అయ్యే పరిస్థితి లేదని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ సంవత్సరం ప్రణాళికా పెట్టుబడిని రూ. 17 వందల 16 కోట్లకు నిర్ణయించారు. ఇందులో మామూలు ప్రణాళికా పెట్టుబడి రూ. 15 వందల 36 కోట్లు. తుఫాను పునర్నిర్మాణ పథకానికి ప్రపంచ బ్యాంక్ ఇచ్చినది. రూ. 128 కోట్లు. అదే విధంగా ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలకు సెంట్రల్ గవర్నమెంట్ రూ. 52 కోట్లు ఇచ్చినది. లోటు రూ. 230 కోట్లు అంటున్నారు. ఈ బడ్జెట్‌లో కూడా రూ. 1700 కోట్లు ఖర్చు పెట్టే ప్రశ్న లేదని ఈ సభా

ముఖంగా తెలియజేస్తున్నాను. ఈ మూడు సంవత్సరాలకు ఖర్చు పెట్టేది తెలుస్తున్నది. ఈ విధంగా 5 సంవత్సరాలకు అయితే రూ. 7 వేల 500 కోట్ల కన్నా మించి 8వ ప్రణాళికలో వీరు ఖర్చు పెట్టే పరిస్థితిలో లేరు. మేము 88 శాతం ఈ 6వ, 7వ ప్రణాళికలో తీసుకోగలిగితే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 7వ ప్రణాళిక కూడా ముగిసింది. 8వ ప్రణాళికలో రూ. 7 వేల 500 కోట్లు అంటే దాదాపు రూ. 1500 కోట్లే వీరు పెంచుకోగలుగుతున్నారని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా మీ కందరికి తెలుసు. కేంద్ర ప్రభుత్వం మనకు ఇచ్చే అసిస్టెన్స్‌లో తగ్గుదల వచ్చింది. 1978-79లో 47 శాతం ఇచ్చే వాళ్లు. అదే 1988-89లో 27 శాతం తగ్గించారు. తగ్గినప్పటికి కూడా తెలుగుదేశ ప్రభుత్వ...

(సభ నుంచి ముఖ్యమంత్రిగారు నిష్క్రమించారు)

ముఖ్యమంత్రిగారు వెళ్లిపోతున్నారు, వెళ్లిపోతున్నారు.

(శ్రీ కె. ప్రభాకరరావు అధ్యక్ష స్థానంలో వున్నారు)

ఇక చెప్పినా, వాల్యూ ఏమి వుంటుంది. మీరు పెట్టినది ఓట్ ఆన్ ఎక్కౌంట్.

ఛైర్మన్:- ఆయన ఛేంబర్‌కు వెళ్లినారు. మరల వస్తానని చెప్పి వెళ్లారు

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, ఫారిన్ డెలిగేట్స్‌కు మూడు రోజుల ముందే ఇంటర్వ్యూ ఫిక్స్ అయింది. వారు ఆ డెలిగేట్స్‌ను కలసి వస్తారు. ఇప్పుడు ఇక్కడ నేను వున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, ఈ విధంగా ఈ ప్రభుత్వం రిసోర్సెస్ పెంచడానికి వీలులేకుండా ప్లానింగ్‌ను కూడా తగ్గించి వేస్తున్నారు. ఎకనమిక్‌బ్రిండ్స్‌లో రెవ్యూకు 1989-90 లెక్కలు యిచ్చారు. 1990-91కి కూడా రఫ్ ఎస్టిమేషన్ లేకుండా 1989-90 స్టేట్ ఇన్‌కం మాపించారు. 1989-90 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ 7, 8 నెలల కాలం అధికారంలో వున్న సంగతి మీకు తెలుసు. 12.30 మ.

ఇక పవర్ గురించి చెప్పాలంటే ముఖ్యమంత్రిగారు కానీ, అటువైపు నుండి మాట్లాడిన సభ్యులు కానీ, పవర్‌ను తెలుగుదేశం ప్రభుత్వం సెగ్రెగేట్ చేసింది, ఏమీచేయలేదు అని చెప్పారు. పవర్ విషయం వివరంగా చెప్పాలంటే,

1982-83 సంవత్సరంలో మొత్తం 2600 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి ఉండేది· అదే 1989-90 వచ్చేలోపల 4542 మెగావాట్ల ఉత్పత్తి వచ్చింది· అంటే దాదాపు 1942 మెగావాట్ల ఉత్పత్తిని పెంచడం జరిగింది· మీరు ఎక్కడ పెంచారు అని అడుగుతున్నారు· విజయవాడ యూనిట్ (3) 210 ఎమ్·సి· 1989లో ఫంక్షన్ అయింది· బంకర (2) 25 ఎమ్·సి· 1983లో ఫంక్షన్ అయింది· నాగార్జునసాగర్ యూనిట్ (5) 100 ఎమ్·సి·సి ఏప్రిల్ 83లో కమీషన్ చేశాము· నాగార్జునసాగర్ (4) కానీ 6, 7, 8 కూడా 1985లో కమీషన్ అయింది· నాగార్జునసాగర్ రైట్ కెనాల్ యూనిట్ 13 ఎమ్·సి· 1984లో కమీషన్ అయింది· శ్రీశైలం యూనిట్ (3) 110 ఎమ్·సి· 1983లో, శ్రీశైలం యూనిట్ 4, 5, 7, 1987 వరకు కమీషన్ అయింది· దాదాపు 1900 మెగావాట్ల ఉత్పత్తిని మా ప్రభుత్వం (తెలుగుదేశం) పెంచింది· ఇంతకుముందు పవర్ సర్‌ప్లస్ ఉంటే యితర రాష్ట్రాలకు సప్లై చేశాము· మీరువచ్చిన తరువాత పవర్‌కు లోటు వచ్చింది· ఎన్ని లక్షల కనెక్షన్లు యిచ్చారో తెలియజేయండి· అన్నం వండుకుని అట్లనే ఉంచితే తెలియదు· పదిమందికి పంచితే తెలుస్తుంది చాలేది, చాలనిది· తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత 83కు 28,88,601 కనెక్షన్ లను మొత్తం డొమెస్టిక్‌కు కానీ, అగ్రికల్చర్‌కు కానీ, ఇండస్ట్రీస్‌కు కానీ, హౌస్ పర్పస్‌కు కానీ ఉపయోగించాము· 1989-90లో 63,51,636 ఉపయోగించాము· అంటే దాదాపు 34,63,028 కనెక్షన్లు పెంచాము· అంటే 120 పర్సంట్ కంజంప్షన్ జరిగింది· 28 లక్షల ప్రజలు ఎంజాయ్ చేస్తున్నట్లు అంటే మోర్ పీపుల్ ఎంజాయ్‌మెంట్‌కు, మోర్ పీపుల్‌కు ఉపయోగ పడేట్లు వారికి కావలసిన సౌకర్యాలను కల్పించడమే ప్రజాస్వామ్యం కాబట్టి మా తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేసిందని నేను తెలియజేస్తున్నాను· మా ప్రభుత్వం డిస్ట్రిబ్యూషన్ స్మెడ్ ఎక్కువ కాన్‌సం ట్రేషన్ చేయడం జరిగింది· ప్రొడక్షన్ స్మెడ్ కూడా కాన్‌సంట్రేషన్ చేయడం జరిగింది· కంజంప్షన్ కూడా పెరిగింది· ఇంతకుముందు పర్ కాపిటా కంజంప్షన్ కూడా దాదాపు 128 నుంచి 238కి పెరిగింది· దానివలన పవర్ తక్కువ వస్తుంది· అది ఆటోమ్యాటిక్‌గా జరిగేపని· దాని గురించి గోరింతలు కొండంతలుగా చేసి పవర్‌కట్‌కు తెలుగుదేశం ప్రభుత్వమే కారణం అని చెప్పడం జరిగింది· మా ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ఇండస్ట్రీస్‌కు పవర్‌కట్ పెట్టి, అగ్రికల్చర్‌కు 15 నుంచి 18 గంటల వరకు పవర్ సప్లై చేస్తూనే వచ్చాము· ఇప్పుడు అట్లా కాకుండా అగ్రికల్చర్‌కు 45 పర్సంట్

కట్ పెట్టి, ఇండస్ట్రీస్‌కు 25 పర్సంట్ పవర్ కట్ పెట్టారని చెబుతున్నాను. పోయిన సంవత్సరం 65 పర్సంట్ ఇండస్ట్రీస్‌కు పెట్టడం జరిగింది. ఒక స్టేజ్‌లో 85 పర్సంట్ చేశారు. ఈ సంవత్సరం 25 పర్సంట్ కట్ చేస్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే 210 ఎమ్.సి. విజయవాడ థర్మల్ స్టేషన్ (4) యూనిట్ మేము ప్రారంభం చేస్తే దానిని ఏప్రిల్ 1990లో చెన్నారెడ్డిగారు ఇనాగ్యురేట్ చేశారు. అది ఇంకా పనిచేయడం లేదు. కోల్ షార్టేజి వలన అందులో పని ప్రారంభం కాక నిరుపయోగంగా వుంది. 210 ఎమ్.సి. యూనిట్ మన ప్రభుత్వం తన అసమర్థతవల్ల నిరుపయోగంగా వుంచింది. కొత్తగూడెం 100 (2) యూనిట్ కూడా అదే విధంగా ఉందని ఈ సభా దృష్టికి తెస్తున్నాను. 410 ఎమ్.వి. యూనిట్లు బొగ్గు లేని కారణంగా పనిచేయడం లేదు. నెల్లూరు 30 ఎం.వి., విజయవాడ (4) యూనిట్, కొత్తగూడెం యూనిట్ నిరుపయోగంగా వున్నాయి. విజయవాడ యూనిట్‌కి రోజుకు 10,01,400 టన్నుల బొగ్గు అవసరం అయితే, నెలకు 4 లక్షల 20 వేల టన్నుల బొగ్గు కావాలి. కొత్తగూడెంలో 13 వందల టన్నులు, నెల్లూరులో మూడున్నర లక్షల టన్నులు కావాలి. 45 రోజుల కోల్ స్టాక్ పెట్టుకోవాల్సిన అవసరం ఉండగా, 30 రోజుల స్టాక్ తెలుగుదేశం ప్రభుత్వం పెట్టింది. కానీ యిప్పుడు ఏరోజుకారోజు కోల్ వస్తే పని జరుగుతుంది. లేకపోతే ఆగిపోతుంది. దీనికి ఎవరు బాధ్యులు? ఎందుకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదు? బోర్డు ఎందుకు పట్టించుకోవడం లేదు? వారిమీద ఏమి చర్యలు తీసుకుంటారు అని అడుగుతున్నాను. పవర్ అనే ముఖ్యమైన విషయాన్ని పట్టించుకోనప్పుడు ఈ ప్రభుత్వం ప్రజలకు ఏమి సేవ చేస్తుంది అని అడుగుతున్నాను. థర్మల్ యూనిట్లు మూడు పనిచేయడంలేదంటే సిగ్గుచేటని చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు చెప్పారు. వారు సబ్‌స్టేషన్ ఇనాగ్యురేట్ చేస్తే మేము థర్మల్ స్టేషన్ ఇనాగ్యురేట్ చేశామని. 500 సబ్-స్టేషన్లను ముందు పెడితే తెలుగుదేశం ప్రభుత్వం అధికారానికి వచ్చిన తరువాత 5707 చేయడం జరిగింది. ఇది 100 పర్సంట్ కంటే ఎక్కువ.

ఇక లెంగ్త్ ఆఫ్ లైన్ తీసుకుంటే 1985లో 2,32,322 ఉంటే, 1991 సంవత్సరం వచ్చేవరకు 4,17,267 కిలోమీటర్ల లైన్ పెంచడం జరిగింది. ఇక అగ్రికల్చర్ లైన్ తీసుకుంటే అగ్రికల్చర్ పంపులకు విద్యుచ్ఛక్తి 5,35,000 కనెక్షన్లు 35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో యిస్తే తెలుగు

దేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత 5,65,000 కనక్షన్లు 6 సంవత్సరాల కాలంలో యివ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. సంవత్సరానికి లక్ష కనెక్షన్లు యివ్వడం జరిగింది.

ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. శాంక్షన్ చేసింది 25 వేల కనెక్షన్లు అని. ప్రతిపక్షం గోల చేస్తే లక్ష చేస్తామని చెప్పారు. 1990-91లో అది కూడా మార్చి చివరి వరకు పోయింది 27 వేలు యిచ్చారు. 10 వేలు ఇల్లీగల్ కనెక్షన్లు రెగ్యులరైజ్ చేశారు. మిగిలిన 17 వేల కనెక్షన్లే ఈ సంవత్సరం ప్రభుత్వం యిచ్చినది. మిగిలిన కనెక్షన్లు ఎప్పుడు, ఎట్లా యిస్తారంటే, ఏప్రిల్ 31 లోపల యిస్తామన్నారు. అల్లావుద్దీన్ అద్భుత దీపం ఏదైనా ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారి దగ్గర వుందా, నెలరోజుల లోపల యిన్ని కనెక్షన్లు యివ్వడానికి? 70 వేల కనెక్షన్లు అంటే మెటీరియల్ ఉందా? మెటల్ పోల్స్ ఉన్నాయా? 40 కోట్ల రూపాయల నిధులు కావాలి. ఏమీలేకుండానే అసెంబ్లీలో తప్పించుకోవాలని సమాధానం చెప్పినారు, చేయాలనే సిన్సియారిటీ ప్రభుత్వానికి లేదని చెబుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఫుల్ ఫ్రీడం యిచ్చింది. కాబట్టి పొలిటికల్ ఇన్‌ఫ్లుయన్స్ లేకుండా ఉండేది. ఈ రోజు ఎలక్ట్రిసిటీ బోర్డ్ పర్‌ఫార్మెన్స్ యిచ్చారు. థర్మల్ పవర్ జంక్షన్స్‌కు 76 పర్సంట్ పెంచాము. పొడక్షన్ 76 పర్సంట్ పెంచితే ఈరోజు దాదాపు 60 పర్సంట్ పడిపోయింది. 16 పర్సంట్ తగ్గించారు. 1982 సంవత్సరంలో 52 పర్సంట్ ఉంటే, 87-89 మధ్య 76 పర్సంట్‌కు పెరిగింది. అది ఈరోజు 60 పర్సంట్ వరకు పడిపోయింది. దీనికి బాధ్యులు ఎవరు? వి.టి.పి.ఎస్. డివిజన్లు 7 బెస్ట్ పొడక్షన్ ఇన్ ఇండియా అని చెబితే, విదేశాల వారు కూడా దీనిని మెచ్చుకుంటే, ఆ ఘనకార్యం తెలుగుదేశం వారిదే అని నేను ఈ సభా దృష్టికి తెస్తున్నాను. అదే విధంగా మీకు తెలుసు. ఇంతకు ముందు, తెలుగుదేశము
2.40 ప్రభుత్వము రాకముందు, యీ ఎలక్ట్రిసిటీ బోర్డు అప్పులలో వుండేది.
మ ఈరోజు భారత దేశములో గర్వపడే విధంగా ఎ.పి.ఎస్.ఇ.బి. దాదాపు 49 కోట్ల ప్రాఫిట్‌లో వుంది. అదే తమిళనాడు చూచుకుంటే 1356 కోట్లు మైనస్‌లో వుంది. ఉత్తరప్రదేశ్ 2,377 కోట్లు మైనస్, అస్సాం 1209 కోట్లు మైనస్, పంజాబు 1732 కోట్లు మైనస్ అంటే అంత లోటు బడ్జెట్‌లో వున్నవి. అప్పులు తేసుకొని కట్టలేని స్థితిలో వున్నాయంటే మన బోర్డు సామర్థ్యాన్ని, ఫైనాన్సియల్ పొల్త్‌ను ఏ విధంగా తెలుగు దేశము

ప్రభుత్వం మేంటేన్ చేసిందో అర్థం చేసుకోవాలని సభ దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు ప్రొడక్షన్ కాస్ట్ కూడ మనది 70 పైసలు, కేరళలో 68 పైసలు వుంది. మనము 70 పైసలకు యూనిట్ ప్రొడ్యూస్ చేస్తున్నాము. అస్సాంలో రూ. 2-40 పై. పడుతుంది. ఈ విధంగా విద్యుచ్ఛక్తి విషయములో తెలుగు దేశము ప్రభుత్వం ఎన్నో ఘన కార్యాలను చేసింది. ఇంతకు ముందు 18 పర్సంటు అగ్రికల్చర్‌కు విద్యుచ్ఛక్తిని యిస్తుంటే యిప్పుడు 36 పర్సంటు యిస్తున్నామంటే 18 పర్సంటు పెంచడం జరిగింది. తద్వారా మన ఫుడ్‌గ్రెన్స్ ప్రొడక్షన్‌ను పెరగడం జరిగిందని సభ దృష్టికి తెస్తున్నాను. పోతే జిల్లాలలో సర్కిల్స్‌ను ఏర్పాటు చేశారు, కాని విజయనగరం, ఒంగోలు డిస్ట్రిక్ట్‌లలో ఏర్పాటు చేయలేదు. ఆ రెండు జిల్లాలలో ఎస్.ఇ. ఆఫీసులను ఏర్పాటు చేయలేదు. రోశయ్య గారు పవరు మినిష్టరుగా కొన్ని రోజులు వున్నారు; మరి ఒంగోలు డిస్ట్రిక్ట్‌లో ఎందుకు ఏర్పాటు చేసుకోలేకుండా పోయారో నాకు అర్థం కావడం లేదు. విజయనగరం డిస్ట్రిక్ట్‌లో అశోక్ గజపతిరాజుగారు వున్నారు, ప్రతిపక్షములో నాయకుడుగా వున్నాడు, ఆయనకు ఎందుకు యివ్వాలని చేయలేదేమో నాకు అర్థం కావడం లేదు. అదే చిన్న జిల్లాలు అయిన ఆదిలాబాదు, ఖమ్మంలలో యిచ్చారు. అక్కడ ఒక లక్ష కనక్షన్లు వున్నవి. విజయనగరంలో గాని ఒంగోలులో గాని రెండు లక్షలపైన కనక్షన్లు వుంటే అక్కడ ఎస్.ఇ. ఆఫీసులను పెట్టలేదు. కాని అటువంటి చిన్న ప్రాంతాలలో పెట్టారని సభ దృష్టికి తెస్తున్నాను. మొత్తం 23 జిల్లాలలో సర్కిల్ ఆఫీసులు పెట్టవలసింది పోయి ఆ రెండు జిల్లాలలో ఆపారు. అందుకని విద్యుచ్ఛక్తి విషయములో తెలుగు దేశము ప్రభుత్వాన్ని నిందించవలసిన అవసరం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే యీ పరిస్థితి వచ్చింది. ఇంత పవర్ కట్ రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అని సభాముఖంగా చెబుతున్నాను. ఉండే యూనిట్సును పని చేయించుకోలేకుండా పోయే అసమర్థత పరిపాలనను కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్నదని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

ఇకపోతే లా అండ్ ఆర్డరు విషయానికి వస్తే – స్టాటిస్టిక్స్ చెబుతాను. మూడండి. ఈ ప్రభుత్వం అధికారములోకి వచ్చిన తరువాత 3207 మర్డర్లు జరిగాయి, 1200 రేప్స్ జరిగాయి. 934 కిడ్నాప్స్ జరిగాయి, 23,945 థెఫ్ట్‌లు జరిగాయి, 270 పోలీసు ఫైరింగ్స్ జరిగాయి. ఐ.పి.సి. క్రింద 88లో 78,000 కేసులు బుక్ అయితే 90లో 88 వేల కేసులు అంటే 10 వేల కేసులు ఎక్కువ బుక్ కావడం జరిగింది. పర్సంటేజ్ చూస్తే, హత్యలు

55 పర్సంటు పెరిగాయి, బందిపోటు దొంగతనాలు 75 పర్సంటు పెరిగాయి, దోపిడీలు 40 పర్సంటు పెరిగాయి, మానభంగాలు 145 పర్సంటు పెరిగాయి యీ ప్రభుత్వ హయాములో. అదే విధంగా సాధారణ దొంగతనాలు 23 పర్సంటు పెరిగాయి దానికి ముఖ్య కారణం ఏమంటే, మీకు తెలుసు - యింటర్‌ఫియరెన్స్ ఆఫ్ కాంగ్రెస్ యం.ఎల్.ఏస్.గాని కాంగ్రెస్ కార్యకర్తలు గాని ఎక్కువ అయిపోయింపే. పోలీసు స్టేషన్‌లో వారు కుర్చీలు వేసుకొని కూర్చుంటున్నారు. ఎస్ ఐ పార్టీను యీ కాంగ్రెస్‌వారు నిర్వహిస్తున్నారు ఎవరి మీద కేసులు పెట్టాలి, ఎవరి మీద కేసులు లేనివేయాలో వారే డిక్టేట్ చేస్తున్నారు. ఈ రోజు పోలీసు సిస్టమ్‌ను మరి న్యాయంగా వుండవలసిన పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారని సభ దృష్టికి తెస్తున్నాను. అదే విధంగా మీకు తెలుసు. కొన్ని పోలీసు స్టేషన్లను ఎత్తివేశారు. ముఖ్య మంత్రిగారు చెప్పారు మేము ఏడు వేల మంది కానిస్టేబుల్స్‌ను వేశామని ఆ కానిస్టేబుల్స్ కొరకు ఎవరు సాంక్షను యిచ్చారు? ఎప్పుడు చేశారు? ఎప్పుడు అప్లికేషన్లు పిలిచారు? మాధవరెడ్డిగారు వోం మినిష్టరుగా వున్నప్పుడు ఎన్.టి.ఆర్.గారి ప్రభుత్వములోనే ఆ పని జరిగింది. అప్పుడే సాంక్షను చేశారు, అప్పుడే అప్లికేషన్లను కాల్‌ఫర్ చేశారు. ఇంతలో ఎలక్షన్లు రావడం వల్ల పోస్ట్‌పోన్ చేయడం అయింది. దాని కంటిన్యూ యేషనులోనే మొన్న రిక్రూట్ చేశారు గాని మీరు చేసిన కొత్తదనం ఏమీ లేదు అని యీ సభ దృష్టికి తెస్తున్నాను.

పోతే హైదరాబాదులో జరిగిన కమ్యూనల్ రయట్స్ గురించి నిన్న మనము డిస్కస్ చేసుకున్నాము. హైదరాబాదుకు 400 ఏండ్ల చరిత్ర వుందని ఉత్సవాలు చేస్తామని మన ముఖ్యమంత్రిగారు ఒక కమిటీని వేశారు. ఏమని చేస్తారు మీరు ఉత్సవాలు? 2000 మందిని చంపామని ఉత్సవం చేసుకోబోతారా? లేకపోతే దాదాపు 60 రోజులు కంటిన్యువస్‌గా హైదరాబాదు చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా కర్ఫ్యూ పెట్టామని చేసుకుంటారా? ఏ ఘన కార్యము చేశామని యీ రోజు ఉత్సవాలు చేసుకోవాలని ఉరకలేస్తున్నారని ప్రశ్నిస్తున్నాను. సిగ్గు లేకుండా, ఒక ముఖ్యమంత్రిని మార్చాలని - ఆయన స్టాంగ్ అయ్యాడు, ఆయనను మార్చాలంటే వీలు పడలేదని, ఆయనను ఎట్లాగైనా పంపించాలని - వీరేంద్ర పాటిల్‌ను అక్కడ కమ్యూనల్ రయట్స్‌తో రాజీవ్ గాంధీగారు పంపించారు గాబట్టి - రాజీవ్ గాంధీగారి దృష్టిని ఆకర్షించడానికి, యీ విధంగా కమ్యూనల్ రయట్స్ సృష్టించి, ఒక ముఖ్యమంత్రిని మార్చడానికి యీ కాంగ్రెస్ పార్టీ వారు

యీ పని చేశారని సభ దృష్టికి తెస్తున్నాను. కొంత మంది వ్యాక్స్ గుండాలను తెచ్చి, డబ్బులు యిచ్చి, 5 వేలు, పది వేలు యిచ్చి అమానుషంగా పని బిడ్డలను, మహిళలను, ముసలివారిని ఊచ కోత కోసిన దౌర్భాగ్యం యీ ఆంధ్ర ప్రదేశ్‌కు పట్టింది. కాంగ్రెస్ పార్టీని ఎన్నుకున్నందుకు అని యీ సభ దృష్టికి తెస్తున్నాను. పోతే, మంత్రివర్గ ప్రమాణ స్వీకారము చేసిన రోజే, మీ కేబినెట్ కొలీగ్ రవీంద్రనాథ్ చౌదరి గారు చచ్చిపోతే, ఏ విధంగా చచ్చిపోయాడని యింతవరకు ఒక యిన్వెస్టిగేషను చేయలేదంటే యీ ప్రభుత్వం ఎటువంటి ప్రభుత్వమో అర్థం చేసుకోవాలని సభ దృష్టికి తెస్తున్నాను రవీంద్రనాథ్ చౌదరిగారి మనుమరాలు, ఒక యం.పి.గారు పోతే, మా తాతను మాగంటి సుభాష్ చంద్రబోసు అనే అతను గుండె మీద కొట్టాడు, చొక్కా చింపాడు గాబట్టి చచ్చిపోయాడని – వారి మనుమరాలు, వారి భార్య – చెబుతూ వుంటే యీ ప్రభుత్వం ఏమీ పట్టించుకోలేదంటే, యీ ప్రభుత్వములో మంత్రులకే రక్షణ లేకుండా పోతే సామాన్య మానవుడికి యీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా విశ్వాసం కలుగజేస్తుందో ఏ విధంగా రక్షణ కల్పిస్తుందో అర్థం చేసుకోవాలి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– భారత దేశమంతటా కమ్యూనల్ రయట్స్ అయినవి. అది ఏమిటో, ఏమ్నెనా చెబుతారా? ఎవరి వల్ల అయినాయనేది –

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు.– రామచంద్రారెడ్డిగారికి తెలియకపోతే....

ఛైర్మన్:– ప్రశాంతంగా జరుగుతున్న దానిని ఎందుకు డిస్టర్బ్ చేస్తారు, మీ పార్టీ సభ్యులే మాట్లాడుతున్నారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– కమ్యూనల్ రయట్స్ భారత దేశమంతటా కాలేదు. పోతే ఇంకొక విషయం. మీకు తెలుసు. ఈ అసెంబ్లీ చరిత్రలో గాని, భారతదేశ అసెంబ్లీల చరిత్రలోగాని, పార్లమెంటు చరిత్రలోగాని ఎక్కడా లేదు. మన ముఖ్యమంత్రిగారు ముఖ్యమంత్రి అవగానే అసెంబ్లీలో తన ప్రక్కన వుండే సీటును తీసినేశాడు. అట్లా ఎక్కడా లేదు. ఈ రోజు మంత్రులు, యం.ఎల్.ఏ.లు అక్కడికి పోయి మాట్లాడుతూ వుంటే మాకే బాధగా వుంది. అక్కడ ఆయన ఏదో నవాబు అయినట్లు, ఆయన ఏదో పెద్ద అశోక రాజో లేకపోతే రాజో అన్నట్లు – రాజులు పాపం

యిక్కడ కూర్చున్నారు పోయిగా - కాని యీయన మాత్రము రాజులాగా ఫోజుపెట్టి అక్కడ ఒక సీటులో కూర్చుంటే పక్కన సీనియర్ మంత్రులు...

(ఇంటరప్షన్స్)

Sri P.Ramachandra Reddy:- I think it is a small matter. Do not raise such issues... అక్కడ కూర్చుని పలుసారి ఎటెన్షన్ లఫ్ ది చీఫ్ మినిష్టరు చెప్పి దిక్కు లేకుండా - ఆయన సజెస్ట్ వున్నా, ఆయన ఆన్సర్ చెప్పవలసి వున్నా - డిస్టర్బ్ చేసేది. అందరం తిరిగి మూచి కన్వీనియంట్ అని .. I was also a part of it. మీరు అవసరం అనుకుంటే చెప్పి వేయ వచ్చు, కాని it is not a subject for discussion in the Budget speech. I expect more from you.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మీలాంటి వ్యక్తులు కూడ పోయి నిలబడి మాట్లాడుతూ వుంటే మాకు బాధగా వుంది. చాలా సిగ్గుచేటు, అవమానకరం అసెంబ్లీకి...

(ఇంటరప్షన్స్)

Sri P. Ramachandra Reddy:- Sir, I appeal to all of you .... Let it not be a subject for discussion.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మంచి సలహా యిస్తున్నాము, మంచిది అయితే వినండి.

ఛైర్మన్:- నాగేశ్వరరావుగారు, ప్లీడ్ రెజ్యూమ్ యువర్ సీట్. ఇటువంటి ట్రివల్ యిష్యూస్ మీద వాల్యూబుల్ టైము పోతుంది. దాని గురించి ఎందుకు? మీరు సీనియరు సభ్యులు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- సీటు కావాలంటే అక్కడ వేస్తారు. సీటు తీసివేయడం అనేది ముఖ్యమంత్రిగారి వల్ల తీసివేసింది కాదు. ఇప్పుడు యీ సీట్ను తీసివేయాలనే ప్రపోజల్ వుంది, అది ముఖ్యమంత్రిగారు చేయించారు అనగలరు. Some proposals which were pending, were implemented.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మేము ఏమి అన్నామంటే...ఈ రోజు సీనియర్ మంత్రులు కూడ పోయి ప్రక్కన నిలబడివోయి మాట్లాడే పరిస్థితి వస్తున్నది. మామూలుగా అయితే మనము ఒక డిసిప్లిన్ మేంటేన్ చేసుకోవచ్చు. మా ప్రభుత్వములో యిబ్బంది ఏమీ లేదు, ఎన్.టి.ఆర్. గారు ముఖ్యమంత్రిగా వున్నారు. ఆయన బ్రిహ్మాండంగా పరిపాలన చేశారు, బ్రిహ్మాండంగా రిప్లయిస్ చెప్పారు.

(ఇంటరప్షన్స్)

సరేలే, మాకు తెలుసు. మీ ముఖ్యమంత్రిగారు సంవత్సరానికికొకరు మారిపోతున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- ఏడు ఏండ్లు చేసిన ముఖ్యమంత్రిగారు ఒక్కరు లేరు. సంవత్సరానికి ఒకరు మారిపోయే దౌర్భాగ్య పరిస్థితి పట్టింది.

Chairman:- Vidyadhara Rao garu, it is not proper to address Members directly. You are a Senior Legislator. I am sorry. You please resume your seat.

Sri K. Vidyadhara Rao:- Does it apply to me only?

Chairman:- It applies to one and all ...

(INTERRUPTIONS)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వారికి చెప్పండి ఆ విషయం.

Chairman:- Yes. Why do you speak on a simple issue?

(INTERRUPTIONS)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, ఈ రోజు భారతదేశ పార్లమెంటులో ప్రధాన మంత్రి ప్రక్కన సీటు వుంది. 540 మంది యం.పి.లు వుంటారు. డిస్ట్రబెన్స్ ఏమీ లేదు.

ఛైర్మన్:- సబ్జెక్ట్ మేటర్‌కు రండి. ఎందుకంటే ట్రైవల్ విషయం. సీటు గురించి ఎందుకు.

శ్రీ జి.ముద్దుకృష్ణమనాయుడు:- ఇవాళ నేను అక్కడ ముఖ్యమంత్రి గారి వద్దకు పోయి మాట్లాడే స్థితిలో లేను. అక్కడకు పోయి నిలబడుకొని నేను మాట్లాడలేను, ఆ పరిస్థితి ఉంది.

(INTERRUPTIONS)

Chairman:- Please resume your seat.

Sri P. Nageswara Rao:- We are entitled to speak. There is some expenditure on the Chair. That is included in the Budget. Because there is some budget expenditure on this, we are entitled to speak....

(INTERRUPTIONS)

Chairman:- No interruptions, please.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అసెంబ్లీ ప్రాంగణానికి అధిపతి స్పీకరు గారు. స్పీకరు గారికి తెలియకుండా ఎన్నో మార్పులు జరిగిపోయినవి. స్పీకరు గారు లేనప్పుడు యిటువంటి మార్పులు చేసుకోవడం సంభవమా, మంచిదా అని ప్రశ్నిస్తున్నాను.

Chairman:- Even in the absence of the Speaker, the Deputy Speaker is there. Please come to the point.

(INTERRUPTIONS)

12.50 మ. శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, ఆయనను సబ్జెక్టు మీదకు రమ్మనండి. రీఎలొకేషన్ ఆఫ్ సీట్స్, చీఫ్ మినిస్టరుగారి రూమ్ ఛేంజ్ అనే టటువంటివి నేను స్పీకరుగా ఉన్నప్పుడు గతంలో చీఫ్ మినిష్టరు డాక్టరు చెన్నారెడ్డిగారికి నేను చూపించాను. ఆ ప్లాన్స్ అన్నీ ఎప్రూవ్ అయ్యేవరకు ఆలస్యం అయింది. శ్రీ రామారావుగారు కాని చెన్నారెడ్డిగారు కాని – ఈ రూమ్‌లో కొంచెము సెక్యూరిటీ అనేది ఉండాలి. విజిటర్సుకు కన్వీనియంటు

లేకుండా ఎట్లాగ? మనంపోయి ఎరండాలో నిలబడవలసి వస్తున్నడి. స్పీకరు గారు పోతూ ఉంటే జనం ప్రక్కకు జరిగి పోవలసి వస్తూ ఉండేది. అది అప్పటి ప్రివిలేజే కాని ఇప్పుడు ముఖ్యమంత్రి చేసారు అని కాదు. ఎస్సు మేషన్సు అన్నీ అయ్యేవరకు అలస్యం అయింది. ఈ సీట్సు ఎల్లెన్‌మెంటు ఫండ్ కోసం ఎస్టిమేషన్సు సిద్ధంగా ఉన్నాయి. గవర్నమెంటు శాంక్షను చేసింది. మనకు ఈ సిస్టం బాగా లేదు. మనం చాలాసేపు డీసిలో కూర్చొ లేము. ఎవర్నైనా మాట్లాడడానికి వస్తే ప్రక్కకు వచ్చి నిలబడి మాట్లాడ వలసిందే. ఈ ప్రివిలేజుల్సు అన్నీ బి.ఎ.సి.లో కూడా చర్చించాము. శ్రీ నాగేశ్వరరావుగారు చెప్పారు. అకాలపు శాసనసబ్యులు ఎవర్నైనా ఉంటే - సీట్సు ప్రక్కకు ఉన్నా ప్రక్కకుపోయి ఎవరూ కూర్చొనేది కాదు 1960, 1970లో. నేను 1960 నుంచి ఉన్నాను. డిస్టర్బెన్సు ఉంటుంది. పెట్టమని అంటే పెడతాము కాని దానికి భాగ్యం ఏమీ లేదు.

శ్రీ వి. నాగేశ్వరరావు:- మేము ఎవరి దగ్గరకు పోలేదు, పోము కూడా. మీ సబ్యులే ప్రక్కన నిలబడి మాట్లాడుతున్నారు.

ఛైర్మన్:- ఎందుకు చిన్న విషయం గురించి. Do you mean to say that it is a privilege to sit by the side of the side of the Chief Minister? You can also go to his chambers. You got that privilege.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, దానిని గురించి వద్దు అని అన్నారు కనుక నేను ఎక్కువ చెప్పదలచుకోలేదు. అది వారి సభ్యతను బట్టి ఆధారపడి ఉంటుంది. సీనియర్ సభ్యులు వచ్చి ప్రక్కన నిలబడి మాట్లాడతారు అంటే మకేమీ అభ్యంతరం లేదు.

ఛైర్మన్:- మీరు కొత్త అసెంబ్లీ గురించి చెబుతున్నారు, పాత అసెంబ్లీలో ఎవరూ చీఫ్ మినిష్టరు ప్రక్కన కూర్చొని మాట్లాడిన సందర్భాలు లేవు.

(ఇంటరప్షన్సు)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అక్కడ 2 సీట్సు ఉన్నాయి.

శ్రీ వి. రామచంద్రారెడ్డి:- మనం కూర్చొని మాట్లాడుకోవచ్చు. ఇప్పుడు సమయం సేవ్ చేయండి.

Sri P. Ashoka Gajapathi Raju:- You are misleading the House?

Chairman:- Please resume your seat.

(INTERRUPTIONS)

ఛైర్మన్:- చీఫ్ మినిష్టరు రిప్లయి చెప్పవలసి ఉన్నప్పుడు ఆయనతో ఎవరో మాట్లాడుతూ ఉండటంవల్ల ఎటన్నను డ్రైవర్టు అవుతుందనే ఉద్దేశంతో శ్రీ రామచంద్రారెడ్డిగారు స్పీకరుగా ఉన్నప్పుడు ఇది చేసారు. You are all seasoned people.

(INTERRUPTIONS)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ఇప్పుడు మా దృష్టికి తీసుకొని వచ్చారు, అవసరమైతే పెడతాము, దానిమీద చర్చ అక్కర లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, దానిమీద మీరు రూలింగు ఇవ్వండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అవసరమైతే పెడతాము, రూలింగు అవసరం లేదు. మనం పరస్పరం మాట్లాడుకోవచ్చు. దానికి డిబేట్ అక్కర లేదు, అవసరమైతే చెయిర్ పెడతాము. శ్రీ ముద్దుకృష్ణమనాయుడుగారిని సబ్జక్టుమీద మాట్లాడమనండి. మాట్లాడుతూ, మాట్లాడుతూ చెయిర్ మీదకు ఎందుకు వచ్చారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మీకు కూడా తెలుసు.

ఛైర్మన్:- మీరు దయచేసి కూర్చోండి. That is a very bad practice. You address the Chair. Please resume your seat.

(INTERRUPTIONS)

మీరు ఎక్స్ మినిష్టర్, మీకు అన్నీ తెలుసు, మీరు డైరక్టుగా మెంబర్సుతో మాట్లాడవచ్చు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆయన అలాగ మాట్లాడుతున్నారు.

Sri P. Ramachandra Reddy:- I took permission of the Chair.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- పాత అసెంబ్లీ బిల్డింగులో ముఖ్యమంత్రిగారి ప్రక్కన రెండవ సీటు కూడా ఉంది. అధ్యక్షా, మీరు పొరపాటు పడ్డారు. ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది, దివాలా తీసిందని గౌరవసభ్యులు చాలామంది చాలాసార్లు సభలో చెప్పారు. ఇటువంటి పరిస్థితులలో అసెంబ్లీలో ఈ కార్పెట్‌ను ఎందుకు మార్చవలసిన అవసరం వచ్చింది. ఇప్పుడు సీట్లు మారుస్తామని శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రిగారు చెబుతున్నారు. సీట్లు మార్చేలోపల ఈ కార్పెట్ మార్చవలసిన అవసరం ఏమి వచ్చింది? 6 లక్షల రూపాయలు దీనికి ఖర్చు పెట్టారే. రేపు మళ్లీ సీట్లు మార్చినప్పుడు ఈ కార్పెట్ పనికి వస్తుందా, ఈ కార్పెట్ నిరుపయోగం అవుతుంది. దీనిని ప్రభుత్వం యోచన చేస్తుందా, ప్రజల సొమ్మును ఈవిధంగా దుర్వినియోగం చేయవచ్చా అని ప్రశ్నిస్తున్నాను. శ్రీ ఎన్.టి. రామారావుగారు 6 సంవత్సరాలు చీఫ్ మినిష్టరుగా పని చేసారు. ఈరోజు సెక్యూరిటీ పేరుతో ఆరుగురు మంత్రులు వాడే రూమ్ను పగలగొట్టి లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి ఆ ప్రక్కనుంచి వచ్చేవారిని ఆపివేసి ఇరాక్ అధ్యక్షుడు శ్రీ సద్దాం హుసేన్ బంకర్ మాదిరిగా తయారు చేస్తున్నారు ముఖ్యమంత్రిగారు. అసెంబ్లీలో మీకు సెక్యూరిటీ ఎందుకు కావాలి? ఎమ్.ఎల్.ఏ.లలో మీకు సెక్యూరిటీ కావాలా? మీకు అంత భయమా? మీ డిసిడెంట్సు కొడతారని మీకు భయమా అని అడుగుతున్నాను. మీకు అది ఎందుకు కావలసి వచ్చిందని అడుగుతున్నాను. శ్రీ ఎన్.టి. రామారావుగారి తరువాత శ్రీ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రి అయినారు. శ్రీ ఎన్.టి. రామారావుగారు ఏ పనులు చేసారో అవన్నీ శ్రీ చెన్నారెడ్డిగారు రివర్సు చేస్తూ వచ్చారు. అంటే శ్రీ ఎన్.టి. రామారావు ఇజం చేసారు. కాని ఇప్పుడు శ్రీ జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చారు. ఆయన ఏమి చేస్తున్నారంటే డీ చెన్నారెడ్డి ఇజం చేస్తున్నారు. అంటే శ్రీ చెన్నారెడ్డిగారు చేసింది రివర్సు చేస్తున్నారు. శ్రీ చెన్నారెడ్డిగారు మండలాలు తీసివేస్తానంటే ఆయన తీయను అని అన్నారు. శ్రీ చెన్నారెడ్డిగారు బోగస్ కార్డులు పీకి వేస్తామని అంటే ఆయన ఇస్తామని అంటున్నారు. శ్రీ చెన్నారెడ్డిగారు వారానికి 5 రోజులు ఆఫీసు పని రోజులు పెడతామని అంటే ఆయన 6 రోజులు పెడతామని అంటున్నారు. ఇప్పటివరకు చేసింది అది. అంటే అల్టిమేట్‌గా ఈ గవర్నమెంటు ఎన్.టి.రామారావుగారి పాలసీస్‌ను

యాక్సెప్ట్ చేసింది· శ్రీ ఎన్·టి· రామారావుగారు చేసిన సనులు మంచి పనులు అని మీరు ఈనాడు ఒప్పుకొంటున్నారు· ఆ రోజున శ్రీ ఎన్·టి· రామారావుగారు చేసిన పనులు మంచివి కావు, నేను తీసివేస్తాను అని శ్రీ చెన్నారెడ్డిగారు చెప్పారు· ఈవేళ మీరు చెన్నారెడ్డిగారు ఏవైతే తీసివేస్తామని అన్నారో వాటిని మళ్ళీ రెస్టోర్ చేసి శ్రీ ఎన్·టి· రామారావు గారు చేసినవి మంచి పనులు అని యాక్సెప్ట్ చేసారని ఈ సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను· 7 సంవత్సరాలు అభూతకల్పన చేసారు, అవాస్తవాలు చెప్పారు, దుష్ప్రచారం చేసారు, ఏదేదో జరిగిపోయింది అని చెప్పారు· ఈ రోజున జరిగేది ఏమిటి? శ్రీ శివశంకర్‌గారిలాంటి వ్యక్తి, శ్రీ వెంగళరావు గారి లాంటి వ్యక్తి కేంద్ర మంత్రులుగా ఉండి కిలో రెండు రూపాయల బియ్యం పథకం నిష్ప్రయోజనం, అనుత్పాదన పథకం అని అన్నారు· ఈనాడు మీరు చేసిందేమిటి? మాతో పోటీపడాలని ఇంకా 10 పైసలు తగ్గించారే· ఈనాడు అది ఉత్పాదక పథకం అయిపోతుందా? ఈ రోజున మీరు ఒప్పుకున్నారే ఆ 2 రూపాయల బియ్యం పథకం మంచిదని· అదేవిధంగా బోగస్ కార్డులు అన్నారు· 98 లక్షల మందికి మేము ప్రతి నెల 25 కిలోల చొప్పున బియ్యం ఇస్తూ ఉంటే బోగస్ కార్డుల పేరుతో మీరు 13 లక్షల కార్డులు రద్దు చేసారు· 8 లక్షల గ్రీన్ కార్డులను ఎల్లో కార్డులుగా కన్వర్టు చేసారు· దాని తరువాత 11 1/2 లక్షల కొత్త కార్డులు ఇస్తామని అన్నారు· ఈ రోజున ఎన్నికలు వస్తున్నాయని చెప్పి, గ్రామాలకు పోతే మీ శాసనసభ్యులను నిలదీస్తారని భయపడి ఇవన్నీ చేస్తున్నారు· ఈ రోజున ఎమ్·ఆర్·ఓ·లు, విలేజి అసిస్టెంట్లు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు ఇళ్లకు పరుగెత్తుతున్నారు· మాకు ఆ న్యూస్ వస్తున్నాయి· కార్డులు ఇస్తాము రండి, రండి అని వారు పిలుస్తున్నారు· 11 1/2 లక్షల కార్డులు కొత్త వారికి, 8 లక్షల కార్డులు కన్వర్టు చేసినవి, 13 లక్షల కార్డులు రద్దు చేసినవి – మొత్తం మీద 33 లక్షల కార్డులు ఇవ్వబోతున్నారే· దానికి డబ్బు ఎక్కడిది అని ఈ సభాముఖంగా ప్రశ్నిస్తున్నాను· మీరు ఎంత డబ్బు పెట్టారు? 415 కోట్లు పెట్టారు· మేము 1989-90లో 615 కోట్లు బడ్జెట్‌లో కేటాయించాము· బడ్జెట్ కేటాయింపులు చూస్తే సివిల్ సప్లయిస్‌కు వచ్చి మేము 1989-90లో 651·25 కోట్లు కేటాయించాము· 1990-91లో వీరు కేటాయించింది 347 కోట్లు· అదేవిధంగా ఇప్పుడు కేటాయించింది 415 కోట్లు· డబ్బు ఇంత తక్కువగా ఉంటే మీరు 33 లక్షలు కొత్తగా ఇవ్వబోతున్నారు· 1989-90లో మేము 651 కోట్లు కేటాయిస్తే ఈనాడు మీరు 415 కోట్లు ఇచ్చి నిజంగా మీరు బియ్యం

ఇస్తున్నారా? లాస్ట్ ఇయరు, 1990 సంవత్సరములో 3 కోటాలు యివ్వ లేదు. నవంబరు నెలది జనవరిలోను, డిశంబరు నెలది ఫిబ్రవరిలోను, జనవరి నెల కోటా ఏప్రియల్‌లోను ఈ విధముగా యిచ్చుకుంటూ పోతూ మూడు కోటాలు యివ్వకుండా పోయినటువంటి విషయాన్ని తమ ద్వారా సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఎల్లో కార్డును బ్లూను కార్డుగాను, గ్రీను కార్డును వైట్ కార్డుగాను మార్చుతున్నారు. యిందు గురించి మూడు కోట్ల రూపాయలు ఎందుకు వేస్ట్ చేస్తున్నారని నేను సభాముఖంగా అడుగుతున్నాను. ఎల్లో కార్డు పెట్టినట్లయితే మరల తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వస్తుందని భయపడి – ఆరు లక్షల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారు. గౌరవనీయులైన మాజీ ముఖ్యమంత్రిగారి విషయంలో అప్పటి ఆర్థికశాఖామాత్యులు శ్రీ కె. రోశయ్యగారు 14 లక్షల రూపాయలు యింటి మరమ్మత్తులు గురించి ఖర్చు పెట్టినారని చెప్పారు. గత మాజీ ముఖ్యమంత్రి డాక్టరు చెన్నారెడ్డి గారి యింటి మీద ఎంత ఖర్చు పెట్టినారో, పబ్లిసిటీ గురించి ఎంత ఖర్చు పెట్టినారనే విషయం ఈ ముఖ్యమంత్రిగారి యింటిమీద ఎంత ఖర్చు పెట్టారనే విషయం గురించి బంకర్ నిర్మాణం గురించి ఖర్చు పెట్టిన విషయంలో – వీటన్నింటి విషయాలలో ఈ ప్రభుత్వము వైట్ పేపరు విడుదల చేస్తుందా అని అడుగుతున్నాను. ఈ ముఖ్యమంత్రిగారు వారి కారును ఫ్లయిట్‌లో తెప్పించుకున్నారు. ప్రస్తుతమున్న కారును వాడుకోవచ్చు కదా? కొత్త కారు ఎందుకు? ఆర్థిక పరిస్థితి బాగా లేదని తెలిసినప్పుడు, వారు కొత్త కారును ఎయిర్ ద్వారా లిఫ్ట్ చేయించి తెప్పించుకున్నారనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఎ.సి. కారు తెప్పించుకున్నారు, యిది సిగ్గుచేటని మనవి చేస్తున్నాను. ఈ రోజున ముఖ్యమంత్రిగారు యం.యల్.ఏ.లకు, మంత్రులకు వణుకుతున్నారు. చెన్నారెడ్డిగారినీ మార్చివేశారని, ఎందుకంటే యిదివరకు యం.యల్.ఏ.ల, మంత్రుల మాట వినినందుకు చెన్నారెడ్డి గారిని మార్చివేశారని ఈ ముఖ్యమంత్రిగారు యం.యల్.ఏ.లకు, మంత్రులకు వణుకుతున్నారు. ఈ మధ్యన ప్రకాశం జిల్లా దర్శి మండలంలో రాజపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ వెంకటేశ్ అనే అతనిని జిల్లా కలెక్టరు సస్పెండు చేస్తే యం.యల్.ఏ. ముఖ్యమంత్రిగారి మీద ప్రెషర్ తీసుకుని వచ్చి పంచాయతీ రాజ్ కమీషనరు ద్వారా ఎండార్స్ చేసి పంపించారు. కోర్టులో ముఖ్యమంత్రిగారిమీద స్క్రిక్చర్స్ పాసు చేశారు. యిది పొలిటికల్ మోటివ్‌తో ముఖ్యమంత్రిగారు ఇన్‌వాల్వ్ అయి చెడ్డ పని చేశారని వారి మీద స్క్రిక్చర్స్ పాసు

1·00 మ

చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. యిందుకు ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయవలసిన నైతిక బాధ్యత వారి మీద ఉందని మనవి చేస్తున్నాను. కాంగ్రెసు పార్టీకైతే సేఫ్ యివ్వడం జరుగుతున్నది కాని, తెలుగుదేశం పార్టీకి చెందిన వారు అయితే వారిని తీసి వేయడము జరుగుతుందని, ఆ విధముగా వారు పక్షపాత ధోరణిలో నడుస్తున్నారనే విషయాన్ని సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను...

ఒక గౌరవ సభ్యుడు:- అతను కాంగ్రెసు పార్టీకి చెందిన వారే.

శ్రీ యస్. చంద్రబాబునాయుడు:- అతను అసమ్మతి వర్గానికి చెందిన వాడే....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- రాష్ట్ర చరిత్రలో యింతటి వీకెస్ట్ ముఖ్యమంత్రి యిక ఎవరూ లేరు. వారు పరిపాలన-చేయకుండా యిండ్ల చుట్టూ తిరగడం - వెంగళరావుగారి యింటికి, బ్రహ్మానందరెడ్డి గారి యింటికి, విజయభాస్కరరెడ్డిగారి యింటికి, రాజశేఖరరెడ్డిగారి యింటికి పోయి, శివశంకర్‌గారి యింటికి పోయి, వారి యిండ్ల చుట్టూ తిరుగుతూ నన్ను సపోర్టు చేయండి అని అడగడం అనేది ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యము అని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి అయిన తరువాత కేబినెట్ ఎక్స్‌పాండ్ చేయలేని పరిస్థితిలో ఉన్నారు అంటే --

ఛైర్మన్:- పాయింటుకు రండి.

Sri G. Muddu Krishnama Naidu:- The stability of the Government depends on the Chief Minister.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ఏమైనా అపోజిషను నాయకుల నుంచి యిటువంటి స్టేట్‌మెంట్‌లో స్పీచెస్ రావడం అనేది సమంజసం కాదు. నలుగురు ఉన్నప్పుడు పార్టీలో ఇంటర్నల్‌గా ఏమైనా ఉండవచ్చు. కర్టసీ కాల్స్ ఉండ వచ్చు It is none of your Business. It is the business of our party. మొదట సబ్జక్టు మీద బాగా మాట్లాడినారు. యిప్పుడు సబ్జక్టు డివేయిట్ అవుతున్నారు. చిల్లర చిల్లరలో పడిపోతున్నారు. సీరియస్‌గా తీసుకోండి. యిటువంటి సబ్జక్టు కాదు. బడ్జెట్ మీద మాట్లాడండి.

శ్రీ యస్. చంద్రబాబునాయుడు:- కేబినేట్ ఎక్స్‌పాండ్ చేయలేని పరిస్థితిలో ఉన్నారు.

Chairman:- Mr. Naidu come to the point.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- శ్రీ యస్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పబ్లిసిటీ కోసము ఇన్ఫర్మేషను డిపార్ట్‌మెంటు చాలా ఖర్చు పెడుతున్నది అని తెలుగు సమాచారం పత్రిక పెట్టి ఎంతో ప్రచారం చేస్తున్నారని అన్నారు. లాస్ట్ ఇయర్ ఈ ముఖ్యమంత్రిగారు రెండు కోట్ల రూపాయలు ఇన్ఫర్మేషను డిపార్ట్‌మెంటుకు అదనంగా కేటాయించారు. ఢిల్లీలో స్పెషల్‌గా ఒక ఇన్ఫర్మేషను కమీషనరు, హైదరాబాదులో ఒక ఇన్ఫర్మేషను కమీషనరు - ఒక డైరెక్టరేటు - యిందుకు యిద్దరు ఐ.ఏ.యస్. ఆఫీసర్సు - మురళీకృష్ణ, ఐ.పి. సుబ్బారావుగార్లు యిద్దరు ఉన్నారు. ప్రచారం గురించి శ్రీ సి. రాజేశ్వరరావు, శ్రీ టి. రామాచారి, శ్రీ ఖాజా హుస్సేను అని ఉన్నారు. వీరు ప్రచారం చేయడానికి ఉన్నారు. ఆ పి.ఆర్.ఓ. ఈ మధ్యన ప్రెస్ రిలీజ్ యిచ్చినారు. అందులో-Hyderabad was under curfew for some weeks following the stabbing spree indulged by the communal elements. Man or Woman, Young or Old made no difference to the killings or plots, while kidnapping the Government Officials or Panchayati Raj Functionaries and burning of buses, trains, carriages or Government Offices by Naxalites in remote areas have almost become a routine...మీ ప్రభుత్వమే ఒప్పుకుంది. వారు ప్రెస్ రిలీజ్ యిచ్చినారు. ముఖ్యమంత్రి శ్రీ జనార్ధన్‌రెడ్డిగారు 'లేదు' అని అన్నది ప్రభుత్వము అఫిషియల్‌గా ఒప్పుకోవడం అనేది చాలా దురదృష్టకరం. చెన్నారెడ్డిగారు పోతూ చేసిన మంచి పని ఫలించలేదు. వారికి ఉపయోగపడలేదు. వారు పోతూ పోతూ సిటీ రోడ్సు నిమిత్తం 12 కోట్ల రూపాయలు శాంక్షను చేశారు. ఆ డబ్బును వీరు ఉపయోగించారు. వీరు ఆ డబ్బుతో రోడ్లు వేయించారు. చెన్నారెడ్డిగారు ఏమైనా పార్టీ మార్చాడా? మాజీ ముఖ్యమంత్రి ఒక మంచి పని చేస్తే మీరు ఒప్పుకోండి. జనార్ధన్‌రెడ్డిగారి యింటికి పోయే రోడ్డు, చెన్నారెడ్డిగారి యింటికిపోయే రోడ్డు, మంత్రుల యిండ్లకు పోయే రోడ్సు, ఏమైనా మెయిన్ రోడ్లు బాగు చేయించారు.

కొన్ని రోడ్లు నరక కూపాలుగా ఉన్నాయి. వాటిని అసలు టచ్ చేయనే లేదు. చెన్నారెడ్డిగారు చేసినటువంటి మంచి పనిని మేము – ప్రతిపక్షాలము ఒప్పుకున్నాము. చెన్నారెడ్డిగారు చేసిన ఒక మంచి పనిని మేము ఒప్పుకోవలసిన పరిస్థితిని కలిగించారు. ఈ మధ్యన ముఖ్యమంత్రిగారు నెల్లూరు జిల్లాకు పోయి అక్కడ ఒక బహిరంగ సభ పెట్టారు. వారి మంత్రి మాట్లాడుతూ – గతములో కాంగ్రెసు పార్టీ అధికారానికి వచ్చినా – యిప్పుడే కాంగ్రెసు
1.10 ప్రభుత్వము అధికారానికి వచ్చిందని చెప్పారు. రేపు ఈ ముఖ్యమంత్రిగారు మా
మ. రిపోతే యింకో మంత్రి అంటారు; 9 సంవత్సరాల తరువాత వచ్చిందని అంటారు. అంటే చెన్నారెడ్డిగారి ప్రభుత్వము ఎన్.టి.ఆర్. ప్రభుత్వము క్రిందనే లెక్కవేశారన్నమాట. ఈ విధంగా..

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:– ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– చెన్నారెడ్డిగారి ప్రభుత్వాన్ని వాళ్లే డీబోన్ చేసుకొన్నారు. మొన్న ముఖ్యమంత్రిగారు ఒక మంచి జోక్ చెప్పారు. ప్రతిపక్ష సభ్యులలో ఒకరు 'అవినీతిని తొలగిస్తామని గవర్నరు గారి స్పీచ్‌లో ఎక్కడా లేదు,' అని అంటే ఆయన ఏమన్నారంటే, – ఆయన వాడిన పదజాలము చెబుతున్నాను. అవినీతి వుంటే కదా తొలగించడానికి అని అన్నారు. అంటే మాకు అవినీతిని తొలగించవలెననే ఉద్దేశము వుంటే కదా తొలగించడానికి అని ప్రజలు అర్థము చేసుకొన్నారు. ఈ కాంగ్రెసు వాళ్లు అయినా ఈ అవినీతికి మారుపేరున్నవారు కాబట్టి ఎటూ తొలగించరు; అవినీతిని తొలగించాలనే ఉద్దేశముంటేనే కదా మేము తొలగించాలి అని అవినీతి లేదని చెబితే ఎట్లా? విశృంఖలంగా రాష్ట్ర వ్యాప్తంగా రేటు పెట్టుకొని బదిలీ చేస్తే, ఎక్సయిజు సూపరెన్టెండుకు ఇంతని, ఎస్.ఐ.కి ఇంతని, పోలీసు సర్కిల్ ఇన్స్‌పెక్టరుకు ఇంతని డబ్బులు వసూలు చేసుకొంటూ వుంటే, ఈ రోజు కరప్షన్ లేదని చెప్పడం దురదృష్టకరమని తెలియజేస్తున్నాను.

(కేకలు ఇరువైపుల నుండి)

శ్రీమతి ఎన్. రాజకుమారి (వినుకొండ):– ఏమిటండీ రేట్లు పెట్టుకొని డబ్బు వసూలు చేస్తున్నారని అంటున్నారు. రికార్డుల నుండి తొలగించండి అధ్యక్షా.

ఛైర్మన్:- దయచేసి కూర్చోండి. కూర్చోండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అవినీతిని గురించి చెబితే తొలగిస్తామంటే ఎట్లా? అవినీతి వుంటే కంట్రోల్ చేసుకోండి. ఏ.సి.బి. కూడా రెయిడ్స్ చేస్తున్నారు. అవినీతి లేకపోతే రెయిడ్స్ ఎందుకు చేస్తారు.

ప్రజోత్పత్తినామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా పైదరాబాదు రవీంద్రభారతిలో ముఖ్యమంత్రిగారు, మంత్రుల మధ్య...

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- బడ్జెటు మీద డ్రాపుట్ మీద, ఎకనామిక్ పాలసీ మీద, టాక్సేషన్ మీద మాట్లాడుతారేమోనని అనుకొన్నాను. ఈ విధంగా మాట్లాడుతారని ఊహించలేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఈ రోజు సబ్జెక్టు మీద మాట్లాడటానికి ఎన్నో వున్నాయి. ఇరిగేషన్ డిపార్టుమెంటుకు సంబంధించి గాలేరు నగరికి ముఖ్యమంత్రిగారు 50 కోట్ల రూపాయలు ఇస్తామని అన్నారు. గానీ ఇపుడు ఇచ్చింది 10 కోట్ల మాత్రమే. సుంకేసుల బ్యారేజికి కె.సి. కెనాల్‌ను స్టెబిలైజ్ చేయడానికి అది చాలా అవసరమని అనుకొంటున్నాము. ఎన్.టి.ఆర్. టైంలో ప్రారంభిస్తే, గత చెన్నారెడ్డి గారు 4 కోట్ల రూపాయలు ఇచ్చారు. దానికి రెండు కోట్లు తగ్గించారు. ఈ విధంగా హంద్రీ నివాస్ గురించి ఒక మాట కూడా మాట్లాడలేదు. భీమా గురించి మాట్లాడలేదు. ఎన్.ఎల్.బి.సి. దానికి 10 కోట్లు మాత్రమే ఇచ్చారు. పైదరాబాదు త్రాగు నీటి కొరకు బడ్జెటు ప్రసంగములో నామమాత్రంగా కూడా లేదు. ఇంతకు ముందు కృష్ణా నీరు నాగార్జునసాగర్ నుండి ఇంకా అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి తేవాలని ఎన్.టి.ఆర్.గారు నిర్ణయిస్తే, ఈ ప్రభుత్వము గోదావరి నీరా, కృష్ణా నీరా యనిచెప్పి, కాలయాపన చేశారు. తరువాత ఇపుడు కృష్ణానీరని చెప్పారు. కృష్ణానీరు వచ్చేదానికి బడ్జెటులో ఒక పైసాకూడా పెట్టలేదు.

తుఫాను పునర్నిర్మాణ పనులు వచ్చినప్పుడు పి.పి. సింగ్ గారు ప్రధాన మంత్రిగా వున్నప్పుడు, అప్పుడు వెంటనే కేంద్ర ప్రభుత్వము ఇచ్చే ఎయిడ్ అప్పటికప్పుడు 85 కోట్ల రూపాయలు, ప్రధానమంత్రి రిలీఫ్ ఫండు నుండి 10 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. తరువాత స్కామ్లన్ మానిటరీ సెల్ పి.ఎం. ఆఫీసులో పెట్టుకొని, ప్రపంచ బ్యాంకు అఫీషియల్స్‌ను

పంపించి, 713 కోట్ల రూపాయలు చేయించారు. అది చెన్నారెడ్డిగారు నేను చేయించానని అన్నారు. సంతోషమే. ఈ వర్కుస్ని 40 శాతంను దాదాపు 23 కోట్లపై, 25 కోట్లకు చేశారు. మొన్న కాంపొ్రమైజ్ చేస్తే కూడా ఇపుడు 150 శాతం దాదాపు అవసరమని ఆఫీసరు ఎస్టిమేట్స్ వేశారు. తరువాత పనికి, కోటి రూపాయలు అవుతుందని అనుకొన్నప్పుడు, దాన్ని మరల 2 1/2 కోట్లు అవుతుందని ఎట్లా ఒప్పుకుంటారు? అది ఆఫీసర్ల లోపమా, కంట్రాక్టర్స్ లోపమా లేక ప్రభుత్వ లోపమా. ప్రభుత్వమే తెల్సి వలసిన అవసరం వుంది. పంచాంగ శ్రవణం జరిగింది. మల్లాది చంద్ర శేఖర శాస్త్రి గారు చేశారు. ఆయన ఏమాన్నారంటే, కేంద్రములో ఏర్పడే ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వ పోకడలకు పూర్తి భిన్నంగా వ్యవహరించి, అనేక చిక్కులు తేగలదని అన్నారు. రెండవది, రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా రంగములో దుర్మార్గులు పెరిగి, మంచి వారి ప్రాధాన్యము తగ్గుతుందని అంటూ, సి.ఎం.గారి చుట్టూ అవినీతిపరులు ఎక్కువగా చేరే అవకాశం వుందని సి.ఎం.గారి ముందే జోతిష్యము చెప్పారు వారు.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఎన్. రాజకుమారి:- ఇదేమిటండీ, వాటిని తొలగించండి. అధ్యక్షా, ఎందుకు ఎలౌ చేస్తున్నారు?

Chairman:- Without my permission, you should not say anything. Please resume your seat.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఈ విధంగా చెబితే మంత్రులు ఒకరి మొఖము ఒకరు చూచుకొన్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- గౌరవ డెప్యూటీ లీడరుగారి ఎటెన్షన్ డ్రా చేస్తున్నాను. మేము ఇక్కడ కూర్చున్నది పాయింట్స్ ఏమయినా చెబుతారేమో విని వ్రాసుకుందామని వున్నాము. అవన్నీ మా ఇంటర్నల్ పాలిటిక్స్. పర్సనల్ ఎటాక్స్ వాటిని జోవియల్ వేలో ఉపన్యాసము ఇవ్వడం నేను ఎక్కడా చూడలేదు. ఇది మర్యాద కాదు. క్యాజువల్‌గా అంటే అది వేరుగాని మొత్తం కాన్సెంట్రేషన్ అంతా దానిమీదనే వుంటే మేము వ్రాసే అవసరమే లేదు. దానికి సమాధానమే అక్కర లేదు. సీరియస్‌గా వ్యవహారాలు చెప్పండి. ఈ

విధంగా హాస్యాస్పదమైన విషయాలు, చిన్నచిన్న విషయాలను చెప్పడం – అసలు టైం తక్కువగా వుంది. దయచేసి మంచిగా మాట్లాడండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– లెజిస్లేచరు మినిష్టరు గారు చెప్పింది వాస్తవమే. కానీ సి.ఎం.గారి సమక్షములోనే ఆ పంచాంగము చదివించారు. అందులో ఏముందో చెబుతున్నారు. లెట్‌జీ హియర్.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– బడ్జెటు మీద...

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ఇప్పటివరకూ ఇంకా వర్కు స్టారంభం కాలేదు. ఒక పైరు నష్టపోయారు. ఇక వుండేది ఏప్రిల్, మే నెల, మరల జూన్‌లో వర్షాలు వస్తాయి. ఎప్పుడు పనులు పూర్తి చేస్తారు?

అగ్రికల్చర్, కోపరేటివ్ లోన్సు మీద రిబేటు తీసివేస్తామని చెప్పారు. దివాకరరెడ్డిగారు మంత్రిగా వున్నప్పుడు, మేము 5 1/2 శాతం రిబేటు, వడ్డీకి రిబేటు ఇస్తామని అన్నారు. ఇపుడు ముఖ్యమంత్రిగారు ఇస్తామని చెప్పారు. నిధులు కేటాయించకుండా తక్కువ కేటాయించారు. కోఆపరేటివ్ డిమాండుకు 89-90లో 71,61,57,000 ఇస్తే, 90 – 91లో 55,86, 57,000లు ఇచ్చారు. 91-92లో 66,91,63,000 రూపాయలు అంటే ఈ రిబేటుకే దాదాపు 50 కోట్ల రూపాయలు కావలసి వస్తుంది. దాని తరువాత 10 వేల మాఫీ లోను వుంది. అందుకు 380 కోట్లు అన్నారు. అందులో 5,00,10,150 రూపాయలు కావలసి వుంటుంది. మీరు బడ్జెటులో ఏమి చెప్పలేదు. 66 కోట్లు చూపారు. 89-90లోనే 71 కోట్లు అప్పుడు కేటాయిస్తే ఈ రోజు కూడా రిబేటు ఇచ్చే ఉద్దేశము లేదు కాబట్టి 10 వేలు లోను మాఫీ చేసే ఉద్దేశము లేదు కాబట్టి, మీరు ఈ విధంగా చెబుతున్నారు. మీరు గత సంవత్సరముది, ఈ సంవత్సరముది రిబేటు ఇస్తారా లేదా? 10 వేలు లోను మాఫీ – రాష్ట్ర వ్యాప్తంగా మీరు వర్కు చేస్తారా లేదా? ఇప్పుడే గుంటూరుకు సంబంధించి జీరో అవర్‌లో మెన్షన్ చేయడం జరిగింది. రాస్తారోకో కార్యక్రమం వుంది. 7 మండలాలలో ఇస్తున్నారు. 44 మండలాలలో లేదని చెబుతున్నారని తెలియజేస్తున్నాను. 10 వేల రుణాలలో 4-5 బ్యాంకులలో లోను తీసుకుంటే ఎవరూ పాటించకుండా రద్దును ఆపివేశారు. లీడ్ బ్యాంకు వారు తీసుకొని, వారే దీన్ని మానెటరీ చేసి, 10 వేలు రద్దు – అయ్యేవిధంగా చూడవలసిన అవసరం వుంది. ఎన్నికయి, దాదాపు 4500 మంది సింగిల్ విండో అధ్యక్షులను ఒక కలం పోటుతో ఆర్డినెన్స్‌తో తొలగించారు. తరువాత సుప్రీంకోర్టుకు పోతే, ఎన్నికలు పెట్టమని సుప్రీంకోర్టు డైరెక్షన్ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు

ఎన్నికలు జరపకుండా, పర్సన్ ఇంచార్జి ఆఫీసరును వేసుకొని లోను ఇవ్వకుండా, రిబేటు ఇవ్వకుండా, పది వేలు రద్దు చేయకుండా, కోఆపరేటివ్ డిపార్టుమెంటును అస్తవ్యస్తముగా కాంగ్రెసు పార్టీ ప్రభుత్వము వాళ్లు
1.20 చేశారని ఈ సభ దృష్టికి తెస్తున్నాను. మీకంతా తెలుసు. ఈ ప్రభుత్వం
మ. అధికారానికి వచ్చిన తరువాత ఒక్క హైస్కూలు పెట్టలేదు, ఒక్క కాలేజీ పెట్టలేదు, ఒక్క హాస్టలు పెట్టలేదు, ఒక్క హాస్పిటలు పెట్టలేదు. ఒక్క ఎన్.సి. హాస్టలు, ఒక్క పెటర్నరీ హాస్పిటలు పెట్టలేదు. ఎస్.సి. హాస్టలు గాని, బి.సి. హాస్టలుగాని, ఎస్.టి. హాస్టలు గాని. కాని ఈ ఏడు మాత్రం 30 బి.సి. హాస్టల్సు పెడతాము అన్నారు. అదే తెలుగుదేశం ప్రభుత్వం 900 బి.సి. హాస్టల్సు పెట్టింది. ఆరేళ్లలో 900 బి.సి. హాస్టల్సు పెట్టాము. ఒకటి మంచి పని అని ఒప్పుకున్నారు. మన ఎన్.టి. రామారావుగారు పెట్టిన రెసిడెన్షియల్ స్కూల్సు బ్రహ్మాండముగా పని చేస్తున్నాయి, రిజల్టు బాగా వస్తున్నది, కాబట్టి మేము-69 ఎస్.సి. రెసిడెన్షియల్ స్కూల్సు పెడితే ఒక సంవత్సరం 46 రెసిడెన్షియల్ స్కూల్సు జిల్లాకు రెండు, ఒకటి బాయస్‌కి ఒకటి గరల్సుకి ఎన్.టి.ఆర్. శాంక్షన్ చేస్తే 1986లో, అదే విధంగా మరొక 23 చేస్తే మొత్తం 69 రెసిడెన్షియల్ స్కూల్సు ఎస్.సి.ల కోసము, 37 రెసిడెన్షియల్ స్కూల్సు ఎస్.టి.ల కోసము ఎన్.టి. రామారావుగారు శాంక్షన్ చేస్తే ఈ ఏడు మూడు పెడుతున్నారు అధ్యక్షా. హరిజనులను మేము ఉద్ధరిస్తున్నాము, హరిజనులకోసమే మేము ఉన్నాము, హరిజనుల అభివృద్ధి మేము చేస్తున్నాము అని చెప్పి ఈ కాంగ్రెస్ పార్టీ వారు రెండు ఏళ్ల పరిపాలనలో మూడే మూడు రెసిడెన్షియల్ స్కూల్సు పెడతాము అంటే అది చాలా సిగ్గుచేటు అయిన విషయమని సభాముఖంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా దాదాపు 600 ఎస్.సి. హాస్టల్సు తెలుగుదేశం పెట్టింది. మీరు ఒక్క హాస్టలు పెట్టడం లేదు. షెడ్యూల్డ్ కాస్టు వారి కోసం, షెడ్యూల్డ్ ట్రైబ్సు కోసము ఒక్క హాస్టలు పెట్టలేదు. బి.సి.లకు మాత్రము 30 హాస్టల్సు పెడతాము అన్నారు. అదే విధంగా ప్రైమరీ హెల్త్ సెంటర్సు. 450 ప్రైమరీ హెల్త్ సెంటర్సు ఉంటే 1983లో మేము అధికారం దిగేప్పటికి 1250 చేశాము. అంటే 800 పి.హెచ్.సి.లు పెంచాము. కాని ఈ రోజు రెండేళ్లలో ఒక్క ప్రైమరీ హెల్త్ సెంటరు పెట్టలేదు. కేంద్ర ప్రభుత్వము నిబంధనల ప్రకారం 30 వేలకి ఒక ప్రైమరీ హెల్త్ సెంటరు ఉండాలి. 5000కి ఒక సబ్ సెంటర్ ఉండాలి. ఇంతకు ముందు 3000 సబ్ సెంటర్సు పెంచాము, దాదాపు ఒక 800 ప్రైమరీ సెంటర్సు పెంచాము.

ఒక్క సబ్ సెంటరు పెట్టలేదు మీరు ఒక్క ప్రైమరీ హెల్త్ సెంటరు కూడ పెట్టలేదు. బెడ్స్ డిక్లేజు చేశారు. ఇన్‌క్లేజు చేయలేదు. ఆ రోజు పెడతాము అని చెప్పి 60 పెడతాము అని చెప్పి పెట్టకుండా మానారు. ఇక రూరల్ వాటర్ సప్లయికి వస్తే ఒక్కొక్క జిల్లాలో కలెక్టరు వ్రాశారు అయ్యా ఈ బోర్‌లెస్ విలేజస్, డ్రింకింగు వాటర్ సోర్సు లేని విలేజస్ గాని ప్రతి జిల్లాకి వెయ్యి ఉన్నాయి. దాదాపు మా చిత్తూరు జిల్లా అయితే రెండు వేలు ఉన్నాయి. కలెక్టరుగారు పదే పదే లెటర్సు వ్రాశారు. చేస్తే ఏమీ శాంక్షన్ చేశారు అంటే ఎన్ని శాంక్షన్ చేశారంటే ఒక జిల్లాకి 50 లక్షలు ఇచ్చారు. 50 లక్షలు ఇస్తే ఏమి సరిపోతుంది? 250 బోర్లు కూడ రావు బోర్లు 2000 కావలసిన దానికి ఈ జిల్లాకి 50 లక్షలు ఇస్తే ఏమి పోతుంది? మా తెలుగుదేశం అధికారంలోనికి వచ్చిన ఒక ఆరేళ్లలోనే ఒక లక్ష యాభై వేల బోర్‌వెల్సు వేయడం జరిగింది. ఈ ఆరేళ్లలో. ప్రతి సంవత్సరం జిల్లాకి 2, 3 కోట్ల రూపాయలు డ్రింకింగు వాటర్ సప్లయి పర్పస్ కోసం ఇంతకు ముందు ఎన్.టి.ఆర్. ఉండగా ఇచ్చేది. అటువంటిది ఈ రోజు అది తగ్గించేశారు. అదే విధంగా ఇండస్ట్రీస్ ఎన్.టి. రామారావు టైములో ఏమీ డెవలప్ కాలేదు అన్నారు. సభ దృష్టికి తెస్తున్నాను 1983లో 50 వేలు ఇండస్ట్రీస్ ఉంటే పెద్దవి గాని చిన్నవి గాని ఈ రోజు ఒక లక్ష పది వేలు అయినాయి. అంటే 60 వేల ఇండస్ట్రీస్ గత ఏడేళ్లలో పెరిగింది. ఈ రోజు మీకు తెలుసు, మన ఆంధ్రప్రదేశ్ వ్యక్తే కేంద్రంలో పరిశ్రమలశాఖ మంత్రిగా మూడేళ్లు ఉన్నారు. వారు ఉండే మనకు పెట్రో కెమికల్ కాంప్లెక్సు విశాఖపట్టణంలో ఇవ్వలేదు. అదే విధంగా కలర్ పిక్చరు ట్యూబు విజయవాడలో ఇవ్వలేదు. ఫ్రాపలెట్ ఫ్యాక్టరీ వరంగల్లులో ఇవ్వ లేదు. ఇన్ని అన్యాయాలు కేంద్ర నుంచి మనకు జరిగింది. అయినప్పటికి ఇండస్ట్రీస్ రంగంలో తెలుగుదేశం పార్టీ గణనీయంగా అభివృద్ధిని సాధించింది. అదే విధంగా సెరీకల్చరుకి వస్తే గ్రెయినేజస్ ప్రైవేటు వారికి ఇచ్చారు. వారు కకూన్సు సప్లయి చేయడంలేదు. మార్కెట్ లేదు. ఇది భారతదేశంలోనే రెండవ స్థానం ఉండి మనకు. మొదటి స్థానానికి రావడానికి కూడ అస్కారం ఉంది. ఎన్.టి.ఆర్. ఉండగా దీని కోసం వరల్డ్ బ్యాంకు ఎయిడ్ తేవడం జరిగింది జపాన్ ఎయిడ్ తేవడం జరిగింది. అయినప్పటికి కూడ అదిపూర్తిగా నిర్లక్ష్యం చేయబడుతున్నది. స్పెషల్ ఎంప్లాయిమెంటుకి వంద కోట్లు ఇస్తాము అన్నారు. ఒక్క పైసా కూడ అందులో ఖర్చు పెట్ట లేదని సభ దృష్టికి తెస్తున్నాను. పదే పదే శాసనసభలో ఎన్ టి ఆర్

ప్రభుత్వంలో ఉద్యోగాలే ఇవ్వలేదు, ఉద్యోగాలే ఇవ్వలేదు అన్నారు. అధ్యక్షా, 1983లో 35 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చాము. మీ ప్రభుత్వం ఇచ్చిన లెక్కలే ఎంప్లాయిమెంటు అండ్ ట్రయినింగు వారి లెక్కలే చెబుతున్నాయి. మేము అధికారంలోనికి వచ్చేటప్పటికి 19 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. మేము అధికారం నుంచి దిగేప్పటికి 27 లక్షలు ఉన్నారు. ఇప్పుడు 30 లక్షలు అయ్యారు. ఈ సంవత్సరంలో మూడు లక్షలు పెరిగారు అధ్యక్షా, నిరుద్యోగులు. 1983లో 35 వేల మందికి 1984లో 30 వేలు, 1985లో 17 వేలు, 1986లో 20 వేలు, 1987లో 21 వేలు, 1988లో 20 వేలు, 1989లో 30 వేల మందికి ఇచ్చాము. మీరు అధికారానికి వచ్చిన తరువాత 90లో 16 వేలు ఉద్యోగాలు ఇచ్చారు. సగము కూడ ఇవ్వలేదు. నిరుద్యోగ సమస్యను తీరుస్తాము అన్నారు. బాన్ ఎత్తివేసినాము అన్నారు. కాని 50 వేల ఉద్యోగాలు ఫిలప్ చేయడంలేదని సభ దృష్టికి తెస్తున్నాను. అదే విధంగా 15 పాయింట్సు ప్రగతి పథాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ప్రగతి పథంలో ఎన్నో మంచి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతూ ఉండేవి. ఎన్.టి.ఆర్. 15 పాయింట్సు ప్రగతి పథం మీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. హౌసు స్లెట్సు పట్టాలు విషయానికి వస్తే 35 ఏళ్లకి 82 దాకా కాంగ్రెస్ వారు 20 లక్షల హౌసు స్లెట్సు పట్టాలు ఇస్తే ఎన్.టి.ఆర్. ప్రభుత్వం దాదాపు 30 లక్షల హౌసు స్లెట్సు ఇచ్చిన ఘనత ఎన్.టి.ఆర్. ప్రభుత్వానికి దక్కింది. 89-90లో ఎక్కువ హౌసు స్లెట్సు పట్టాలు ఇచ్చాము. ప్రతివారు ఇళ్లు కట్టించమంటున్నారు. అది కాకుండా ప్రభుత్వ స్థలాలు ఇస్తే సరిపోతుంది ఎక్విజిషన్ డబ్బు ఎక్కువ అవుతున్నడి అని బాన్ పెడితే గగ్గోలు పెట్టారు. ఎన్.టి.ఆర్. బాన్ పెట్టేశారు. ఇళ్ల పట్టాలు ఇవ్వడంలేదు అని. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 90 జనవరిలో బాన్ లిఫ్టు చేశారు. ఇప్పటిదాకా ఒక్క హౌసు స్లెటు ఇవ్వలేదని చెప్పి సభ దృష్టికి తెస్తున్నాను అధ్యక్షా.

(ఇంటరప్షన్సు)

స్పెషల్ ఎంప్లాయిమెంటు పోగ్రాము క్రింద వంద కోట్లు ఇచ్చారు. ఖర్చు పెట్టలేదు. ఈ హౌసింగుకి వస్తే సిన్న ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ ఏమి చెప్పారంటే అయ్యా ఫౌండేషన్ వేసుకుని పోయినారు. నవంబరులో శాంక్షను చేసి అన్నారు. హౌసింగు ఇయర్ జూన్ టు జూన్ జరుగుతుంది. 1989 జూన్‌లో ఒక లక్ష ముప్పై అయిదువేల ఇళ్లు

శాంక్షన్ చేశారు స్కెల్స్‌ను వేస్తే ఎకాలకి ప్రచారము కూడ మానుకుని ఎన్ బీ· రామారావుగారు నెల్లూరు, ప్రకాశం డిస్ట్రిక్ట్‌కి పోయి పది వేల ఇళ్లు శాంక్షన్ చేశారు· దానికి నవంబరులో డబ్బు శాంక్షను చేస్తే ఎన్నికల సమయంలో చేశారు అని మీరు అవహేళన చేస్తే భారతదేశ చరిత్రలోనే ప్రపంచ చరిత్రలోనే పది లక్షల 80 వేల ఇళ్లు కట్టిన-ఘనత ఒక్క ఎన్·టి·ఆర్·కే దక్కింది అని సభాముఖంగా మనవి చేస్తున్నాను· డబ్బు ఉందో లేదో, బడ్జెట్ ఇచ్చామో లేదో ఫిజికల్‌గా మీరు వచ్చేప్పటికి పది లక్షల ఎనభై వేల ఇళ్లు కట్టించి మీకు హేండోవర్ చేశాము· మీరు అధికారానికి వచ్చారు· 45 వేల ఇల్లు అన్నారు· 70 వేల ఇల్లు అన్నారు లక్షా ముప్పై అయిదు వేలు అన్నారు, లక్షా నలభై అయిదు వేలు అన్నారు· కాని ఒక్క ఇల్లు కట్టించ లేదని చెప్పి ఈ సభ దృష్టికి తెస్తున్నాను· ఎవరి ఓట్లతో గెలిచారో, ఎవరి ఓట్లతో మీరు కులుకుతున్నారో మంత్రి పదవులు, ముఖ్యమంత్రి పదవులు తెచ్చుకుని వారికి పట్టాలు ఇవ్వరా, ఒక హాస్టలు కట్టారా, ఒక ఇల్లు కట్టించరా? వారు అంతా గమనిస్తున్నారు· ప్రజలు మీరు ఏమి చేసినారో ఏ విధంగా మీరు వాళ్ల యొక్క ఓట్లతో ఇక్కడ అధికారానికి వచ్చి ఏ విధంగా మీరు దుర్వినియోగం చేస్తున్నారో, అది అంతా మీరు తెలుసుకోవలసిన అవసరం ఉంది·

(ఇంటరప్షన్స్)

Chairman:- Why do you interrupt Mrs. N. Rajakumarigaru? I don't understand. You please resume your seat. I know to deal with the matter. You are a responsible person. You need not remind me. Sri G. Muddukrishnamanaidu you please carry on your speech. 1·30 మ·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, మోనార్క్ ఎల్యూమినియం కాస్టింగ్స్ అనే సంస్థ గండిపేటలోని కొల్లూరు ఏరియాలో ఉంది· ఐ·డి·సి· ద్వారా దానికి లోన్ను యిప్పించి తరువాత కావాలని సిక్ చేయించారు· తరువాత మొత్తం మెషినరీని అక్కడ అమ్ముకున్నారు· అట్లాగే తడలో ఒక గ్రెనేట్ కంపెనీకి దాదాపు 3 కోట్ల రూపాయలు లోను యిచ్చి తరువాత దానిని కూడా సిక్ చేయించి అది మూడు కోట్ల రూపాయలు బకాయి ఉంటే

దానిని కూడా అమ్మించినారు దాని మేనేజింగు డైరెక్టరు మురళీ కృష్ణా రెడ్డిగారు.

Sri P. Ramachandra Reddy:- Will you please repeat the Company's name?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- దానిపేరు మోనార్క్ ఎల్గాయి కాస్టింగ్సు అనబడే కంపెనీ. అది కాల్వూరులో గండిపేటవద్ద ఉంది. చరిత్రలో ఎపుడూ కూడా స్టేట్ మూడికుండా మూడు రొజులలో మూడు కోట్ల రూపాయలు ఐ.డి.సి. ద్వారా లోను యిప్పించారు. 'ఐ.డి.సి. వారు ఏమన్నారంటే అసలు గ్రెనేట్ కంపెనీలకు లోన్సు యివ్వవద్దని ఆంక్ష పిదించారు. కాని తడలో మూడు కోట్ల రూపాయలు...***

Chairman:- I am deleting those things.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- సభ్యులకు యీ ఎస్.ఎఫ్.సి. వారు యిచ్చే లోన్సు సిస్టమ్ తెలిసినట్లు లేదు.I am sorry for interruption. If you know the procedure, SFC alone cannot give to industry - IDBA, APIDC., SFC and APICICA.. వారు కలిసి మాత్రమే యివ్వగలరు. Hon'ble Member is not aware. It is a question of academic. It is an academic question... అయన తెలుసుకొని మాట్లాడినట్లు లేదు. How can it be? I know the system. It is absolutely not possible.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఇపుడు 5 కోట్ల రూపాయలు ఖర్చు చేసి బంధుప్రీతితో యీ విధంగా నెపోటిజమ్ ఎందుకు ముఖ్యమంత్రి గారు మూడు రోజులలో మూడు కోట్ల రూపాయలు...

Chairman:- Mr. Ramachandra Reddy was the Chairman of APIDC. He has got some knowledge and experience. It is not that much easy to make an allegation against the people.

*** Expunged as ordered by the chair.

Sri P. Rmachandra Reddy:- I wanting am sorry, I have noted it. If the Hon'ble Members our reply, we will furnihs. It is better to go further. If he knows the systems of Loaning of the Inudstry his statement cannot stand good.

(Shame...Shame...Shouts from Treasury Bencnes)

Sri G. Muaaukrisrnamanaidu:- O.K. Sir,

Chairman:- I am supposed tc conclude by 1.30 and it is now 1.35. Please conclude within two minutes.... No arguments please.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు.- సిన్న ముఖ్యమంత్రిగారు యిక్కడ మాట్లాడుతూ మేము ఎన్నికలలో వోట్ల కోసము మసీదులను, దేవాలయాలను వాడుకొన్నామన్నారు. మేము దేశ పటిష్టత కోసము, సమ్మైక్యత కోసము కేంద్రం సుస్థిరంగా ఉండడానికి చూస్తామంటున్నారు. కాని వారి పార్టీ నాయకుడు రాజీవ్‌గాంధీగారు ప్రధానమంత్రిగా ఉన్నపుడు 4 సంవత్సరాలలో 27 పర్యాయాలు కాబినెట్ రిషఫుల్ చేసారు. 95 మంది మంత్రులను మార్చినారు. అదే విధంగా ....

Chairman:- This is a budget speech...Why do you go to the extraneous matters and create confusion. Within one minute you please conclude.

*శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, *** అక్రో పాలిష్ గ్రెనేట్స్ లిమిటెడ్ అనే సంస్థను 5 కోట్ల రూపాయల పెట్టుబడిని ఎస్ ఎఫ్.సి. ద్వారా లోను తీసుకొని తడలో ఏర్పాటు చేశారు. మేము సుస్థిర ప్రభుత్వమును ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యమంత్రిగారు ఆ విధంగా చెప్పి సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి మారినారు. కొంత మంది *** వెనుకకు పోయి కూర్చున్నారు. మీ పార్టీ సభ్యులకు మీకూ అవగాహన అనేదే లేదు. సిన్ననే మీ పార్టీ సభ్యుడు డెప్యూటీ స్పీకర్ ఎదురుగా సెల్‌లో కూర్చున్నారు.

*** Expunged as ordered by the chair.

Sri P. Ramachandra Reddy:- Sir, the convention of the Parliamentary Democracy is - when a person who is not the Member of this House - we should not take his name and not allege anything. He has got ample subject on Budget discussion. It is unfair on the part of Shri G. Muddukrishnama Naidu - I expect from you a very good speech with all economics. Some of the items you have given are ver good. Why are you now jumping to personal attacks?

Chairman:- I am expunging that portion which is irrelevant. సభను సాయంత్రం 4 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(సభ మధ్యాహ్నం 1-35 నిముషములకు వాయిదా పడినది)

సభ తిరిగి సాయంత్రం 4.04 గంటలకు సమావేశమ్మెంది

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

సభాకార్యక్రమము

శ్రీ యన్. యతిరాజారావు (చెన్నూరు):- కోరం లేదు అధ్యక్షా...

Mr. Deputy Speaker:- Now, the House is adjourned for half-an-hour to meet again at 4-30 p.m. today.

(The House then adjourned at 4-05 p.m.)

సభ తిరిగి సాయంత్రము 4-30 గం.లకు సమావేశమ్మెంది

(ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సభాకార్యక్రమము

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, నా స్పీచ్ కంటిన్యూ కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఉదయం మీరు పూర్తిచేయలేదా?

(2) 1991, ఆం·ప్ర· సహకార సంఘాల (సవరణ) ఆర్డినెన్సు (1991 సం·నకు 5 నెం· ఆం·ప్ర· ఆర్డినెన్సు)·

శ్రీమతి ఎన్·రాజకుమారి:– ఆయన ఉదయం గంటన్నర మాట్లాడారు, అయిపోయింది·

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఎ· మాగపవెరెడ్డి తదితరులు లేచి నిలుచున్నారు)

Mr. Dy. Speaker:– All right. Mr. Muddukrishnama Naidu, I will give you a little time tomorrow. Tomorrow we will continue the discussion. Now, we shall take up the Bills. There are some statutory resolutions here.

చట్టబద్ధ తీర్మానములు

(1) 1990, ఆం·ప్ర· సహకార సంఘాల (రెండవ సవరణ) ఆర్డినెన్సు (1990 సం·పు 10 నెం· ఆం·ప్ర· ఆర్డినెన్సు):

Sri M. Omkar:– Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Ordinance. 1990 (Andhra Pradesh Ordinance No. 10 of 1990) promulgated by the Governor on 6th December, 1990."

(2) 1991, ఆం·ప్ర· సహకార సంఘాల (సవరణ) ఆర్డినెన్సు (1991 సం·పు· 5 నెం· ఆం·ప్ర· ఆర్డినెన్సు):

Sri B. Venkateswara Rao:– Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 1991 (Andhra Pradesh Ordinance No. 5 of 1991) promulgated by the Governor on 4th March, 1991."

Mr. Dy. Speaker:- Statutory Resolutions moved.

1991, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు

On Behalf of Chief Minister, Minister for Agriculture (Sri J.C. Diwakara Reddy):- Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1991 be taken into consideration."

Mr. Dy. Speaker:- Motion moved. Now discussion on consideration of the Bill.

శ్రీ సిపాఎ· విఠల్‌రెడ్డి:- ఈ బిల్లు యొక్క ఉద్దేశాలు, దీనిని ఇప్పుడు తేసుకురావలసిన అత్యవసర పరిస్థితులు ఏమిటో మంత్రిగారు వివరించాలని కోరుతున్నాను·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- మా స్టాట్యుటరీ రెజల్యూషన్ ఉంది కదా· మేము దీనిని డిస్ అప్రూవ్ చేస్తూ ఇచ్చిన తీర్మానం ఉంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రొసీజర్ ప్రకారం బిల్లుమీద మాట్లాడిన తరువాత స్టాట్యుటరీ రెజల్యూషన్ కూడా కలిపి పెడతాం·

Sri K. Vidyadhara Rao:- They have to be given first.

Mr. Dy. Speaker:- They are moved already. ఈ రెజల్యూషన్ మరియు బిల్లు - రెండింటిపై చర్చ జరుగుతుంది·

శ్రీ ఎన్· యతిరాజారావు:- బిల్లుపై మాట్లాడేందుకు ప్రధాన ప్రతిపక్షమైన మా పార్టీకి అవకాశం ఇవ్వాలి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మొదట మంత్రిగారిని ఎయిమ్స్ అండ్ అబ్జెక్ట్స్ చెప్పమని అడిగారు· It helps the Members to understand easily and clearly.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, మాకు కేటాయించి ఎమెండ్‌మెంట్స్ ఇచ్చారు, దిస్ కాపీ ఇవ్వలేదు. దీనిపైన అసలు బిల్లులో ఎమెండ్, ఎమెండ్‌మెంట్స్ ఏమి తెచ్చారో మాకు ఎట్లా తెలుస్తుంది. ఒకసారి ఎమెండ్‌మెంట్స్‌తో పాటు బిల్లు కూడా సర్క్యులేట్ చేయాలని అడిగితే అప్పటి నుండి మాకు ఇవ్వడం మొదలు పెట్టారు. కాని మళ్ళీ మానిపేశారు. దీని గురించి ఎన్నిసార్లు చెప్పాలి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరనేది కరెక్టే. బిల్లు కాపీ కూడా ఇస్తే క్లియర్‌గా అర్థమవుతుంది. కాని మనకు వస్తున్న ప్రాబ్లమ్ ఏమిటంటే .

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఇంతకుముందు ఇచ్చేవారు.

శ్రీ ఎన్. యతిరాజారావు:– యూనివర్సిటీ అక్కున్ను ఇచ్చారు. అలా ఇస్తే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మెంబర్స్ క్లియర్‌గా అర్థం చేసుకోవడానికి అలా ఇవ్వడం మంచిదే.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– బిల్లు ఇంట్రడ్యూస్ చేసేటప్పుడు ఇవన్నీ తెలుసుకొని మాట్లాడాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బిల్లు ఇవ్వాలన్నది కంపల్సరీ కాదు. కాని మెంబర్స్ బెనిఫిట్ కొరకు ఇచ్చేవారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– కంపల్సరీ కాకపోయినా అంటే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అనేకసార్లు మనం బిల్స్ లేకుండానే చర్చించాంకదా.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, అనేకసార్లు పొరపాటుచేస్తే మళ్ళీ అలాంటి పొరపాటు చేయకుండా సరిదిద్దుకోవాలి కదా. మేము ఇంతకు ముందు చెపితే కొన్నాళ్లపాటు ఇచ్చారు. ఈ ఎమెండ్‌మెంట్ మాకు అర్థం కావడంలేదు, మీకు అర్థమైతే చెప్పండి, బిల్ లేకుండా ఎట్లా అర్థం చేసుకోవాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అనేకసార్లు ఇలా ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి· కాపీస్ ఇవ్వనప్పుడు లైబ్రరీకి వెళ్లి పాత అక్టు చదివి ఇక్కడ మాట్లాడిన సందర్భాలు కూడా ఉన్నాయి·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అనేకసార్లు పొరపాట్లు చేశాం కాబట్టి మళ్లీ మళ్లీ అవే పొరపాట్లు చేస్తామంటే ఎట్లా? పొరపాట్లను సరిదిద్దుకోవాలా, లేదా? మీరు గుడ్డిగా చేస్తామంటే మాకు అభ్యంతరంలేదు·

శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి:– దీనిలో వేటికి ఎమెండ్‌మెంట్స్ తెస్తున్నామో చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (మంత్రిగారిని ఉద్దేశించి):– ఎయిమ్స్ అండ్ అబ్జక్ట్స్ చెప్పండి·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా, ఎమెండ్‌మెంట్‌పై మాట్లాడేటప్పుడు మేము ఒక్కొక్క వర్డ్‌పై మాట్లాడవలసిన అవసరం వుంటుంది· అలాంటప్పుడు మేమేదో చెపుతాం, మీరు ముందుకుపోండి అని వారు అంటే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అనేకసార్లు ఇస్తున్నారు, కొన్నిసార్లు ఇవ్వడంలేదు· మనం గత 5, 6 సంవత్సరాలుగా చూస్తున్నాం కదా·

శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి:– గతంలో అనేక బిల్స్ ఇక్కడ ప్రవేశపెట్టడం జరిగింది· ఇకముందు ఎమెండ్‌మెంట్స్ బిల్స్‌ను పెట్టేటప్పుడు అక్టు కాపీని కూడా ఇవ్వడానికి మాకు అభ్యంతరంలేదు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అభ్యంతరంకాదు, కాపీ ఇస్తే మేము ఆలోచించి మాట్లాడి సరైన నిర్ణయం తీసుకొనే అవకాశం వుంటుంది·

4·40 సా· శ్రీ కె· రోశయ్య:– నర్సిరెడ్డిగారికి కొత్తకాదు, తమకు కొత్తకాదు, సభలో ఉన్న చాలా మంది మెంబర్స్‌కు తెలిసిందే· పార్లిమెంటరీగా కరెక్టే· మెంబర్స్‌కు సహాయకారిగా వుండడం కోసం పాత క్లాజు ఏమిటి, దాన్ని ఎలా ఎమెండ్ చేస్తున్నారనేది కూడా వుంటే బాగుంటుంది· నేను మనవి చేసేది ఏమిటంటే ఇది ముఖ్యమైన బిల్లు· మార్చి 15 నాడు లీవ్ తీసుకోవడం జరిగింది· బిల్లు కాపీని సర్కులేట్ చేయడం జరిగింది· బహుశా ఈ ఐదు రోజుల్లో బిల్లు వుద్దేశాలను దృష్టిలో వుంచుకొని ఒరిజినల్ బిల్లును దగ్గర

సహకార సంఘాల (సవరణ) బిల్లు·

పెట్టుకొని ఎక్సర్సైజు చేసే వుంటారు నర్సిరెడ్డిగారు· వారు ఎక్సర్సైజు చేయకుండా వుంటారని కాని, ఒరిజినల్ బిల్లుతో కంపేర్ చేసి ఆలోచించు కోకుండా వుంటారని కాని అనుకోను· ఇప్పటికే వాయిదాపడింది· ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్ట్స్ యిందులో వున్నాయి· మంత్రిగారు చెబితే వినడం అవసరం అనుకుంటే విని పొ్రసీడ్ కావచ్చు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– గౌరవనీయులు రోశయ్యగారు ఎప్పుడో బిల్లు యిచ్చారు, ఇంటో్ల కూర్చొని ఎక్సర్సకైజు చేయవచ్చు అన్నారు· రోశయ్య గారికి మంత్రి పదవి పోయింది, హాయిగా వున్నారు· ఇంటో్ల పెట్టుకొని చూస్తున్నారు· జనం మమ్మల్ని ఇంటో్ల కూర్చోనివ్వరు, నిలబడ నివ్వరు· టైము లేదు·

శ్రీ కె· రోశయ్య:– అది వాస్తవమే· నేను ఖాళీగా వుండి విశ్రాంతి తీసుకుంటున్న మాట నిజమే· నర్సిరెడ్డిగారికి జీవితంలో శ్రమపడే అవసరం రాలేదు· భవిష్యత్తులో రాదు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– ఆ కోరిక కూడా నాకు లేదు· ఆ శ్రమ పడాలని లేదు· అది వారికే వుండనీయండి· మేము కోరేది అదే·

శ్రీ యం· ఓంకార్:– గౌరవసభ్యులు నర్సిరెడ్డిగారు అడిగినట్లు కంపేరిటివ్ స్టేట్మెంట్ మాకు కావాలి· ఒరిజినల్గా వున్న సెక్షన్స్ ఏమిటి, ఎమెండ్మెంట్స్ ఏమి చేయబోతున్నారు, ఎమెండ్మెంట్ చేసిన తరువాత ఎట్లా వుంటుంది అనేది మూడు భాగాలుగా విభజించి యివ్వవలసి వుంటుంది· కానీ అప్పుడప్పుడు ఏమి జరుగుతుందంటే, అలా యివ్వకపోయినా త్వరగా ముగించాలనే వుద్దేశంతో సంసార పక్షంగా సర్దుకుపోవడం జరిగింది· ఇప్పటికే 5 గంటలు కావస్తోంది· ఈ ఒక్కసారి గట్టి వార్నింగ్ యిచ్చి, వచ్చేసారి ఆ విధంగా కంపేరిటివ్ స్టేట్మెంట్ యిచ్చే విధంగా ఆజ్ఞాపించి తరువాత కొనసాగించండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అల్రైట్·

శ్రీ సి· నర్సిరెడ్డి:– నాకు జ్ఞాపకం వున్నంతవరకు శ్రీ రామచంద్రా రెడ్డిగారు చైర్లో వున్నప్పుడు రూలింగ్ యిచ్చారు· మరలా రూలింగ్ యిస్తే నాకు అభ్యంతరం లేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గవర్నమెంట్‌కు ఛైర్ నుండి సూచన ఏమంటే కంపేరిటివ్ స్టేట్‌మెంట్ వుండాలి· లేకపోతే ఎమెండ్‌మెంట్స్ అవగాహన చేసుకోవడం కష్టం అవుతుంది·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– అధ్యక్షా, బిల్లు వుద్దేశాలు తమకు తెలియంది కాదు· దేశ జనాభాలో 50 శాతం మహిళలు వున్నప్పటికీ కోఆపరేటివ్ సెక్టర్ విషయానికి వచ్చేవరకు కోఆపరేటివ్ సొసైటీస్ ఎలక్షన్స్ విషయంలో కానివ్వండి, ఇతర విషయాలలో కానివ్వండి ఎక్కడా 5 శాతం కూడా స్త్రీలకు ప్రాధాన్యత దొరకకుండా పోతున్నందున, మా ప్రభుత్వానికి ప్రతి చోటా 30 శాతం స్త్రీలకు స్థానం కల్పించాలనే వుద్దేశం వుంది కాబట్టి, ఇక్కడ ఆ రకంగా ఎలెక్టు కాలేకపోతున్నందున రిజిస్ట్రార్ పిలిచి యిద్దరు స్త్రీలను నామినేట్ చేయడానికి అవకాశం యివ్వాలనేది వుద్దేశం· స్త్రీలను అన్ని రంగాలలో ముందుకు తీసుకువచ్చి తమ సాధక బాధకాలను వారు వ్యక్తపరచడానికి అవకాశం వుండే విధంగా యిద్దరు స్త్రీలను నామినేట్ చేయడానికి అవకాశం కల్పిస్తున్నాము సెక్షన్ 31 ద్వారా· యిప్పటివరకు ఎం·ఎల్·ఏ·లు కానివ్వండి, ఎం·పి·లు కానివ్వండి, లేదా మునిసిపల్ ఛైర్మన్ కానివ్వండి, నాన్ అఫీషియల్స్ ఎన్నిసార్లయినా ఎలెక్టు కావడానికి అవకాశం కల్పిస్తున్నాము· ప్రజాస్వామ్యంలో కోఆపరేటివ్ రంగం కూడా ఒక ముఖ్య అంగం· అటువంటి చోట బాగా పని చేసే నాన్ అఫీషియల్స్‌కు అవకాశం కల్పించాలి· రెండుసార్ల కంటే ఎక్కువసార్లు పోటీచేయకూడదు అనే నిబంధన సరిఅయినది కాదు· వారికి కూడా అవకాశం యివ్వాలీ అనే వుద్దేశంతో, రెండు సార్లకంటే ఎక్కువసార్లు పోటీ చేయడానికి సెక్షన్ 21 (సి) ద్వారా అవకాశం యిస్తున్నాము· ఈ బిల్లు మీకు తెలియంది కాదు· జిల్లా పరిషత్ ఛైర్మన్, ఎం·ఎల్·ఏ·లు, ఎం·పి·లు, కార్పొరేషన్ ఛైర్మన్, మునిసిపల్ ఛైర్మన్, వీరంతా కూడా వివిధ రంగాల్లో వున్న కార్పొరేషన్లకు ఛైర్మన్ అవుతున్నారు· కానీ ప్రజలతో నిత్య సంబంధం కలిగినటువంటి కోఆపరేటివ్ సెక్టర్‌లో కోఆపరేటివ్ సొసైటీస్‌కు, కోఆపరేటివ్ బ్యాంక్స్‌కు, వీటన్నింటికీ ఎలక్షన్లకు అవకాశం లేదని చెప్పడం న్యాయం కాదు· ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడానికి ప్రతి దానిలో అవకాశం యివ్వాలనే వుద్దేశంతో, యిది తీసుకురావడం జరిగింది అని తమ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ బిల్లు మీద డిస్కషన్ యినిషియేట్ చేయండి·

శ్రీ యన్· యతిరాజారావు:– అధ్యక్షా, ఈ బిల్లును ప్రవేశపెట్టక ముందు ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును తీసుకువచ్చింది· మార్చి 4వ తేదీ నాడు ఈ యొక్క ఆర్డినెన్సును తీసుకురావడం జరిగింది· అప్పటికి మార్చి 11 లేదా మార్చి 13వ తేదీ నాటికి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతాయని, మార్చి 31 లోపల మొత్తం మీద ఓట్ ఆన్ ఎకౌంట్ సమావేశం జరుగుతుందని అనుకున్నాము· ఏమీ కొంపలు ముంచిగిపోతున్నాయని ఈ ఆర్డినెన్సు తీసుకువచ్చారు? ఆర్డినెన్సు తీసుకురావలసినంత అవసరం ఏమి వచ్చింది? యుద్ధం జరుగుతోందా లేక ఎమర్జన్సీ వచ్చిపడిందా? ఏమి మునిగిపోయింది? మీరు సుప్రీం కోర్టులో ఏమి చెప్పారు? ఏప్రిల్ 30వ తేదీలోగా ఎన్నికలను జరిపిస్తామని చెప్పారు· మొదట డిసెంబర్ 30 లోపల అని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ తరువాత ఏప్రిల్ 30 నాటికి జరిపిస్తామని అన్నారు· కానీ యింతవరకు ఎన్నికలు జరపడానికి చర్యలు తీసుకోలేదు· ఎలక్షన్స్ జరపడానికి 45 రోజుల ముందే నోటిఫికేషన్ రావాలి· ఇంత వరకు నోటిఫికేషన్ యివ్వలేదు· చేస్తాము, చూస్తాము అంటూ మీరు సుప్రీం కోర్టును సంతృప్తిపరచడానికి, చెప్పి వుండవచ్చు· ఇంతవరకు అటువంటి ఆలోచన కాని, నోటిఫికేషన్ వేయడం కాని, ప్రకటన చేయడం కాని ఈరోజు వరకు చేయలేదని మీతో సవినయంగా మనవి చేస్తున్నాను· అంతే కాకుండా ఈ బిల్లు చూస్తేపూర్తిగా మెయిన్ యాక్టు ఏదయితే వుందో, నాలుగు పేజెస్ వున్నప్పటికీ యాక్టు యొక్క వుద్దేశాన్ని లోగడ తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో రోజుల పరిశ్రమ తరువాత సింగిల్ విండో సిస్టం తయారు చేయబడి, యాక్టు చేయబడిన దాన్ని నీరు కార్చే ప్రయత్నం చేయబడింది· ఈ విషయం సభాముఖంగా చెబుతున్నాను· ఈనాడు డ్నెరెక్టు ఎలక్షన్ను తీసివేసి యిండ్నెరెక్టు ఎలక్షన్స్ పెట్టారు· భారత దేశానికి సుస్థిర ప్రభుత్వాన్ని యిస్తామన్న మీకు డ్నెరెక్టు ఎన్నికలు జరపడానికి భయమా? డ్నెరెక్టు ఎలక్షన్స్ పెట్టడంలో యిబ్బంది ఏమిటి? ఈ ఎలక్షన్స్ కొరకు, గ్రామాల్లో ఈనాడు సభ్యులను ఎత్తుకు వెళ్లి ఎక్కడో పెట్టి, యిబ్బంది పెడుతున్న ఈ సందర్భంలో, ముందుగా ప్రెసిడెంట్ ఎలక్షన్స్, ఆ తరువాత డ్నెరెక్టర్ల ఎలక్షన్స్ కావాలి· ప్రతీసారీ డ్నెరెక్టర్లను భయపెట్టినట్లు డ్నెరెక్టర్స్ దారిలో ప్రెసిడెంట్ వుండకూడదని, ఎంతో ఆలోచన చేసి ఆ విధంగా పెట్టడం జరిగింది· ఇన్డ్నెరెక్టు ఎలక్షన్స్ అని అప్పుడు అనలేదు· పంచాయతీరాజ్ యాక్టుకు కూడా ఎమెండ్మెంట్ జరిగింది· అఖిలపక్షాలతో సమావేశం చేసినప్పుడు మీలో ధైర్యం వుంటే

డ్వెరెక్టు ఎలక్షన్స్ పెడతారా అని కాంగ్రెస్ పార్టీ వారు మమ్మల్ని అడిగారు· మా నాయకుడు శ్రీ యన్·టి· రామారావు వెంటనే అందుకు ఒప్పుకున్నారు· 10 లక్షల నుండి 20 లక్షల వరకు ఓటర్లు వుండే జిల్లా పరిషత్తులకు డ్వెరెక్టు ఎన్నికలు జరిపించారు· ఈనాడు కోఆపరేటివ్ సొసైటీస్ ఎన్నికలకు రెండు వేల నుండి మూడు వేల వరకు ఓటర్లు వుంటారు· అలాంటప్పుడు ఈ సభ్యులతో మీరు ఓటు చేయించడానికి యిబ్బంది ఎందుకు? మహిళలకు మాత్రం యిన్డ్వెరెక్టు ఎలక్షన్స్ ఎందుకు? కావాలంటే మరొక రెండు డివిజన్స్ పెట్టండి· వారికి అవకాశం యివ్వండి· బి·సి·లకు, యస్·టి·లకు, యస్·సి·లకు పెట్టిన విధంగా మీరు మహిళల విషయంలో కూడా చేయండి· మాకు అభ్యంతరం లేదు· డ్వెరెక్టు ఎలక్షన్స్ చేస్తామని, యిద్దరు మహిళలను కూడా చేరుస్తారని ఎమెండ్మెంట్ తీసుకువస్తే మాకు అభ్యంతరం లేదు· 30 శాతం, అంతకంటే ఎక్కువ శాతం మహిళలు అని పెట్టినా మాకు అభ్యంతరం లేదు· డ్వెరెక్టు ఎలక్షన్స్కు పోకుండా, యిన్డ్వెరెక్టు ఎలక్షన్స్కు పోవడంలో మీ వుద్దేశం ఏమిటి? మీకు ధైర్యం లేదనే విషయం దీని వల్ల బయటపడుతోంది· ప్రజలను ఎదుర్కోడానికి ధైర్యం లేక దొంగ చాటుగా ఈ సొసైటీలను హస్తగతం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని మనవి చేస్తున్నాను· సభ్యత్వం చేయించండి· 18 నెలలు పరిపాలించారే· సభ్యత్వం కూడా చేయించలేకపోయారా? తెలుగుదేశం ప్రభుత్వం ఒకవేళ భోగస్ మెంబర్షిప్ చేయిస్తే తీసివేసే అధికారం మీకు వుంది కదా· ఉపయోగించుకోలేరా? రెండున్నర సంవత్సరాల క్రితం భారతదేశంలో రిజర్వ్ బ్యాంకు వారు, నాబార్డ్ వారు, ఫైనాన్స్ మినిస్ట్రీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఆమోదించిన సింగిల్ విండో సిస్టాన్ని నష్టపరచడానికి, నీరు గార్చడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు· అది సరిఅయినదీ కాదు· 1989-
4·50 90 తరువాత 1990-91 ప్రభుత్వం మీ ప్రభుత్వం· మీ ప్రభుత్వంలో ఒక్క
సా· కోఆపరేటివ్ సొసైటీ ద్వారా ఒక్క లోన్ అయినా ఇచ్చారా అని మీద్వారా అడుగుతున్నాను· ఈవేళ 10 వేల రూపాయల వరకు రుణాల మాఫీ జరిగింది· కేంద్రంలో ఉన్న మీ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వమే ఇలా చేసింది కాబట్టి మేము ఇవ్వడానికి వీలులేదని మీరు కుంటిసాకులు ఏమైనా చెప్పవచ్చు· మీకు నేను ఫిగర్స్ ఇస్తాను· 1989-90 వరకు మా ప్రభుత్వం ఉన్న కాలంలో ఒక్కొక్క సంవత్సరం ఎంతెంత మేరకు లోన్స్ ఇచ్చామో చెపుతాను· ఆ సమయంలో సింగిల్విండో పటిష్టవంతంగా పనిచేసిందని మనవిచేస్తున్నాను·

చట్టబద్ధ తీర్మానములు: 1991, అం·ప్ర· 21 మార్చి, 1991· 121 సహకార సంఘాల (సవరణ) బిల్లు·

1986-87లో 158 కోట్లు, 1987-88లో 286 కోట్లు, 1988-89లో 333 కోట్లు, 1989-90లో 359 కోట్లు ఇచ్చాం· 1990-91లో మీరు ఎంత ఇచ్చారని అడుగుతున్నాను· ఒక్క రైతుకు మీరు ఖరీఫ్‌లో ఇవ్వ లేదు· నేషనల్ ఫ్రంట్ వచ్చేసరికి ఖరీఫ్ సీజన్ వచ్చింది· కనీసం రబీలోనైనా ఈ పథకాలు అమలుచేసి ఎవరికైనా దమ్మిడీ లోన్ ఇచ్చారా? మీ ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాల గురించి మరచిపోయారు, అదేవిధంగా రైతులను కూడా మరచిపోయారు· దమ్మిడీ లోన్ ఇవ్వలేదు· ఎంతసేపూ ఈ కమిటీ ఏర్పాటుచేద్దాం, మండలాలను రద్దు చేద్దాం, విలేజ్ ఆఫీసర్స్‌ను పెడదాం అని ఏవో చెప్పడం తప్ప చేయవలసిన కార్యక్రమాలేమిటో ఆలోచించారా? దాని పర్యవసానమే ఈ దివాలాకోరు బిల్లు ప్రవేశపెట్టారని మీద్వారా మనవి చేస్తున్నాను· మీకు ధైర్యం వుంటే ఎన్నికలు పెట్టండి, సుప్రీం కోర్టుకు పంపించండి, మెంబర్స్‌ను చేర్పించండి· మీకు చేతకాక ఈనాడు గ్రామాలలో కక్షలు పెంచే విధంగా చేస్తున్నారు, వీళ్ళెతే సభ్యులను ఎత్తుకుపోయి దాచి పెట్టే పద్ధతిని తిరిగి ప్రవేశపెడుతున్నారు· ఆనాడు మీరు ప్రతిదానికి డైరెక్ట్ ఎలక్షన్స్ అన్నారు, డ్యూయల్ మెంబర్‌షిప్ అన్నారు· ఇప్పటి పరిశ్రమల శాఖామాత్యులు రామచంద్రారెడ్డిగారు కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌లో బాగా అనుభవం ఉన్నవారు· నేను ఒక్కటే మనవి చేస్తున్నాను· ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎస్·కె·డి·గారు కోఆపరేషన్ అండ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ మినిస్టర్‌గా వుండగా ఆనాటి రాష్ట్ర ముఖ్య మంత్రిగారికి డ్యూయల్ మెంబర్‌షిప్ అవసరంలేదని ఒక లేఖ వ్రాయడం జరిగింది· ముఖ్యమంత్రిగా సంజీవరెడ్డిగారు, ప్లానింగ్ మినిస్టర్‌గా బ్రహ్మానందరెడ్డిగారు ఉన్నప్పుడు, ఈ ఆక్టు తయారు చేసినప్పుడు స్థానిక సంస్థలలో డ్యూయల్ మెంబర్‌షిప్ ఉండకూడదని కేంద్రం చెప్పడం జరిగింది· మీ నాయకుడు చెప్పినదానినే, ఏ ప్రధానమంత్రిని మీరు పూజిస్తారో, ఆ ప్రధానమంత్రి చెప్పినదానినే మీరు కాదంటున్నారు· ఈరోజు శాసనసభ్యులకు అదనపు పని కల్పిస్తున్నారు· మాకు ఇప్పుడు ఉన్న పని సరిపోదా? మిగతా రోజులలో మా నియోజకవర్గాలలో, 90 రోజులలో, 100 రోజులలో ఇక్కడ శాసనసభలో మేము పనిచేయవలసివుంటే మేము ఎక్కడో కోఆపరేటివ్ సొసైటీలలో పెత్తనం చేయడం ఏమిటి? గ్రామాలలో అక్కడివారినే పనిచేయడానికి అవకాశం కల్పించండి అని మనవిచేస్తున్నాను· అందులో మహిళలను నామినేట్ చేయడం ఎందుకు? ఎన్నికలు పెట్టండి· డైరెక్ట్ ఎలక్షన్స్ ద్వారా మహిళలకు అవకాశం ఇవ్వడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని

మరొకసారి మనవిచేస్తున్నాను· ఇక సింగిల్ విండో విధానం బాగాలేదు, సింగిల్ విండో విధానం నష్టపరచింది, ఇండస్ట్రీలో సింగిల్ విండో విధానం కావాలని ఇంతకు ముందు వున్న ముఖ్యమంత్రిగారు చెప్పారు· ఈ ముఖ్య మంత్రిగారు కూడా చెప్పారు· ఈ వేళ సింగిల్ విండో విధానం బాగాలేదని, సి·ఎస్· శాస్త్రిగారి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు, అది ఉందో లేదో మాకు తెలియదు· కాని ఈనాడు మీరు బిల్లు యొక్క స్వరూపాన్నే మార్చివేస్తున్నారు· సి·ఎస్· శాస్త్రిగారు ఆనాడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ఎగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో సెక్రెటరీగా ఉండి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ ఎన్·టి· రామారావుగారి అధ్వర్యంలో సింగిల్ విండో విధానాన్ని అమలు పరచకూడదని అడ్డుకాలువేశారు· ఈరోజు ఆయనను తీసుకువచ్చి ఈ విధానం బాగా ఉందా అంటే ఆయన బాగాలేదని వ్రాస్తారా? బాగుందనే వ్రాస్తారు, బహుషా అలా వ్రాసివుండవచ్చు కూడా అని అనుకొంటున్నాను· వ్రాయించండి, మాకేమీ అభ్యంతరంలేదు· ఇదీ పరిస్థితి· మీకు మెజారిటీ లేకపోతే ఇద్దరిని నామినేషన్ ద్వారా నియమించి మైనారిటీని మెజారిటీగా మార్చుకొనేందుకు ప్రయత్నం చేస్తారా? ఇదేనా పద్ధతి? ఆనాడు మేము నామినేట్ చేస్తామంటే ఎగ్జిక్యూటివ్ కమిటీలకు నామినేట్ చేశామని మమ్మల్ను విమర్శించారు, ఎన్నికలలో నిలబడతారా అని మమ్మల్ని సవాలు చేశారు· ఈనాడు మేముకూడా సవాలు చేస్తున్నాం, ఎన్నికలకు మీరు ఎందుకు నిలబడడంలేదు· ఈనాడు మీరు ప్రజలకు సుస్థిర ప్రభుత్వాన్ని ఇస్తామంటున్నారు, అలాంటప్పుడు మీరు డైరెక్ట్ ఎలక్షన్స్ పెట్టండి, డైరెక్ట్ ఎలక్షన్స్ పెట్టి కావాలంటే ఇద్దరినే కాదు, మూడువంతులు మహిళలను తీసుకోండి· ఈవేళ నేషనల్ ఫ్రంట్ పాలసీ ప్రకారం 60 పర్సంట్ ఎస్·సి·, ఎస్·టి·లను తీసుకోండి, మాకు అభ్యంతరం లేదు, కాని ఇన్ డైరెక్ట్‌గా తీసుకొనే పద్ధతి సర్మెంది కాదని మనవి చేస్తున్నాను· ఈవిధంగా చేసి సింగిల్ విండో విధానాన్ని నీరు కార్చవద్దు· మనం లెజిస్లేషన్ చేసే వాళ్లం, ఈ ఆగస్ట్ హౌస్‌లో ఉండి రాష్ట్రానికి మార్గదర్శకులుగా వుండ వలసిన మనం ఒక సొసైటీ అధ్యక్షులుగా వుండడమంటే మన గౌరవానికి తగింది కాదని మనవిచేస్తున్నాను· అందులో ఈనాడు జిల్లా పరిషత్ ఛైర్మన్లకు, మండలాధ్యక్షులకుగాని, మరెవరికో అవకాశం ఇచ్చారు· ఇది సరికాదు· మీరు మీ నాయకుడు చెప్పినదానినే మర్చిపోతున్నారు, తిరిగి నేను జ్ఞాపకం చేస్తున్నాను, ఇప్పటికైనా ఈ పద్ధతిని మార్చుకోండి, ఉన్న బిల్లును అట్లాగే ఉంచండి· మహిళలకు అవకాశం ఇచ్చేందుకు మాకు

అభ్యంతరంలేదని మా పార్టీ తరఫున చెపుతున్నాను· ఎన్నికలు పెట్టి మహిళలను ఎన్నికలలో నిలబెట్టండి, వారికి కొన్ని డివిజన్స్ క్రియేట్ చేయండి, వారికి కూడా ఎలక్టోరల్ కాలేజీని నిర్ణయించండి, కాని ఈ పద్ధతి మాత్రం మంచిది కాదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ బిల్లు ఏ ఉద్దేశంతో తెచ్చారో ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోంది· ఈ ఆర్డినెన్స్‌ను ఎందుకు తెచ్చారంటే అసెంబ్లీ సమావేశం ప్రారంభం కాకముందే సుప్రీం కోర్టులో తీర్పు వచ్చింది కాబట్టి అసెంబ్లీలో పెట్టకుండానే ఆర్డినెన్స్‌ద్వారా ఎన్నికలు నిర్వహించాలనే దురుద్దేశంతో ఆర్డినెన్స్‌ను తెచ్చారు· అది ప్రధానమైన 5·00 ఉద్దేశము కానీ చివరకు అసెంబ్లీకి రావలసి వచ్చింది· కానీ ఇందులో సొ· పొందుపరచిన విషయం సంపూర్ణంగా ప్రజాస్వామ్య విరుద్ధమైన విషయం· తరువాత ఏ మందలో ఈనినా నా మందలో కడితే సరిపోతుందనే ఉద్దేశంతో- ఈ బిల్లు తెచ్చారు· ఎం·ఎల్·ఏ·లకు, ఎం·పి·లకు, రాజ్యసభ్యులకు ఎం·పి·పి· ప్రెసిడెంట్స్‌కీ, జిల్లాపరిషత్ ఛైర్మన్‌లకు, మునిసిపాలిటీ ఛైర్మన్లకు, సభ్యులకు కూడా కోఆపరేటివ్ సొసైటీలలో ప్రాతినిధ్యత ఉండేట్లు తీసుకురావడం జరిగింది· ఎం·ఎల్·ఏ·లకు ఎన్ని పనులు ఉన్నాయి? ఎం·పి·లకు ఎంత కార్యక్రమం ఉంది? ఇతర సభ్యులకు ఎంత కార్యక్రమం ఉంది? అవన్నీ విడిచి పెట్టి కోఆపరేటివ్ సొసైటీలలో సభ్యులుగా, అధ్యక్షులుగా ఉండవచ్చు· పర్సనల్ ఇన్‌ఛార్జిగా ఉండవచ్చు, పని చేయవచ్చు అని ఈ బిల్లు తెచ్చారు· ఇంత పెద్ద భారం ఎం·ఎల్·ఏ·ల మీద, ఎం·పి·ల మీద, రాజ్యసభ సబ్యుల మీద ఎందుకు వేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు· వారు నిర్వహించవలసిన బాధ్యతలు చాలా ఉన్నాయి· బృహత్తరమైన బాధ్యతలు వారికి ఉన్నాయి· దేశ పరిస్థితులుల మారాలి· రాష్ట్ర పరిస్థితులు ఆలోచించాలి· ప్రజలలో ఈ విషయాలలో చైతన్యం తీసుకురావలసిన బాధ్యత ఎం·ఎల్·ఏ·లు, ఎం·పి·ల మీద ఉంది· అవి వదిలేసి కోఆపరేటివ్ సొసైటీలలో ఒక సభ్యుడిగానో, అధ్యక్షుడిగానో ఉండి, ఈ కార్యక్రమాలు నిర్వహించే విధంగా పెట్టారు· ఇది ప్రక్కదారి పద్ధతి· ఇది పోవాలి· ఇది ప్రజాస్వామ్యానికి సంపూర్ణంగా విరుద్ధము· వెంటనే దీనిని విరమించుకోవాలి· ఇక స్త్రీలకు ప్రాతినిధ్యం ఇచ్చే విషయం చాలా విచిత్రంగా ఉంది· వీరిని రిజిస్ట్రార్ నామినేట్ చేయాలి· దీనిపై ముఖ్యమంత్రిగారు చెప్పారు· ప్రభుత్వ దోక్యం ఉండదని అన్నారు· రిజిస్ట్రార్

వారి ఆదేశాలకు విరుద్ధంగా పోతారా? గవర్నమెంటుకు ఇష్టం వచ్చిన వారినే వారు నామినేట్ చేస్తారు· ఇది సమంజసంగా లేదు· పరిపాలనలో ఉన్న పార్టీ కనుక, వీరు ఇచ్చిన పేరే రిజిస్ట్రార్ నామినేట్ చేస్తారు· మిగతా వారిని నామినేట్ చెయ్యరు· అందరికీ తెలిసిన విషయమే· ఎంత కాదని చెప్పినా, పరిపాలనలో వారు ఉన్నారు కనుక వారు చెప్పిన వారినే నామినేట్ చేయాలి· మంత్రిగారు ఒక మాట చెప్పారు· జన సంఖ్యలో స్త్రీల సంఖ్య సగానికంటే ఎక్కువ ఉంది అసలు స్త్రీలకు ప్రాతినిధ్యం లేదని అంటున్నారు· వారికి ధైర్యం ఉంటే అధ్యక్ష పదవికి కొందరి స్త్రీలను రిజర్వ్ చేయండి· అధ్యక్ష స్థానాలను రిజర్వ్ చేయండి· మేము బలపరుస్తాము· ఎన్నికలలో కూడా ప్రతి కోఆపరేటివ్ సొసైటీలో సగం మంది స్త్రీలను రిజర్వ్ చేయండి· స్త్రీల పట్ల అంత ప్రేమ, దయ చూపిస్తున్నారే? నిజానికి స్త్రీల పట్ల ప్రేమ కాదు· చెప్పేది వేరు· చేసేది వేరు· ఇది పద్ధతి కాదు· స్త్రీలకు అవకాశం ఇవ్వాలి అంటే 'రండి' సగం కంటే ఎక్కువగా స్త్రీలు రాష్ట్రంలో ఉన్నారు· సొసైటీలను సగం వారికి రిజర్వ్ చెయ్యండి· ఎన్నికలు పెట్టండి· అప్పుడు స్త్రీలు బ్రహ్మాండంగా ముందుకు వచ్చి, కార్యక్రమాలను నిర్వహిస్తారు· ఉదాహరణకు మండలాలలో కూడా స్త్రీలకు రిజర్వేషన్ పెట్టారు· స్త్రీలు పోటీ పడి ఎన్నికలలో గెలిచి, ఎంతో మంది ఎం·పీ·పీ· ప్రెసిడెంట్స్, జిల్లా పరిషత్ ప్రెసిడెంట్స్ అయినారు· ధైర్యం ఉంటే రిజర్వేషన్ పెట్టండి· ఎన్నికలు పెట్టండి· అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నాము·

సహకార సంఘాల అధ్యక్ష పదవికి పరోక్ష ఎన్నికలట· దీని వల్ల 'ఏ మందలో ఈనినా, నా మందలో కట్టేయాలి' అన్నట్లుగా ఉంది· గౌరవ ముఖ్యమంత్రిగా అంజయ్యగారు ఉండేటప్పుడు అనేవారు· కాంగ్రెస్ పేరుతో ఉంటే చాలు· ఏ మందలో గెలిచినా సరే నా మందలో కలపండి అనే పద్ధతిలో ఉండేవారు· ఇది దానికి దారి తీస్తుంది· పరోక్ష ఎన్నికల ద్వారా ఇదివరలో సమితులుండేవి· ఎంత అవినీతి పద్ధతి ఉండేది? కోఆపరేటివ్ సొసైటీలు అట్లాగే ఉండేవి· ఎంత అవినీతి ఉండేది? ఎంత మంది సభ్యులను తీసుకు పోయి నాగార్జునసాగర్, శ్రీశైలంలో దాచిపెట్టి జరిపారు? ఇది పద్ధతి కాదు· పరోక్ష ఎన్నికల పద్ధతి పోవాలి·

అంకిత భావం గల వ్యక్తుల సేవలను కోల్పోవలసి వస్తున్నందున రెండు పదవీ కాలాలకు మించి పదవిలో ఉండరాదనే నిబంధన తొలగిస్తున్నారు· అంకితభావం గల వ్యక్తులే అధ్యక్ష పదవికి కంటెస్ట్ చేయాలి మన

రాష్ట్రంలో 10, 12 సొసైటీలలో అంకిత భావానికి, నిజాయితీకి కట్టుబడి ఉన్నవారు ఉండవచ్చు· ఈనాడు కోఆపరేటివ్ సొసైటీలలో ఏ సొసైటీని చూసినా అవినీతి జరగదు అనే మాట లేదు· జరగకుండా ఉండదు· ఇది అందరికీ స్పష్టంగా తెలుసు· నేను చెబుతున్నాను· నా ప్రాంతంలో ఎక్కడ చూసినా ఇదే జరుగుతోంది· అంతేకాదు· రాష్ట్రంలో ఎక్కడ చూసినా డబ్బు దుర్వినియోగం జరుగుతోంది· అన్యాక్రాంతం అవుతోంది· రైతుకు తెలియ కుండా కాజేస్తున్నారు· కోర్టులలో ఎన్ని కేసులు ఉన్నాయి? ఆడిట్ ఆక్షేపణలు ఎన్ని వచ్చాయి? అంకితభావం అనే పేరుతో అవినీతి పరులకు, కాజేసేవారికీ, అన్యాక్రాంతం చేసేవారికి అయుధం ఇస్తున్నారు· కాంగ్రెస్ హయాంలో ఉన్న ఈ పరోక్ష ఎన్నికల చట్టం వల్ల, ఈనాడు కోఆపరేటివ్ సొసైటీలలో గల అధ్యక్షులెంతోమంది ప్రాసిక్యూట్ చేయబడ్డారు· వేల, లక్షల· రూపాయలలో డబ్బు తిన్నారు· కోర్టులో కేసులున్నాయి· అంకిత భావం పేరుతో ఆ రకమైన వారందరికీ అవకాశం కలుగచేయడం సరి కాదు·

ఆ దృష్టితో మేము అన్నీ ఆలోచించి తెలుగు దేశం ప్రభుత్వం 5·10
ఉన్నప్పుడు మా సూచనలు చేసాము· మో సూచనలను ఆ ప్రభుత్వం అంగీక సా·
రించింది· మేము ప్రతిపక్షం అయినప్పటికీ మేము ఇచ్చిన సూచనలు అన్నీ అంగీకరించి వెంటనే ఈ కార్యక్రమం చేసారు· ఇప్పుడు మీరు దానిని తీసి వేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? అదే విధంగా ఇంటరెస్ట్ గురించి తెలుగుదేశం పార్టీవారు సకాలంలో అసలు కట్టిన వారికి వడ్డీ మాఫీ చేసారు· కోఆపరేటివ్ సొసైటీ సభ్యుల మీద, లోన్స్ తీసుకున్న వాళ్లకు ఎంతో అపరాధ మిత్తీ పడుతున్నది· కాబట్టి ఇవన్నీ మౌలికమయిన మార్పులు తీసుకురావాలి· ఈ మౌలికమయిన మార్పులు తీసుకు రాకుంటే అప్రజాస్వామిక పద్ధతిలో ఇదే విధంగా కొనసాగితే, వేరే మందలో కలిసినా నా మందలోనే ఈనాలనే పద్ధతి ఉంటే మన రాష్ట్రంలో కోఆపరేటివ్ సొసైటీలు బాగుపడవు· ఇప్పటికీ వారు విరమించుకోలేదు· రూ· 10 వేల లోను వ్యవసాయ కార్మికులకూ, చేతి వృత్తుల వారికీ, వృత్తిపరమయిన పనులు చేసుకునే వారికి మాఫీ ఇస్తామని అన్నారు, ఎన్నో పోరాటాల వల్ల, మా యొక్క ప్రతిపక్షం పోరాటం చేసిన పర్యవసానానికి మీరు ఒప్పుకున్నారు· కానీ అది కూడా ఈనాడు గ్రామాలలో అమలు జరగడం లేదు· సక్రమంగా లెక్కలు వేయడం లేదు· ఈ బాధ్యతలన్నీ విడిచిపెట్టి ఆర్డినెన్సు తీసుకువచ్చి, దొంగ బిల్లును తెచ్చి అసెంబ్లీలో పెట్టి మాకు మెజారిటీ ఉంది కనుక పాస్ చేసుకుంటామంటారు· కానీ దీని పర్యవసానం బాగుండదు· ఫలితాలు బాగోవు·

ప్రజలు సంపూర్ణంగా గుణపాఠం చెబుతారు· ఇప్పటికయినా గ్రహించి సృజనాత్మక దృష్టితో చూచి, చిత్తశుద్ధి ఉన్నట్లయితే, ప్రజలపైన పూర్తి విశ్వాసం ఉన్నట్లయితే మీరు ఈ యొక్క బిల్లును ఉపసంహరించుకోవాలని మరొకసారి మీ ద్వారా మనవి ముఖ్యమంత్రిగారికి చేస్తూ, కోఆపరేటివ్ మినిస్టరీ మంత్రిగారికి కూడా మనవి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నా కంటే ముందు మాట్లాడిన ఇద్దరు సభ్యులూ చాలా వివరాలు చెప్పారు· ప్రజాస్వామ్యం పట్ల అచంచల మయిన విశ్వాసం మాకే ఉందని, ప్రజాస్వామిక వ్యవస్థను కాపాడేది మేమే నని, ప్రజాస్వామ్యంపట్ల మాకంటే విశ్వాసం ఉన్నవాళ్లు మరెవ్వరూ లేరనీ గొంతు చించుకున్న కాంగ్రెసు పార్టీ, ఆ పార్టీ ప్రభుత్వం ఇలాంటి దురదృష్టకరమయిన, దౌర్భాగ్యకరమయిన బిల్లును తీసుకురావడం కంటే దురదృష్టం మరొకటి లేదు· సుమతి శతకంలో ఒక పద్యం ఉంది· అధికారం అన్న రోగం ముదిరితే అతని కళ్లు కనపడవు, చెవులు వినపడవు కానీ అతనికి నీసం కరగపెట్టి పోస్తే చెవుల దిబ్బళ్లూ పోతాయి, కళ్లూ కనపడతాయి· "అధికార రోగ పీడిత, బధిరాంధకశవము మూడ పాపము సుమతీ"· (కాంగ్రెసు పార్టీ సభ్యుల నుంచీ అహా, ఓహో అన్న మాటలూ, నవ్వులూ) అందుకని సహనం ఉండాలి· మాకు బలం ఉంటీ, కావలసినంత సంఖ్యాబలం ఉందీ మేము పాస్ చేసుకుంటామూ అంటే పాస్ చేసుకోవచ్చు· విఠల్‌రెడ్డిగారు చెప్పారు· ప్రజలు గుణపాఠం చెబుతారు· పండిత జవహర్‌లాల్‌గారు అనాడు రెండు పదవులూ అంటే ఎం·ఎల్·ఏ·లూ, ఎం·పీ·లు వద్దూ అని చెప్పిన మీరే తిరిగి దొడ్డి దారిన మొనారిటీ ఉంటే మెజారిటీ చేసుకోవడానికి చేస్తున్నారు· స్త్రీలను ప్రోత్సహించడం కోసం అన్నారు· స్త్రీలను నామినేట్ చేస్తేనే ప్రోత్సాహం వస్తుంది తప్ప మరొకటి కాదూ అంటే ఇదెక్కడి న్యాయం? దొడ్డిదారిన అధికారాన్ని కైవసం చేసుకోవడానికి తీసుకువచ్చే అత్యంత దురదృష్టకరమయిన చర్య· దౌర్భాగ్యకరమయిన చర్య – దీనిని ఇంక ఏ భాషలో చెప్పాలో నాకు అర్థం కావడం లేదు· ఇంకే రకమయినా ప్రజాస్వామ్య పద్ధతులుకావు· దయచేసి మీరు ఇప్పటికయినా ఈ రకమయిన పద్ధతి పెట్టడం మంచిది కాదు· పరోక్ష పద్ధతి తీసుకు వచ్చి ఎన్నికలు పెట్టడం – తాగించి, తినిపించి పొర్లించి – అధ్యక్షా నాకు తెలుసు చాలా మంది సారా దొరకక కిరోసిన్ తాగించిన సంఘటనలున్నాయి· కిరోసిన్ తాగి చనిపోయిన వాళ్లున్నారు· ఆ చరిత్ర ఉంది· కావాలంటే ఫోటోస్టాట్ కాపీస్

మీకు పంపిస్తాను· దయచేసి గౌరవ సభ్యులందరూ అపీల్ చేస్తే ప్రభుత్వం దీనిని మానుకుంటే మంచిది· లేదూ అనుకుంటే ఇక్కడ చాలా మంది ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉన్న కాంగ్రెసు సభ్యులున్నారు· వారి అంతరాత్మ వారికి చెబుతుంది· అత్యంత దౌర్భాగ్యమని వారికి తెలుసు అయితే వారేం చేస్తారు పాపం? అయ్యా ఈ బిల్లు అన్యాయమయింది· ఈ సవరణను తీసివేయాలి· ఎందుకంటే అనాడు అప్పటి ప్రధాన మంత్రిగారే చెప్పారు· అందుకని అంతరాత్మను మేల్కొలపండి· దయచేసి అప్రజాస్వామికమైన చర్యకు పాల్పడవద్దనీ, పూనుకోవద్దనీ ఈ రెండు సవరణలనూ తీసివేయాలనీ లేకపోతే సభను తోసిపుచ్చాలనీ కోరుతున్నాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా, సహకార చట్టం యొక్క ఎమెండ్ మెంట్లు గవర్నమెంటు 6 నెలల్లో మూడు సార్లు చేయడం జరిగింది· అంటే ఎప్పుడు ఏది అవసరం అయితే అది చేసుకుంటూ పోతున్నారు అధికారాన్ని చేపట్టడానికి·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి (మడకసిర):– అవసరాన్ని బట్టి చట్టంలో మార్పులు తెచ్చుకోవడం జరుగుతుంది·

శ్రీ సి· నర్సిరెడ్డి:– సదుద్దేశ్యంతో అయితే చాలా బాగుంటుంది· వారు చెబుతున్నారు కదా, చట్టం అవసరాన్ని బట్టి మార్పు అవసరం అని· దురుద్దేశ్యంతో చట్టాన్ని మార్చుకుంటే ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదనే మాట తెలుస్తున్నది· అధ్యక్షా, గాంధీగారు ఆరోజుల్లో ఈ ప్రజాస్వామ్యాన్ని చక్కగా కాంగ్రెసు వారు కాపాడతారని వారు పొరపడ్డారు· అందుకని మహాత్మాగాంధీజీ సర్దార్ పటేల్‌ను ప్రోత్సహించి అధికారం వారికి అప్పచెప్పారు· వాళ్లు బాగానే చేసారు కానీ వారికి వారసత్వం వహిస్తున్న వాళ్లు చాలా దుర్వినియోగం చేస్తున్నారు· ఒకసారి చట్టాన్ని చేసిన తరువాత దానిని బాగా ఆలోచించి ఇది ప్రజల మేలు కోసం, ప్రజల అభివృద్ధికోసం, ప్రజల సౌకర్యం కోసం ఎంతవరకూ ఉపయోగపడుతుందీ అన్న మేరకు ఆలోచన చేసి చట్టం చేయవలసిన అవసరం ఉంది· పోయినసారి అసెంబ్లీలో 5 సంవత్సరాల కాల పరిమితి పెంచిడెంటుకు, ఛైర్మన్‌కూ ఉంటే 3 సంవత్సరాలకు దించేయాలని చట్టం తెచ్చారు· అంటే గతంలో ఉన్నవాళ్లను తొలగించే దురుద్దేశ్యం కాదా? ఇది కూడా మీ అవసరం కోసం తెచ్చిందే· అవసరం వచ్చిందీ అంటున్నారంటే ఇది అవసరమా? మీకు వ్యతిరేకంగా ఉన్న వాళ్లను అంటే

తెలుగుదేశం పార్టీవారో లేక ఇతర పార్టీల వాళ్లో ఉన్నారని తెచ్చారు· ఫర్వాలేదు దించి వేసారు· కానీ మళ్లీ రెండుసార్లు ఆర్డినెన్సు ద్వారా ఈ ఎమెండుమెంటు చేయవలసిన అవసరం ఎందుకు ఏర్పడింది· ఇప్పుడు కమిటీలు లేవు· ఎన్నికలు లేవు· సుప్రీంకోర్టు తీర్పు చెప్పినా ఫలానా తేదీలో ఎన్నికలు జరపమని అన్నా ఎన్నికలు జరపడానికి సిద్ధంగా లేరు· ఎమెండు మెంటు మాత్రం తప్పక తీసుకువస్తారు· డిసెంబరు 6వ తేదీన 1990లో ఒకసారి తెచ్చారు· రెండవది మార్చి 4వ తేదీన 1991లో తెచ్చారు· మీకు ఎంత నిలకడ ఉందో, ఆలోచన శక్తి తగ్గిపోయిందో దీనిని బట్టి అర్థం అవుతోంది· ఇంత తగ్గు స్థాయిలో ఉండేవారు అధికారంలో ఉండడం ఎంత
5·20 వరకూ న్యాయం? మరి ఇది ప్రజలు ఆలోచించక తప్పదు· ఆలోచిస్తారు
సా· కూడాను· అందుకని వారికి వుండే అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా దాన్ని సదుద్దేశ్యంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధానాన్ని అవలంబించే చట్టాలు రూపొందించాలి· అధికార దుర్వినియోగం చాలా చెడ్డది· దీనిని ప్రజలు సహించరు· దానిని గమనించాల్సిన అవసరం వున్నది· ఇప్పుడు ఈ చట్టంలో ఇద్దరు స్త్రీలను నామినేట్ చేస్తామని చెప్పారు· స్త్రీలకు ఈ సొసైటీలలో ప్రాతినిధ్యం కల్పించాలని వారు అంటున్నారు· స్త్రీలకు తప్ప కుండా రెండు సీట్లు కేటాయించి స్త్రీలే ఎన్నుకోబడాలంటే అది ప్రాతినిధ్యం కాదా? వారికి కావలసిన స్త్రీలనే ఆ కమిటీలలో వుంచాలని, ఆ ఎన్నికల్లో పాల్గొనేప్పుడు వారికి కావలసిన మనిషి ఛైర్మన్ కావాలనే దురుద్దేశ్యం వారికి లేదా అని నేను సూటిగా వారిని ప్రశ్నిస్తున్నాను· దీనికి జవాబు వుంటే చెప్పమనండి· వారు ఏంతసేపు అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి ఎన్ని తప్పులయినా చేయడానికి సిద్ధంగా వున్నారు· అది వారికి అలవాటు క్రిందకు మారినట్లు కనపడుతున్నది· ఇప్పటికయినా కానీ కనీసం మేము ఎంతో తెలివిమాట చెబుతున్నాం గదా· బుద్ధి మాట చెబుతున్నాం గదా, వింటే ప్రజలు మెచ్చుకుంటారు గదా· వారికి తెలియదా ఈ చిన్నపాటి న్యాయం· ఇప్పు డయినా గమనించి పిత్తిడ్రా చేసుకుంటే ప్రజల మన్ననలు పొందుతారు· అలా లేదు మా మొండి వెఱ్ఱి అలాగే వుంటుంది, మేము తప్పులు చేస్తూ వుంటాము, ఇది మా అలవాటు, ఇదీ మా పని: మా మెజారిటీని తప్పుడు దారి పట్టిస్తాము, ఉపయోగించుకొంటామని అనుకుంటే ఆ పాపం వారికే కాదు, ఆ పక్షంలో కూర్చున్న అందరి సభ్యులకు వుంటుంది· అది మోయకుండా వుండాలని వారితో కోరుకుంటున్నాను· ఒక మంచి పని చేయాలి· మనం ప్రజలచే ఎన్నుకోబడిన వాళ్లము· న్యాయం చేయమని

ప్రజలు మనలను ఇక్కడకు పంపించారు న్యాయం చేయాలన్న తలంపుతో వారు సక్రమమైన మార్గంలో నడచుకొన్నప్పుడే ప్రజల మన్ననలు పొంద గలుగుతారు· ప్రజలు మనలను ఇక్కడకు పంపించారు కాబట్టి దానిని వమ్ము చేయవద్దని, – అది శకుని సలహానో, ఏ సలహానో నాకు తెలియదు కానీ మళ్లీ ఒకసారి వారికి-సలహా చెబుతున్నాను· మంచి పని చేస్తే మన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించిన వాళ్లం అవుతాము· అది గమనించి ఈ బిల్లు సక్రమమైనది కాదు కాబట్టి వెంటనే పిత్డా చేసుకొని పాత యాక్ట ప్రకారంగానే ఎన్నికలు జరపుకొని ప్రజలకు న్యాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, స్టాట్యుటరీ రెజల్యూషన్ మీద నేను రెండు విషయాలను చెప్పదలచుకున్నాను· ఆర్డినెన్స్ నం· 10 ఆఫ్ 1990, ఆర్డినెన్స్ 5 ఆఫ్ 1991 ఈ రెండు ఆర్డినెన్స్‌లలో వున్న విషయాలు ఈ బిల్లులో పొందుపరిచారు· అయితే ఈ రెండు ఆర్డినెన్స్‌లు తేవలసిన అవ సరం ఏమి వచ్చింది? శాసనసభ వుంటే రెగ్యులర్ బిల్లులో పెట్టి ఇందులో ఆమోదింపచేయవచ్చు· కానీ ఆర్డినెన్స్ తీసుకువచ్చి వీటిని అమలు జరప వలసిన అవసరం ఏమి అంతగా కనబడడం లేదు· కానీ అగుపడుతున్నది ఒక్కటే శాసనసభ అంటే లెక్కలేని అవగాహన, శాసనసభను కించపరిచే ధోరణి, కేవలం నియంతృత్వ పద్ధతిలో పోవాలనే ఆలోచన, శాసనసభను ఒక రకంగా నిర్లక్ష్యం చేసి, ప్రక్కకు పెట్టి ఎగ్జిక్యూటివ్ తన ఆధిపత్యాన్ని చెలాయించడం కోసం కాన్‌స్టిట్యూషన్‌లో అతి అరుదైన సందర్భాలలో మాత్రం ఉపయోగించవలసిన ఆర్డినెన్స్ పవర్స్‌ను వారు ఈ రకంగా దుర్వినియోగం చేస్తున్నారు· అందువల్లనే ఈ ఆర్డినెన్స్‌ను జారీ చేసిన సమయం, సందర్భం రెండూ కూడా అప్రజాస్వామికం· కేవలం నియంతృత్వం మాత్రమే· ఎగ్జిక్యూటివ్ ఆధిపత్యం మాత్రమే లెజిస్లేచర్‌ను కించపరిచె తప్పుడు ధోరణిని తెలియపరుస్తున్నది కాబట్టి ఈ సభ వాటిని నిరాకరించాలని మేము స్టాట్యుటరీ రిజల్యూషన్‌ను మూవ్ చేయడం జరిగింది· భవిష్యత్తులో ఇది వరకు అన్ని ప్రభుత్వాలు కూడా అనేకసార్లు వాగ్దానం చేశాయి· ఏదో అసాధారణ పరిస్థితులలో మాత్రం ఆర్డినెన్స్ పవర్‌ను ఉపయోగిస్తాము· మాటి మాటికి ఈ రకంగా ఉపయోగించమని అన్నారు ఆ మాటను ఈ ప్రభుత్వం అయినా నిలబెట్టుకుంటుందా? లేదా? ఆ విధంగా నిలబెట్టుకునే టట్లు తమరు ఆజ్ఞాపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను మీయొక్క నాయకత్వం క్రింద వున్నప్పుడు ఈ సభకు హెడ్ మీరే ఈ రోజున, ఈ ఆర్డినెన్స్‌ను

చేయడం అంటే శాసనసభను, సభాపతిని కూడా ధిక్కరించడమే, అగౌరవ పరచడమే· అందుకని మీరు గవర్నమెంట్‌ను చాలా కఠినంగా మందలించి ఈసారి ఇలాంటి నియంతృత్వ చర్యలకు పాల్పడకుండా చూడాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను·

ఇక బిల్లులోని విషయాలకు వచ్చేసరికి ఈ బిల్లు కేవలం పబ్లి అభివృద్ధి నిరోధకమయినది· కక్ష -సాధింపుది· మూడవది - తమ స్వార్థపర, రాజకీయ ప్రయోజనాలను సంరక్షించుకోడానికి తీసుకవచ్చినది తప్ప దీని సారాంశం ఇంకొకటి ఏమీ లేదు· ఏమి వుందండీ ఇందులో? ఏ రకంగా చూసినా కూడా ఏ ఒక్క క్లాజును అయినా సమర్థిస్తామా? ఇందులో ప్రధానమైన నాలుగు సవరణలు వున్నాయి· అందులో మొదటి సవరణ సింగిల్ విండో అధ్యక్షుని ప్రత్యక్షంగా ఎన్నుకోకుండా చేయడం· ఏమండీ, ప్రత్యక్ష ఎన్నిక అనేది మిగిలిన 12 మందో, 14 మందో సభ్యులకు అయితే జరుగుతాయి గదా? అది జరిగినప్పుడు వారికి వేసిన ఓట్లలో ఇంకొక ఓటు తీసి అధ్యక్షుడికి వేస్తారు· దీనికి ఏమి అయినా ప్రత్యేక ఎలక్షన్ యంత్రాంగం అవసరమా? ప్రత్యేక ఎన్నికల ఖర్చు అవసరమా? లేక ఇంకా ఏమి అయినా ప్రత్యేక బందోబస్తు సిబ్బంది అవసరమా? ఏదీ లేదే· ఒక రకమైన సభ్యుల ఎన్నికలలో అధ్యక్షుల ఎన్నిక జరుగుతుందని మనకు స్పష్టమవుతున్నది· అధ్యక్షుడి ఎన్నికకు, ప్రత్యక్ష ఎన్నికకు ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు అంటే ప్రజలు వారిని తిరస్కరిస్తారు· వారికి సంబంధించిన వారి ప్రయోజనాలను కాపాడే ముఠా వ్యక్తులు రారు· అందుకని ప్రత్యక్ష ఎన్నికలు లేకుండా చేశారు· అంతటితో ఆగారా? లేదు· మరల రెండవ సవరణలో ఇంకా గొప్ప తెలివి తేటలు ప్రదర్శించారు· అది ఇద్దరు స్త్రీలను నామినేట్ చేయడం· వారు నామినేట్ చేసిన పద్ధతి పిడిగా మూడకూడదు· ఇది వరకు జిల్లా పరిషత్తులకు ఛైర్మన్‌ల ఎన్నికప్పుడు ఎం·ఎల్·ఏ·లను, ఎం·ఎల్·సి·లను, రాజ్య సభ సభ్యులను, పార్లమెంట్ సభ్యులను, సెలెక్ట్ చేసినప్పుడు ఏ, ఏ జిల్లా పరిషత్తులలో వారికి మెజారిటీ రాదో అలాంటి చోటికి ఎం·ఎల్·సి·లను రాజ్య సభ సభ్యులను అక్కడికి పంపించి, అక్కడ వారికి ఓటు వేసే హక్కు కల్పించి ఆ విధంగా కృత్రిమ మెజారిటీ తీసుకువచ్చిన విషయాలు, ఖమ్మం జిల్లా పరిషత్ ఛైర్మన్ పెట్టినట్లు అగుపడుతున్నది· ఈ రోజు కూడా అలాంటి దుర్మార్గాలు ఇప్పుడు మళ్ళీ బుర్రలో పుట్టాయి· కాబట్టి పరోక్ష ఎన్నికలు జరిపినా కలవరు· ఏమయినా ఇద్దరు స్త్రీలను నామినేట్ చేసి, వారికి

ఓటింగ్ హక్కు కల్పించారు· స్త్రీలకు ప్రాతినిధ్యం యివ్వడంలో మేము ఎవరము వ్యతిరేకులం కాదు· ఈ 12 మంది లేక 10 మంది వున్న సభ్యుల సంఖ్యను పెంచితే నలుగురిని పెంచండి· లేకపోతే ఇందులో నాలుగు స్థానాలో, అయిదు స్థానాలో, ఎన్నో కొన్ని స్త్రీలకు పెట్టండి· రెండే ఎందుకు, ఇంకా ఎక్కువనే పెట్టండి· నామినేషన్ పద్ధతి పెట్టడం అనేది కేవలం వారి సార్వ్యాయొక్క నాయకత్వాన్ని, పార్టీ ప్రయోజనాలను దానిపై వుంచుకోడానికి చేసిన దుశ్చర్య· ఇది ఇంతకన్నా అప్రజాస్వామికం మరొకటి వుండదని మనవిచేస్తున్నాను· కాబట్టి ఇది కూడా ఏ విధంగా చూసినా సమర్థనీయం కాదు· మరొక సవరణ ఏమి చేశారంటే సెక్షన్ 21 సి· చూస్తే రెండు టర్మ్‌లు లేక కాన్సిక్వెంట్ టర్మ్‌లకన్నా ఎక్కువ ఎవరు ఆఫీసులో ఉండకూడదని ఇది వరకు ఉన్న దానిని వీరు రద్దు చేస్తున్నారు· ఎందుకు రద్దు చేస్తున్నారు? ఈ రకంగా రద్దు చేయడం మంచి పద్ధతి కాదు· ఏమే ఒక్క ఆయనే కావాలనా? ఇంకో క్రొత్త వాళ్ళు అనుభవం నేర్చుకోకూడదా? ఒకాయన ఒక సొసైటీకి ఎన్నికయిన తరువాత వచ్చే దాకా ఆయనే ఉండవలయునా? వేరే వాళ్ళు ఉండకూడదా? ఈ పద్ధతి ఏమిటి? తమ స్వార్థ ప్రయోజనాలకు పెట్టినదే· మొట్ట మొదట ఆరంభంలో మరి సొసైటీకి శాసనసభ్యులు కానీ, మండల్ అధ్యక్షులు కానీ, కర్షక ప్రజాపరిషత్ అధ్యక్షులు కానీ, జిల్లాపరిషత్ అధ్యక్షులు కానీ, శాసన సభ్యులు కానీ, కౌన్సిల్ సభ్యులు కానీ, లేక అప్పర్ హౌస్, పార్లమెంట్ సభ్యులు కానీ, లేక లోక్‌సభ సభ్యులు కానీ వీరికి కూడా ఎన్నిక పెట్టి నట్లయితే ఏదో ఒకటి వుంచుకోవాలి· ఒకటి పోతుంది· అలాగే ఈ సొసైటీ లకు అధ్యక్షుల పదవులకు ఎన్నిక పెట్టకూడదు· ఎన్నిక పెడితే ఏదో ఒకటి పోతుంది· ఒకటే వుండాలని ఇదివరకు వున్నది· ఇప్పుడు ఏమి చేశారు· వీటన్నిటిని రద్దుపరచి ఎవ్వరయినా, ఏ పదవికి అయినా ఎన్నుకోబడవచ్చు· 5·30
గౌరవసభ్యులు చెప్పిన విషయంతో ఏకీభవిస్తూ మనవిచేసేది ఏమిటంటే, సా· ఏడ్నెనా ఒక సంస్థ నడుపుకోవాలంటే పాక్షికంగా కొద్దిమాత్రమే టైమ్ యిస్తే చాలదు· ప్రతిపోస్టు కూడా ఫుల్ టైమ్ జాబ్‌గా ఉంటేనే తప్ప పనులు నడవని పరిస్థితి ఉందని చెబుతున్నాను· ఇంకో విషయం ఏమిటంటే, ఎమ్·ఎల్·ఏ·లకు మంత్రి పదవులు కావాలనే కోరిక ఉంటుంది కాబట్టి, మంత్రి పదవుల నుండి తప్పించడానికి ఈ పదవి పెట్టారు· ఏరకంగా చూసినా యిది సమర్థనీయం కాదు· ఈ రకమైన గ్రూపు రాజకీయాల మీద, పదవీ కాంక్షను చల్లార్చడం కోసం ఈ సొసైటీలో వారిని పెడితే చాలా నష్టం·

ఈ రకంగా చేయకూడదు· అ నుండి క్ష వరకు ఈ చర్య పచ్చి అప్రజా స్వామికం, ప్రజా వ్యతిరేకం, అభివృద్ధి నిరోధకం, అప్రయోజనకరం అని ఈ బిల్లును తోసిపుచ్చాలని కోరుతున్నాను· ఈ సందర్భంలో నా నియోజక వర్గంలో జరుగుతున్న విషయం చెబుతాను· నా నియోజక వర్గమ్మెనటువంటి చెన్నారావుపేటలో కోఆపరేటివ్ సొసైటీ, లార్జ్ స్కేల్ సొసైటీ· అది యిప్పుడు ప్రైమరీ అగ్రికల్చర్ సొసైటీగా కన్వర్ట్ చేయబడింది· దానికి 5 సంవత్సరాల నుండి ఎన్నికలు లేవు· తెలుగుదేశం ప్రభుత్వం చట్టానికి భిన్నంగా సొసైటీని చేల్చి, చిన్న సొసైటీ అమీనాబాద్ సొసైటీకి ఎన్నికలు జరిపించింది· మెజారిటీ భాగంగా వున్న సొసైటీకి ఎన్నికలు జరుపలేదు· అది తిరిగి వివాదంలో పడి వుంటే ఈరోజు వరకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరంన్నర అయినా కూడా ఎన్నికలు జరపలేదు· వ్యవసాయ శాఖ మంత్రిగారికి కోఆపరేటివ్ సొసైటీల పోర్ట్‌ఫోలియో ఉంది· వారైనా ఈ ఎన్నికలు వాయిదా పడకుండా 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరిగేట్లు చూడండని కోరుతున్నాను·

చీఫ్ మినిష్టర్‌గారు మా వరంగల్ జిల్లాకు వచ్చినప్పుడు మెంబర్స్‌ను పిలిచి మీటింగ్ పెట్టడం జరిగింది· చింతగట్టు గెస్ట్‌హౌస్‌లో జరిగిన మీటింగులో కూడా నేను అదే అడిగాను· మీకు యిప్పుడు కోపరేటివ్ పోర్ట్‌ఫోలియో కూడా ఉంది· దానిని ఏవిధంగానైనా తేల్చండి, నాకు అభ్యంతరం లేదని చెప్పడం జరిగింది· నెలరోజులు కావలస్తుంది· ఇంతవరకు ఏమీ తేలలేదు·

పర్సన్ ఇన్ చార్జ్ పెడుతున్నారు· చట్టంలో ప్రకారం వాళ్లు 2 సంవత్సరాల కంటే ఎక్కువ ఉండకూడదు· దానిని మార్చి 3 సంవత్సరాలు చేశారు· 3 సంవత్సరాలు దాటిపోయి 5 సంవత్సరాలు జరుగుతున్నా దానిని గురించి పట్టించుకోవడం లేదు· 5 సంవత్సరాలకు పూర్వం అంధ్రప్రదేశ్‌లోనే అత్యుత్తమమ్మెన, గర్వించదగిన, ప్రతిష్టాత్మకమ్మెనటువంటి చెన్నారావు పేట కోపరేటివ్ సొసైటీని, ఈనాడు కావాలని గ్రూపు రాజకీయాలతో సర్వ నాశనం చేశారు· విచారణ జరిగింది· అడ్వకేట్ అప్పియర్ అయినారు· ఆర్డ్యమెంట్ జరిగింది, కౌంటర్ ఆర్డ్యమెంట్ జరిగింది· జీల్లా కలెక్టర్ తీర్పు అయింది· రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ తీర్పు అయింది, కమీషనర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్ తీర్పు అయింది· హైకోర్టు ఆర్డర్ వచ్చింది· ఈ సొసైటీని నాశనం చేశారు· దీనిపై గట్టిగా నాకు హామీ యివ్వాలని కోరుతున్నాను· సొసైటీకి 5 సంవత్సరాల పాటు ఎన్నిక్కైన బాడీ ఉండాలని నేను అంటే, ఈ ప్రభుత్వం మొట్టమొదట, అడుగు పెట్టే పెట్టగానే 5 సంవత్సరాల

గడువు 3 సంవత్సరాలకు తగ్గించి వేశారు· 5 ఏండ్లకు ఎన్నికలు జరిగితేనే భరించడం కష్టం· 3 ఏండ్లకు ఎన్నికలు ఎందుకు పెడుతున్నారు? ఇది పూర్తిగా అప్రజాస్వామికమైన చర్య· ఆనాడు మేము ఖండించాము· మళ్ళీ 5 సంవత్సరాలకు పొడింగించాలనే దానికి అనుగుణ్యమైన సవరణను తీసుకు రావాలని కోరుతున్నాను· ఈ బిల్లును సిరాకరించమని కోరుతూ 10 వేల రూపాయల రుణాల మాఫీ గురించి ఎన్ని రోజులు రైతాంగాన్ని నిరీక్షించ మంటారని అడుగుతున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రభుత్వం స్టేట్‌మెంట్ చేస్తున్నారు·

శ్రీ ఎం· ఓంకార్:– ఈ వడ్డీల మాఫీ గురించి నిర్దిష్టమైన విధానం చేయాలని కోరుతున్నాను· ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తూ, సభ దీనిని తోసిపుచ్చాలని విజ్ఞప్తి చేస్తున్నాను·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– అధ్యక్షా, నేను కన్నడలో ఈ సభలో మాట్లాడడానికి అనుమతించవలసిందిగా కోరుతున్నాను· ఎందుకంటే, నా నియోజకవర్గంలో 100కు 100 మంది కన్నడ మాట్లాడతారు· 5 మండలాలు ఉంటే 3 మండలాల వారికి తెలుగు ఈ రోజు వరకు రాదు· కన్నడలో మాట్లాడిన తృప్తి నాకు కూడా ఉంటుంది· మిగిలిన సభ్యులకు యిబ్బంది కలుగకుండా ట్రాన్స్‌లేషన్ చేయించమని కోరుతున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మనకు అటువంటి సౌకర్యం లేదు·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– మరోసారి మాట్లాడినప్పుడు తప్పకుండా ఏర్పాటు చేయాలని కోరుతూ యిప్పటికి తెలుగులోనే మాట్లాడుతున్నాను· ఈ రోజు ప్రభుత్వం ఈ బిల్లును మీ ముందర ఉంచడం దీనిలో కొన్ని ఎమెండ్‌మెంట్స్‌ను తీసుకురావాలని ఉద్దేశంతో ఉన్న కారణంగా దీనిలో ఏవైతే వున్నాయో వాటిని పూర్తిగా హరిస్తున్నాను· ఇంతవరకు మాట్లాడిన గౌరవ సభ్యులు ప్రజాస్వామ్యం గురించి చాలా మాట్లాడారు· నేను మైసూర్‌లో పెళ్ళిచేసుకున్నాను· అది 1984 సంవత్సరం· అప్పుడు నేను మైసూర్‌లోనే ఉన్నాను అక్కడ ఉన్నప్పుడు ***·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇది రిలవెంట్ కాదు· తీసెయ్యండి·

*** Enpunged as ordered by the chair.

శ్రీ ఎం· ఓంకార్:- ఈవిధంగా మాట్లాడడం చాలా ఇర్రిలవెంట్· వెంటనే రికార్డ్స్ నుంచి తొలగించండి·

Sri N. Raghuveera Reddy:- It is very relevant. We know much about democracy. ప్రజాస్వామ్యం గురించి చాలా మాట్లాడారు· మైసూర్‌లో వున్నప్పుడు నేను చూశాను· 150 మంది, 160 మంది ఎం·ఎల్·ఏ·లను అక్కడ హోటల్లో *** చివరకు బయటకు సినిమాకు పోవడానికి కూడా అవకాశం కల్పించలేదు· కానీ వారు ఈరోజు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా వుంది·

శ్రీ ఎం· ఓంకార్:- ఆడలేక మద్దెల ఓడు అన్నట్లుగా *** నిర్బంధంలో ఉంచారు అనడం అబద్ధం· మేము స్వచ్ఛందంగా వెళ్లడం జరిగింది· తెలపనీ విషయాన్ని తెలిసిన విషయంగా ప్రకటించవద్దని మనవి చేస్తున్నాను· దీనిని రికార్డ్స్ నుంచి తొలగించాలని కోరుతున్నాను·

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, బహుశా పెద్దలు యతిరాజారావుగారు మాట్లాడినప్పుడు ఈ బిల్లు చట్టం అయితే, భవిష్యత్తులో సహకార సభ్యులను తీసుకువెళ్లి *** పెట్టే అవకాశం ఉంటుందని ఆయన భయాందోళనలు వ్యక్తం చేశారు· భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పాపం· రఘువీరా రెడ్డి భవిష్యత్తు సంగతి దేవుడెరుగు, శాసనసభ్యులను తీసుకువెళ్లి *** పెట్టారు· నేను చూశాను అని చెప్పినారు· అందులో తప్పేముంది?

శ్రీ ఎన్· యతిరాజారావు:- *** లేమని చెబుతున్నాను·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:- ఉన్నారా, లేరా అనే విషయం నాకు బాగా తెలుసు· ప్రజాస్వామ్యం గురించి వారు ఎక్కువగా మాట్లాడవద్దని కోరుతున్నాను·

5·40 సా· శ్రీ ఎం· ఓంకార్:- అధ్యక్షా, రోశయ్యగారికి ఎప్పుడైనా గిల్లి కజ్జాలు పెట్టుకొనే అలవాటు చాలా వుంది· అందుకని ఆయన పని అంతా ఏమిటంటే చల్లగా వున్న దానిలో కలకలం పుట్టించడం ఆయనకు జన్మతో పుట్టినటువంటి అలవాటుగా వుంది· అధ్యక్షా, మేము బాధ్యతతో చెబుతున్నాము· మీరు దానిని తొలగించండి, లేదంటే అంతకంటే పెద్ద పదాలు ఉపయోగించవలసి వస్తుంది· ఇంతవరకు చాలా కంట్రోల్ చేసుకుంటూ వున్నాము·

*** Expunged as ordered by the chair.

సహకార సంఘాల (సవరణ) బిల్లు·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఇంతవరకు ఆంధ్రదేశములో ఎవరి చరిత్ర ఏమిటి అనేది అందరికి తెలుసు – నీ సియోజకవర్గములో నీవు ఎట్లా తగలబెడుతున్నావో, అగ్గి పెడుతున్నావో ఆంధ్ర దేశానికి తెలుసు· నా సియోజకవర్గానికి రా – ఒక్క కంప్లయింటు వుంటుందేమో చూడు, నీ చరిత్ర అందరికి తెలుసు ···

(ఇంటరప్షన్స్)

గంజాయి తోటలు పెంచేది ఎవరు? ఆయన గురించి పొగుడుకుంటే నాకు అభ్యంతరం లేదు· నన్ను గురించి అంటే ఎట్లా?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం· ఓంకార్:– మీరున్నారా మాతో? ఆనాటి సంఘటన గురించి వ్యాఖ్యానించవలసిన అవసరం ఏమి వచ్చింది? హక్కు ఎక్కడిది? ఏ విధంగా అది సాధ్యమవుతుంది? దానిని రికార్డు నుండి తొలగించండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రఘువీరారెడ్డిగారు – Please come to the subject. శాసన సభ్యులకు సంబంధించి డిఫమేటరీ మాటలు వద్దు· దీనికి సంబంధించింది కాదు·

Sri N. Raghuveera Reddy:– Sir, I am going to the subject. అధ్యక్షా, నాకు బాధ కలుగుతున్నది· వారు ప్రజా స్వామ్యం గురించి, ప్రజల గురించి మాట్లాడుతున్నారు· నెలల తరబడి *** వుండి, వారు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతారా?

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, అది రికార్డు నుండి తొలగిస్తున్నారా లేకపోతే దానికి సమానంగా మమ్ములను ఉపయోగించమంటారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రఘువీరారెడ్డిగారు, పోట్లాడడం కాదు·· శాసనసభ్యులు *** వున్నరనే మాటను తీసివేస్తున్నాను· అలాంటిది వద్దు· శాసనసభ్యుల పట్ల అమర్యాదగా వుంటుంది· అది రికార్డు నుండి తొలగిస్తున్నాను· అన్‌డిగ్నిఫైడ్‌గా వుంటుంది, దానిని రికార్డు నుండి డిలిట్ చేస్తున్నాను· శాసనసభ్యులను *** పెట్టారనే మాటను డిలిట్ చేశాను·

*** Expunged as ordered by the chair.

శ్రీ కె· విద్యాధర రావు:– అధ్యక్షా, దానికి సంబంధించిన మొత్తం కాంటెక్స్టును డిలిట్ చేశారా? లేకపోతేI will be forced to make a remark on them, because, there are many brokers. మొత్తం కాంటెక్స్టును ఎక్స్పంజ్ చేశారా, ఉంచుతారా? మాకు అభ్యంతరం లేదు· బ్రోకర్స్ వున్నారు· ఆ బ్రోకర్స్ సంగతి నేను బయట పెట్టవలసి వస్తుంది· అందులో ఒక బ్రోకర్ యివాళ ఉన్నత స్థానములో వున్నారు· ఏ విధంగా తరిమి కొట్టారో బ్రోకర్స్ను, అది బయట పెట్టవలసి వస్తుంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– శాసనసభ్యులను మొసూరులో *** అనేది తీసి వేస్తున్నాను· ఎక్స్పంజ్ చేశాను·

(ఇంటరప్షన్స్)

అది తీసివేశాను· బిల్లుకు సంబంధించి మాట్లాడండి·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– వారు మాట్లాడి వుంటే నేను కూడా అదే మాట్లాడే వాడిని· ఈనాడు రాష్ట్రములో దాదాపు 50 పర్సంటు పైగా వున్న మహిళలకు కోఆపరేటివ్ సొసైటీలలో సరైన స్థానం లేదని యీ ప్రభుత్వం గుర్తించి కోఆపరేటివ్ సొసైటీలలో కూడ మహిళలకు స్థానం కల్పించాలనే సదుద్దేశముతో యిద్దరు మహిళా సభ్యులను నామినేట్ చేసే నిర్ణయం తీసుకోవడం చాలా హర్షదాయకమైనటువంటి విషయం· మహిళలకు ఎన్నికలు పెట్టవచ్చునని కొంత మంది చెబుతున్నారు· బహుశ: వారికి కూడ తెలిసి వుంటుంది· దాదాపు కోటి, లక్ష మంది మెంబర్సు వుంటే కేవలం 50 వేల మంది మాత్రమే మహిళా సభ్యులు ప్రైమరీ కోఆపరేటివ్ సొసైటీలలో వున్నారు· అందుకని ప్రభుత్వం ఆ విధంగా ఆలోచించి వుంటుందని అనుకుంటున్నారు· మొట్టమొదట వారిని నామినేట్ చేయడం ద్వారా, వారికి ప్రోత్సాహం యివ్వడం ద్వారా మహిళా సభ్యులను యాక్టివేట్ చేయడం ద్వారా వారిని అందులో భాగస్వాములు చేయాలనే వుద్దేశముతో ప్రభుత్వం యీ నిర్ణయం తీసుకొని వుంటుందని అనుకుంటున్నాను· అయితే దానికి చాలా విపరీతార్థాలు తీసుకుంటున్నారు· దానికి, నేను అర్థం చేసుకున్నది ఒక్కటే – మహిళల మీద వున్న అసూయ అనిపిస్తున్నది· ఈ రోజు మహిళలకు ప్రాధాన్యత యిస్తూ వుంటే దానిని హర్షించేది పోయి వారిని నామినేట్

*** Expunged as ordered by the chair.

చేస్తున్నారు, యింకొకటి చేస్తున్నారనే చెప్పడం చాలా అసందర్భం అని మనవి చేస్తున్నాను· మహిళలకు మంచి ప్రోత్సాహం యివ్వాలని కాంగ్రెస్ పార్టీకి వుంది· ఈ దేశానికి ఒకప్పుడు మహిళా ప్రధాన మంత్రి – శ్రీమతి ఇందిరా గాంధీగారు – వున్నారనే విషయం గుర్తు చేసుకోవాలి· ఈనాడు యిక్కడ శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పది మంది మహిళా శాసన సభ్యులు వున్నారు, మిత్రపక్షాలో, ప్రతిపక్షాలో, ఏమైనా అనండి, అందరు కలసి ఆరుగురు సభ్యులు కూడ లేరు· దానినిబట్టి తెలుస్తుంది, వారికి మహిళల మీద ఎంత ప్రేమ వుందో? మహిళలను భాగస్వాములు చేయాలనే వుద్దేశముతో విప్లవాత్మకమైన ఆ నిర్ణయం తీసుకోవడం జరిగింది·

శ్రీమతి ఇ· సీతారామమ్మ:– పర్సంటేజ్ తీసి చూడండి· పర్సంటేజ్ ప్రకారము మా వైపు ఎక్కువ మంది మహిళలు వున్నారు· పర్సంటేజ్ ప్రకారం తెలుగుదేశము పార్టీలో ఎక్కువ వున్నారు·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– సీట్లు యిచ్చింది మేమే ఎక్కువ·

శ్రీమతి ఇ· సీతారామమ్మ:– ఆ పార్టీలో తక్కువ వున్నారు, ఇంకా ఎక్కువ పెంచాలని మా సోదర సభ్యులకు మనవి చేస్తున్నాను·

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– కేవలం సినాదాలకు మాత్రమే పరిమితం గాకుండా చిత్తశుద్ధితో కార్య రూపేణా తీసుకువచ్చి – మహిళలను వుద్ధరిస్తున్నామని ఏవో·స్టేటుమెంట్లు యివ్వకుండా – కాగితం మీద పెట్టి మహిళలకు స్థానం కల్పిస్తున్నారంటే రాష్ట్రములో వుండే ప్రతి పౌరుడు హర్షించదగ్గ విషయమని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను ఇండైరక్ట్ ఎలక్షన్లు గురించి చాలా విమర్శలు చేశారు గౌరవ సభ్యులు· ఈనాడు అసెంబ్లీ ఎన్నికలో, పార్లమెంటు ఎన్నికలో జరిగితే కేవలం రెండు సింబల్స్ వున్నా కూడ, ఒక్కొక్క అసెంబ్లీ సెగ్మెంటులో 10 నుండి 12 వేల ఓట్లు చెల్లకుండా పోతున్నాయి· అంటే యీ రోజు గ్రామీణ ప్రాంతాలలో వున్న వారు చాలా మంది చదువురాని వారుగా వున్నారు· 11 మంది డైరక్టర్లను, అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే, 11 మందికి ట్రియాంగులర్ ఫైట్ వుంటే 33 మంది కంటెస్ట్ చేస్తారు, బ్యాలెట్ పేపరు రెండు బారలు పెడితే, ఆ సింబల్స్‌ను గుర్తించి ఓటు వేయడం చాలా యిబ్బందికరంగా వున్నటువంటి విషయం· అందుకని ఆ బాధను ప్రభుత్వం గుర్తించి యీ

యిండైరక్ట్ ఎలక్షను ద్వారా సరళీకృతం చేయడం హర్షించదగ్గ విషయం· అందుకని ప్రభుత్వం యీ నిర్ణయం తీసుకున్నందుకు నేను అభినందిస్తున్నాను, సంతోషిస్తున్నాను· అంతేగాకుండా ఎవర్నైనా రెండు టర్మ్స కంటే ఎక్కువ పోటీ చేయకూడదనే నిబంధన పెట్టడం చాలా అభినందించవలసిన విషయమని చెబుతున్నాను· ఈ సందర్భంగా ఒకటి మనవి చేస్తున్నాను· కేవలం కోఆపరేటివ్ సొసైటీలలోనే కాదు, మొత్తం ఎన్నికల ద్వారా వచ్చే ఎవర్నైనా కానీయండి – పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలలో కూడ – రెండు టర్మ్స అని మాత్రమే పెట్టండి· పెద్దలు ఓంకారుగారు మాట్లాడుతూ అన్నారు, కోఆపరేటివ్స ఎవరి సొత్తు కావు అన్నారు· ఆ విధమైన నిబంధన లేకపోవడం వల్ల వారు ఆరు, ఏడు టర్మ్స ఎన్నిక అయ్యారు· కోఆపరేటివ్స్‌లో అన్నింటికి ఒకే రకంగా వుండాలనే నిర్ణయం యీ ప్రభుత్వం తీసుకున్నందుకు అభినందిస్తున్నాను· ఈనాడు ఎం·ఎల్·ఏ·లు, ఎం·పి·లు వివిధ రకాల పదవులు స్వీకరిస్తున్నారు, వారి పార్టీలోని పదవులను నిర్వహిస్తున్నారు· అటువంటి పెద్ద పదవులు స్వీకరించి నిర్వహిస్తున్నప్పుడు కోఆపరేటివ్స స్టేడ్‌ను యింటరెస్టు వున్న ఎం·పి·లు గాని శాసనసభ్యులుగాని దానిలో భాగస్వాములు కావడములో తప్పు ఏముందో నాకు అర్థం కావడం లేదు· ఇటువంటి నిర్మాణాత్మకమైనటువంటి, చరిత్రాత్మకమైనటువంటి నిర్ణయం తీసుకున్నందుకు యీ ప్రభుత్వాన్ని అభినందిస్తూ, యీ అమెండుమెంట్‌ను సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను·

5·50 శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, ప్రభుత్వం ఏ బిల్లు తీసుకొనిసా· వచ్చినా ప్రజలకు ఉపయోగం ఉండేట్లు, ప్రజలకు సౌకర్యం కల్పించేట్లు మంచి ఉద్దేశంతో తీసుకొని వస్తారు· కాని ఈ బిల్లు చూస్తే దురుద్దేశంతో కూడిన బిల్లుగా ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను· గతంలో సొసైటీలకు ఇన్‌డైరెక్ట్ ఎలక్షన్స ఉంటే ఎప్పుడూ అధ్యక్షుడు సొసైటీ డైరెక్టర్సును మంచిగా ఉంచుకొనడానికి ఉపయోగపడేది తప్ప ఆ అధ్యక్షుడు సొసైటీ గురించి పట్టించుకొనే పరిస్థితులలో ఉండేది కాదు· గతంలో కండబలం, ధనబలం ఉన్నవారు సొసైటీ అధ్యక్షులుగా అయ్యే పరిస్థితి ఉండేది· అందుకని అది మంచి పద్ధతి కాదు, ఎప్పుడు నోకాస్ని డెన్సు మోషను తీసుకొని వచ్చి దించివేయడానికి ప్రయత్నం చేస్తారో అని ఆ అధ్యక్షుడు చూసుకొంటూ ఉండడానికే సరిపోతుంది, అందువల్ల అవిధంగా ఉండకూడదనే ఉద్దేశంతో డైరక్ట్ ఎలక్షన్సును తెలుగుదేశం ప్రభుత్వంలో

ఏర్పాటు చేయడం జరిగింది· ఆ రోజున ప్రతిపక్షంలో ఉన్న నాయకులందరు దానిని బలపరచడం జరిగిందని మనవిచేస్తున్నాను· ఈ డైరక్టు ఎలక్షన్సును ఇన్డైరక్టు ఎలక్షన్సుగా మార్చడం దురుద్దేశం కాదని అంటారా? ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులకు *** పదవులు సంపాదించే అలవాటు చాలా ఉంది· ఎందుకంటే గతంలో *** వచ్చిన మంత్రులు, ముఖ్యమంత్రులు కాంగ్రెస్ నాయకులలో ఉన్నారు· ఈ రోజున ఉన్న ముఖ్యమంత్రి కూడా గతంలో *** వచ్చి మంత్రి అయినారు,- ముఖ్యమంత్రి కావాలని కూడా ప్రయత్నం చేసారు· అందువల్ల ఆ అలవాటును మళ్ళీ పెట్టుకోవాలనే ఉద్దేశంతో ఈరోజున ఇన్డైరెక్టు ఎలక్షన్సు పెట్టుకున్నారు· ఎమ్·ఎల్·సిలుగా ఉండి ఎంత మంది మంత్రులు, ముఖ్యమంత్రులు కాలేదు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఒక ఇండివిడ్యువల్ గురించి చెప్పడానికి లేదు· మీరు చెప్పేది ఈ బిల్లుకు సంబంధం లేదు· మీరు ఎలిగేషన్సు చేయడం బాగుండ లేదు·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:- అధ్యక్షా, *** అనేది ఎక్స్పంజ్ చేయాలి· అదేమిటి? వారు చెప్పేది అర్థం కాలేదు· అది ఏ దారో చూపించమనండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది తీసివేస్తానండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:- *** వచ్చి పదవులు పొందే అవకాశం ఉంది కనుక ఈ రోజున ఈ బిల్లు తీసుకొని వస్తున్నారు· లేకపోతే ఏ ఉద్దేశంతో ఈ బిల్లును తీసుకొని వస్తున్నారు? ఈ బిల్లు తీసుకొని రావడం చాలా విచారకరమైన విషయం· ప్రజలు క్షమించరని మనవిచేస్తున్నాను· శాసన సభ్యులకు, పార్లమెంటు సభ్యులకు ఈరోజున అవకాశం కల్పించడం అంటే అది మంచి పద్ధతి కాదు· ఈరోజున పార్లమెంటు సభ్యులు మా నియోజక వర్గంలో ఉన్నటువంటి సమస్యలు చూసుకోవాలంటే కష్టంగా ఉంది· వారు ప్రజల అభివృద్ధి కార్యక్రమాలు, వారి సమస్యలు తీర్చాలంటే తీర్చలేని పరిస్థితి ఉంది· అటువంటప్పుడు నొస్నెటీలలో పార్లమెంటు సభ్యులకు, శాసనసభ్యులకు అవకాశం కల్పించే దురుద్దేశం ఎందుకు పుట్టిందని అడుగుతున్నాను· ఏ పదవులు లేనివారికి ఒక పదవి కల్పించడానికి, వారి మెప్పు పొందడానికి, వారికి నచ్చచెప్పడానికి ఈరోజున శాసన సభ్యులకు, పార్లమెంటు సభ్యులకు ఈ అవకాశం కల్పించడం జరుగుతున్నదని ఈ

*** Expunged as ordered by the chair.

సందర్భంగా మనవిచేస్తున్నాను. మహిళల గురించి చాలా ప్రేమగా చెబుతున్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు రిజర్వేషను కల్పించలేదా? గతంలో జరిగిన మండల, జిల్లా ప్రజా పరిషత్, మునిసిపల్ ఎన్నికలలో మహిళలకు రిజర్వేషను కల్పించిన ఘనత భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి, ఆనాటి శ్రీ ఎన్.టి.రామారావుగారికి దక్కిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మహిళలపట్ల నిజంగా మీకు ప్రేమ ఉంటే ఈ నామినేషను పద్ధతి ఎందుకు? ఇద్దరినే ఎందుకు నామినేట్ చేస్తున్నారు, నలుగురిని చేయండి, 50% ఇవ్వండి. ప్రజాస్వామ్య పద్ధతులలో వారు కూడా ఎన్నిక అవుతారు. ప్రజాస్వామ్య పద్ధతులలో ఎన్నిక అయ్యే ధైర్యం, దమ్ములు వీరికి లేవు కనుక ఈ రోజున *** మహిళలను తీసుకొని వచ్చి నామినేట్ చేసే పద్ధతి అవలంబించడం చాలా సిగ్గుచేటని మనవిచేస్తున్నాను. ఈ రోజున కోఆపరేటివ్ ఎలక్షన్లను పెడితే రైతులు మిమ్ములను క్షమించరు. మీరు ప్రభుత్వానికి వచ్చి సంవత్సరం మూడు మాసాలు అవుతున్నది. మీరు వచ్చి ఈ రైతులకోసం ఏమి చేసారు? ఒక్క రూపాయి ఋణం ఇచ్చిన పాపాన పోలేదు. 5 1/2 శాతం వడ్డీ మాఫీ విధానం ఇంతవరకు అమలు చేసిన పాపాన పోలేదు. ఈ రోజున సొసైటీలన్నీ అధ్వాన్న పరిస్థితులలో ఉన్నాయి. 5 సంవత్సరాలను 3 సంవత్సరాలకు తగ్గించారు. ఈ రోజున కాంగ్రెస్ పార్టీ అన్నా, ఈ ప్రభుత్వం అన్నా రైతులందరు ఛీ కొడుతున్న పరిస్థితి ఉంది. ప్రజాస్వామ్య పద్ధతులలో గెలవ లేరనే దురుద్దేశంతో ఈనాడు *** మహిళలను నామినేట్‌చేసి సొసైటీలను కైవసం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయాలు తీసుకోవడం, ఈ బిల్లుకు అమెండుమెంటు తీసుకొని రావడం జరిగిందని మనవిచేస్తున్నాను. మీరు ఎన్ని తప్పుడు విధానాలు అవలంబిస్తున్నారో ప్రజలకు బాగా తెలుసు. ఏది ఏమైనప్పటికీ రేపు ప్రజలు బుద్ధి చెప్పబోతారు, మిమ్ములను ప్రజలు క్షమించరని మనవిచేస్తున్నాను. మేము మంచిని మంచి అంటున్నాము, చెడును చెడు అని అంటున్నాము. మీరు చేస్తున్న చెడు పనులు చెబుతూ ఉంటే ఎందుకు భయ పడతారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– విషయాన్ని ఎంత ఘాటుగా అయినా చెప్పవచ్చు. దానికి కూడా సౌమ్యమైన పదాలు వాడవచ్చు.

*** Expunged as ordered by the chair.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ప్రజలు మీకు అవకాశం ఇచ్చారు, మీరు అధికారంలోకి వచ్చారు, సవ్యంగా వేసుకోమని సలహా ఇస్తున్నాము. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ఎందుకు చేస్తున్నారని సలహాలు ఇస్తున్నాము. 5 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని సక్రమంగా పరిపాలించండి, ఈ తప్పుడు విధానాలు మానండని సలహా ఇస్తున్నాము తప్ప మేము ఏమీ అనడం లేదు. తప్పుడు విధానాలు మాని ఇప్పటికైనా ఈ బిల్లును వెనక్కి చేసుకోవాలని ఇంకొకసారి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- మీ ఉపేంద్ర ఏ దారిన మంత్రి అయినాడు బాబూ. అదీ ***

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అయ్యా, మీ కాంగ్రెస్ నాయకులకు దొడ్డి దారిన పదవులు దొబ్బే అలవాటు ఉంది. విన్నావా ఇప్పుడు మళ్ళీ అందుకే కొన్నిలు ప్రవేశ పెట్టడానికి తీర్మానం తసుకొని వచ్చింది మీరే కదా? ఆ విధంగా మంత్రులు, ముఖ్యమంత్రులు ఎంతమంది కాలేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నంనాయుడు (రాపూర్):- అధ్యక్షా, ఈ రోజున కోఆపరేటివ్ మినిష్టరుగారు ప్రవేశపెట్టిన బిల్లు గురించి విపరీతమైన వ్యాఖ్యానాలు, విమర్శలు వస్తున్నాయి. జనం ఏడ్చినా మార్పు కోరతారు. దాని దృష్ట్యా ఆ రోజున తెలుగుదేశం ప్రభుత్వం ఇటువంటి మార్పు తీసుకొని వచ్చింది. సింగిల్ విండో సిస్టం పెట్టి డ్వెరకు ఎలక్షన్లు అని ప్రవేశ పెట్టినప్పుడు ఇది మంచికి దారి తీస్తుందని అందరం అనుకున్నాము. అది మంచికి దారి తీయనప్పుడు దానిని మార్పు చేయడంలో వచ్చే చెడు ఏమిటి? దానిని గురించి విమర్శించవలసిన అవసరం ఏమిటి? అని మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ ప్రత్యక్ష ఎన్నికలలో ఎన్నో విధాలుగా ప్రజలను తప్పు తోవ పట్టించి ఓటర్లుగా చేర్చి వారికి ఎన్నో ఆశలు చెప్పి చివరకు అవన్నీ వమ్ము అయిన పరిస్థితులలో ఈ మార్పు చేయవలసిన అవసరం వచ్చింది. ఆ విధంగా వమ్ము అయిన పరిస్థితులలో దెబ్బ తగిలే స్థితిలో ఏదోవిధంగా 10 వేల రూపాయలు దోచివేత రాకపోతే అక్కడ ఎన్నిక్కైన పెసిడెంట్ను అందరూ ఎండ్రిన్ త్రాగి చావవలసిన పరిస్థితి ఉంది. లక్షల డబ్బు ఖర్చుపెట్టి మెంబరుషిప్ ఎన్రోల్ చేసారు. అప్పటో ఆ ప్రభుత్వంయొక్క వత్తాసు కూడా వారికి ఉంది కనుక వారు ఎక్కువమందిని

*** Expunged as ordered by the Chair.

చేర్చుకొని ఆ సంఘాలను పెట్టుకున్నారు ఈ రోజున ఆ సంఘాలలో ఉన్నటువంటి ఆ సభ్యులనందరినీ తొలగించే విపరీత పరిస్థితి వారికే ఏర్పడింది మొన్న ఆ సంఘాలు రద్దు అయ్యే ముందు వేరందరినీ వారు చేర్పించిన పరిస్థితిని వారే తొలగించి వారి ఆశలు అడియాశలు చేసారు· కనుక వారికి చేసిన వాగ్దానాలు అన్నీ వమ్ము అయినాయి· కొత్తగా చేరిన సభ్యులకు ఎవరికీ అప్పు ఇచ్చేటటువంటి పరిస్థితిలో ఆ సొసైటీ లేని స్థితి కల్పించింది· అందువల్ల వారు చేర్పించిన సభ్యులకు తెలియకుండా వారే తొలగించారు· అటువంటి పరిస్థితులలో ఆ డబ్బు వారు క్లెంకర్యం చేసారు· ఇప్పుడు ఇన్డైరక్టుగా తీసుకొని వచ్చి ఈ డైరక్టర్సును పెడితే ఏ ఉపద్రవం రాదు· ఒకవేళ ప్రెసిడెంటు తప్పుచేస్తే వీరు ప్రశ్నించే విధానం ఒకటి ఉంటుంది· ఏక పక్షంగా అంతా వచ్చే పరిస్థితి కల్పించడంవల్ల ఏమైనా మేలు జరిగిందా అంటే ఏమీ జరగలేదు· దానిని దృష్టిలో ఉంచుకొని ఈ మార్పు తేవలసిన అవసరం ఏర్పడిందని ప్రభుత్వం ఉద్దేశించింది, పెట్టింది· దానికి ఇంత విపరీతమైన వ్యాఖ్యానాలు చేయవలసిన అవసరం లేదు· ఈ వింత ధోరణులు అంతకన్నా అవసరం లేదు· అప్పుడు సింగిల్ విండో సొసైటీలు మంచిగా అయి అవి చక్కగా పని చేసి ఉంటే, మండలాల వ్యవస్థ సక్రమంగా పని చేసి ఉంటే తెలుగుదేశం ప్రభుత్వం పడిపోయి ఉండేది కాదు· వారు ఇప్పటికైనా నేర్చుకోవాలి మనం చేసిన మార్పులవల్ల ప్రజలు ఏవిధంగా ఆకర్షించబడినారు, మన వైపు వచ్చారా, మనకు ఓటు వేసారా అని ఒకసారి ఆలోచించాలి· అసలు ఈ రెండు పార్టీల మధ్యనే – తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల
6·00 మధ్యనే వ్యవహారం ఉంది· మెరుగు చేసేటటువంటి విషయం అయినప్పుడు
సా ఎందుకు తప్పు పడుతున్నారు? రెండు పార్టీల వ్యవహారం ప్రజలు చూస్తూనే ఉంటారు· సభా సాంప్రదాయాన్ని పాటించకుండా అనుచితమైన పదజాలాన్ని వాడుతూ అసభ్యకరమైన అర్థము లేని విధముగా సత్సంప్రదాయాన్ని సృష్టిస్తున్నారు ఈ సభలో మార్పు అవసరం· సత్ఫలితాన్ని యిస్తే మనకు సంతృప్తి మిగుల్తుంది· మార్పు వస్తే హర్షిస్తారు ఈ సభలో· ఏదైనా జరిగితే మేము అనుభవిస్తాము· ఎటు చేరాలో, అటు చేరుతారు· విమర్శించవద్దు· పూర్వము ఉన్న పద్ధతి గురించి ఆలోచించి దీనికి ఒక మార్పు అవసరము అని ఆలోచించారు కాబట్టి దీనికి మంచి రెస్పాన్స్ వస్తుందని ఆశిస్తూ ఈ బిల్లును బలపరుస్తూ శలవు తీసుకుంటున్నాను·

శ్రీ సి·వి శేషారెడ్డి (సర్వేపల్లి).– అధ్యక్షా, సహకార సంఘం ఎన్నికలు గురించి తమరికి తెలుసు సింగిల్ విండో సిస్టము వచ్చినప్పుడు –

దాని గురించి ఎన్నికలు వచ్చినప్పుడు – ప్రత్యక్ష ఎన్నికలలో అనేక ప్రాంతాలలో భౌగోళికంగా, సాంఘికంగా ప్రత్యక్షంగా సంబంధం లేని అక్కడ ఉన్న గ్రామాలను భౌగోళికంగా అనేక గ్రామాలను ఒకటిగా కలిపి ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించినందువలన ఏ వ్యక్తి ఎవరో ఎవరికి తెలియని పరిస్థితులు ఏర్పడినవి· ఆ రోజున ఈ విధంగా ఎన్నికలు నిర్వహించడం వలన రాజకీయంగాను, భౌగోళికంగా వారికి అనుకూలంగా ఉండవచ్చు· ఆ విధముగా సంబంధము లేని గ్రామాలను కలిపి చట్టము తేసుకుని రావడం ఆ రోజులలో జరిగింది· పరోక్షంగా ఎన్నికలు జరిపి వార్డు డివిజన్సుచేసి ఏ ప్రాంతానికి ఆ ప్రాంతమునకు సభ్యులను ఎన్నుకునే అవకాశం ఉంది· పరోక్ష ఎన్నికల వలన అనేక విధాలుగా లాభాలు ఉన్నాయి· ప్రత్యక్ష ఎన్నికలు ఫెయిల్ అయినవని పరోక్ష ఎన్నికలను బలపరుస్తూ నేను ఈ బిల్లును సమర్థిస్తున్నాను·

శ్రీ డి· బాలకోటిరెడ్డి (సత్తెనపల్లి):– అధ్యక్షా, ఈ బిల్లులో స్త్రీలకు స్థానము కల్పిస్తామంటే తెలుగుదేశం పార్టీ, కమ్యూనిస్టు పార్టీ అప్ ఇండియా, కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) వారు ఎందుకు బాధ పడుతున్నారో నాకు అర్థము కావడము లేదు· వారు ఎంతసేపూ స్టేజ్ మీద మాట్లాడుతున్నారు· కార్యరూపేణా ఏమీ కన్పించడం లేదు· వీరు ప్రజాస్వామ్యము గురించి గొంతు చించుకుంటున్నారు· వీరికి ప్రజాస్వామ్యం అంటే అర్థము తెలుసా అని అడుగుతున్నాను· ఒక మర్డరు చేసి ల్వెఫ్ ఇంప్రిజన్‌మెంటు పడి రాజమండ్రి జైలుకు పోయి పగలు బజారులో తిరుగుతూ ఉన్న మనిషి చెప్పినా ఫరవా లేదు కాని – *** ప్రజాస్వామ్యాన్ని గురించి మాట్లాడే హక్కు ఉన్నదా?

Mr. Deputy Speaker:– I remove it from the records. It is not relevant. I remove it.

శ్రీ డి· బాలకోటిరెడ్డి:– ప్రజాస్వామ్యాన్ని గుర్తించి స్త్రీలకు ఒక మంచి పని చేయబోతున్నారు కాబట్టి ఈ బిల్లుతో ఏకీభవిస్తూ శలవు తీసుకుంటున్నాను·

శ్రీ జి· అప్పలసూర్యనారాయణ:– నేను గత ఆరు సంవత్సరాలుగా ఈ శాసనసభలో శాసనసభ్యుడుగా ఉంటున్నాను, కాని ఏనాడు యిటువంటి

*** Expunged as ordered by the chair.

చట్టాన్ని నేను చూడలేదని మీ ద్వారా తెలియచేసుకుంటున్నాను· ఎందుకంటే మనము అనేక పద్ధతులు చూసినాము· డైరక్టు పద్ధతి, ఇన్‌డైరక్టు పద్ధతి అని ఉన్నాయి· అవి పాలసీ మాటరును బట్టి ఉంటుంది· పాలసీ మాటరులోనికి నేను పోవడము లేదు కాని, ఈ నామినేషను పద్ధతి ఎందుకు పెడుతున్నారో అర్థము కావడము లేదు· మీరు స్త్రీలకు ప్రాతినిధ్యము యిద్దామనుకున్నప్పుడు 50 పర్సంటు వరకు యివ్వండి· ఆ విధముగా యిచ్చినా మాకు ఎటువంటి దురుద్దేశ్యము లేదు· ఇందులో చరిత్రాత్మక నిర్ణయాలు ఉన్నాయని చెప్పారు· యిది నిజంగా చరిత్రాత్మక నిర్ణయమా అని నాకు అనిపించుచున్నది· ఎక్స్ అఫిషియో మెంబర్సును చూశాము· కోఆప్షను మెంబర్సును తీసుకోవడము చూశాము· ఈ విధముగా కొంత మందిని నామినేట్ చేసి వారు వారు కలసికట్టుగా పని చేస్తారని ఎలక్షను పెట్టడము నేను చూడలేదు· యిటువంటివి ప్రజాస్వామ్య పద్ధతులకు పూర్తిగా విరుద్ధమైనవి· ఎందుకంటే యిటువంటి చట్టాలను ఎప్పుడూ చూడ లేదు· యిటువంటి చట్టాలను తయారు చేయడము చాలా విపరీతాలకు దారి తీస్తాయని నా తాలూకు భావన అని తెలియచేస్తున్నాను· ఇన్‌డైరక్టుగా, డైరక్టుగా ఎలక్షన్సు పెట్టేందుకు ఎమెండుమెంటు తీసుకుని వచ్చినా నాకు ఏమీ అన్పించడం లేదు కాని ముఖ్యంగా నామినేషను పద్ధతిలో స్త్రీలను తీసుకుని రావడం అనేది చాలా రాంగ్ ప్రిసిడెంట్ అవుతుందని మనవి చేస్తున్నాను· దీని వలన చట్ట సభలకు అగౌరవం కలుగుతుందనే భావం నాకు ఉందని మీ ద్వారా తెలియచేస్తున్నాను· ఈ చట్టము అక్కరలేదు· రెండు పిరియడ్సు తరువాత యిస్తామంటే యివ్వండి· అదే విధంగా ఇన్ డైరక్టు, డైరక్టు అన్నా మాకు అభ్యంతరం లేదు· ఏ చట్ట సభ కూడా యిటువంటి ఎమెండుమెంటు తీసుకుని రాలేదు· నేను ఎక్కువగా మాట్లాడను· మీరు ఈ ఎమెండుమెంటును డ్రాప్‌చేసి పాసు చేయకుండా చూడండి· ఈ చట్టము పాసు చేసినట్లయితే ప్రజలు క్షమించరని, యిది ఒక రాంగ్ ప్రిసిడెంట్ అని, ఈ దౌర్భాగ్య పద్ధతికి ప్రజలు నవ్వుతారని నేను భావిస్తున్నాను· యిది ఒకటి మినహా తతిమ్మావి చేసుకుంటే నాకు అభ్యంతరం లేదు· లేకపోతే యిది రాంగ్ ప్రిసిడెంట్ అవుతుంది···

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– థ్యాంక్సు· వారు నా బిల్లును సమర్పిస్తున్నారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఒక క్లాజు తప్ప తతిమావి సమర్పిస్తున్నారు·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– ఒక క్లాజు తప్ప····

శ్రీ జి· అప్పల సూర్యనారాయణ:– నేను సమర్థించడం లేదు· ప్రజలు నమ్మరు· డైరక్టు, ఇన్‌డైరక్టు తీసుకోండి· దాని కోసము సమర్థించడం లేదు· నవ్యతారు ప్రజలు యిటువంటి బ్లాకు చట్టాలు తెస్తే· యిటువంటి బ్లాకు చట్టాలు చేయకూడదని మనవి చేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రసాదరావుగారూ మాట్లాడండి·

Sri K. Vidyadhara Rao:- Sir, are you allowing and creating a new precedent? Already many precedents have been created and if you want to create another precedents we have no objection.

Mr. Dy. Speaker:- As a Member, representing the Government...

శ్రీ జె· ప్రసాదరావు:– అధ్యక్ష, ···

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– మీకు కేబినెట్‌లో బాధ్యత ఉంటుంది కదా. ఈ విషయంలో మీరు మాట్లాడడం సమంజసంగా ఉండదు·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– మీ ఎం·ఎల్·ఏ·లు సపోర్టు చేయడం లేదా?

శ్రీ జె· ప్రసాదరావు:– మా ఎం·ఎల్·ఏ·లు సపోర్టు చేస్తున్నారు·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– ఆయనది సమిష్టి బాధ్యత· బాధ్యత తీసుకుని మాట్లాడవచ్చు· కేబినెట్ సమిష్టి బాధ్యత కనుక బలపరచనూ కూడదు· వ్యతిరేకించనూ కూడదు·

శ్రీ జె· ప్రసాదరావు:– సభ్యులు చెప్పిన తరువాత తప్పకుండా పాటిం

(మాట్లాడకుండా కూర్చున్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిష్టరుగారూ మీరు రిప్లయి యివ్వండి···

6·10 సా· శ్రీ జె·సి· దివాకరరెడ్డి:- అధ్యక్షా, ఈ బిల్లు విషయంలో శ్రీ యతీ రాజారావుగారు, శ్రీ వితల్‌రెడ్డి, శ్రీ బి·వెంకటేశ్వరరావు, శ్రీ సి·నర్సిరెడ్డి, శ్రీ ఎం· ఓంకార్, శ్రీ ఎ· మాధవరెడ్డి, శ్రీ రఘువీరారెడ్డి, శ్రీ వెంకట రత్నంనాయుడు, శ్రీ సూర్యారావుగారు పాల్గొన్నారు· అధ్యక్షా నేను అనుకున్నాను, ప్రతిపక్ష నాయకులు, ప్రతిపక్షాల నుండి మాట్లాడిన వారు చక్కటి సలహాలు యిచ్చి, పటిష్టవంతమైన సలహాలు యిచ్చి యాక్టును ఎమెండ్‌మెంట్స్ తీసుకువస్తారని అనుకున్నాను· దురదృష్టవశాత్తు అది జరగలేదు· అంతే కాకుండా మాట్లాడిన ప్రతి ఒక్కరు అసెంబ్లీ జరగడానికి ముందు ఆర్డినెన్సు ఎందుకు తీసుకువచ్చారని అడిగారు· ఈ ఎమెండ్‌మెంట్‌ను ఆర్డినెన్సు ద్వారా తీసుకువచ్చే నాటికి ఈ అసెంబ్లీ ఎప్పుడు జరిగేదీ తెలియదనేది అందరికీ తెలిసిన విషయమే· అదే విధంగా నేను ఎలక్షన్ ప్రోగ్రామ్ కూడా ఫిక్స్ చేసుకోవడం జరిగింది· దానివల్ల రాబోయే ఎలక్షన్స్‌లో, ఈ ఎమెండ్‌మెంట్ తీసుకువచ్చి, యాక్టు ప్రకారం ఎన్నికలు జరపాలని అనుకున్నాము· ప్రతిపక్షాల వారికి అన్నీ కుణ్ణంగా, బాగా తెలుసు· ఏప్రిల్ 30 లోపల ఎలక్షన్స్ జరుగుతాయని వారికి తెలుసు· అయినా పచ్చకళ్లద్దాలు పెట్టుకొని, లోకం అంతా పచ్చగా వుందని అనుకున్నట్లు, తెలిసినా కూడా పోల్ షెడ్యూల్ యిస్యూ చేసిన తరువాత కూడా, యింకా ఎలక్షన్స్ పెట్టడం లేదంటూ ప్రభుత్వాన్ని శంకించడం న్యాయం కాదు· నా దగ్గర డేట్స్ అన్నీ వున్నాయి అధ్యక్షా· Appointment of Election Officers 21.3.1991; Issue of notification for conduct of elections 31.3.1991; Last date for receipt of nominations 5.4.1991; Scrutiny of nominations 6.4.1991; Withdrawal of nominations 7.4.1991; Date of Poll to the Committee of Primary Society 22.4.1991; Declaration of Results 23.3.1991; and Election to the Office of the President 30.4.1991. ఈ రకంగా డేట్సు యివ్వడం జరిగింది·

Sri P. Nageswara Rao:- Since he has gone on record, will he stick up to it?

శ్రీ యస్· యతిరాజారావు:- ఎలక్టోరల్ రోల్స్ మీరు పంపించారా? సమాధానం చెప్పమనండి· ఎలక్షన్ ఆఫీసర్స్‌ను ఎపాయింట్ చేశారా? ఏదైనా ఒక సొసైటీ పేరు చెప్పమనండి·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– ప్రతి ప్రైమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీకి ఎలక్షన్ ఆఫీసర్స్‌ను ఎపాయింట్ చేయడం జరిగింది· మరలా వెరిఫై చేసుకొని అడగండి· నాకు అభ్యంతరం లేదు·

శ్రీ కె· విద్యాధరరావు:– ఎలక్షన్ ఆఫీసర్స్‌ను ఎపాయింట్ చేసే ముందు ఎలక్టోరల్ రోల్స్ పబ్లిష్ చేయవలసి వుంటుంది· పబ్లిష్ చేశారా?

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– వారు చెప్పింది నాకు అర్థం కాలేదు· దీస్ ఈజ్ ది ప్రోగ్రామ్· దీని ప్రకారం ఎలక్షన్స్ జరుపుతామని హౌస్‌లో చెప్పిన తరువాత మరలా జరుపుతారా అంటే యింత కంటే ఎక్కువ ఏమీ చెప్పగలము? నాకు అర్థం కాలేదు· ఎలక్షన్స్ ఫార్మాలిటీస్‌ను ఫుల్‌ఫిల్ చేస్తున్నాము· ఈ ప్రోగ్రామ్ ప్రకారం జరపాలని ఎలక్షన్ ఆఫీసర్స్‌ను ఎపాయింట్ చేశాము·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– ఈ ప్రోగ్రామ్‌ను చిత్తశుద్ధితో అమలు జరుపుతారా?

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుండబట్టే, ఈనాడు, ఈ సభలో డేట్స్ అనౌన్స్ చేయడం జరిగింది· ఎలక్షన్స్ అంటే మీకు భయం· మాకు ఎందుకండీ·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్· ఎలక్షన్ డేట్ 22·4·1991 అని ప్రకటించారు· ఎలక్షన్స్‌కు 45 రోజుల ముందు ఎలక్టోరల్ లిస్టును పబ్లిష్ చేయాలి· ఇంతవరకు ఎక్కడా పబ్లిష్ చేయకుండా, ఈనాడు ఈ ప్రోగ్రామ్ యిచ్చారు· ఇది చట్టనేరం· మీ చట్టం తీసి చూసి చెప్పండి· He has piloted the Co-operative Bill and he should be aware of what he is piloting. He has announced the programme of elections. But, 45 days before the conduct of poll, electoral list has to be published. I want a categorical statement from the Minister since he has announced the date. Are the electoral lists published? దయచేసి సమాధానం చెప్పాలి·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– ప్రతిపక్షానికి ఈ ఎలక్షన్‌పైన ఎంత శ్రద్ధ వున్నదీ ఈ ఒక్క విషయాన్ని బట్టి అర్థం అవుతున్నది· గతంలో 45 రోజులు వుంటే ఇప్పుడు 30 రోజులు అని వచ్చిందనేది తెలుసుకోకుండా ప్రస్థావించడం న్యాయం కాదు అధ్యక్షా·

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, పోగ్రామ్ విషయంలో....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతి విషయానికీ డీవియేట్ కాకండి. నా మాట వినండి. ఇందులోని ఎమెండ్‌మెంట్స్‌కు, ఎలక్షన్స్‌కు సంబంధం లేదు. అయినప్పటికీ కోఆపరేటివ్ సొసైటీస్ విషయం వచ్చింది కనుక, సభ్యులు అడిగారు కనుక మినిష్టర్‌గారు సమాధానం చెప్పారు. ఇందులో ఎలక్షన్స్‌కు సంబంధించిన ప్రొవిజన్ లేదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఇందులో, ఈ పోగ్రామ్‌లో ఒక అతి రహస్యం యిమిడి వున్నది. చట్టవిరుద్ధంగా పోగ్రామ్ చేసినట్లయితే ఎవరయినా కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తీసుకువస్తే, 'మేము హృదయ పూర్వకంగా ఎన్నికలు జరిపించేవారము. కానీ కోర్టు నుండి స్టే ఆర్డర్ వచ్చింది, ఏమి చేయాలి' అంటూ తప్పించుకోవడానికి ఈ రహస్యం అంతా జరుగుతున్నది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- విఠల్‌రెడ్డిగారు, అంతగా తప్పించుకో వలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఏమి వున్నదండీ?

శ్రీ యన్. యతిరాజారావు:- ఇదంతా సుప్రీంకోర్టుకు చూపించ డానికి ఎత్తు తప్పితే ఇవి సరిఅయిన ఎన్నికలు కావు. ఇంతవరకు ప్రక టించబడలేదు అని మరొకసారి చెబుతున్నాను. ఒక్క సొసైటీ పేరు చెప్పండి. ఏ ఆఫీసర్‌ను పంపించారు? ఎలక్టోరల్ రోల్ ఏ సొసైటీకి పంపించారు? కనీసం పత్రికల్లో, రేడియోల్లో, ఎక్కడయినా వచ్చిందా?

శ్రీ కె. విద్యాధరరావు:- ఈరోజు 21, రేపు 22వ తారీకు. వచ్చేనెల 22న ఎలక్షన్స్ అని అన్నారు. ఇంతవరకూ ఎక్కడా ఏమీ లేదు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- మీ సొసైటీలో ఏమి జరుగుతుందో ఒక్క సారి కనుక్కొని వచ్చి అడగండి.

Sri K. Vidyadhara Rao:- This is only to fool the Supreme Court, to mislead the Supreme Court this Government is saying this. It is not with the intention to hold the elections ఇంతవరకు ఎలక్టోరల్ రోల్స్ ఎక్కడా తయారు కాలేదు ౬౦ రోజుల ముందు పబ్లిష్ కావాలి. వచ్చే నెల

22న పోలింగ్ అన్నారు. ఈరోజు మార్చి 21. అంటే రేపు పబ్లిష్ చేస్తున్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ ఎమెండ్‌మెంట్స్‌లోని ప్రొవిజన్స్‌కు ఎలక్షన్స్‌కు సంబంధంలేదు. కోఆపరేటివ్ సబ్జెక్టు వచ్చింది కనుక మినిష్టర్‌గారు చెప్పారు.

శ్రీ కె. విద్యాధరరావు:- మినిష్టర్‌గారు వాలంటరీగా యిన్‌ఫర్‌మేషన్ యిచ్చారు.

Mr. Dy. Speaker:- Don't take my lenience as my weakness.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు లాయర్ అయి వుండీ, ఈ విధంగా చట్టాన్ని కించపరచడం న్యాయమా అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇందులో తప్పు ఏమి వుంది? ఈ ఎమెండ్‌మెంట్స్‌లో ఎలక్షన్స్ విషయం వుందా?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక విషయం మనవి చేస్తున్నాను. పాత యాక్టు ప్రకారం ఎన్నికలు జరిపిస్తారా? ఎమెండ్‌మెంట్ ప్రకారం ఎన్నికలు జరిపిస్తారా? పాత యాక్టు ప్రకారం ఎన్నికలు జరిపిస్తే సాఫీగా జరుగుతాయి. ఎమెండ్‌మెంట్ ప్రకారం ఎన్నికలు జరిపిస్తామంటే, గవర్నర్‌గారి అసెంట్ కావాలి. తప్పక వారి అసెంట్ కావలసి వుంటుంది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- ఎలక్షన్స్ జరిగేనాటికి ఏ చట్టం అమల్లో వుంటే ఆ ప్రకారం ఎలక్షన్స్ జరుగుతాయి. ఇంకో చట్ట ప్రకారం జరగడానికి ఏ విధంగాను వీలు వుండదు అధ్యక్షా. ఇంత చిన్న విషయం [illegible] రెడ్డిగారికి చెప్పడానికి చింతిస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈ బిల్లు పాస్ కావాలి. గవర్నర్‌గారి అసెంట్ కావాలి. నామినేషన్ ఫైల్ చేయాలంటే 30 రోజుల ముందే ఎలక్టోరల్ రోల్ నోటిఫై చేయాలి కదా. It is only to show to the Supreme Court that you are abiding by the decision of the Supreme Court, you are bringing this Act. Everybody knows it.

శ్రీ కె· విద్యాధరరావు:– ఏ చట్టప్రకారం ఎలక్షన్ జరుగుతుందనేది, నోటిఫికేషన్ పబ్లిష్ చేసే రోజుకు మీరు నోటిఫై చేయాలి· ఈరోజు క్రొత్త యాక్టు తెస్తున్నారు· ఇంకా గవర్నర్ ఆమోదం పొందవలసి వుంది· 22·4·1991 నాడు ఎలక్షన్స్ అని అన్నారు· అప్పుడు ఎలక్షన్స్ జరప దలచుకుంటే పాత చట్ట ప్రకారమే జరపవలసి వుంటుంది· క్రొత్త చట్ట ప్రకారం జరుపుతే చెల్లదు· రూల్స్ ఏమిటో చెప్పమనండి·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– నేను న్యాయశాస్త్రం చదువుకోలేదు అధ్యక్షా· కానీ కొంచెం కామన్‌సెన్సుతో ఆలోచిస్తే ఆర్డినెన్సు వుంది, ఆర్డినెన్సు పెన యిదంతా జరుగుతోంది· ఆరు నెలల్లో ఆర్డినెన్సు చట్టం చేయాలని, సభ ఆమోదం పొందాలని వుంది· అప్పుడు అది చట్టం అవుతుంది· It is equal to law. ఇంత చిన్న విషయం సాగదీయడం ఏమిటో అర్థం కావడం లేదు·

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్· ఆర్డినెన్స్ నం· 10 ఆఫ్ 1990, ఆర్డినెన్సు నం· 5 ఆఫ్ 1991, ఈ రెండు ఆర్డినెన్సులను జారీ చేయవలసిన అవసరం ఎందుకు వచ్చిందనేది ప్రత్యేకంగా రీజన్సు యిస్తూ స్టేట్‌మెంట్ జారీ చేశారు· అందులో ఎక్కడా ఎలక్షన్స్ గురించి కాని, శాసనసభ సమావేశాలు లేవు కనుక ఆర్డినెన్సు చేయవలసి వచ్చిందని ఎక్కడా లేదు· ఆ విషయమే ప్రస్తావించ లేదు· దీనికి ముందే బిల్లు యాక్టు కాలేదు· ఆర్డినెన్సు జారీ చేసేనాటికి ఎలక్షన్స్ దృష్టిలో లేవు· హోగ్వామ్ మాత్రం పెట్టుకున్నారు· అది ఎవరికీ ప్రకటించలేదు· మీ సియోజకవర్గంలో ఎవరిక్కైనా ఈ విషయం తెలుసా, సభాపతిగారూ· ఎవరికీ తెలియకుండా ఈ విధంగా చేయడంలో ఔచిత్యం ఏమిటి? ఇది తీవ్రంగా ఆలోచించవలసిన విషయం· ఇదంతా పూర్తిగా చట్టాన్ని అడుగుకు పాతాళానికి అణగద్రొక్కి, వారి యిష్టానిష్టాల ప్రకారం నడుపుకునే పద్ధతి· ఇది కూడా సరి అయినది కాదు·

6·20 సా· శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– అధ్యక్షా, నేను గౌరవ సభ్యులకు ఒకటి మనవి చేసేది· నేను ఈవేళ మీకు డేట్సు ఇచ్చాను· రేపు మీరు వెరిఫై చేసుకుని దాని ప్రకారం జరుగుతోందో లేదో అడగండి· ఒకవేళ నేను చెప్పినది తప్పు అయితే క్షమాపణ చెప్పడానికి సిద్ధముగా ఉంటాను·

శ్రీ ఎం· ఓంకార్:– కోపరేటివ్ ఎన్నికలు అంటే జనరల్ ఎన్నికలతో సమానంగా ఉంటుంది· ఈవిధంగా ఎవరూ కూర్చోరు·

చట్టబద్ధ తీర్మానములు: 1991, అం·ప్ర· 21 మార్చి, 1991· 151
సహకార సంఘాల (సవరణ) బిల్లు·

·సి· దివాకరరెడ్డి:– యతిరాజారావుగారు చెప్పారు· ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత లోన్సు ఇవ్వలేదు అన్నారు· అది సరి కాదు· 1989–90వ సంవత్సరంలో షార్టు టరమ్ లోన్సు క్రింద 359·33 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది· లాంగు టరమ్ లోన్సు క్రింద కూడ 10413 కోట్లు ఇవ్వడం జరిగింది· 1990–91లో షార్టు టరమ్ లోన్సు క్రింద 144·88 ఇవ్వడం జరిగింది· అట్లాగే అధ్యక్షా, లాంగు టరమ్ లోన్సు క్రింద 77·10 ఇవ్వడం జరిగింది· తప్పకుండా కొంత తక్కువ జరిగింది· అయితే అది ఎందుకు జరిగింది అంటే మరి సెంట్రల్ గవర్నమెంటు ఆ పది వేల రూపాయలు లోపు బాకీలు మాఫీ ఎనౌన్సు చేసిన దానివల్ల ఏర్పడినటువంటి అనిశ్చిత పరిస్థితుల వల్ల తక్కువ జరిగిన మాట వాస్తవమే· ఇందాక మిత్రులు చెప్పారు· చాల మంది మిత్రులు అడిగారు ఈ రిబేటు ఇవ్వడం లేదని అన్నారు· దురదృష్టము, మరి వారు ఎందుకు తెలుసు కోలేదో నాకు అర్థము కాలేదు· మరొక మారు నేను స్పష్టముగా చెబుతున్నాను· 89–90కి రిబేటు ఇవ్వడం జరిగింది· జీ·ఓ· నంబరు కూడ మీకు కావాలి అంటే ఇస్తాను· 10·96 కోట్ల రూపాయలు కూడ దాని క్రింద మేము ఇవ్వడం కూడ జరిగింది· జీ·ఓ· నంబరు ఎం·ఎస్· 203 డేటెడ్ 10–3–1991·

శ్రీ కె· విద్యాధరరావు:– మీరు జీ·ఓ·లు ఇచ్చినా మీ అధికారులు మీ ఆదేశాలు ఇంప్లిమెంటు చేయడం లేదు· ఇంతవరకు లాస్టియర్‌ది ఎడ్జస్టు జరగలేదు·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– అధ్యక్షా, ఇది ఏమీ వారి మాదిరి అల్లా టప్పా గవర్నమెంటు కాదు ఒక తూరి జీ·ఓ· ఇచ్చిన తరువాత ఇష్యూ అయి తీరుతుంది· కాబట్టి మీరు ఏమి బాధ పెట్టుకోకూడదు· రాబోవు రోజులలో మేము అది ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను· అంతేకాకుండా యతిరాజారావుగారు మాట్లాడుతూ సి·ఎస్· శాస్త్రిగారి కమిటీ సంగతి ఏమిటి అన్నారు· మేము ఎక్కడా కూడ సింగిల్ విండో సిస్టాన్ని రద్దు చేయాలని మేము ఎక్కడా చెప్పలేదు· దాంట్లో కొన్ని లోపాలు ఉన్నాయి· దానిని ఏ రకంగా పటిష్టం చేయాలి అని మీరు కొన్ని సూచనలు చేయండి అని అడగడం జరిగింది తప్ప దానిని రద్దు చేయాలనే ఉద్దేశంతో మాత్రం ఈ కమిటీని వేయడం జరగలేదు· అతి తొందరలో దాని రిపోర్టు కూడ బహుశ: ఇస్తారనే ఆశ ఉన్నది· ఇండ్లెరెక్టు ఎలక్షన్ సిస్టమ్ ఏమి సిస్టమ్ అనీ

వారు ప్రశ్నించడం కూడా జరిగింది. మిగతా గౌరవ సభ్యులు అందరు కూడ ప్రశ్నించారు. గతములో ఈ తెలుగుదేశం ప్రభుత్వం కూడ ప్రయిమరీ ఎపెక్సు సొసైటీలకు మాత్రమే ఇండైరెక్టు ఎలక్షన్సు పెట్టారు. సెంట్రల్ బ్యాంకులకు వచ్చేవరకు అది ఇండైరెక్టు. అది ఏమిటి? ఈ ద్వంద పరిపాలన ఏమిటి? అన్నిటికి ఇండైరెక్టుగానే పెట్టవలసినది. అధ్యక్ష, నేను మీకు చెబుతున్నాను. మీకు తెలియని విషయంకాదు. మీరు గతములో ఈ సింగిల్ విండో సిస్టములో ఎక్కడో ఒక చోట అనుభవము కొంత వరకు వచ్చే ఉంటుంది. పార్టిసిపేషన్ కూడ ఉండే ఉంటుంది. స్పష్టంగా ఒకటి అడుగుతున్నాను. అయ్యా ఈ సింగిల్ విండో సిస్టమ్ వచ్చిన తరువాత ఎంత తొందరలోనే ప్రాణ నష్టాలు జరిగాయో ఒకసారి ఆలోచన చేయండి. ఆ గ్రామంలో సొసైటీలను పదివేలు జనాభా ఉంటే 25 వేలు, 15 వేలు ఓటర్లను చేర్చిన సంఘటనలు ఉన్నాయి. ఆ రకంగా కాకుండా ఇండైరెక్టుగా అయితే ఈ రకంగా వారుడ మెంబర్సు ఆ రకంగా ఎలక్టు చేసుకుంటే బాగుంటుంది అనే ఉద్దేశంతో ఈ పద్ధతి పెట్టడం జరిగింది. స్వేచ్ఛగా అక్కడ ఉన్నటువంటి ప్రజలకు సరి అయినటువంటి ఓటింగు హక్కు ఉండాలి అనే ఉద్దేశంతో ఈ సిస్టాన్ని మేము పెట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. అట్లాగే స్త్రీల విషయం వచ్చేటప్పటికి గుండెమీద చెయ్యి వేసుకుని చెప్పమనండి ఈ కోపరేటివ్ సెక్టారులో ఎంతమంది స్త్రీలు ఉన్నారో చెప్పమనంది. ప్రతీదానికి స్త్రీల ప్రాతినిధ్యం పెడుతున్నాము. సహకార రంగంలో వారికి తగిన ప్రాతినిధ్యం దొరకడంలేదు. అందరిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఇద్దరిని నామినేట్ చేయాలి అనేటటువంటి విధానాన్ని కూడ మేము ప్రవేశపెట్టడం జరిగింది. అట్లాగే మరి ఇందాక రెండు టరమ్సునకన్న ఎక్కువ ఉండడంవల్ల అవినీతిపాలు అవుతుందని ఓంకార్‌గారు అన్నారు. అది సరి అయినది కాదు. మిగతా చోట్ల కూడా ఎం.ఎల్.ఏలు ఎన్నో మార్లు ఉంటున్నారు, రెండు మూడు టరమ్సు ఉంటున్నారు, అట్లా ఉన్నవారందరు అవినీతిపరులేనా? కాబట్టి దానికి పెద్దగా ఆలోచన చేయవలసిన అవసరంలేదు.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్ష, నేను అనని మాటలు అన్నానని వారు అంటున్నారు. తమ సొత్తేనా అని నేను అన్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– మంచి చెడు అనేది ప్రతిచోట ఉంటుంది. అందువల్ల దయచేసి ఈ బిల్లును మీరందరు సమర్థించాలని, పాస్‌చేయాలని సవినయముగా మరొకసారి మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్· యతిరాజారావు:– ప్రభుత్వము ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక బిల్లును ఉపసంహరించుకుంటుందా అని మరొకసారి అడుగుతున్నాను·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– ఈ బిల్లును ఉపసంహరించుకోవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎన్· యతిరాజారావు:– సరే, ఐదున్నర శాతం రిబేటును గురించి ఏమి చెప్పారు? ఇంతవరకు అది ఫీల్డులోనికి పోలేదు· ఇంతవరకు అది ప్రజలలోనికి పోలేదు·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– వెళ్లకుంటే మేము వెంటనే వెళ్లేటట్లు చర్య తీసుకుంటాము·

శ్రీ ఎన్· యతిరాజారావు:– ఇండెరెక్టు ఎలక్షను అని అన్నారు· ప్రొసీజరు ఏమీ చెప్పలేదు· ఆ సొసైటీ పరిధిలో ఉండే మెంబర్లు అంతా ఎన్నుకోడానికి అర్హులా? కాన్సిట్యుయన్సీ చేస్తారా? డివిజన్ చేస్తారా?

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– డివిజన్‌చేసి డివిజన్ ప్రకారం వారు కొన్ని లర్ను ఎన్నుకోబడతారు· తరువాత అధ్యక్షులను ఎన్నుకుంటారు·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, ఈ ఐదున్నర శాతము ఇంటరెస్టు రేటు టి·ఓ· ఇష్యూ చేశాము అన్నారు· తరువాత పది కోట్లు అన్నట్లు నాకు వినిపించింది· లాస్టియర్ 1989–90కి రైతులు రుణాలు కట్టేశారు· దాని ప్రకారం ప్రభుత్వానికి ఎన్ని కోట్లమేరకు ఇన్‌వాల్యుమెంటు ఉంది? మీరు ఎడ్జస్టుమెంటు ఎంతచేశారు? ఈ సంవత్సరం ఎంత చేయడానికి మీరు ఆదేశాలు ఇచ్చారు·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– అధ్యక్షా, నేను ఇందాకనే స్పష్టంగా చెప్పాను· 10·96 కోట్ల రూపాయలు 1989–90కి జి·ఓ· కూడ ఇష్యూ చేయడం జరిగింది· అది ఎక్కడ ఇంప్లిమెంటు కాకపోతే అక్కడ ఇంప్లిమెంటు అయ్యేటట్లు చేస్తాను·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, యీనాడు మహిళలకు ఎక్కడా 6·30
ప్రాతినిధ్యము లేదు కాబట్టి యీ కోఆపరేటివ్ బిల్లుద్వారా మహిళలకు సా·
ప్రాతినిధ్యము కల్పిస్తున్నామని మంత్రిగారు చెబుతున్నారు· ఇపుడు యీ
మహిళలను యిందులో వేయాలనుకున్నపుడు వారిని నామినేట్ చేస్తున్నారా?

లేక రిజర్వేషన్స్‌పెట్టి ఎన్నికలు జరుపబోతారా? మీరు ఇద్దరు మహిళలను ఎంపిక చేయాలని చూస్తున్నారు· కాని ముగ్గురు మహిళలకు ఎంపికచేసి వేసుకోమని మేము చెబుతున్నాము· కాని యీ ముగ్గురిని కూడా కోఆప్ట్ చేసుకునే పద్ధతి ప్రకారంచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– ఇపుడు మహిళలను కోఆప్ట్ చేసుకోవాలంటే ఎవరూ ముందుకు రావడంలేదు కాబట్టి, ఎన్నికలలో కూడా వారు పాల్గొన డానికి ఆసక్తిచూపనందువల్ల యీ ప్రభుత్వం ఎవరెవరిని కావాలనుకొంటారో వారిని వేయలేని పరిస్థితి వస్తున్నది కనుక ఇపుడు ఇన్‌డైరెక్టు ఎలక్షన్స్ కాకుండా, డైరెక్టు ఎలక్షన్సు కాకుండా యీ మహిళలను వేసుకోవాలను కున్నపుడు ఏవిధంగా చేస్తే మంచిదో ఆ విధంగా చేసాము కాబట్టి కోఆప్షన్ పద్ధతినే పెట్టాలో, వేరొక విధంగా చేయాలో ఆలోచించి చేస్తామని మనవి చేస్తున్నాను·

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్ష, నా నియోజకవర్గంలోని చెన్నారావుపేట విశాల సహకారం సంఘం విషయంలో నేను యిదివరలో యీ సభలోచెప్పి ఉన్నాను· ఆ సంఘ విషయంలో మంత్రిగారు ఏమి చర్యతీసుకుంటారో తెలపాలని కోరుతున్నాను·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– మా సహకార శాఖ సెక్రటరీగారితో సంప్ర దించి ఏది మంచిదో అది చేస్తామని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎం· ఓంకార్:– చేస్తామంటే ఎన్ని రోజులలో చేస్తారు?

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– అతి తొందరలో పూర్తి చేస్తాను·

శ్రీ వి· నాగేశ్వరరావు:– అధ్యక్ష, తెలుగుదేశం వారికి, ప్రతిపక్షాల వారికి ఏమీ లేకుండా దొడ్డిదారిన యీ కోఆపరేటివ్ సొసైటీలను నింపడానికి గాను యీ నామెనేషన్ పద్ధతి మహిళలకు పెడుతున్నారు· ప్రజలనుంచి ఎన్నిక జరిగిన తరువాత మహిళలకు ప్రాతినిధ్యము యిచ్చి ఎన్నికల-తరువాత వారిలో నుంచి యీ మహిళలను తీసుకుంటే బాగుంటుంది· అంతేకాకుండా కొంతమంది మహిళలకు కూడా యీ కోఆపరేటివ్ సోసైటీలలో ప్రెసిడెంట్లుగా రావడానికి రిజర్వేషన్స్ పెడితే కూడా బాగుంటుందని మనవిచేస్తున్నాను·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– కోఆపరేటివ్ సొసైటీలలో మహిళలు పని చేయడానికి ఎవరూ ముందుకు రావడంలేదు కాబట్టి యీ సహకార సంఘాలలో మహిళలను నామినేట్ చేయడానికి ప్రొవిజన్ కల్పించామని మనవి చేస్తున్నాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా, నేను ఒక ముఖ్యమైన పాయింటు యిక్కడ రైజ్ చేయదలచుకున్నాను· మంత్రిగారేమో ఎన్నికల పోస్ట్పోన్ చేసారు· ఈ ఎన్నికలు జరపాలంటే దానికి రూల్సు కావాలి కదా? యాక్టులో ప్రొవిజన్ ఉంటేనే రూల్సు ఫ్రేమ్ చేయడం జరుగుతుంది· దీనికి సంబంధించిన రూల్సు యీ ఎసంబ్లీలో పెట్టాలి· అట్లాగ మంత్రిగారు పెట్టలేదు· రూల్సు లేకుండా ఎలక్షన్స్ జరుపుతున్నారా? అసలు దీనికి రూల్సు ఉన్నాయా, లేదా చెప్పాలని కోరుతున్నాను·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– అధ్యక్షా, వీటికి సంబంధించిన రూల్సును యిష్యూ చేయడం జరిగింది· కావాలంటే వారికి అందజేస్తాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – ఇపుడు ఒక యాక్టుకు సంబంధించిన రూల్సును ఎసంబ్లీలో కొన్ని నెలల తరువాత పెట్టడం జరుగుతోంది కదా?

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– అధ్యక్షా, యీ ఎలక్షన్స్ అనేవి ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించినవి· ఎలక్షన్స్ పోస్ట్పోన్ము యీ ఎసంబ్లీ ముందు పెట్టవలసిన అవసరంలేదు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అంటే మంత్రిగారు చెప్పేది అసలు రూల్సు ఫ్రేమ్ చేయకుండానే ఎలక్షన్స్ పోస్ట్పోన్ము యిష్యూ చేసారంటారా?

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– వీటికి సంబంధించిన రూల్సు పెట్టడం అనేది ప్రభుత్వమునకు మాన్‌డేటరీ కాదు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా, తమర్నైనా మా రెస్క్యూకు రావాలి· అసలు రూల్సు పెట్టనక్కరలేదని మంత్రిగారు అంటున్నారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రూల్సు ఇదివరకే ఫ్రేమ్ అయి ఉంటాయి· కాని యీ రూల్సు మూడు నెలల తరువాత, 6 నెలల తరువాత ఎసంబ్లీకి పంపుతారు· అది ఆనవాయితీగా వస్తున్నదే కదా·

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– కావాలంటే రేపే రూల్సు సభ్యులకు అంద జేస్తానని చెబుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, మంత్రిగారు రూల్సును రేపు సర్కులేట్ చేస్తామంటున్నారు. అంటే రూల్సు యింకా తయారు కాలేదని అర్థం చేసుకోవాలా?

6.40 సా. శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. ఎన్నికల ప్రోగ్రామ్ మంత్రిగారు ప్రకటించారు. ఈ ఎన్నికలు చట్టప్రకారం ఇల్లీగల్. ఎన్నికల ప్రోగ్రాము చట్టప్రకారం ప్రకటించాలి. కాబట్టి నేను కోరేది ఏమిటంటే నాకు నమ్మకం లేదు, అడ్వకేట్ జనరల్‌గారిని అసెంబ్లీకి పిలిపించి వారి సలహా తీసుకోవలసిన అవసరం ఉంది. అప్పుడే ఎన్నికల తేదీలు ప్రకటించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ విషయం ఈ బిల్లులో లేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– సహకార సంఘాల రుణాల గురించి, వడ్డీ గురించి చెప్పారు. అయ్యా, ఈ రద్దుకు మీరు ఏ రకమైన మార్గదర్శక సూత్రాలు అవలంబించారు రాష్ట్రం మొత్తం మీద. మేము విన్నది ఏమిటంటే 1986 అక్టోబరు 2 వరకు ఉన్న అప్పులను 1986 తరువాత 1989 తరువాత – ఈ మూడు సంవత్సరాలలో ఏ రెండు సంవత్సరాలు అయినా దెబ్బతిన్న ప్రాంతములో ఉంటే వాటికి తప్పనిసరిగా వర్తింప చేయాలని కేంద్ర ప్రభుత్వం గైడ్‌లైన్స్ అని మాకు తెలుసొంది. ఈ మేరకు ఖమ్మం జిల్లాకు సంబంధించి ఒక విజ్ఞాపనపత్రం పంపాము. ఇప్పుడు ఆ రకమైన గైడ్‌లైన్స్ ఈ రాష్ట్రములో ఏ జిల్లాల్లో అయినా వర్తింప చేశారా? దీనివల్ల ఏ రకమైన ఎన్ని బకాయిలు రద్దయ్యాయి? ఎంత రద్దయ్యింది? ఎంత మంది బెనిఫిషియరీస్‌కి లాభం జరిగిందో ఆ వివరణ ఇవ్వగలరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దాని గురించి గవర్నమెంట్ ఒక స్టేట్‌మెంట్ చేస్తాము అన్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ఉంటే చెప్పమనండి లేకపోతే లేదు.

శ్రీ వి. నాగేశ్వరరావు:– నెను ఒక విజ్ఞప్తి గవర్నమెంటుకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి చేయదలచుకొన్నది రఫ్‌షాడ్‌గా ఏదో ఎట్లాగా మెజారిటీ

ఉందనే అభిప్రాయముతో పాస్ చేసుకొనే వైపు పోకుండా ప్రజాస్వామ్య యుతంగా మా కోర్కె, కనీసం సెలక్ట్ కమిటీకి పంపడానికి మీరు యిష్ట పడతారా అని విజ్ఞప్తి చేస్తున్నాను····

(ఇంటరప్షన్స్)

పోగాల్టం దాపరించిన వారు కనరు వినరు అని – మేము సలహా యిస్తున్నాము సెలక్ట్ కమిటీకి పంపిస్తారా?

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· విద్యాధరరావు:– మేము పదే పదే విజ్ఞప్తి చేసినప్పటికి కేవలం వారికి మెజార్‌రిటీ ఉందని సిన్నటివరకు ఒకటి చెప్పి ఈవేళ వారికి అనుకూలంగా చేసుకోవాలని, కేవలం అధికారం హస్తగతం చేసుకోవాలని ఈనాడు సుప్రీం కోర్టు తీర్పును కూడా వయిలేట్ చేస్తూ, కంటెప్ట్ ఆఫ్ ది కోర్ట్‌గా వ్యాకోర్టు డెసిషన్ తెచ్చినా వయిలేట్ చేస్తూ అమెండ్‌మెంట్స్ తీసుకువస్తూ కేవలం వ్యవస్థను అభివృద్ధి చేయడం కోసం కాకుండా ఈ సంస్థలను అన్నిటిని హస్తగతం చేసుకోవాలని వారికి అనుకూలంగా ఉండాలని ఈ దౌర్భాగ్య వైఖరి అవలంబిస్తున్నందుకు మా పార్టీ తరఫున మేము వాకౌట్ చేస్తున్నాము·

(తెలుగుదేశం పార్టీ గౌ· సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ పి· నాగేశ్వరరావు:– ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే బిల్లు తీసుకు వచ్చి దొడ్డి దారిని రావడానికి ప్రయత్నం చేస్తున్నందుకు మేము మా పార్టీ తరఫున దీనికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాము·

(సి·పి·ఐ· పార్టీ గౌ· సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అప్రజాస్వామికంగా తమకు బ్యూటల్ మెజారిటీ ఉందని ప్రతిపక్ష పార్టీలు చేసిన కనీస సూచనలను అయినా ఆమోదించనందుకు ఈ బిల్లు చట్టం కావడానికి మేము భాగస్వాములం కామని చెపుతూ ప్రభుత్వం వైఖరికి నిరసనగా మా పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము.

(సి·పి·ఎమ్· పార్టీ గౌ· సభ్యులు వాకౌట్ చేశారు)

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. నర్సిరెడ్డి:- నిరసన తెలుపుతూ ఉన్నారు అంటే కొంచెము ఆ సీరియస్‌నెస్‌ని గమనించాలి. ఎందుకు తెలుపుతారు? గవర్నమెంట్ విప్‌లకు తెలియదా - ఏదో పాస్ చేసుకుందాము అంటారు. సభ్యులకు తెలిసినా తెలియకపోయినా విప్‌లకు తెలియాలి కదా! ఇది చాలా విచారకరం. చివరి నిముషం వరకు మాకు అవకాశం ఉంటుంది. వారు ఎన్నికల బోగ్గాము ఎనౌన్స్ చేశారు. కాని ఈరోజు వరకు రూల్స్ ఫ్రేమ్ చేసిన స్థితి లేదు చేస్తే మాకు కాపీ చూపించే వారు కదా! వారికి ఏదో మెజారిటీ ఉంది మేము మా అధికారములో పెట్టుకుంటాము అంటే అది ప్రజాస్వామ్యాన్ని వమ్ము చేయడం అవుతుంది. దీనికి నిరసన తెలుపుతూ నేను కూడా నా పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాను.

(వాకౌట్ చేశారు)

శ్రీ ఎం. ఓంకార్:- అప్రజాస్వామికమైనటువంటి, అభివృద్ధి నిరోధకమైనటువంటి, కక్ష సాధింపు దృష్టితో చేయబడ్డ ఈ బిల్లును కనీసం సెలక్ట్ కమిటీకి పంపడానికి కూడా అంగీకరించనందుకు తీవ్రంగా నిరసిస్తూ, ఈ బిల్లును వ్యతిరేకిస్తూ నేను వాకౌట్ చేస్తున్నాను.

(వాకౌట్ చేశారు)

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:- ఇవన్ని మన దగ్గర నేర్చుకున్నవే.

శ్రీ వి. కృష్ణమూర్తి:- అయ్యా ఇప్పుడయినా అవకాశం ఇవ్వండి మాకు.

Mr. Dy. Speaker:- Now; the question is:

"That this House disapproves the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Ordinance, 1990 (Andhra Pradesh Ordinance No. 10 of 1990) promulgated by the Governor on 6th December, 1990."

(PAUSE)

The Statutory Resolution was negatived.

Mr. Dy. Speaker:- Now, the question is:

"That this House disapproves the Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 1991 (Andhra Pradesh Ordinance No.5 of 1991) promulgated by the Governor on 4th March, 1991."

(PAUSE)

The Statutory Resolution was negatived.

Sri J.C. Diwakara Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1991 be taken into consideration."

Mr. Dy. Speaker:- Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1991 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

(CLAUSE 2 TO 6)

Mr. Dy. Speaker:- There are no amendments to Clauses 2 to 6. Now, the question is:

"That Clauses 2 to 6 do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 6 were added to the Bill.

CLAUSE 1

Sri J.C. Diwakara Reddy:- Sir, I beg to move:

"That in Clause 1 for '(Amendment)' substitute '(Second Amendment)'."

Mr. Dy. Speaker:- Motion moved. Now, the question is:

"That in Clause 1 for '(Amendment)' substitute '(Second Amendment)'."

(PAUSE)

The motion was adopted and the amendment was carried.

Mr. Dy. Speaker:- Now, the question is:

"That Clause 1, as amended, do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

ENACTING FORMULA AND LONG TITLE

Mr. Dy. Speaker:- There are no amendments to Enacting Formula and Long Title. Now, the question is:

"That the Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and the Enacting Formula and Long Title were added to the Bill.

Sri J.C. Diwakara Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1991 be passed."

Mr. Dy. Speaker:- Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1991 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

చట్టబద్ధ తీర్మానము

1990, ఆంధ్రప్రదేశ్ వేతనములు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) ఆర్డినెన్సు (1990 సం·పు 9 నెం· ఆం·ప్ర· ఆర్డినెన్సు)

Sri M. Omkar:- I beg to move:

"This House disapproves the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualification (Amendment) Ordinance, 1990 (Andhra Pradesh Ordinance No. 9 of 1990) promulgated by the Governor on 6th December, 1990."

Mr. Dy. Speaker:- Statutory resolution moved.

ప్రభుత్వ బిల్లు

1991, ఆంధ్రప్రదేశ్ వేతనములు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు (1991 సం·పు 2 నెం· శా·స· బిల్లు)

ముఖ్యమంత్రి తరఫున, భారీ పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ పి· రామ 6·50 చంద్రారెడ్డి):- అధ్యక్షా, గౌరవనీయ ముఖ్యమంత్రిగారి తరఫున 1991 సా·

ఆంధ్రప్రదేశ్ వేతనాలు, పెన్షన్ చెల్లింపు మరియు అనర్హత తొలగింపు సవరణ బిల్లు – బిల్లు నెం· 2 ఆఫ్ 1991, పరిశీలనలోకి తీసుకోవాలని నేను ప్రతిపాదిస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మోషన్ మూవ్డ్ ·— డిస్కషన్ ఆన్ ది బిల్·

శ్రీ డి· రాజగోపాల్:– అధ్యక్షా, సాలరీస్, పెన్షన్ బిల్లు మంత్రిగారు ప్రవేశపెట్టారు· ఇది వ్యతిరేకిస్తున్నాను అధ్యక్షా·—·

(ఇంటరప్షన్స్)

శ్రీ మహ్మద్ రజబ్ అలి:– ఒక క్లారిఫికేషన్ – మంత్రిగారు యీ చట్టాన్ని ఇంట్రడ్యూస్ చేసే ముందు ఉద్దేశ్యాలు చెప్పకుండా ఒకేసారి అభిప్రాయాలు అడగడం మంచిది కాదు· కొంచెం ఆ ఉద్దేశ్యాలు చెప్పమనండి?

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– ఇటువంటి చట్టం ఆచరణలో ఉన్నది అధ్యక్షా· చాలా పదవులు హోల్డ్ చేస్తారు· సంఘాల్లోగాని, కార్పొరేషన్లలోగాని అధ్యక్షుల కోసం ఇదివరకే లిస్టు ఉన్నది· అదనంగా లిస్టులో యాడ్ చేయడం జరుగుతున్నది కాబట్టి, ఇది కొత్త చట్టం అనడానికి వీలు లేదు· లిస్టు ఆఫ్ డిజిగ్నేటెడ్ పోస్టులు కొంత కాలం క్రితం ఉన్న కార్పొరేషన్స్ ఎక్కువ అయ్యాయి· స్టాటుటరీ సంఘాలు చాలా అయ్యాయి· ఉన్నదానికంటే ఎక్కువ సంఖ్యను పెంచడానికి యీ ఆర్డినెన్సు ద్వారా పెంచి, నోటిఫై చేశారు· ఆ ఆర్డినెన్సు ప్లేసులోనే యీ బిల్లును ప్రవేశపెట్టారు· దీంట్లో కంపెనీ ఛైర్మన్లు, కార్పొరేషన్ ఛైర్మన్లు, షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్లు, కోపరేటివ్ ఛైర్మన్లుగాని ఇదివరకే ఉన్నాయి· ఇప్పుడు అదనంగా కొన్ని కొన్ని కంపెనీలు, కొన్ని సంస్థలను నూతనంగా చేర్చడం జరిగింది· ఇంతకు ముందు డిస్క్వాలిఫికేషన్లో కవర్ కాలేదు· అన్నిటినే కవర్ చేయడానికి ఇంకా కొన్ని ఏడ్ చేయడానికి యీ బిల్లును ప్రవేశ పెట్టారు· సిద్ధాంతరీత్యా మొదటినుంచి కూడా ఏక్టు ఉన్నది· లిస్టు ఆఫ్ షెడ్యూల్స్ – లిస్టు ఆఫ్ కార్పొరేషన్స్ ఉన్నాయి· ఇది అదనపు లిస్టు – ఇంకా కొన్ని దానిలో చేర్చారు·

శ్రీ డి· రాజగోపాల్:– అధ్యక్షా, అసలు యీ బిల్లు ప్రవేశపెట్టింది ఎందుకంటే, కాంగ్రెసులో ఉన్నటువంటి గ్రూపులను, యీ కార్పొరేషన్ పదవులను నింపుకోవడానికి ఉద్దేశించబడిందని అభిప్రాయపడుతున్నారు· టెక్నికల్ పర్సన్స్, ప్రొఫెషనల్ పర్సన్స్‌ను వేయకుండా యీ కార్పొరేషన్సలో ఎం·ఎల్·ఏ·లను వేయడం వల్ల చాలా అండర్‌టేకింగ్సులలో – కార్పొరేషన్సలో లాసెస్ వస్తున్నాయి; మరియు అనేక అవినీతి పద్ధతులతో, కుంభకోణాలతో నడుస్తున్నాయి· ఇలాంటి కమర్షియల్ అండర్‌టేకింగ్సుకు టెక్నికల్ పర్సన్స్‌ను, అందులో ఉన్నటువంటి పర్సన్స్‌కు ఛైర్మన్ పోస్టులకు వేయకుండా రాజకీయంగా ఉన్నటువంటి ఎం·ఎల్·ఏ·లనుగాని వేస్తున్నారు· వాస్తవంగా ఆచరణలో సాధ్యపడదు· ఈ బిల్లు ఉద్దేశ్యం ఏమిటి అంటే, ఇండైరెక్టుగా కేవలం మంత్రిపదవులు రాని గ్రూపులను కవర్ చేయడానికి అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వ కాంగ్రెసు కార్యకర్తలకు ఉపయోగపడే విధంగా యీ బిల్లు ఉన్నది తప్ప కార్పొరేషన్ అభివృద్ధిపరచడానికి వీలు లేదు· ఇప్పటికే చాలా కార్పొరేషన్సలలో పొలిటికల్ నాయకులు ప్రవేశించడం వల్ల అనేక కార్పొరేషన్లు తగాదాలతో, లాసెస్‌లతో నడుస్తూ, కొన్ని కార్పొరేషన్స్‌లో అయితే జీతాలు చెల్లించలేని పరిస్థితులు యీనాడు ఉన్నాయి· ఉదా:– రిపబ్లిక్ ఫోర్జు కంపెనీ లిమిటెడ్ ఉన్నది· ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్‌కు ఒక లోకల్ ఎం·ఎల్·ఏ·ను వేస్తే అభివృద్ధికి ఏ విధంగా తోడ్పడతాడు? అలా కాకుండా, ఆ పదవిలో ఉన్నటువంటి టెక్నికల్ పర్సన్స్‌ను, ఐ·ఏ·ఎస్· ఆఫీసర్స్‌ను వేస్తే ఆ సంస్థ అభివృద్ధి కావడానికి, మెరుగు పడడానికి వీలు ఉంటుంది· ఏదో ఆచరణలో కాకుండా, పార్టీ గ్రూపులను కాపాడడానికి, ఎవరికి అయితే మంత్రి పదవులు రాలేదో వారిని నింపడానికి యీ బిల్లును ప్రవేశపెట్టారు· వాస్తవంగా, యీ కార్పొరేషన్ అభివృద్ధి కొరకుగాని, కార్పొరేషన్ శ్రేయస్సు గురించిగాని యీ బిల్లు ప్రవేశపెట్టబడలేదని నేను అభిప్రాయపడుతున్నాను· మా పార్టీ తరఫున యీ బిల్లును వ్యతిరేకిస్తున్నాను· ఇప్పటికి అయినా సరే, ఉపసంహరించుకోండి· పదవులను నింపడానికి ఎం·ఎల్·ఏ·లను కాకుండా, టెక్నికల్ పర్సన్స్‌ను, బాగా అనుభవజ్ఞులను వేసుకుంటే, ఖచ్చితంగా మా తోడ్పాటు ఉంటుంది· మీ అసమ్మతి వర్గాలకు, జిల్లాలో కాంగ్రెసు నాయకులకు ఇవ్వబడుతుంది తప్ప వాస్తవంగా యీ కార్పొరేషన్స్ అ కావడానికి వీలు లేదని నిరశిస్తూ ముగిస్తున్నాను·

శ్రీ మహ్మద్ రజబ్ అలి:– అధ్యక్షా, దీని ఉద్దేశ్యాలు మంత్రిగారు వివరంగా చెప్పారు· దీన్ని మేము శంకించడంలేదు కాని, యీ పదవులను ఏ సందర్భంలో క్రియేట్ చేశారో ఆంధ్రదేశంలో ప్రజానీకం గమనిస్తున్నది· ఇది ఇంతకు ముందు ఉన్నది· వారికి ఇచ్చే జీతభత్యాలకు అనుమతి తీసుకోవడానికి ఉద్దేశించింది· ఇది మంచిదే కాని, ఇది ఒక పరిస్థితులలో క్రియేట్ అయింది; ఇది క్రియేట్ చేయడంలో కూడా ఉద్యోగాలు లేని వారికి
7·00 వసతి కల్పించడానికి చేశారు అనేటటువంటిది ఆంధ్రదేశమంతటా కోడిఅయి
రా· కూస్తున్నది – అందరికి తెలిసిన పరమరహస్యం· అసలు కొంతమంది వీటిని రద్దు చేయడానికి కూడా ప్రయత్నం జరుగుతున్నదని కూడా తెలుస్తున్నది· ఎవరికి అయినా పని చేసిన వారికి జీతభత్యాలు ఇవ్వడంలో అభ్యంతరం ఉండదు· నిజంగా పని చేయడానికి ఉద్దేశించిందేనా, లేకపోతే వారికి ఉద్యోగం, ఫైనాన్షియల్‌గా ఇవ్వడానికి ఇది తలపెట్టినటువంటిదిగా పెట్టుకున్నారా? ఇది పూర్తిగా వినియోగించుకుని కనుక సంస్థలపైన గ్రిప్ కలిగిన వారిని పెట్టి పనులు చేయించి జీతభత్యాలు ఇవ్వడానికి అభ్యంతరం తెలుపరు· కాని, మోటివ్స్ ఆపాదించడానికి అనేకమైన కారణాలు ఏమిటంటే, అంతర్గతంగా యీ విషయాలు చెప్పబడ్డాయి; ఇవ్వకూడదని చెప్పడం కాదు· ఈ విషయాలు నివృత్తిచేస్తే పాసు చేయడంలో అభ్యంతరం ఉండేది కాదని నేను మనవి చేస్తున్నాను· ఇప్పటికి అయినా నిర్ధారణ ఉన్నది; చట్టంలో ఉన్న పదవులను పెట్టారు, పదవులకు కావలసిన జీతభత్యాలు ఇవ్వడానికి చెప్పారు· ఏకరువు పెట్టి, ఒక దండకంలాగా 36 మందిని వేశారు· 36 మంది అంత పెద్ద నేషనల్ అర్జెన్సీ ఏమి వచ్చింది అండి ఇప్పుడు? ఈ నేషనల్ అర్జెన్సీ రావడానికి గల కారణాలు ఏమిటంటే, ఈ కారణాలు చాలా ఉండగా వీటిని గుంభనంగా ఉంచుకుని అతన్ని కూర్చో బెట్టారు· నిజంగా వారికి ఏమీ లేదు, అడుగుతున్నారు మంచిదే· అంత పెద్ద అర్జెన్సీ ఏమిటి? మొట్టమొదట మీ చిత్తశుద్ధిని నిరూపించి ఇవన్నీ తెలిపి యీ సంస్థలకు యీ ఇన్‌స్టిట్యూషన్స్ సక్రమంగా పని చేసి, ప్రజానీకానికి మీ సేవలు అందించడానికి అయితే ఎవరికి అభ్యంతరం ఉండదు· ఇది చిన్న విషయమా, పెద్ద విషయమా అనే రాద్ధాంతంలోకి, సిద్ధాంతాల్లోకి వెళ్లవలసిన అవసరం లేదు· మోటివ్స్ ఇందులో అంతర్గర్భితంగా ఉన్నాయి· ఇవాళ ఇది ఒక కారణం చేత ఆవిర్భవించబడింది·

అందుకని 36 మందిని ఒక అర్జెన్సీగా గబగబా చేసి అసంతృప్తిని తగ్గించడానికి చేసినటువంటి కార్యక్రమం తప్ప మరొకటి కాదు· అయినా మేము ఇస్తున్నాం జీతాలు వారికి, పూర్తి కాలానికి ఇచ్చి పనులు చేయడానికి మీరు ఉపక్రమిస్తే మంత్రిగారికి కూడా క్రెడిట్ ఉంటుంది· గవర్నమెంటుకు కూడా క్రెడిట్ ఉంటుంది· లేకపోతే, 'మగలో పుట్టి, పుబ్బలో పోయినట్లు' అరణ్యం పాలు అయితే, చెట్టుకు ఒకరు, పుట్టకు ఒకరు అయితే, మీరు చేసిన చట్టాలు కాగితాల్లో మిగిలిపోతే ఇది సార్థకం కాదని మనవిచేస్తున్నాను· ఇంతకన్నా ఎక్కువ చెప్పను· వార్నైనా పని చేస్తే మంచిది· పని చేయనివారికి ప్రయోజనం లేదు·

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, ఇప్పుడు, మేము దీని మీద స్టాట్యుటరీ రెజల్యూషన్ పెట్టడంలో కూడా ప్రధానమైన ఉద్దేశ్యం ఏమిటంటే, అసలు ఆర్డినెన్సు ద్వారా దీన్ని అమలుపర్చ వలసిన ప్రత్యేకతగాని, అవసరం గాని ఏమీ లేదు· ఇది ఒక శాసనసభను కించపరిచే చర్యయని మరొకసారి మనవి చేస్తున్నాను· శాసనసభను కాదని, ఎగ్జిక్యూటివ్ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించే పద్ధతి మంచిది కాదు· ఈ బిల్లు విషయంలో తొందరపాటు లేకపోతే, కొన్ని ప్రత్యేకమైన అభిప్రాయాలు ఉంచుకుని చేస్తే నష్టం· తెలుగుదేశం ప్రభుత్వం వారి హయాంలో కూడా వచ్చి రాకతో కార్పొరేషన్లను రద్దు చేశారు· మళ్లీ కొన్ని సృష్టించారు· అంతకు ముందు ఎం·ఎల్·ఏ·లు ఉండకూడదు అని, మరొకసారి ఉండడానికి వారు ఒక సవరణ తీసుకువచ్చారు· తొందరపాటు చేయకుండా ఉంటే మంచిది· మీరు ఏమి చేశారు, ఒకేసారి 36 సంస్థలకు శాసనసభ్యులు ఛైర్మన్లుగా ఉండడానికి అనర్హత ఉండదని చట్టాన్ని సవరిస్తూ బిల్లును తీసుకువచ్చారు· ఏదైనా ఒక సంస్థ నడవాలంటే, ఫుల్‌టైమ్ అధ్యక్షులుగా ఉండాలి· శాసనసభ్యుడు ఉంటే, యీ రెండు పనులు చేయలేడు· పైగా యీ కార్పొరేషన్ నడవాలంటే, అందులో అనుభవంకలిగిన టెక్నోక్రాట్స్‌గాని, ఇతర రాజకీయ కార్యకర్తలు, ఎం·ఎల్·ఏ·లుగాని, ఎం·పి·లు గాని వారిని పెట్టండి? పని ఎక్కువగా బాగా సమర్థవంతంగా నడుస్తుంది· ఈ శాసనసభ్యున్ని యీ రకంగా పెట్టడంవల్ల పని కుంటుపడుతుంది· దీని ఉద్దేశ్యం ఏమిటంటే, మంత్రి పదవుల కోసం తారాట్లు పడేవారికి ఉపశమనచర్య అనుకుంటున్నారు· ఇది చేయడం వల్ల కొత్త సమస్యలు తలెత్తుతాయి అసలు

సంస్థలు మూతపడే అవకాశం ఉన్నది· యీ బిల్లు ఉపసంహరించుకుంటే మంచిది· ఈ సంస్థలకు ఇతరులను పెట్టండి? ఈ దృష్టితో మళ్లీ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– ఎం·ఎల్·ఏ·లను 36 కార్పొరేషన్లకు, కోపరేటివ్ సంఘాలకు, సంస్థలకు ఎలిజిబిలిటీ కల్పిస్తూ బిల్లు పెట్టారు· రామచంద్రారెడ్డిగారు ఇంతకు ముందు ఇది ఎడిషన్ చేస్తున్నారంటే దానికి అబ్జెక్షన్ లేదు· మా రిక్వెస్టు ఏమిటంటే, కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు, ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్, ఆం·ప్ర· కోపరేటివ్ రైస్ మిల్స్ ఫెడరేషన్‌లలో కూడా ఛైర్మన్‌ను ఎం·ఎల్·ఏ·ను వేసుకుంటామంటున్నారు· A.P. Grandhalaya Samstha, Co-operative Sugar Mills, Co-operative Spinning Mills,ఇటువంటివాటికి పదవులు దొరకని వారు ఎం·ఎల్·ఏ·లను సంతృప్తి చేయాలనే ఉద్దేశ్యంతో అటువంటి చిన్న చిన్న పదవులకు నామినేట్ చేస్తామని చెప్పడం దురదృష్టకరం· మీరు పెద్ద పెద్ద కార్పొరేషన్లకు వేయండి? రూలింగు పార్టీ మీ యొక్క శాసన సభ్యులను సంతృప్తి పరచాలి· ఒక పద్ధతిగా వేసుకుంటే ఇబ్బంది లేదు· ఇటువంటి కోపరేటివ్ షుగర్ మిల్స్‌గాని, కోపరేటివ్ కాటన్ మిల్స్‌గాని, సెంట్రల్ బ్యాంకు – రైతులకు సంబంధించిన వాటికి మాత్రం ఎన్నికల ద్వారా వేస్తే బాగుంటుంది· ఎన్నికలు జరపాలి· ఎం·ఎల్·ఏ· ఆ సంస్థలో పని చేయాలి· ఎం·ఎల్·ఏ· శాసనసభ వ్యవహారాలలో పాల్గొనకుండా అక్కడకుపోయి సంస్థ అధ్యక్ష పదవిలో పనిచేయడం వీలుపడదు· అదృష్టం ఉండి, మంత్రి అయితే, ఛైర్మన్‌గా ఉండడం ఇబ్బందిగా ఉంటుంది· ఎం·ఎల్·ఏ·లు ఉండకూడదని తెలుగుదేశం ప్రభుత్వం ఒక బిల్లును రూపొందించడం జరిగింది· కోపరేటివ్ సొసైటీలకు కూడా ఎం·ఎల్·ఏ·లకు అర్హత పెట్టడం ఇది మంచి పద్ధతి కాదు· కోపరేటివ్ సిస్టమ్ దెబ్బతింటుంది· ఆం·ప్ర· స్టేట్ సీడ్స్ సర్టిఫికేషన్ ఏజెన్సీ, ఆం·ప్ర· స్టేట్ కోపరేటివ్ మార్కెటింగు ఫెడరేషన్, ఆం·ప్ర· కోపరేటివ్ యూనియన్, ఆం·ప్ర కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్, ఆం·ప్ర· రైస్ మిల్స్ ఫెడరేషన్, ఆం·ప్ర· గ్రంథాలయ పరిషత్తు, షుగర్ మిల్స్, కోపరేటివ్ స్పిన్నింగ్‌మిల్స్, కాటన్ గ్రోయర్స్ కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్, అదే విధంగా

కోపరేటివ్ సొసైటీలు, ప్రైమరీ సెంట్రల్ బ్యాంక్సు వీటిని డిలీట్ చేసి మిగ తావి పెట్టుకోండి తప్పులేదు· వీటికి మాత్రం డిలీట్ చేయాలని నేను రిక్వెస్టు చేస్తున్నాను·

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– గౌరవసభ్యులు వారి అభిప్రాయాలు వెలి బుచ్చారు· ముద్దుకృష్ణమనాయుడుగారు చెప్పినట్లు ఇక్కడ ఉన్న లిస్టులో వాటికి ఎం·ఎల్·ఏ·లను వేస్తారని లేదు· ఇంతకు ముందు చాలా చోట్ల ఎం·ఎల్·ఏ·లుగా లేని వారిని కూడా వేస్తూ వచ్చారు· వారి ప్రభుత్వంలో కూడా జరిగింది· ఇప్పుడు కూడా జరుగుతున్నది· ఈ సందర్భంగా కొత్తగా వచ్చాయి అవసరంలేదు అన్నారు· ఆం·ప్ర· రజకుల సహకార సమాఖ్య, నాయీ బ్రాహ్మణుల సమాఖ్యలు ఉన్నాయో వాటిపై డిఫరెన్సు ఆఫ్ ఒపీనియన్ ఉన్నది· పొలిటీషియన్స్‌లోగాని, నాన్ పొలిటీషియన్స్‌లోగాని, శాసనసభ్యుడు ఇటువంటి కోపరేటివ్ ఫెడరేషన్స్‌కు, కార్పొరేషన్స్‌కు, కంపెనీలకు, సంఘాలకు బాగుంటుందనేవారు, బాగుండదు అనేవారు ఉన్నారు· ఆ కార్పొరేషన్ యొక్క కార్యక్రమాలపై విశ్వాసం కలిగి శ్రద్ధ కలిగినవాడు ఛైర్మన్‌గా దొరికితే శాసనసభ్యుడు ఉండడంలో అడ్వాంటేజ్ ఉన్నది· అనుభవాన్ని బట్టి మాస్తే, ఒక నాన్ అఫిషియల్ ఛైర్మన్‌గా ఉంటారు, అయన క్రింద విసి/ఎండి ఒక అధికారి ఉంటారు· గవర్నమెంటు ఆఫ్ ఇండియాలో ఏదైనా ఎప్రూవల్ కావాలి అంటే అధికారి పోగలుగుతాడు· కాని మంత్రి దగ్గరకి అవుట్ ఆఫ్ టర్న్ పోయి, భిన్నంగా పోయి దాన్ని ఎక్స్‌పిడైట్ చేయలేడు· కొందరు నాన్‌అఫీషియల్స్ ఈ రాష్ట్రములో కార్పొరేషన్స్‌కు చాలా గొప్పగా 7·10 పని చేశారు· అందులో కే·శే· మాధవరెడ్డిగారు స్మాల్‌స్కేల్ ఇండస్ట్రియల్ రూరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఈ రాష్ట్రములో ముఖ్యమంత్రిగా బ్రహ్మానందరెడ్డిగారు వున్న సమయంలో వారు శాసనసభ్యులుగా దానికి ఛైర్మన్ అయి, చాలా చక్కగా పని చేశారు· అప్పుడున్న స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ వందల నుండి వేలకు పోయిన మాట నిజమే· ఇంకా కొందరు కార్పొరేషన్ ఛైర్మన్‌లు కూడా చాలా బాగా పని చేశారు· అనుభవాన్ని బట్టి నేను చెప్పగలుగుతాను· కొందరు ఢిల్లీకి వెళ్ళి మంత్రి దగ్గరకు పోయి ఆగిపోయిన ఫైలును తీసుకొనివచ్చి, ఈవిధంగా వ్యవధిని తగ్గించగలుగుతారు· నాన్ అఫిషియల్స్ ఇన్‌ఫార్మల్ ఇంటర్వ్యూస్ తీసుకుంటారు· కానీ

అఫీషియల్స్ తిరగలేరు· శాసనసభ్యులకు ఈ కార్పొరేషన్స్ ఎట్లా పని చేస్తాయి, ఇక్కడ చర్చించిన సారాంశాలు అవి క్యారీ ఔట్ చేయబడు చున్నాయా లేవా అని కూడా అధికారం అనుభవం కావాలి· నాకేమీ అభ్యంతరం లేదు· ప్రభుత్వము తరఫున ఈ బోర్డులో అన్ని పార్టీల నుండి ఎం·ఎల్·ఏ·లను వేసే – అవకాశముంది· గతములో కాంగ్రెసు పార్టీ ప్రభుత్వములోనే అన్ని పార్టీల సభ్యులను వేసిన నిదర్శనాలున్నాయి· ఏ·పి·ఐ·డి·సి·లో అప్పుడున్న కమ్యూనిస్టు పార్టీ సభ్యులు కూడా సభ్యులుగా వుండేవారు· చాలా తోడ్పడేవారు· వారు వుండడంవల్ల, కార్పొరేషన్స్ యొక్క నిర్ణయాలు, కార్పొరేషన్స్ యొక్క ఫంక్షన్స్ తెలియడం వల్ల, అసెంబ్లీలో అందరూ ఎన్లైటెన్ కాగలిగారు· ఇవి ఎడ్వాంటేజెస్· డిస్ ఎడ్వాంటేజెస్ ఏమిటంటే శాసనసభ్యుల కంటే పెద్ద పదవి లేదని భావించే వాళ్ళలో నేనొకడిని· దుర్వినియోగము చేసుకొంటూ కూర్చుంటే, ఏ పదవి నైనా దుర్వినియోగము చేసుకోవచ్చు· బెదరించిగాని, బ్లాక్‌మెయిల్‌చేసిగాని, అక్రమమైన కోరికలుకోరి వత్తిడి చేయడంవల్లగాని పదవిని దుర్వినియోగము చేసుకోవచ్చు· అది మనిషి యొక్క ప్రకృతిపైన ఆధారపడి వుంటుంది· ప్రజా ప్రతినిధులు అట్లా చేయరని భావించే వాళ్ళలో నేనొకడిని· ఈ లిస్టు పూర్వము కూడా పెద్దగా వుంది· లిస్టులో వున్న అందరి ఎం·ఎల్·ఏ·లను వేయలేదు· నాన్ ఎం·ఎల్·ఏ·లను కూడా వేశారు· లిస్టులో యాడ్ చేశారు· ఈ యాడ్ చేసినవి ఎం·ఎల్·ఏ·లనే వేస్తారని కాదు· ఎం·ఎల్·ఏ·లకు కార్పొరేషన్ అనుభవాలు అవసరం· దానివల్ల, చాలా ప్రయోజనాలున్నాయి· ఉదాహరణకు ఒక పరిశ్రమమీద హౌస్ కమిటీని వేశారు పొల్యూషన్ మీద ఈ హౌస్‌లో· 1988లోనో 89లోనో వేసినట్లుంది· అందులో కొందరు కార్పొరేషన్‌కు ఛెర్మన్‌గా వున్నందువల్ల, చాలా ఉపయోగమైంది కమిటీకి· అనుభవాలను ప్రాక్టికల్‌గా తెలుసుకొనే అవకాశము కలగడం, తద్వారా తక్కిన సభ్యులకు కూడా చాలా ఎడ్యుకేటివ్‌గా వుండేవారు· వారి రిపోర్టు కూడా హౌస్‌లో సబ్‌మిట్ చేసినప్పుడు, చాలా మంది నిపుణులు డిబేయిల్డుగా వుందని అన్నారు· అటువంటి ఎడ్వాంటేజెస్, డిస్‌ఎడ్వాంటేజస్ ఉన్నాయి· దురుద్దేశముతో ఈ ఆర్డినెన్స్‌ను ఇవ్వలేదు· ఈ ఆర్డినెన్స్ 6–12–90లో తేవడం జరిగింది· దాన్ని ఇపుడు బిల్లు రూపములో తీసుకొనివచ్చి, హౌస్‌లో ప్రవేశపెట్టడం జరిగింది· తమరు తెలిపిన అభిప్రాయాలు – ఓంకార్‌గారు,

రజబ్ అలీగారు, వీరల్‌రెడ్డిగారు, ముద్దుకృష్ణమనాయుడుగారు వారి అభిప్రాయాలను తెలిపారు. ఈ బిల్లును చిత్తశుద్ధితో సరియైన ఉపయోగం కొరకు తీసుకొంటామని హామీ ఇస్తూ, దయచేసి వాయిస్ ఓట్‌తో బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– కోపరేషన్ వరకయినా డెలిట్ చేయమనండి. మిగతావి అన్నీ ఫర్వాలేదు. మాకేమీ అబ్జెక్షన్ లేదు. రజకులు, నాయీ బ్రాహ్మణులు ఎందుకంటే, వాళ్లు పరిట్టకులర్ వృత్తి నుండి వచ్చిన వాళ్లు. వాళ్లంటే బాగుంటుంది. కానీ అక్కడ ఎం.ఎల్.ఏ.లు వుంటే మంచిదే. వాళ్లనందరినీ మెంబర్స్‌గా చేస్తే, మీకు తెలుసు, ఈ రోజు ఏవిధంగా నామినేషన్స్ జరుగుతున్నాయో – తమరు చెప్పింది వాస్తవమే. నాన్ అఫీషియల్స్‌ను వేస్తున్నారు కాబట్టి అడగడం లేదు. కానీ పదవులు దొరకనప్పుడు అన్ని పదవులకు వరుసబెట్టి ఎం.ఎల్.ఏ.లను వేస్తున్నారు. అక్కడ వాళ్లకు ఆ సబ్జెక్టు తెలియదు. సబ్జెక్టులో తెలిసినవారై, ఆ వర్గంలోని వాళ్లకు అయితే తెలిసి వుంటుంది, వాళ్లంటే బాగుంటుంది. ఇటువంటివి చిన్న చిన్న వాటిని తొలగించమని వీలుంటే ప్రభుత్వము కన్సిడర్ చేయమని కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఇంప్లిమెంటేషన్‌లో అట్లా దుర్వినియోగం కాకుండా, సూటబుల్ పర్సన్‌నీ, సూటబుల్ ప్లేస్‌లో వేయడమనేది తప్పకుండా దృష్టిలో పెట్టుకొంటాను.

శ్రీ డి. రాజగోపాల్:– కార్పొరేషన్ పదవులలో అధికారపక్ష సభ్యులకు ఇవ్వడానికి సిద్ధంగా వున్నారా? లేక విశాలహృదయంతో పరిశీలనచేసి వారితో పాటు, మిగతా పార్టీల ఎం.ఎల్.ఏ.లకు కూడా ఇవ్వడానికి అవకాశం వుందా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– నేను వాగ్దానం చేయలేనుగాని, మంచి పద్ధతియని భావిస్తాను వ్యక్తిగతంగా. అన్ని పార్టీలవారు ఒక బోర్డులో సభ్యులుగా వుంటే అక్కడ నిజంగా, చక్కగా, సరిగ్గా అవగాహన చేసుకొని శాసనసభ యొక్క సహోర్దు పొంది మనము ఎక్కువ అందించగలమని నా వ్యక్తిగత అభిప్రాయం.

ప్రభుత్వ బిల్లు:· 1991, ఆంధ్రప్ర వేతనములు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు (1991 సం·పు 2 నెం· శా·స· బిల్లు)

శ్రీ ఎం· ఓంకార్:– గౌరవ సభ్యులు కాస్త ఛలోక్కిగా అడిగారులెండి· మా ప్రతిపక్షాలకు ఏమీ వద్దు· ఈ బిల్లును ఉపసంహరించుకోవలెనని కోరుతున్నాము· తరువాత ఈ బిల్లుకు వ్యతిరేకంగా మేమున్నాము· ఉప సంహరించుకోవలెనని మరొకసారి కోరుతున్నాను·

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– దయచేసి ఈ బిల్లును పాస్ చేయవల సిందిగా కోరుతున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఓంకార్‌గారు ఈ బిల్లు వద్దంటూ మీది స్టాట్యుటరీ రెజొల్యూషన్ వుంది·

శ్రీ ఎం· ఓంకార్:– నేను రెజొల్యూషన్‌ను మూవ్ చేస్తున్నాను· I am insisting on my Statutory Resolution being put to vote.

Mr. Dy. Speaker:- The question is that:

"This House disapproves the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Ordinance, 1990 (Andhra Pradesh Ordinance No. 9 of 1990) promulgated by the Governor on 6th December, 1990."

(PAUSE)

The Resolution was negatived.

Sri P. Ramachandra Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1991 be passed."

Mr. Dy. Speaker:- Motion moved.

The question is:

Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

The Motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Mr. Dy. Speaker:- The question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1991 be passed.

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

చట్టబద్ధ తీర్మానము

1991, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ చట్టముల (సవరణ) ఆర్డినెన్సు (1991 సం.పు 3 నెం. ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్సు)

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move that:-

"This House disapproved the Andhra Pradesh University Acts (Amendment) Ordinance, 1991 (Andhra Pradesh Ordinance No. 3 of 1991) promulgated by the Governor on 17th February, 1991."

Mr. Dy. Speaker:- Resolution moved.

ప్రభుత్వ బిల్లు

1991, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ చట్టముల (సవరణ) బిల్లు

On behalf of the Chief Minister (Sri P. Ramachandra Rao):- Sir, I beg to move:

"That the Andhra Pradesh University Acts (Amendment) Bill, 1991 be taken into consideration."

Mr. Dy. Speaker:- Motion moved.

శ్రీ సిపాచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఆర్డినెన్స్ ఎప్పుడు ఇష్యూ 7.20 చేశారు? ఆర్డినెన్సు ఇష్యూ చేసిన తరువాత రెండు, మూడు నెలలు కూడా రా. చేయవచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 28వ తేదీ వరకూ బి.ఎ.సి. నిర్ణయం ప్రకారం సమావేశాలున్నాయి. చాలా ఎక్కువ ఐటెమ్స్ కోరుతున్నారు.

దానికి వీలుగా పూర్తి చేసుకుంటే బాగుంటుంది· రెజల్యూషన్ మూవ్ అయింది బిల్ మూవ్ అయింది· ఇప్పుడు డిస్కషన్·

డా· ఎం·వి· కృష్ణారావు (ఇచ్ఛాపురం):- అధ్యక్షా, యూనివర్సిటీ బిల్లు ఎయిమ్స్ అండ్ అబ్జెక్ట్సులో – In order to democratise the functioning of the Universities and to maintain uniformity of law in respect of Andhra University, Nagarjuna University in the Andhra Area and Sri Krishna Devaraya University in the Rayalaseema Area, Osmania University and Kakatiya University in the Telangana Area of the State.... ఇంటెన్షన్ చాలా బాగుంది· అమెండ్‌మెంట్ అయిన తరువాత చూస్తే, రెజల్యూషన్స్ చూస్తే చాలా పెట్టింది· ప్రపోజ్డ్ అమెండ్‌మెంట్స్‌లో 'సెర్చి కమిటీ' అనే పేరు పెట్టింది, కొత్తగా ఉపయోగిస్తున్నారు· దీని డ్యూటీ ఒక పేనల్ ప్రిపేర్ చేయాలి· Vice Chancellor would be nominated by the Chancellor or the Governor. దీనిలో 'సెర్చి' అనేది పోలీస్ వర్డ్· తమరు లాయర్· ఈ సందర్భంలో 'సెర్చి' అనే పదము ఉపయోగించడం మార్చాలి· అడ్వయిజరీ కమిటీ అనో, కమిటీ అనో పాత యాక్ట్‌లో ఉన్నట్లుగా మార్చాలి సెర్చి అనేది తీసేయాలి· Probably you may agree with me when I say 'Search' is a word used in Police. దాని తరువాత ప్రపోజ్ చేసిన అమెండ్‌మెంట్‌లో ఒకటి యాడ్ చేశారు· ఒకవేళ మొదట ప్రపోజ్ చేసిన పేనల్ గవర్నమెంటుకి ఇష్టం లేకపోతే మరొక పేనల్ సజెస్ట్ చేయాలని గవర్నమెంటు చెప్పవచ్చును· ఈ విధంగా వ్రాసి ఉంది· ఇది అడ్వయిజబుల్ కాదు· పేనల్‌కి మూడు పేర్లు ఉండాలి· చాలా రెస్పాన్సిబుల్ కమిటీ· కమిటీ ఒక పేనల్ ప్రపోజ్‌చేసిన తరువాత మూడు పేర్లు తప్పకుండా ప్రపోజ్ చేయాలి· రెండవ సారి ప్రపోజ్ చేయాలని అనడానికి వీలు లేదు· ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఉండేది· బోర్డ్ ఆఫ్ మేనేజిమెంట్ క్రింద మార్చాలని అంటున్నారు· 8 మంది మెంబర్స్, 4 గురు ఎక్స్ అఫిషియో మెంబర్స్, 1 కో అప్టెడ్ మెంబర్, ముగ్గురు నామినేటెడ్ మెంబర్స్ ఉంటారు· ఇప్పుడు గల ప్రపోజల్ ప్రకారం 19 మంది మెంబర్స్ ఉంటారు· ఇందులో అయిదు గురు ఎక్స్ అఫీషియో మెంబర్స్, ఏడుగురు నామినేటెడ్ మెంబర్స్, ఏడుగురు ఎలెక్టెడ్ మెంబర్స్· ఒకవేళ ఏ కారణంతో అయినా ఎలక్షన్స్ డిలే అయితే ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో 12 మంది సభ్యులుంటారు· అందులో ఏడుగురు నామినేట్ అవుతారు· The Executive Council will be overloaded with Government nominees which is not desirable. ఒకవేళ గవర్నమెంట్ నామినేట్ చేసినా, ఏదో ఒక విధంగా

మార్పు చేసి, నామినేటెడ్ సభ్యుల సంఖ్య తగ్గించాలి. ఒకవైపు నామినేషన్ పద్ధతి అంటున్నారు. మరొకవైపు డెమాక్రటిక్ పద్ధతి అంటున్నారు. The two are entirely different things. They go in opposite directions. కనుక ఎంత నామినేషన్స్ తక్కువ ఉంటే అంత మంచిది. ఇది మూడు యూనివర్సిటీలకు సంబంధించిన బిల్లు. ఓపెన్ యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీ. వీటిలో మహిళా యూనివర్సిటీలో లైఫ్ మెంబర్స్‌కి ప్రొవిజన్ పెట్టారు. రూ. 5 లక్షలు డొనేట్ చేస్తే లైఫ్ మెంబర్స్ అవుతారు. ఎకడమిక్ సెనేట్‌లో, ఓపెన్ యూనివర్సిటీలో ఈ క్లాజ్ లేదు. కారణం ఏమిటి? ఎకడమిక్ సెనేట్‌లో అయిదుగురు స్టూడెంట్స్‌ని గవర్నమెంట్ నామినేట్ చేయడానికి వీలవుతుందని అన్నారు. ఇది మంచిది కాదు. స్టూడెంట్స్ నుంచి వేయదలచుకుంటే, ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ ఉంటారు. వేరియస్ యూనియన్స్ నుండి ఉంటారు. వీరిని వెల్ ఆర్గనైజేషన్ తీసుకుంటే బాగుంటుంది. ఈ ఎకడమిక్ సెనేట్‌కు ముగ్గురు ఎలక్టెడ్ మెంబర్స్ ఉన్నారు. లెజిస్లేటివ్ అసెంబ్లీ నుంచి అయిదుగురు సభ్యులను తీసుకోవచ్చు. ఈ సంఖ్య ఎక్కువ. 'Five members of the Legislative Assembly to be elected from among themselves by the members of the Legislative Assembly of whom one each shall belong to Scheduled Castes, Scheduled Tribes and Backward Classes.' This automatically imposes a ceiling on the number of Backward Classes, Scheduled Tribes candidates... ఇక్కడ 'ఎట్‌లీస్ట్ వన్' అనండి. ప్లానింగ్ అండ్ మానిటరింగ్ బోర్డు ఉంది. దానిలో గవర్నమెంట్ నామినేషన్స్ ఉన్నాయి. ఇద్దరు ఎడ్యుకేషనలిస్ట్స్ అన్నారు. ఎలిమెంటరీ స్కూల్ టీచర్ నుంచీ రాజకీయ నాయకుడి వరకూ ఎడ్యుకేషనలిస్ట్సులే. దీనికి మినిమం క్వాలిఫికేషన్ ఉండాలి. ఎమినెంట్ పీపుల్ అనో, రినౌన్డ్ ఎడ్యుకేషనలిస్ట్స్ అనో చెప్పాలి. లేకపోతో మిస్‌యూజ్ కావచ్చును.

అట్లాగే మహిళా యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీలలో స్టూడెంట్స్‌ని నామినేట్ చేశారు. స్టూడెంట్స్ పార్టిసిపేషన్ ఎప్పుడూ మంచిదే. మహిళా యూనివర్సిటీలో అయిదుగురు సభ్యులు శాసనసభ నుండి అనే క్లాజ్ యాడ్ చేయాలి. ప్రిఫరబ్లీ వుమెన్ మెంబర్స్ అంటే బాగుంటుంది. యాక్ట్‌లో ఎటువంటి మార్పులు చేసినా, చేయకున్నా, ఇంప్లిమెంటేషన్ పార్ట్ జాగ్రత్తగా ఉంటే, ఫెయిత్‌ఫుల్‌గా, అనెస్ట్‌గా ఉంటే, రిజల్ట్ బాగుంటుంది.

Definitely the result will be very good. We atleast hope in all sincerity that real democratisation is brought about.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, ఈ యూనివర్సిటీలకు సంబంధించిన బిల్లు తెలుగు యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీ, ఓపెన్ యూనివర్సిటీ లను ఒకే చట్టం పరిధిలోకి వచ్చే విధంగా ప్రవేశపెట్టారు. దీనికి మేము కొన్ని అమెండ్‌మెంట్స్ తెలియచేశాము. వాటిని ఎక్స్‌ప్లెయిన్ చేస్తాము. వారు అంగీకరిస్తే బిల్లును మేము సపోర్ట్ చేస్తాము. లేకపోతే వ్యతిరేకిస్తాము. 17వ తేదీ ఫిబ్రవరిలో ఇది ఆర్డినెన్స్ రూపంలో వచ్చింది. మార్చిలో బడ్జెట్ సమావేశాలు జరుగుతాయని తెలిసి కూడా ఫిబ్రవరి 17వ తేదీన ఆర్డినెన్సు ఇచ్చేందుకు అర్జెన్సీ ఏముంది? ఇది అంత అత్యవసరంగా ఆర్డినెన్సు ద్వారా తెచ్చే బిల్లు కాదు. ఇక్కడ 10 (ఎ) సెక్షన్ ఉంది.
7.30 రెక్టార్‌ని పీరియడ్ మెన్షన్ చెయ్యకుండా హోల్‌టైంగా బిల్లులో పెట్టారు. ఉ. ఒక యూనివర్సిటీ రెక్టార్ కానీ, రిజిస్ట్రార్ కానీ హోల్ టైం కనుక టర్మ్ మెన్షన్ చేయకుండా కనుక ఎవరినయినా వేసినట్లయితే వారు సెల్ఫ్ ఇంటరెస్ట్, రాజకీయ ఇన్‌ఫ్లుయన్స్ ఉపయోగించి ఆ యూనివర్సిటీ రాజకీయ కలుషిత వాతావరణం ఏర్పడి పాడయ్యే అవకాశాలున్నాయి కాబట్టి ఈ రెక్టార్‌ని ఫుల్ టైం రెక్టార్‌గా నియమించి కనీసం 3 ఇయర్స్ టర్మ్ పెట్టినట్లయితే ఎవ్రీ త్రీ ఇయర్స్‌కు ఒక రెక్టార్ మారుతుంటే కనుక ఆ యూనివర్సిటీలు రాజకీయ కలుషితం కాకుండా ఉంటాయి కనుక మేము ఈ ఎమెండుమెంటు పెట్టాము. దానిని మంత్రిగారు ఆమోదించాలని కోరుతున్నాను.

సెక్షన్ 13-1. ఫైనాన్స్ ఆఫీసర్:- ఈ ఫైనాన్స్ ఆఫీసరు ఫుల్ టైమర్‌గా ఉండాలని ఇందులో పెట్టారు. ఫైనాన్సు ఆఫీసర్ ఇందులో ఫుల్ టైం ఉండవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఎక్కడయినా ఫైనాన్సు ఆఫీసర్ పైన పూర్తి గవర్నమెంటు కంట్రోలు ఉంటుంది. కనుక యూనివర్సిటీకి హోల్‌టైం ఫైనాన్సు ఆఫీసర్‌ను నియమించవలసిన అవసరం లేదు. హోల్ టైమర్ కాకుండా ఎవ్రీ త్రీ ఇయర్స్ టర్మ్ పెట్టి ఎవరినో ఒకరిని గవర్నమెంటుకు సంబంధించిన ఫైనాన్స్ ఆఫీసర్‌ను వేసినట్లయితే ఆయన జీత భత్యాలు వేరే విధంగా ఇవ్వనక్కర్లేకుండా ఆదాయం అవుతుంది. గవర్నమెంటు కంట్రోలు ఎట్లాగూ ఉంటుంది కనుక హోల్ టైమర్ కాకుండా

ఉండడానికి ఈ అమెండుమెంటు పెట్టాము. దీనిని కూడా మంత్రిగారు అంగీకరించాలి.

బోర్డాఫ్ మేనేజ్‌మెంట్ – క్లాజు – 2 – అదర్ మెంబర్స్‌లో ఏ లో One Professor of the University Colleges to be nominated by the Government. యూనివర్సిటీ ఎలక్టెడ్ టీచర్స్‌కు ప్రాతినిధ్యం లేకుండా చేయడం జరిగింది. యూనివర్సిటీలో ఎలక్టెడ్ టీచర్స్‌ను కనుక మనం ప్రాతినిధ్యం కల్పించినట్లయితే డెమక్రటికల్‌గా ఆ యూనివర్సిటీ అభివృద్ధి కావడానికి వీలుంటుంది. అందుచేత మేము దీనికి కూడా ఎమెండుమెంటు పెట్టాము. (బి) లో ఎం.ఎల్.ఏ. లకు ప్రాతినిధ్యం లేకుండా చేయడం జరిగింది. కాబట్టి ఎం.ఎల్.ఏ.లకు ఈ బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంటులో ఎలక్టెడ్ ఎం.ఎల్.ఏ.లు ఉండడం వల్ల ఉపయోగం ఉంటుంది. ఆ యూనివర్సిటీ ఫంక్షనింగ్, యూనివర్సిటీ ప్రాబ్లమ్స్, దాని అభివృద్ధి తెలుసుకొని మన అసెంబ్లీలో ఏ విధమయినటువంటి యాక్ట్‌లు జరుగుతున్నాయో తెలుస్తుంది కాబట్టి ఖచ్చితంగా క్లాజు – 2 అదర్ మెంబర్స్ – బోర్డాఫ్ మేనేజ్‌మెంట్‌లో ఎం.ఎల్.ఏ.లకు ఖచ్చితంగా ప్రాతినిధ్యం కావాలని మేము పెట్టాము. దానిని కూడా అంగీకరించాలని కోరుతున్నాను.

పద్మావతీ మహిళా యూనివర్సిటీ – ఇందులో 3వ పేరాలో

1. The Government shall constitute a Search Committee consisting of --

i) a nominee of the Board of Management;

ii) a nominee of the University Grants Commission; and

iii) a nominee of the State Government.

అసలు వైస్ ఛాన్సలర్ పోస్టులను ఫిలప్ చేయాలంటే గవర్నమెంట్ నామినేటెడ్ బాడీ ఉంటుంది కాబట్టి వాళ్లు సెలక్షన్ చేసిన తరువాత కూడా ఆ పేర్లు కనుక ఇంకా మంచిగా లేకపోతే ఇంకో ఫ్రెష్ ప్యానల్ పెట్టాలని క్లాజు పెట్టారు. అది అనవసరం. దానిని డిలీట్ చేయమని ఎమెండుమెంటు ఇచ్చాము. ఆల్‌రెడీ నామినేటెడ్ బాడీ ఉంటుంది కాబట్టి ఈ గవర్నమెంటుకు ఉన్న కమిటీ వాళ్లను అపాయింట్ చేయడానికి ఫ్రెష్ ప్యానల్ తయారు

చేస్తుంది కాబట్టి వేరే ఫ్రెష్ ప్యానల్ తయారు చేయవలసిన నెసెసిటీ లేదు. దానిని కూడా మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను· ఇది ఒక్క తెలుగు మహిళా యూనివర్సిటీకే అని కాకుండా అన్ని యూనివర్సిటీలకు ఈ ఎమెండుమెంటు టోటల్‌గా ఉపయోగపడుతుంది కనుక మంత్రివర్యులు అంగీకరించినట్లయితే యూనివర్సిటీ ఫంక్షనింగ్, యూనివర్సిటీ అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉంటుంది· దీనిని చూసి స్టడీ చేసి ఇచ్చాము· అందుచేత ఇది ఏదో అపోజిషన్ పార్టీ వాళ్లు పెట్టారని కాకుండా వారు కూడా పరిశీలించి అంతగా ట్రెం లేకపోతే ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించమని కోరుతున్నాను ఎందుకంటే జనార్ధనరెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పుడు డెమాక్రటిక్ ఫంక్షనింగ్ అని చెప్పి యూనివర్సిటీ బిల్లును అదే విధంగా కాలేజీ సర్వీస్ కమీషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రైవేటు కాలేజీలను కూడా చేర్చడం జరిగింది· అప్పుడు వారు డెమక్రటిక్, ప్రజాస్వామ్యం అని చెప్పారు· ఇప్పుడు వారు ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టి డెమక్రటిక్ ఫంక్షనింగ్ కావాలంటే యూనివర్సిటీ అభివృద్ధి చెందాలంటే, ప్రాబ్లమ్స్ లేకుండా సరయిన ఫంక్షనింగ్ కావాలంటే మేము పెట్టిన ఎమెండుమెంట్సు మంత్రిగారు ఖచ్చితంగా అంగీకరించి తీరాలి· ఇది ఏదో మా స్వార్థానికి కాకుండా విశ్వవిద్యాలయాల అటానమస్‌కు ఇబ్బంది లేకుండా విశ్వ విద్యాలయాల స్వయంప్రతిపత్తి కలిగే విధంగా ఈ ఎమెండుమెంటు పెట్టడం జరిగింది· మంత్రివర్యులు ఆలోచించి వాటిని ఒప్పుకోవాలని ఒకవేళ వాటిని కూడా స్టడీ చేసే ట్రెం కావాలంటే దీనిని వాయిదా వేసి దీనిని కూడా సెలక్ట్ కమిటీకి పంపించినట్లయితే కూలంకషంగా చర్చించడానికి వీలుంటుంది· కనుక ఈ ఎమెండుమెంటు అంగీకరించాలని కోరుతున్నాను·

శ్రీ ఎం·బి· చౌహాన్:– అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యాలూ, కారణాలు 37వ పేజీలో చూసినట్లయితే (1991లో 4వ ఆంధ్రప్రదేశ్ చట్టం) అనే పేరుతో ఒకే శాసనాన్ని అమలు చేసింది· అదే విధంగా రాజ్యంలోని విశ్వ విద్యాలయాల విషయంలో ఏక రూపంగల శాసనం ఉండేటట్లు చేయడానికి అట్లాగే కొద్దిపాటి మార్పులతో అదే పద్ధతిలో తగు రీతిగా సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది· ఇక్కడ చక్కటి తియ్యటి మాటలతో వ్యాసారు· ఇక ఈ బిల్లు మొత్తం ఈ మూడు యూనివర్సిటీలను చూస్తే దీనిని మనం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమలో ఉన్న 6 యూనివర్సిటీలు అలాగే ఓపెన్ యూనివర్సిటీ, మహిళా విశ్వ విద్యాలయం

వీటిని అన్నిటినే కలిపి ఏకరూపంగా అనే మాట కొద్దిపాటి మార్పులతో అన్న మాట అట్లాగే బిల్లంతా ఉంటే మేము ఆటోమ్యాటిక్‌గా బలపరచే వాళ్లం కానే చూపించేది ఒకటి ఇచ్చేది ఒకటి అన్నట్లు ఉంది. ఈ సందర్భంలో నాకో విషయం జ్ఞాపకం వస్తున్నది. కోఠీ సెంటర్‌కు వెళితే దుకాణంలో ముందు ఉన్న రూములో అద్దాలలో బ్రహ్మాండమయిన వస్తువులు మనలను ఆకర్షించేటట్లు పెట్టి లోనికి వెళ్లిన తరువాత ల్యాటింగ్ షోకస్‌లో అన్నీ నకిలీ వస్తువులు ఇస్తారు. ఈ బిల్లులోని కారణాలు, ఉద్దేశ్యాలు అదే మాదిరిగా ఉన్నాయి. దీనిలో ఇంకో ఆర్థిక వివరణ ఏమి ఇచ్చారంటే వైస్ ఛాన్సలర్ల కోసం వారికి ప్రస్తుతం సవరించిన స్కేళ్ల ప్రకారం ఏడాదికి రూ.13,000ల అదనపు మొత్తం అవసరమగును అని 38వ పేజీలో ఉంది. ఇక అసలయిన విషయం ఇంతకు ముందు గౌరవ సభ్యులు కృష్ణారావుగారు దీనిని పాయింటవుట్ చేసారు. సెర్చి కమిటీ అన్నారు. దీనిని ఏర్పాటు చేయవలసిన అవసరం ఏముంది? ఈ సెర్చి కమిటీ అనే బదులు దీనికి కాంగ్రెసు-ఐ కమిటీ అని పేరు పెట్టి ఉంటే చాలా అందంగా ఉండేది. మీరు బిల్లులో అంతా తూట్లు పెట్టినట్లుగా వ్రాసారు. నేను ఈ మాట ఎందుకు అంటున్నానంటే – ముగ్గురు సభ్యులన్నారు – వి.సి.లను నియమించడానికి – దీనిలో మేనేజ్‌మెంట్ నామ నిర్దేశితుడు, యు.సి. నిర్దేశితుడు ఒకరు ఇంకొకరు రాజ్య ప్రభుత్వ నామ నిర్దేశితుడు అంటే మన పి.సి.సి. వారు పాలక పక్షం వారిని అక్కడ నామినేట్ చేస్తే – ఆయనా ముగ్గురూ కలసి ఆల్ఫాబెటికల్ పేరుల ఇస్తే, మీరు సెలక్టు చేస్తే – ఆయన పెన మీకు ఇష్టం లేకుంటే ఆయనను ఊడబీకమని మీరు మళ్లీ ఈ కమిటీకి చెబితే ఆయనను ఊడబీకి ఇంకొకతనిని మీ ముందు పెట్టాలని – మీ బాంచన్ దొర అన్నట్లు వారు మీ ముందు సబ్మిట్ చేయాలి. ఈ సెర్చి కమిటీ తప్ప అసలు వి.సి.లను నియమించడానికి ఎవరికీ స్వాతంత్ర్యం లేదు. ప్రజాస్వామ్యంలో మీరేదో స్వతంత్రంగా ఉండాలనే పదం ఒక చోట బిల్లులో వాడారు, కాబట్టి నేను అంటున్నాను.

అధ్యక్షా, ఈ లోకాయుక్త, ఉపలోకాయుక్తను ఎంత అవమానపరచారంటే – వి.సి.లు ఎవరయినా తన అధికారాలను ఫినియోగించుకొనే ఏ మాత్రం అధికారం ఈ బిల్లులో లేదు. వి.సి.లకు వచ్చిన ఆరోపణలను గురించి లోకాయుక్త పరిశీలన జరిపినప్పుడు ఆ చట్టం యొక్క 12వ పరిచ్ఛేదంలో ఏమి ఉన్నప్పటికినీ లోకాయుక్త ఆ నివేదికను ప్రభుత్వానికి

సమర్పించవలెను· ఛాన్సలరు ఈ ఉపపరిచ్ఛేదం క్రింద తన అధికారాలను
వినియోగించినపుడు, ప్రభుత్వం ఆ నివేదికను పర్యాలోచించి ఇచ్చిన సలహా
ననుసరించి వ్యవహరించవలెను· ఎక్కడ నుంచి వచ్చిన సలహాలండీ – రాష్ట్ర
ప్రభుత్వం నుంచీ వచ్చిన సలహాలు· అధ్యక్షా, ఈ రకంగా ఈ లోక
యుక్తలో, ఉపలోకాయుక్తల పి·సి·ల నుంచీ వచ్చిన ఆరోపణ విచారణ
చేయకుండా ఆయన చేతికి సంకెళ్లు కట్టి, న్యాయబద్ధమయిన లోక
యుక్త, ఉపలోకాయుక్తల చేతులు కట్టినట్లుగా చేసారు· అంటే దీని అర్థం
వైస్ ఛాన్సిలర్‌ను వారికి ఇష్టం వున్న వారిని పెట్టుకుంటారు· వారు
ఎలాంటి యూనివర్సిటీని భక్షించినా, ఏమి చేసినా లోకాయుక్తకు, ఉపలోక
యుక్తకు విచారణ చేసే అధికారం లేదు· ఈ మేనేజ్‌మెంట్ కమిటీలో ప్రతి
చోట ప్రభుత్వ నామనిర్దేశము అనే పదాన్ని పెట్టారు· వారు వైస్ ఛాన్సలర్
నామనిర్దేశం అనే పదమే పెడితే నేను బలపరిచేవాడిని· ఇక మీరు ముందుగా
ఇచ్చిన మేనేజ్‌మెంట్ బోర్డ్ అలాగే వున్నది· ఈ అకడమిక్ సెనేట్‌లో అయితే
ఇంకా అధ్వాన్నంగా వుండి ప్రతిచోట నామినేషన్ ప్రొఫెసర్‌ను, తెలుగు
రీడర్‌ను అలాంటి వాళ్లను చేసేది కూడా ప్రతి మూడు యూనివర్సిటీలలో
ప్రభుత్వ నామనిర్దేశంతోటి పెట్టారు· వారు పెట్టిన దానిలో పదాలు
మార్చారే తప్ప ఇంక వేరే ఏమీ లేదు· కార్యపాలన, కౌన్సిలు, అకడమిక్
కౌన్సిల్ చోట ప్రణాళికా బోర్డు అన్నారు· మళ్లీ మేనేజ్‌మెంట్ బోర్డ్
అన్నారు· అకడమిక్ సెనేట్ అన్నారు· ఏది ఏమి అయినా అన్ని మార్పులు,
చేర్పులు పైకి చూపించి యావత్తు కూడా మనకు ఇష్టం వచ్చిన వాడిని
పెట్టుకుని కూలగొట్టవచ్చును· ఇక శాసనసభ్యులు కమిటీలో వుండవద్దు
అని కాదు· వుంటే వుండవచ్చు· కానీ అసలు వారు ఈ మూడు యూని
వర్సిటీలకు వర్తించే కొన్ని పాయింట్స్ పెట్టారు· ఒకవేళ వైస్ ఛాన్సిలర్
హాజరు కాకపోయినట్లయితే ఈ కమిటీలో నుంచి ఎవ్వరయినా అధ్యక్షత
వహించవచ్చు· దానిలో ఒక మెజారిటీ వుంటే చాలా· అంటే వైస్ ఛాన్స్‌లర్‌ను
నాలుగు రోజులు లీవ్ పెట్టుకుని పొమ్మని ఎవరో పవర్‌ఫుల్ పాలకపక్ష
శాసనసభ్యులు దానిలో చేరి ఇష్టం వచ్చినవి అన్నీ చేసుకొనే దొడ్డి మార్గాలు
ఈ మూడు యూనివర్సిటీలలో పెట్టుకున్నారు· అందుచేత కళ్లు వున్నవాడు
అక్షరాస్యుడయిన మానవుడు ఎవరు కళ్లు మూసుకొని బలపరిచే బిల్లు
కాదు· వారు ప్రతిచోట ప్రభుత్వ నామనిర్దేశము చేయవలెను అనే మాట
అన్నారు· యూనివర్సిటీ యొక్క అడ్మినిస్ట్రేషన్‌లో, యూనివర్సిటీ యొక్క
అత్యున్నతమైన డిగ్రీ గాకుండా, పోస్ట్ గ్రాడ్యుయేట్, లా ఇలా అనేక

పి.హెచ్.డి. తీసుకొని డాక్టరేట్ బిరుదులు ఇచ్చే ఆ యూనివర్సిటీ పాలకం దానిలో అడ్మినిస్ట్రేషన్ దానిలో జరిగే వ్యవహారాలలో వైస్ ఛాన్స్‌లర్‌ను నియమించే దానిలో అన్ని వున్నాయి కాబట్టి వారు ఈ 'సర్చ్' కమిటీ అనకుండా ఏదయినా అడ్వయిజరీ కమిటీ అనో, అడ్మినిస్ట్రేటివ్ కమిటీ అనో మార్చాలి. ఇక లోకాయుక్త, ఉపలోకాయుక్తకు వేసిన కళ్లాన్ని తీసి వేస్తారా? ప్రతిచోట ప్రభుత్వ నామనిర్దేశం అనే పదాన్ని తొలగించి వైస్ ఛాన్స్‌లర్ నామనిర్దేశం అని పెడతారా? ఈ విధంగా పెట్టడానికి మంత్రిగారు ఇచ్చే జవాబులో ఒప్పుకుంటే అప్పుడు మాత్రమే మేము ఏమి చేస్తామనేది ప్రకటిస్తాము.

డాక్టర్ పి.వి. రంగారావు (హనుమకొండ):- అధ్యక్షా, ఇన్న పరిధిలో జరిగిన వ్యవధిలో మా ప్రభుత్వంవారు విశ్వవిద్యాలయాల చట్ట సవరణలు సముచితంగాను, ఊహాజనితంగాను చేసి చాలా సంవత్సరాలుగా వున్న విశ్వవిద్యాలయాల విద్యా వాతావరణాన్ని మళ్లీ పునరుద్ధరించడానికి సహృదయంతో అకుంఠిత దీక్షతో ప్రయత్నం చేసినట్లు ఇక్కడ కనబడుతున్నది. భారతదేశంలో 1857వ సంవత్సరంలో కలకత్తా, బాంబే, మద్రాసులలో విశ్వవిద్యాలయాలు ప్రారంభించబడ్డాయి. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ విశ్వవిద్యాలయాల గురించి చెబుతూ యూనివర్సిటీ stands for humanism, for tolerance, for reason, for the adventure of ideas and for the search of truth. It stands for the onward march of the human race towards even higher objectives. He further said that the functions of the Universities are ---

(i) to seek and cultivate new knowledge, to engage vigorously and fearlessly in the pursuit of truth and to interpret old knowledge and beliefs in the light of new needs and discoveries;

(ii) to provide the right kind of leadership in all walks of life, to identify gifted youth and help them develop their potential to the full by cultivating physical fitness, developing the powers of the mind and cultivating right interests, attitudes and moral and intellectual values – అలాగే లార్డ్

ప్రభుత్వ బిల్లు: 1991, ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయ చట్టముల (సవరణ) బిల్లు.

కర్జన్ భారతదేశంలో వున్న విశ్వవిద్యాలయాల గురించి మాట్లాడుతూ - Here the University has no corporate existence in the same (i.e., as in Oxford or Cambridge) sense of the term; it is not a collection of buildings, it is scarcely even a site. It is a body that control courses of study and sets examination papers to the pupils of affiliated colleges. They are not part of it. They are frequently not in the same site, sometimes not in the same province." ఒక ప్రాంతానికి అతీతంగా, ఒక భాషకు అతీతంగా ఈ విశ్వవిద్యాలయ విద్య కావాలని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కలలు గన్నారు. దురదృష్టవశాత్తు గత 7, 8 సంవత్సరాలుగా దాదాపు దశాబ్దం నుంచీ విశ్వవిద్యాలయాలు విషపూరితంగా, విద్య విషయాలు విషంగా కలుషితం అయి అక్కడ రాజకీయాలు బోటు వేసుకున్నాయి. దాదాపు 20 సంవత్సరాల క్రితం నేను సిండికేట్ మెంబర్‌గా వున్నప్పుడు విశ్వవిద్యాలయ పరిధికానీ, పరిపాలనకానీ, ఎంతో విస్తృతంగాను, ప్రశాంతంగాను వుండేవి అంటే అక్కడ విద్యా విషయకమైన వాతావరణం ఏర్పడేది. ఈ విశ్వవిద్యాలయ చట్టంలో మా ప్రభుత్వం దూరాలోచనతో చట్టాలు సవరించిన ప్రయత్నం మాత్రమే చెబుతాను. కొన్ని విశ్వవిద్యాలయాలకు ముఖ్యమంత్రే ఛాన్సిలర్‌గా వున్న రోజులలో వాళ్లు - ఎవరని నేను పూర్తిగా వివరించవలసిన అవసరం లేదు. ఛాన్స్‌లర్ పదవి కూడా ముఖ్యమంత్రి పదవికంటే చాలా ప్రియాతి ప్రియమైనదిగా భావించి అందులో రాజకీయాలు చొప్పించడానికి మాత్రమే ఉపయోగించారు. కొన్ని విశ్వవిద్యాలయాల్లో ముఖ్యమంత్రులే ఛాన్స్‌లర్‌గా వుండి అతనే వైస్ ఛాన్స్‌లర్‌ను నామినేట్ చేయాలి. అతనే వైస్ ఛాన్స్‌లర్‌ను సెలెక్ట్ చేయాలి. ఎలా వుందంటే నేరం చేసిన వాడే తీర్పు ఇచ్చినట్లు వున్నది. ఇప్పుడు సవరించిన బిల్లులో అలాంటి ప్రొవిజన్‌ను తీసివేసి ముగ్గురు మాత్రమే నామినీగా 'సర్చ్' కమిటీ అని వేశారు. ఇంతకు ముందు వున్న బిల్లులో:

1. A nominee of the Board of Management,
2. A nominee of the University Grants Commission,
3. A nominee of the State Government.

ఛాన్స్‌లర్‌గా కొన్ని విశ్వవిద్యాలయాల్లో ముఖ్యమంత్రిగారే వుండేవారు. రిజిస్ట్రార్‌ను అప్పాయింట్ చేసినప్పుడు ఏజ్ లిమిట్ వుండేది. ఈ వైస్ ఛాన్స్‌లర్‌ను అప్పాయింట్ చేసినప్పుడు కూడా ఏజ్ లిమిట్ వుండేది. ప్రస్తుతం

వున్న బిల్లులో వైస్ ఛాన్సిలర్‌ని ఏజ్ లిమిట్‌కు అతీతంగా – అదృష్టవశాత్తు జ్ఞానపీఠ అవార్డు వాళ్లు కూడా విశ్వవిద్యాలయాల్లో ఉపాధ్యక్షులుగా వున్నారు గనుక వీరికి ఈ వయస్సు పరిమితి లేకుండా ఉదారంగా వ్యవహరించే అదృష్టాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినియోగించే విధంగా ఈ చట్టాన్ని సవరించడం జరిగింది. అదే విధంగా రిజిస్ట్రార్ అప్పాయింట్‌మెంట్ విషయంలో కూడా అంతకు ముందు Once appointed, no action could be taken against him ఇప్పుడు సవరించిన బిల్లులో మూడు సంవత్సరాలు కానీ అంతకు ముందు కానీ పరిమితం చేసినందువల్ల మాత్రమే కాలపరిమితిని అతనికి అవసరం అయితే మరొక చోటికి అదే విశ్వవిద్యాలయాల్లో, అదే జీత భత్యాలతో ట్రాన్స్‌ఫర్ చేసే అవకాశాన్ని ఈ బిల్లు కల్పిస్తున్నది.

విద్యార్థి దశ నుండి విద్యార్థులకు చాలా విషయాలలో విశ్వవిద్యా 7.50
లయాలలో పాత్రఉండాలని భావించేవారిలో నేను ఒకడిని. విశ్వవిద్యాలయాల్లో రా.
ఐదు వేలమంది విద్యార్థులకు అవకాశం కల్పించి వాళ్లను ఎకడమిక్ కౌన్సిల్ సభ్యులుగా చేర్చడం అనేది విప్లవాత్మకమైన మార్పుగా నేను భావిస్తున్నాను. ఇందుకు మా ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నాను. ఇందులో విశ్వవిద్యాలయాల్లో పనిచేసే ఉపాధ్యాయులతోపాటు, ఉద్యోగస్తులకు కూడా ఒకరిద్దరికి స్థానం కల్పిస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామ్య పద్ధతిన పరిపాలనా సంస్కరణలు పెడితే బాగుంటుంది అనే వారిలో నేనొకడిని. ఎన్నికలు జరిగితే భయపడి పారిపోయే పరిస్థితి ఉంది. ఇందులో జరిగేవాటికి భయపడబలసిన అవసరం లేదు. విశ్వవిద్యాలయాల్లో ఎన్నికలు జరిపి గ్రాడ్యుయేట్లకు ఎన్నికలు జరపాలన్నది చాలా మంచిపని. విశ్వవిద్యాలయాల్లో గ్రాడ్యుయేట్స్ కాన్స్టిట్యుయెన్సీ నుండే నేను ఎన్నిక చేసుకోబడ్డాను. అక్కడ సెనేట్‌కు ఎన్నిక చేసుకున్న తరువాత సిండికేట్‌కు ఎన్నిక చేసుకోవడం జరిగింది. విశ్వవిద్యాలయంలో ఉన్న పట్టభద్రులకు ఈ విధంగా పరిపాలనా సంస్థలో అవకాశం కల్పించబడలేదు. నా విజ్ఞప్తి ఏమిటంటే, మీరు విశ్వవిద్యాలయాలు పెట్టి పట్టభద్రుల నియోజకవర్గం తీసుకువచ్చి, దాని ద్వారా అనేకమంది పట్టభద్రులకు పరిపాలనలో అవకాశం కల్పించాలని, ఇప్పుడు యిచ్చిన సెలక్షన్ కమిటీలో చాలామందికి విశ్వవిద్యాలయ పరిపాలనా అనుభవం లేదు. ఆ పరిపాలనలో వున్న లోటుపాట్లు నాకు తెలుసు కనుక ఒకటి రెండు సవరణలు చేసి, సూచనలు చేయాల్సిన బాధ్యత నాకుంది. సెలక్షన్ కమిటీ ఫర్

ప్రొఫెసర్స్ అండ్ ఇంపార్టెంట్ లీడర్స్ అండ్ అదర్ పీపుల్ వాళ్లను ఒకసారి సెలక్షన్ కమిటీకి వేసి వైస్ ఛాన్సలర్, 3 ఎక్స్‌పర్ట్స్ ఛైర్మన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్, హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ వేస్తే సరిపోతుంది. వైస్ ఛాన్సలర్ ఉండవచ్చు, ఛైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఉండవచ్చు. హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ ఉండవచ్చు. ఎక్స్‌పర్ట్స్ మాత్రం రొటేషన్ పద్ధతిన 3 సార్లు కంటే ఎక్స్ పర్ట్స్ ప్యానల్ ఉండడానికి వీలులేదు. కొంతమంది ప్రొఫెసర్స్‌కు 12 సంవత్సరాల వరకు ప్రొఫెసర్‌షిప్ దొరకలేదు. నాకు ఆ వ్యక్తుల పేర్లు కూడా తెలుసు. నేను సిండికేట్ మెంబర్‌ను అయిన తరువాత వారికి న్యాయం చేశాను. ఎక్స్‌పర్ట్స్ 3, 4 సార్లు కూర్చోవడం, మూడుసార్లు కంటే ఎక్కువ అయితే ఆ సెలక్షన్ కమిటీ మెంబర్స్‌ను మార్చవలసిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. లోయర్ ర్యాంక్‌వాళ్లు సెలక్షన్ కమిటీలో ఉండవద్దు. చాలామంది ప్రొఫెసర్స్‌కు పి.హెచ్‌డి డిగ్రీ ఉండదు. వారు పెద్దగా చదువుకున్నవారు కాదు. యూనివర్సిటీ ప్రారంభం జరిగిన ముందు నుంచి అనుభవం ద్వారా వారు ఆ స్థాయికి చేరుకుంటారు. ఇందులో ప్రొవిజన్ లోయర్ ర్యాంక్ ఉన్నవాళ్లు హయ్యర్ డిగ్రీ చదువుకున్న వారిని ఇంటర్వ్యూ చేయడానికి వీలులేదు. లోయర్ ఎకడమిక్ క్వాలిఫికేషన్ ఉన్నవాళ్లు కూడా హయ్యర్ క్వాలిఫికేషన్ ఉన్న క్యాండిడేట్స్‌ని ఇంటర్వ్యూ చేయకుండా, హయ్యర్ ఎకడమిక్ క్వాలిఫికేషన్ ఉన్నవారే సెలక్ట్ కమిటీలో మెంబర్స్‌గా ఉండడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. When the Registrar can be transferred to any other place in the University before his term is completed with same emoluments and remuneration, why there should be three years or less... చూపవలసిన అవసరం లేదు. ఫస్ట్ అపాయింట్‌మెంట్ 3 ఇయర్స్ ఆర్ లెస్ అని వుంది. He can be shifted or transferred from one place to another place with same emoluments. లెస్ అని తీసివేసి 3 సంవత్సరాల టెర్మ్ ఉంటే సరిపోతుంది. అయితే, టెర్మ్ పూర్తి కాకుండా దానికి సంబంధించిన ఎమాల్యుమెంట్స్ షిఫ్ట్ చేయవద్దని ఉంది.

ముఖ్యమైన సవరణ, మెచ్చుకోవలసినది, ఎకడమిక్ కౌన్సిల్‌తో పాటు, మహిళా విశ్వవిద్యాలయంలో ఎక్స్ వైస్ ఛాన్సలర్స్‌కు అవకాశం కల్పించడం, ఇది చాలా ప్రశంసనీయమైనది.

డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, డైరక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, డైరక్టర్, సెలక్ట్ కమిటీ, అకడమిక్ వారితోపాటు ఛైర్మన్ ఆఫ్ అఫీషియల్ లాంగ్వేజ్ కమీషన్‌ను కూడా ఇన్‌క్లూడ్ చేస్తే బాగుంటుంది. అదే విధంగా తెలుగు విశ్వవిద్యాలయంలో, అఫీషియల్ లాంగ్వేజ్ ఛైర్మన్‌తో పాటు, అంతర్జాతీయ తెలుగు సంఘం, మారిషస్‌లో ఉంది. ప్రపంచ తెలుగు మహాసభలు మారిషస్‌లో జరిగినప్పుడు చాలా గొప్పసేవ తెలుగు భాషకు చేసినవారు మారిషస్‌లో వున్నారు. అలాంటి వ్యక్తులను ఒకరిని మన తెలుగు విస్వవిద్యాలయంలో పెడితే బాగుంటుంది అని సూచిస్తున్నాను.

ఉన్న పరిధిలో ఇంకా అనేక సూచనలు చేయవలసి వున్నా, నాకిచ్చిన సమయంలో ఇంతకంటే సూచనలు చేసే అవకాశం లేదు కనుక ధర్మాసనంలో వున్న ధర్మారావుగారికి నా కోరిక తెలియజేస్తూ మంచి సూచన ఎవరు చేసినా ఈ ప్రభుత్వం హృదయపూర్వకంగా అభినందిస్తుంది అని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- నేను సూచన చేస్తాను. మనం ఇదివరకు 1991లో...

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఓంకార్‌గారు 2 నిమిషాలలో పూర్తిచేయగలరు, 2 గంటలు కూడా తీసుకోగలరు.

శ్రీ ఎం. ఓంకార్:- ఇదివరకు మనం ఆమోదించిన యూనివర్సిటీ యాక్ట్ లాగే, ఈ విశ్వవిద్యాలయాలను చర్చిస్తూ, సవరణ తేవడం హర్షించదగినదే. నేను ఈ విషయంలో, వెంకటేశ్వరరావుగారు, యితర గౌరవ సభ్యులు సూచించిన సూచనలను ఆమోదించాలని కోరుతున్నాను. ఒక ముఖ్య విషయం మీ దృష్టికి తేవాలనుకుంటున్నాను. యూనివర్సిటీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ సరిగ్గా పాటించబడడం లేదు. దీని మూలంగా కులతత్వాలకు, కలహాలకు బాగా చోటిచ్చినట్టు ఐపోతుంది. ముఖ్యంగా ఎ.పి.ఎ.యు.లో కూడా అనేక పోస్టులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించబడడం లేదు. దయ చేసి ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటరావు:- అధ్యక్షా, నేను ఏమి చెప్పినా సభ రిసీవ్ చేసుకునే పరిసస్థితిలో లేదు. వాళ్ళు మూడ్‌లో లేరు. ఇది కొత్తగా

తీసుకువచ్చిన ఎమెండ్‌మెంట్ కాదు. ఇంతకుముందు కన్‌వెంక్షనల్ యూని వర్సిటీస్ యిదివరకే ముఖ్యమంత్రిగారు ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా వున్నప్పుడు మూవ్‌చేసి పాసయింది. ఈ స్పెషల్ యూనివర్సిటీకి మళ్లీ అప్పీల్ చేయడం జరిగింది. మొట్టమొదటి 'లాస్ట్ ఎవిడెన్స్' అన్నారు. తరువాత కొద్ది కొద్దిగా మాట్లాడడం జరిగింది. ఎడ్యుకేషన్‌కు సంబంధించి వారి ఫ్రీడంను తగ్గించ లేదు. ఏ రకంగా దెబ్బతీయలేదు. ఈ బిల్లు మొత్తం ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన బిల్లు. యూనివర్సిటీ పరిపాలనకు సంబంధించి, ఫైనాన్స్ మొత్తం ఫంక్షనింగ్ మీద తీసుకువచ్చిన చట్టం కాబట్టి ఇందులో ఎవరికి అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదు. మొత్తం బిల్లు మంచిది అంటూనే వెనక్కు వెళ్లడం జరిగింది. ఈ సమయంలో చాలా పెద్దపెద్ద విషయాల గురించి మాట్లాడడం సహజం. అందులో యింతకుముందు, యూనివర్సిటీల్లో వున్న కొన్ని-రిజిస్ట్రార్‌ల విషయంలో, వైస్ ఛాన్సలర్ విషయంలో కొన్ని లెకూనాస్ ఉన్నాయి. ఇంకా ఎకడమిక్ కౌన్సిల్స్, సెనేట్స్ కూడా ఉన్నాయి. వీటన్నిటినీ సరిదిద్దుకొని కొత్తరూపం యివ్వాలని ఆదర్శ యూనివర్సిటీగా జె.ఎన్.టి.యు. మొదల్నెనటువంటి లెవెల్‌కు వున యూని వర్సిటీని తీసుకుపోవాలనే ఉద్దేశంతో ఈ బిల్లును తీసుకు రావడం జరిగింది.

8.00 ఎక్కడా పొలిటికల్ పీపుల్‌ను అందులోకి చొప్పించాలని లేదు. ఎసెంబ్లీ
రా. నుంచి మాత్రమే ఇందులోకి వెళుతున్నారు. మిగిలినవన్నీ ఎడ్మినిస్ట్రేటివ్‌గా ఉండవలసిన మనుషులు ఫైనాన్సు సెడ్‌నుంచి కాని మిగిలిన చోటనుంచి వెళు తున్నారు. మిగతా ఎకడమిక్ ల్యానులో ప్రిన్సిపాల్ దగ్గరనుంచి లెక్చరర్సు, ప్రొఫెసర్సు దాకా ప్రాముఖ్యతనిచ్చి వారిని పెట్టడం జరిగింది. ఇందులో గవర్నమెంటు ప్యాండు లేదు. వారి ఎకడమిక్ ఫ్రీడం ఇందులో ఎక్కడా దెబ్బతినకుండా ఈ బిల్లు తీసుకొని రావడం జరిగింది. ఎడ్మినిస్ట్రేటివ్ ఫ్రీడం కూడా ఇందులో మనం ఎక్కడా కర్టెయిల్-చేయడం లేదు. ఎవర్నెతే గ్రాంట్సు ఇస్తున్నారో వారికి – యు.జి.సి. వారికి ఇందులో సేవ్ ఉంది. కనుక మొత్తం పరిపాలనా రంగం అంతా డీసెంట్రల్నైజేషన్ అని నేను అనను కాని మొత్తం స్ట్రామ్‌ల్నెను చేసుకొని సెంటిఫిక్ బేసిస్‌మీద మనం తీసుకొని రావడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎమ్.బి. చౌహాన్:- అధ్యక్షా, మేము కోరినవి చిన్న అమెండు మెంట్సు. రెండు పదాలు తీసివేయాలని అన్నాము, అవి తీసివేయలేదు. సెర్చి కమిటీలో ముగ్గురు ఉంటారు. దానిలో రాష్ట్ర ప్రభుత్వం నామ నిర్దేశము చేస్తుందని అన్నారు, అది తీసివేయండి. అది మీకు రిటర్న్ చేయవలసిన అవసరం లేదు. 2. లోకాయుక్త, ఉపలోకాయుక్త వి.సి.పైన విచారణచేస్తే ప్రభుత్వానికి రిపోర్టు పంపించకుండా అయనే జడ్జిమెంటు ఇచ్చే పద్ధతి చేస్తారా, లేదా? 3. లేకపోతే దీనిని సెలెక్టు కమిటీకి పంపించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు అడిగారు కాని వాటికి ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు.

శ్రీ పి. వెంకట్రావు:- ఇంతకుముందు పెట్టిన బిల్లే సెలక్టు కమిటీకి వెళ్ళలేదు. ఇది ఎక్స్టెన్షను మాత్రమే. అది తెలుసుకొని అడిగితే బాగుంటుంది. అందువల్ల సెలక్టు కమిటీకి పంపించడం వీలుకాదు.

శ్రీ ఎం. ఓంకార్:- యూనివర్సిటీలలో రూల్ ఆఫ్ రిజర్వేషను పాటించాలి.

శ్రీ పి. వెంకట్రావు:- అది సాధ్యం కాదు.

శ్రీ ఎం. ఓంకార్:- ఉన్న చట్టాన్ని అమలు చేయండి, అది అమలు జరగడం లేదు.

శ్రీ పి. వెంకట్రావు:- కొత్తగా కాదండి. చట్టం ఏదైతే ఉందో దానిని అక్షరాలా అమలు పరుస్తాము.

Mr. Dy. Speaker:- Now I will take up Statutory Resolution:

The Question is:

"that this House disapproves the Andhra Pradesh University Acts (Amendment) Ordinance, 1991 (Andhra Pradesh Ordinance No. 3 of 1991) promulgated by the Governor on 17th February, 1991."

(PAUSE)

The Statutory Resolution was negatived.

Sri P. Venkata Rao:- Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move that the Andhra Pradesh University Acts (Amendment) Bill, 1991 be taken into consideration.

Mr. Dy. Speaker:- Motion moved.

The Question is:

"That the Andhra Pradesh University Acts (Amendment) Bill, 1991 be taken into consideration.

(PAUSE)

Motion was adopted and the Bill was considered.

Mr. Dy. Speaker:- Now I request the Hon'ble Members to move their amendments.

Sri B. Venkateswara Rao:- I beg to move the following amendments for Clause 2.

1. In the proposed sub-section (1) to be substituted for sub-clause (1) in Section 10 of the Principal Act of Clause 2 delete the proviso.

2. In the proposed new Section 19 (A) of sub-clause (iii) of Clause 2 insert "For a period of three years" between the works "Who shall be appointed" and the words "By the Board of Managements."

3. For the proposed sub-section (1) of Section 13 of sub-clause (v) of Clause 2 substitute the following:

"The Finance Officer shall be a whole time officer of the University, appointed by the University for a term of three years, on such

terms and conditions as may be prescribed by the University."

4. In Class II - Other Members in para (a) of sub-clause (vi) of Clause 2 for "Nominated by the Government." substitute "Elected by the teachers of the University."

5. In the proposed Board of Management under Class III - Elected Members of Clause 2 renumber the existing para as (a) and add the following as para (b).

"(b) Four Members of the Legislature to be elected by the Legislative Assembly in the manner prescribed.

6. In sub-clause (3) under Board of Management of Clause 2, for "Six Weeks" substitute "Month".

(Clause - 3)

7. In the proposed sub-section (1) ~~of Section~~ 10 of Clause 3, delete the proviso.

8. In the proposed Section 11 of Clause 3 insert the words "For a period of three years" after the words "shall be appointed and before the words "By the Board of Management."

9. Substitute the proposed Section 13 (1) of Clause 3 with the following:-

"13 (1) The Finance Officer shall be the whole time Officer of the University appointed by the University for a term of three years on such

terms and conditions as may be prescribed by the University."

10. Add the following as item para IV under Class II - Other Members of the proposed Board of Management in Clause 3:-

"(iv) Four Legislators to be elected by the State Legislature in the manner prescribed."

(Clause 3)

11. Delete the proviso to proposed sub-section (1) of Section 10, in Clause 4.

12. Substitute the proposed Section 13 (1) of Clause 4 with the following:-

"13 (1) the Finance Officer shall be the whole time Officer of the University, apointed by the University for a term of three years on such terms and conditions as may be prescribed by the University."

13. In the proposed Board of Management under Class III - Elected Members in Clause 4.

Add the following as para (ii) and renumber the existing para as para (1):-

"(ii) Four Members of the Legislature to be elected by the State Legislature in the manner prescribed."

Mr. Dy. Speaker:- Amendments moved.

The Question is:

1. In the proposed sub-section (1) to be substituted for sub-clause (1) in Section 10 of the Principal Act of Clause 2 delete the proviso.

2. In the proposed new Section 10 (A) of sub-clause (iii) of clause 2 insert "For a period of three years" between the words "who shall be appointed" and the words "By the Board of Management."

3. For the proposed sub-section (1) of Section 13 of sub-clause (v) of Clause 2 substitute the following:-

"The Finance Officer shall be a whole time Officer of the University, appointed by the University for a term of three years, on such terms and conditions as may be prescribed by the University."

(PAUSE)

The amendments were lost.

Mr. Dy. Speaker:- Now I shall take up amendment No. 4 of Clause 2.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మేము ఏమి కోరామో చూడండి. నామినేటెడ్ బై ది గవర్నమెంటు అనే దానికి బదులు ఎలెక్టెడ్ బై ది టీచర్స్ ఆఫ్ ది యూనివర్సిటీ పెట్టండి అని కోరాము. ఇది ఎంతో డెమాక్రటిక్‌గా ఉంటుంది. దీనిని గురించి మేము గట్టిగా పట్టుబడుతున్నాము. మినిస్టరుగారు దీనిని కన్సిడర్ చేస్తారా?

శ్రీ పి. వెంకట్రావు:- నో.

శ్రీ బి వెంకటేశ్వరరావు:- మీరు ఎలక్షను అనే దానికి వ్యతిరేకం, నామినేషను అనే దానికి అనుకూలం· అదీ పరిస్థితి·

Mr. Dy. Speaker:- The Question is:

"That in Class II - Other Members in para (a) of sub-clause (vi) of Clause 2 for "Nominated by the Government" - substitute "Elected by the teachers of the University."

(PAUSE)

The amendment was lost.

Mr. Dy. Speaker:- The Question is.

5. In the proposed Board of Management under Class III - Elected Members of Clause 2 re-number the existing para as (a) and add the following as para (b).

"(b) Four Members of the Legislature to be elected by the Legislative Assembly in the manner prescribed."

6. In sub-clause (3) under Board of Management of Clause 2 for "Six Weeks" substitute "Month".

(PAUSE)

The amendments were lost.

Mr. Dy. Speaker:- The Question is:

7. In the proposed sub - section (1) of Section 10, of Clause 3 delete the proviso.

8. In the proposed Section 11 in Clause 3 insert the words "For a period of three years" after the words "Shall be appointed" and before the words "By the Board of Management."

9. Substitute the proposed Section 13 (1) of Clause 3 with the following:-

"13 (1) The Finance Officer shall be the whole time officer of the University appointed by the University for a term of three years on such terms and conditions as may be prescribed by the University."

10. Add the following as item para IV under Class II - Other Members of the proposed Board of Management in Clause 3:-

"(iv) Four Legislators to be elected by the State Legislature in the manner prescribed."

(PAUSE)

The amendments were lost.

Mr. Dy. Speaker:- The Question is:

"That Clause 3 and 4 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and Clauses 2 and 3 were added to the Bill.

Mr. Dy. Speaker:- The question is:

11. that "Delete the proviso to proposed sub-section 10 in Clause 4.

12. that substitute the proposed Section 13 (1) of Clause 4 with the following:-

"13 (1) the Finance Officer shall be the whole time Officer of the University, appointed by the University for a term of three years on such terms

and conditions as may be prescribed by the University."

13. that in the proposed Board of Management under Class III - Elected Members in Clause 4, add the following as para (ii) and re-number the existing para as para (i):-

"(ii) Four Members of the Legislature to be selected by the State Legislature in the manner prescribed."

(PAUSE)

The amendments were lost.

Mr. Dy. Speaker:- The Question is:

"That Clause 4 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and Clause 4 was added to the Bill.

Sri P. Venkata Rao:- Sir, I beg to move:

"That the Andhra Pradesh University Acts (Amendment) Bill, 1991, be passed."

Mr. Dy. Speaker:- Motion moved.

The question is:

"That the Andhra Pradesh University Act (Amendment) Bill, 1991 be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

వ్యవసాయశాఖ మంత్రి ప్రకటన

గుంటూరు జిల్లాలో కో ఆపరేటివ్ రుణాలు – మాఫీ గురించి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గుంటూరు జిల్లాలో 10 వేల రూపాయలు 8.10 కోఆపరేటివ్ లోన్సుకు సంబంధించి గవర్నమెంటు ఒక ప్రకటన చేస్తుంది రా. ఇప్పుడు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా, ఉదయం గౌరవనీయులైన శాసనసభ్యులు గుంటూరు జిల్లాలో నేషనలైజ్డ్ బ్యాంకుస ఏఏ ప్రాంతాలలో అయితే 10 వేల రూపాయలు మాఫీ చేసారో అక్కడ కోఆపరేటివ్ లోన్సు కూడా మాఫీ చేయాలనేటటువంటి విషయాన్ని వారు ప్రస్తావన చేయడం జరిగింది. నేను ఈ విషయమ్ని నాబార్డ్ వారికి తెలియజేయడం జరిగింది నాబార్డ్ నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే వాటిని మాఫీ చేయడం జరుగుతుందని మీకు తెలియజేస్తున్నాను.

Mr. Dy. Speaker:- Now the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 8.10 p.m. to meet again at 8.30 a.m. on Friday, the 22nd March, 1991.)